
సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16+4 వెల: ₹ 5.50
సంపుటి: 17 సంచిక: 27
శుక్రవారం 19-4-2024


'మహిళల ముఖాలు కళకళలాడుతూ ఉంటేనే కుటుంబమూ, సమాజమూ బాగుంటాయి'



గట్టెక్కిన ముంబై
9 పరుగుల తేడాతో పంజాబ్‌పై విజయం.. మెరిసిన బుమ్రా, సూర్య -15లో



లాభాల్లో నుంచి నష్టాల్లోకి
సెన్సెక్స్ 455 పాయింట్లు పతనం.. 22,000 పాయింట్ల దిగువకు నిఫ్టీ -15లో


SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



శిల్పాశెట్టి దంపతుల ఆస్తుల అటాచ్
మనీ లాండరింగ్ కేసులో బాలీవుడ్ నటి శిల్పాశెట్టి, రాజ్‌కుంద్రాకు చెందిన రూ.98 కోట్ల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది.
వివరాలు 6లో ▸



బెయిల్ కోసం స్వీట్లు తింటున్నారు
ఒంట్లో చక్కెర స్థాయిలు పెంచుకోవడానికి కేజ్రీవాల్ జైలులో మామిడిపండ్లు, మిఠాయిలు తింటున్నారని ఈడీ ఆరోపించింది.
వివరాలు 6లో ▸



ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా జరగాలి
దేశంలో ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా జరగాలని కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.
వివరాలు 6లో ▸



నేడు 'తొలి విడత' పోలింగ్
లోక్‌సభ ఎన్నికల తొలిదశ పోరుకు సర్వం సిద్ధమైంది. 102 లోక్‌సభ, మరికొన్ని అసెంబ్లీ స్థానాలకు నేడు ఎన్నికలు నిర్వహిస్తున్నారు.
వివరాలు 6లో ▸

టీడీపీకి ఓటేస్తే.. బీజేపీకి వేసినట్టే



- బీజేపీ, టీడీపీ, జనసేన కూటమితో చేటే
- ముస్లింలకు మేలు చేసింది సీఎం జగనే..
- ఆయనతోనే ముస్లిం సమాజానికి భద్రత, భరోసా
- ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నాగుల్ మీరా

2లో

రాష్ట్రానికి మీ కూటమి చేసిన మేలేమిటి?



- చంద్రబాబు, పవన్ విషం చిమ్ముతూ ఊరూరా తిరుగుతున్నారు
- సీఎం జగన్‌ని మీరు ఎంత మాటైనా అనొచ్చు.. తిరిగి మిమ్మల్ని అంటే ఏడుపులా?
- టీడీపీలో ఉన్నప్పుడు తోట త్రిమూర్తులు మంచోడు, మా పార్టీలో ఉంటే చెడ్డోడా?
- వాస్తవాలు చెప్పే జగన్ కావాలా?.. అబద్ధాల బాబు కావాలా?: పేర్ని నాని

2లో


డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో సీఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్న అశేష జనవాహినిలో ఓ భాగం



గోదావరి పొడవునా..
ఉరకలెత్తిన జనం

17వ రోజు సీఎం జగన్ బస్సు యాత్రకు పోటెత్తిన జనవాహిని

- జాతీయ రహదారి బాట పట్టిన గ్రామాలు.. జనసంద్రమైన రావులపాలెం.. రాజమహేంద్రి.. రోడ్డుకు ఇరువైపులా మానవహారాలు
- కడియపులంకలో సీఎం వైఎస్ జగన్‌పై పూల వర్షం
- వేమగిరిలో ఎడ్లబండ్లపై తరలి వచ్చిన రైతన్నలు
- బైక్ ర్యాలీలతో కదం తొక్కిన యువత.. విద్యార్థుల్లో వెల్లివిరిసిన ఉత్సాహం
- బొమ్మూరులో 108 గుమ్మడి కాయలతో దిష్టి తీసిన మహిళలు
- అందరి నుంచి విజ్ఞాపనలు స్వీకరించి అభయమిచ్చిన జననేత
- వైద్య విద్యను చేరువ చేసిన సంస్కరణల శీలికి భావి డాక్టర్ల ధన్యవాదాలు
- అడుగడుగునా అభిమానుల తాకిడితో యాత్ర ఆలస్యం
- నుదుట గాయం బాధిస్తున్నా చెరగని చిరునవ్వుతో సీఎం జగన్ అభివాదం

10లో





తొలిరోజే భారీగా నామినేషన్లు

లోక్‌సభకు 39 మంది అభ్యర్థులు 43 సెట్లు.. అసెంబ్లీకి 190 మంది అభ్యర్థులు 236 సెట్ల నామినేషన్లు దాఖలు

12లో


రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ ఏలూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆళ్ల నాని. చిత్రంలో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, ఎంపీ అభ్యర్థి సునీల్

ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా



- రాజకీయాలకు అతీతంగా ఎన్నికల నిర్వహణ.. టీడీపీపై 126, వైఎస్సార్‌సీపీపై 136 ఎఫ్ఐఆర్‌ల నమోదే నిదర్శనం
- 12,459 సమస్యాత్మక కేంద్రాల్లో లోపల, బయట కెమెరాలు
- మొత్తం 30,111 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌టెలికాస్టింగ్
- ఇప్పటి వరకు రూ.121 కోట్ల విలువైన నగదు, వస్తువుల జప్తు
- సీఎంపై హత్యాయత్నం కేసు దర్యాప్తుపై పోలీసు అబ్జర్వర్ల పర్యవేక్షణ
- ప్రభుత్వ ఉద్యోగులు పాలనాంశాలపై మాట్లాడటం నిబంధనల ఉల్లంఘనే

12లో

బొండా బ్యాచ్ స్కెచ్..
సీఎం జగన్‌ను హత్య చేసేందుకే..

తలపై సున్నిత భాగంలో దాడికి పక్కా ప్రణాళిక

కుట్రదారుల ప్రోద్బలంతో హత్యాయత్నానికి పాల్పడ్డ నిందితుడు ఏ1 సతీశ్

- పదునైన సిమెంట్ కాంక్రీట్ రాయితో సీఎంపై దాడి
- శాస్త్రీయ ఆధారాలతో కుట్రను ఛేదించిన పోలీసులు
- ఏ2తోపాటు తెరవెనుక కుట్రదారుల పాత్రపై కొనసాగుతున్న దర్యాప్తు
- రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు వెలుగులోకి
- నిందితులిద్దరూ బొండా ఉమాతో కలసి దిగిన ఫొటోలు వైరల్

2లో




టీడీపీ నేత బొండా ఉమాతో నిందితుడు సతీశ్ (ఫైల్)

సీఎం జగన్‌పై హత్యాయత్నం చేసిన నిందితుడు సతీశ్ (వృత్తంలో ఉన్న వ్యక్తి)ని కోర్టుకు తీసుకెళ్తున్న పోలీసులు

అది ముమ్మాటికీ హత్యాయత్నమే..

తలపై సున్నిత ప్రదేశంలో తగిలి ఉంటే ప్రాణాలకు ముప్పే.. కోర్టుకు వివరించిన ఏపీపీ

పోలీసు దర్యాప్తు నివేదికతో ఏకీభవించిన న్యాయస్థానం

నిందితుడికి 14 రోజుల రిమాండ్.. నెల్లూరు సబ్‌జైలుకు తరలింపు

2లో



ఫ్యాక్ట్‌చెక్
ఓటమి భయం ప్రస్ఫుటం

- అందుకే పోలీసులపై రామోజీ కారుకూతలు
- పోలీసు వ్యవస్థను బ్లాక్‌మెయిల్ చేసే కుట్ర.. ఈసీకే పరోక్షంగా ఆదేశాలు
- కుట్రలను ఛేదిస్తూ విజయ తీరాలవైపు వైఎస్సార్‌సీపీ

IIIలో

అబద్ధాలు రచించెన్

- రామోజీ నిస్సిగ్గు రాతలు
- జగన్ ప్రభుత్వంలో 29.51 లక్షల కొత్త పింఛన్లు
- బాబు హయాంలో ప్రతి నెలా నరకమే.. నేడు వలంటీర్లతో నేరుగా ఇంటి వద్దే అందజేత

IVలో

దళితులపై పెత్తందారీ
తోడేలు దొంగ ప్రేమ

దళితుల భూములు లాక్కుని ఫిలిం సిటీ నిర్మించింది రామోజీయే
ఇప్పుడు వాళ్లపై ప్రేమ ఉన్నట్లు నాటకాలు

- చంద్రబాబు హయాంలో దళితులపై దాడులు, అవమానాలు.. సీఎంగా ఉండగా దళితులను హేళన చేసిన చంద్రబాబు
- దళితులకు రాజకీయాలెందుకురా అంటూ తూలనాడిన చింతమనేని ప్రభాకర్
- వారి దగ్గర కంపు కొడుతుందంటూ ఈసడించుకున్న అప్పటి మంత్రి ఆదినారాయణ రెడ్డి
- ఇలా ఆదిమ సమాజపు భావజాలంతో దళితులను అవమానిస్తున్న బాబు బ్యాచ్
- అయినా చంద్రబాబు బ్యాచ్‌కే మద్దతు పలికిన రామోజీరావు
- దళితులను అక్కున చేర్చుకుని, వారి ఉన్నతికి పలు పథకాలు, పదవులు ఇస్తున్న సీఎం జగన్
- నేడు గౌరవంతో తలెత్తుకొని బతుకుతున్న దళితులు.. అయినా సీఎం జగన్‌పై అభాండాలు వేస్తున్న రామోజీ

12లో



చంద్రబాబు ఒళ్లంతా దళితుల రక్తంతోనే తడిసింది

- వైఎస్ కుటుంబానికి దళితులు బంధువులు.. ఆత్మ బంధువులు
- దళితులతో వియ్యమొందిన చరిత్ర బాబు, రామోజీలకు ఉందా?
- వైఎస్సార్‌సీపీ నేత జూపూడి ప్రభాకర్‌రావు

12లో



వివేకా హత్యపై దుష్ప్రచారం ఆపండి

- షర్మిల, సునీత, చంద్రబాబు, పవన్, పురందేశ్వరి, లోకేశ్‌లకు కడప కోర్టు ఆదేశం
- వీరు పరువు నష్టం కలిగించేలా మాట్లాడారనేందుకు ప్రాథమిక ఆధారాలున్నాయి
- పెండింగ్ కేసులపై మాట్లాడొద్దు
- ఇప్పటికే చేసిన వ్యాఖ్యలను మాధ్యమాల నుంచి తొలగించండి
- రాజకీయ మైలేజీ కోసమే సీఎం జగన్, అవినాశ్‌లపై దుష్ప్రచారం
- పార్టీలు, మీడియా తీర్పులు ఇచ్చేస్తున్నాయి.. ఇది న్యాయ పాలనలో జోక్యం చేసుకోవడమే

11లో

'మంగళగిరి'లో
టీడీపీ దాష్టీకం

- ఓటమి భయంతో బరితెగించిన లోకేశ్ అనుచరులు.. ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడి
- ఆపై ద్విచక్రవాహనంతో ఢీకొట్టిన టీడీపీ దుండగులు.. వైఎస్సార్‌సీపీ బూత్ కమిటీ కన్వీనర్‌కు తీవ్ర గాయాలు
- పరిస్థితి విషమం.. 24 గంటలు గడిస్తే తప్ప చెప్పలేమంటున్న వైద్యులు

5లో


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మేకా వెంకటరెడ్డి

సుజనా చౌదరి దివాలా



సుజనా వ్యక్తిగత దివాలా ప్రక్రియకు ఎన్‌సీఎల్‌టీ అనుమతి

స్ప్లెండిడ్ మెటల్ ప్రొడక్ట్స్ రుణం కేసులో ఉత్తర్వులు

ట్రిబ్యునల్ తీర్పుతో బీజేపీ నేతకు షాక్

16లో

ధ్వంసం ఇప్పటిది కాదు
తుళ్లూరు డీఎస్పీ అశోక్‌గౌడ్

తాడికొండ: రాజధాని అభివృద్ధి ప్రణాళిక భవనం, స్మృతివనం ప్రాంతం ధ్వంసం జరిగినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని గుంటూరు జిల్లా తుళ్లూరు డీఎస్పీ అశోక్‌గౌడ్ తెలిపారు. ఇందుకు సంబంధించి పోటీచేస్తున్న అభ్యర్థుల ఆరోపణల్లో నిజం లేదన్నారు. మందడంలోని డీఎస్పీ కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడారు. రాజధాని శంకుస్థాపన ప్రాంతంలో 2022 ఆగస్టులోనే ధ్వంసానికి సంబంధించి కేసులు నమోదు చేసినట్లు గుర్తుచేశారు. క్రైమ్ నంబరు 203/22, 2011/22తో కేసులు నమోదయ్యాయన్నారు. రాజధాని శంకుస్థాపన ప్రాంతానికి సంబంధించి తాజాగా ఎక్కడైనా ధ్వంసం జరిగినట్లు ఆధారాలు తమకు లభించలేదన్నారు. ఎన్నికల నేపథ్యంలో పోటీచేస్తున్న కొందరు ఇటీవల ఆ ప్రాంతాన్ని సందర్శించాక.. ధ్వంసం చేసినట్లుగా పత్రికాముఖంగా, ట్విటర్ వేదికగా ఆరోపించారని చెప్పారు. ఈ ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. అక్కడ దుమ్ము, ధూళి పేరుకుపోయి ఉండటంతో అడుగులు పడుతున్నాయన్నారు. దీనిపై తాము సీఆర్డీఏ అధికారులను సంప్రదించగా, ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణలో ఆ భవనం ఉంటుందని తెలిపారన్నారు. 2023 డిసెంబర్‌లో బాధ్యతలు తీసుకున్న అధికారి ఇంతవరకు దాన్ని సందర్శించలేదని తేలిందని చెప్పారు. కాబట్టి గతంలో జరిగిన కేసు తాలుకు ధ్వంసమే తప్ప, కొత్తగా ధ్వంసం జరిగినట్లు తమ విచారణలో తేలలేదని స్పష్టం చేశారు.

సీఎంపై రాళ్ల దాడిలో బొండా ఉమా, కుమారుల ప్రమేయం
విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని



పాయకాపురం (విజయవాడ రూరల్) : 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో సీఎం జగన్, సెంట్రల్ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావుపై జరిగిన రాయి దాడిలో టీడీపీ నేత బొండా ఉమా, అతని ఇద్దరి కొడుకుల ప్రమేయం ఉందని విజయవాడ వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని ఆరోపించారు. అందుకు బలం చేకూరేలా బొండా ఉమా మాటలు ఉన్నాయన్నారు. గురువారం విజయవాడ 63వ డివిజన్ పరిధిలో సెంట్రల్ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్‌తో కలసి ప్రచారం నిర్వహించారు. నాని మాట్లాడుతూ సీఎంపై రాళ్లదాడి విషయంలో పోలీసులు పూర్తి విచారణ చేయాలని, ఈ ఘటనలో బొండా ఉమా, అతని ఇద్దరు కుమారుల ప్రమేయం ఉంటే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వెలంపల్లి మాట్లాడుతూ.. పోలీసులు దర్యాప్తు చేస్తుంటే బొండా ఉమా ఎందుకు పారిపోతున్నారని ప్రశ్నించారు. తప్పు చేశాడు కాబట్టే బొండా ఉమా మారువేషంలో తిరుగుతున్నారన్నారు.

భుజాలెందుకు తడుముకుంటున్నారు?
మంత్రి జోగి రమేష్



సాక్షి, అమరావతి: జూన్ 4 తర్వాత టీడీపీ, జనసేన అడ్రస్ గల్లంతు ఖాయమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ స్పష్టం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. కుప్పంలో చంద్రబాబు, పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌లు ఓడిపోయి హైదరాబాద్ పారిపోబోతున్నారని చెప్పారు. చంద్రబాబు, పవన్‌లు విలువలు, విశ్వసనీయత లేని రాజకీయ అజ్ఞానులని ఎద్దేవా చేశారు. చంద్రగిరి నుంచి చంద్రబాబు, భీమవరం నుంచి పవన్ ఎందుకు పారిపోయారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబును నమ్ముకుంటే నట్టేట మునగడం ఖాయమని ఆ పార్టీ శ్రేణులను హెచ్చరించారు. . ఆ విషయం తెలుసుకునే టీడీపీ, జనసేనల నుంచి తమ పార్టీలో చేరినట్టు చెప్పారు. సీఎం జగన్‌ది వన్‌సైడ్ వార్ అని సర్వేలన్నీ స్పష్టంగా చెబుతున్నాయని, వైఎస్సార్‌సీపీ 175కి 175 స్థానాల్లో విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. విజయవాడ నడిబొడ్డున సీఎం జగన్‌పై హత్యాయత్నం జరిగితే, దానిని డ్రామాగా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేశ్‌లు అవహేళన చేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు.



...ఆ 'చిలక' ఒక్కటే గెలుస్తావని చెపుతుంది. ఆ ధైర్యంతో రోజూ వచ్చి అలా చెప్పించుకొని వెళ్తుంటారు!

బొండా బ్యాచ్ స్కెచ్..

సీఎం జగన్‌ను హత్య చేసేందుకే..

తలపై సున్నిత భాగంలో దాడికి పక్కా ప్రణాళిక
కుట్రదారుల ప్రోద్బలంతో హత్యాయత్నానికి పాల్పడ్డ నిందితుడు ఏ1 సతీశ్

సాక్షి, అమరావతి: 'ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని హత్య చేయాలన్న పక్కా కుట్రతోనే ఆయనపై పదునైన సిమెంట్ కాంక్రీట్ రాయితో దాడికి పాల్పడ్డారు. కుట్రదారులు పక్కా పన్నాగంతో నిందితుడు వేముల సతీశ్ కుమార్‌ను ప్రేరేపించి ముఖ్యమంత్రి జగన్‌పై దాడికి పాల్పడేలా పురిగొల్పారు. విజయవాడలో 'మేమంతా సిద్ధం' యాత్ర సందర్భంగా వివేకానంద పాఠశాల వద్ద దాడికి పాల్పడి సీఎంను హతమార్చాలన్నది కుట్రదారుల పన్నాగం. ముఖ్యమంత్రి జగన్ తలపై సున్నిత భాగంలో పదునైన రాయితో బలంగా దాడి చేయడం ద్వారా హతమార్చాలన్నది ప్రణాళిక' అని పోలీసులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విజయవాడలో జరిగిన హత్యాయత్నం కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. విజయవాడ వడ్డెర కాలనీకి చెందిన వేముల సతీశ్ కుమార్ ఈ హత్యాయత్నానికి పాల్పడినట్టు ఆధారాలతో సహా గుర్తించారు. సీఎం జగన్‌పై హత్యాయత్నం కేసు లో ప్రధాన నిందితుడైన వేముల సతీశ్ మాజీ ఎమ్మెల్యే, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం టీడీపీ నేత బొండా ఉమాతో సన్నిహితంగా ఉంటూ పలు కార్యక్రమాల్లో పాల్గొన్న దృశ్యాలు వెలుగులోకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక ఈ కేసులో ఏ2గా ఉన్న నిందితుడు కూడా బొండా ఉమాకు ప్రధాన అనుచరుడు కావడం గమనార్హం. ముఖ్యమంత్రిని హత్య చేసేందుకు కుట్రదారుల పన్నిన పన్నాగాన్ని పోలీసులు ఆధారాలతో వెలికితీశారు. హత్యాయత్నానికి పాల్పడిన వేముల సతీష్‌ను ప్రధాన నిందితుడు (ఏ1)గా పేర్కొంటూ గురువారం విజయవాడ న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా 14 రోజుల రిమాండ్ విధించింది. సీఎం జగన్‌పై హత్యాయత్నానికి సతీష్‌ను ప్రేరేపించిన మరో కీలక నిందితుడిని ఏ 2గా పేర్కొంటూ, ఈ కుట్ర కోణాన్ని మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉందని పోలీసులు న్యాయస్థానానికి సమర్పించిన రిమాండ్ నివేదికలో పేర్కొన్నారు. కాగా, ఏ2 గా ఉన్న నిందితుడు టీడీపీ మాజీ ఎమ్మెల్యే బొండా ఉమాకు ప్రధాన అనుచరుడు. సెంట్రల్ నియోజవర్గ టీడీపీ బీసీ సెల్‌లో కీలక నేత. అంతేగాక సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ సోషల్ మీడియా విభాగంలోనూ కీలక నేత కావడం గమనార్హం. రిమాండ్ నివేదికలోని ప్రధానాంశాలు ఇవీ....



నిందితుడు వేముల సతీశ్‌కుమార్‌ను కోర్టుకు తీసుకెళుతున్న పోలీసులు



టీడీపీ మాజీ ఎమ్మెల్యే బొండా ఉమాతో సన్నిహితంగా ఉన్న వేముల సతీశ్‌కుమార్

సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు

ముఖ్యమంత్రి జగన్‌పై హత్యాయత్నం కేసు దర్యాప్తులో పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారు. పరిసర ప్రాంతాల్లో సీసీటీవీ ఫుటేజీలు, సీఎం బస్సు చుట్టూ ఏర్పాటు చేసిన కెమెరాల్లో రికార్డ్ అయిన దృశ్యాలు, స్థానికులు తమ సెల్‌ఫోన్లో తీసిన వీడియోలు, కాల్ డేటా తదితర ఆధారాలను విశ్లేషించారు. ఆ ఆధారాలన్నీ హత్యాయత్నం కుట్రలో ఏ1 వేముల సతీష్, ఏ 2 పాత్రను నిర్ధారించాయి.

గతంలోనూ నేర చరిత్ర..

ముఖ్యమంత్రి జగన్‌ను హత్య చేయాలని కుట్రదారులు పన్నాగం పన్నారు. 'మేమంతా సిద్ధం' యాత్రలో ఆయనపై దాడికి పాల్పడి హతమార్చాలన్నది వారి కుట్ర. ముఖ్యమంత్రి తలపై సున్నిత ప్రదేశంలో పదునైన రాయితో దాడి చేసి అంతం చేయాలని పథకం రూపొందించారు. అందుకు విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లోని వివేకానంద స్కూల్ ప్రాంతాన్ని ఎంపిక చేసుకున్నారు. ముఖ్యమంత్రిపై దాడి చేసేందుకు వేముల సతీష్ కుమార్‌ను ఎంపిక చేశారు. గతంలో నేర చరిత్ర కూడా ఉన్న అతడు ఏ2కి కీలక అనుచరుడు. ముఖ్యమంత్రిపై దాడి చేసి హత్య చేయాలని సతీష్‌ను ఏ2 ప్రేరేపించాడు.

ముందే చేరుకుని మాటు వేసి..

కుట్రదారుల పన్నాగాన్ని వేముల సతీష్ అమలు చేశాడు. ముఖ్యమంత్రి జగన్ చేపట్టిన 'మేమంతా సిద్ధం' యాత్ర ఈ నెల 13న విజయవాడలోని అజిత్‌సింగ్‌నగర్‌లోకి ప్రవేశించక ముందే అక్కడికి చేరుకున్నాడు. ఆ ప్రాంతానికి సమీపంలో ఉన్న బ్రిడ్జి వద్ద పదునైన సిమెంట్ కాంక్రీట్ రాయిని సేకరించి జేబులో వేసుకుని వివేకానంద స్కూల్ వద్దకు చేరుకుని మరి కొంతమందితో కలసి మాటు వేశాడు. ఆ రోజు రాత్రి 8.04 గంటలకు సీఎం జగన్ తన వాహనంపై నిలబడి యాత్ర నిర్వహిస్తూ అక్కడికి చేరుకున్న సమయంలో వేముల సతీష్ తన ప్యాంట్ జేబులోని పదునైన సిమెంట్ కాంక్రీట్ రాయిని తీసి సీఎం వైఎస్ జగన్‌పై బలంగా విసిరి దాడికి పాల్పడ్డాడు. అదృష్టవశాత్తూ ఆ సిమెంట్ కాంక్రీట్ రాయి ముఖ్యమంత్రి తలపై సున్నిత భాగంలో కాకుండా ఎడమ కన్ను పైభాగంలో తగలడంతో తృటిలో ప్రాణాపాయం తప్పింది.

తెరవెనుక కుట్రదారులపై దృష్టి

ఈ కుట్ర కోణంపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు న్యాయస్థానానికి నివేదించారు. మరి కొందరు సాక్షులను విచారించడంతోపాటు సాంకేతికపరమైన డేటాను మరింత విశ్లేషించాల్సి ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే గుర్తించిన ఏ2తోపాటు తెరవెనుక ఉన్న ప్రధాన కుట్రదారులపై పోలీసులు దృష్టి సారించారు. కుట్రదారులు ప్రేరేపించడంతోనే వేముల సతీశ్ ముఖ్యమంత్రిపై హత్యాయత్నానికి పాల్పడినట్లు నిర్ధారించారు. అతడిని ప్రేరేపించిన ఏ2ని కూడా గుర్తించారు. ఏ2 పాత్రకి సంబంధించి మరింత సమాచారంతో పాటు అతడి వెనుక ఉన్న కీలక కుట్రదారుల హస్తాన్ని పూర్తి ఆధారాలతో నిగ్గు తేల్చేందుకు పోలీసులు దర్యాప్తులో దూకుడు పెంచారు. ఈ కేసులో త్వరలోనే మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి రానున్నట్లు స్పష్టమవుతోంది. కీలక వ్యక్తుల సహకారం లేకుండా ఈ కుట్రను ఇంత పకడ్బందీగా అమలు చేయడం సాధ్యం కాదని పోలీసులు పేర్కొంటున్నారు.

మధ్యవర్తుల సమక్షంలో అరెస్ట్

దర్యాప్తు బృందాలు ఈ నెల 17 సాయంత్రం 5 గంటల సమయంలో ప్రధాన నిందితుడు వేముల సతీష్‌ను విజయవాడ రాజరాజేశ్వరి పేటలోని కేజీఎఫ్ అపార్ట్‌మెంట్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నాయి. ఈ కేసులో ఇద్దరు ప్రత్యక్ష సాక్షుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అతడి కదలికలపై నిఘా పెట్టి అదుపులోకి తీసుకున్న అనంతరం మధ్యవర్తుల సమక్షంలో అరెస్ట్ చేశారు. నిందితుడి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సతీష్ ఇంట్లో సోదాలు జరిపి హత్యాయత్నానికి పాల్పడిన రోజు అతడు ధరించిన దుస్తులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం భద్రతా కారణాల దృష్ట్యా సతీష్‌ను అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించి లాకప్‌లో ఉంచారు. నిందితుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతోపాటు సీఆర్‌పీసీ 50 కింద నోటీసులు కూడా జారీ చేశారు.

అది ముమ్మాటికీ హత్యాయత్నమే..

- కనుబొమపై కాకుండా తలపై సున్నిత ప్రదేశంలో తగిలి ఉంటే ప్రాణాలకు ముప్పే
- న్యాయస్థానానికి వివరించిన ఏపీపీ
- పోలీసు దర్యాప్తు నివేదికతో ఏకీభవించిన న్యాయస్థానం
- నిందితుడికి 14 రోజుల రిమాండ్.. నెల్లూరు సబ్‌జైలుకు తరలింపు
- కేసును పక్కదారి పట్టించేందుకు డిఫెన్స్ న్యాయవాది వాదనలు
- వాటిని సమర్థంగా తిప్పికొట్టిన ఏపీపీ

సాక్షి ప్రతినిధి, విజయవాడ : సీఎం వైఎస్ జగన్‌పై నిందితుడు విసిరిన పదునైన సిమెంట్ కాంక్రీట్ రాయి కనుబొమపై కాకుండా ముఖ్యమంత్రి తలపై సున్నిత ప్రదేశంలో తగిలి ఉంటే ప్రాణాలకు ముప్పు ఏర్పడేదని పోలీసులు తమ దర్యాప్తు నివేదికలో తేల్చిచెప్పారు. ఈ విషయం నిర్ధారణ అయినందునే ఐపీసీ 307 కింద హత్యయత్నంగా కేసు నమోదు చేసినట్లు వారు పేర్కొనడంతో అందుకు న్యాయస్థానం ఏకీభవించింది. దీంతో నిందితుడు వేముల సతీశ్‌కుమార్‌కు 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం పోలీసులు అతనిని నెల్లూరు సబ్‌జైలుకు తరలించారు. అంతకు ముందు.. ఈ కేసులో నిందితుడిని విజయవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్, మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ న్యాయస్థానంలో హాజరుపరిచినప్పుడు ఇరుపక్షాల న్యాయవాదుల మధ్య వాదనలు వాడివేడిగా సాగాయి. హత్యాయత్నం కేసును పక్కదారి పట్టించేందుకు నిందితుడి తరఫు న్యాయవాది ప్రయత్నించగా.. పోలీసుల తరఫున వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిశోర్ ఆ వాదనలను సమర్థవంతంగా తిప్పికొట్టారు. టీడీపీ సోషల్ మీడియాలో వైరల్ చేసిన వీడియోల ఆధారంగా నిందితుడి తరఫు న్యాయవాది వాదించడం గమనార్హం. ముఖ్యమంత్రికి రాయిదెబ్బ తగలలేదని.. గజమాల ఇనుప వైర్ గీసుకుని గాయమైందని.. పైగా, ఈ దాడికి పాల్పడాలని నిందితుడు సతీశ్‌ను ఎవరూ ప్రేరేపించలేదని వాదించారు. కానీ, ఈ వాదనలను ఏపీపీ కిశోర్ తిప్పికొట్టారు. పోలీసుల రిమాండ్ నివేదికలో పేర్కొన్న అంశాలను ఉటంకిస్తూ పక్కా కుట్రతోనే సీఎం వైఎస్ జగన్‌పై హత్యాయత్నానికి పాల్పడ్డారని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. సీఎం జగన్, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్‌కు తగిలిన గాయాల తీవ్రతపై ప్రభుత్వాసుపత్రి అధికారులు ఇచ్చిన నివేదికను న్యాయస్థానానికి సమర్పించారు. నిందితుడు హత్యాయత్నానికి ఉపయోగించిన పదునైన సిమెంట్ కాంక్రీట్ రాయి సీఎం జగన్ కనుబొమపై కాకుండా తలపై సున్నిత ప్రదేశంలో తగిలి ఉంటే ప్రాణాలకు ముప్పు ఏర్పడేదని నిర్ధారణ అయినందునే ఈ దుర్ఘటనను హత్యయత్నంగా కేసు నమోదు చేసినట్లు వివరించారు.

కుట్రదారుల ప్రేరేపణతోనే..

గతంలో మధ్యప్రదేశ్‌కు చెందిన కేదర్‌యాదవ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా ఏపీపీ ఈ సందర్భంగా ఉదహరించారు. కొందరు కుట్రదారుల ప్రేరేపించడంతోనే నిందితుడు వేముల సతీశ్ సీఎం జగన్‌పై హత్యాయత్నానికి పాల్పడ్డారని పోలీసుల దర్యాప్తులో ఆధారాలతో సహా వెల్లడైందన్నారు. నిందితుడు సతీష్ మైనర్ అని అతని తరఫు న్యాయవాది వాదనను ఏపీపీ కిశోర్ తప్పని నిరూపించారు. పోలీసులు ముందుగానే నిందితుడు సతీష్‌కు కార్పొరేషన్ జారీచేసిన జనన ధృవీకరణ పత్రాన్ని న్యాయస్థానానికి సమర్పించారు. దాని ఆధారంగా నిందితుడికి 19 ఏళ్లు ఉన్నట్లుగా తేలిపోయింది. దీంతో న్యాయస్థానం సతీశ్‌కు 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం.. భద్రతా కారణాల దృష్ట్యా అతనిని పోలీసులు నెల్లూరు సబ్‌జైలుకు తరలించారు. ఈ కేసులో మరింత సమాచారాన్ని రాబట్టేందుకుగాను నిందితుడు సతీశ్‌ను పోలీస్ కస్టడీకి కోరుతూ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయాలని పోలీసులు భావిస్తున్నట్టు సమాచారం.

పక్కా ప్రణాళికతోనే సీఎం జగన్‌పై హత్యాయత్నం

- బొండా ఉమా పాత్ర ఉంటే దర్యాప్తులో తేలుతుంది
- డ్రామా అంటున్న పవన్ కళ్యాణ్ రాయితో కొట్టించుకోగలరా?
- వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి
- యూఎస్‌ఏ ఎన్నారైలు సమకూర్చిన ప్రచార రథాలు ప్రారంభం



సాక్షి, అమరావతి: పక్కా ప్రణాళికతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై విజయవాడలో హత్యాయత్నానికి తెగబడ్డారని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు(ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. తాము ఆది నుంచి చెబుతున్నదే పోలీసుల దర్యాప్తులో కూడా తేలిందని అన్నారు. ఆయన గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ లక్ష్యంగా గురిపెట్టి రాయితో కొట్టారని, ఆ రాయి అత్యంత వేగంగా సీఎం జగన్ ఎడమ కంటి కనుబొమ్మకు తగిలి, పక్కనే ఉన్న మాజీ మంత్రి వెలంపల్లి కంటికి తగిలిందన్నారు. సీఎం జగన్‌కు కొద్దిగా కింద కణతకు తగిలి ఉంటే ప్రాణాలకు ప్రమాదం జరిగేదని చెప్పారు. ఇదంతా డ్రామా అంటున్న పవన్ కళ్యాణ్ కానీ టీడీపీ నేతలు కానీ గురిపెట్టి రాయితో కొట్టించుకోగలరా అని నిలదీశారు. సీఎం జగన్‌పై హత్యాయత్నం కేసులో బొండా ఉమాను ఎందుకు ఇరికిస్తారని, ఇందులో ఆయన పాత్ర ఉంటే దర్యాప్తులో తేలుతుందని చెప్పారు. నేరం చేసిన వాడు ఎవరైనా అతన్ని ఇరికించాలని చూస్తున్నారని చెబితే దానిలో హేతుబద్ధత ఉంటుందా అని నిలదీశారు. పోలీసుల దర్యాప్తులో బొండా ఉమా లేదా అంతకంటే పైన ఉన్నవారు లేదా దిగునవ ఉన్న వాళ్ల పాత్ర ఉన్నట్లు తేలితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి అంతటి వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని సామాన్యుడు ఎవరైనా గురిపెట్టి రాయితో కొట్టడానికి సాహసిస్తారా అని ప్రశ్నించారు. అందుకే ఈ హత్యాయత్నం వెనుక కుట్ర ఉందన్నారు. దాడి చేసిన వారి వెనుక ఎవరైనా పెద్ద వ్యక్తి ఉండి ఉండాలని, లేదంటే రెచ్చగొట్టైనా ఉండాలని అన్నారు.

జగన్ మళ్లీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడం తథ్యం

మరోసారి చారిత్రక విజయంతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి, పేదింటి భవిష్యత్తును, రాష్ట్రాన్ని మరింత గొప్పగా మార్చేందుకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, సీఎం వైఎస్ జగన్ చేస్తున్న మహాయజ్ఞంలో ఎన్నారైలు భాగస్వాములవడం హర్షణీయమని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రచారం కోసం యూఎస్ఏకి చెందిన ఎన్నారైలు సమకూర్చిన 13 ప్రచార రథాలను తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం వద్ద సజ్జల గురువారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్, జగన్ అభిమానులు వీటిని స్వచ్ఛందంగా అందించారని చెప్పారు. రాష్ట్రంలో 58 నెలలుగా జరిగిన సంక్షేమం, అభివృద్ధి మరో ఐదేళ్ళు కావాలని ప్రజలతోపాటు ఎన్నారైలు కూడా కోరుకుంటున్నారని చెప్పారు. సీఎం జగన్ విజయాన్ని తమ విజయంగా అనుకుంటున్న ఎన్నారైలను చల్లా మధు బృందం సమన్వయం చేసి, వారు సమకూర్చిన ఈ వాహనాలను ఇక్కడకు తెచ్చారన్నారు. సీఎం జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు జరిగిన మేలును ఈ రథాలలో ప్రదర్శిస్తామన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించబోతోందని, మరోసారి ముఖ్యమంత్రిగా సీఎం జగన్ ప్రమాణస్వీకారం చేస్తారనే ఊపు రాష్ట్రమంతటా కనిపిస్తోందని చెప్పారు.

సంచలనాత్మక కేసును ఛేదించాం
పోలీస్ కమిషనర్ టీకే రాణా వెల్లడి



సాక్షి ప్రతినిధి, విజయవాడ: సీఎం వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసును ఛేదించినట్లు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టీకే రాణా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 13న విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లోని వివేకానంద స్కూల్ వద్ద సీఎం జగన్‌పై నిందితుడు వేముల సతీశ్‌కుమార్ హత్యాయత్నానికి పాల్పడ్డాడని ఆయన వివరించారు. ఈ ఘటనలో.. మరో బాధితుడు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సెక్షన్–307 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. నిందితుడిని గుర్తించేందుకు ఇద్దరు ఏడీసీపీలతో ఎనిమిది ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశామన్నారు. ఘటన జరిగిన తర్వాత నిందితుడిని పట్టుకునేందుకు సీసీ ఫుటేజీ, సెల్‌ఫోన్ రికార్డింగ్ అనాలసిస్, డవర్ డంప్ అనాలసిస్ చేసి అనుమానితులను విచారించడంతో పాటు ప్రత్యక్ష సాక్షుల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశామని ఆయన పేర్కొన్నారు. క్లూస్ టీం, నిఘా బృందాలు సేకరించిన ఆధారాలు, 50 సీసీ ఫుటేజీలను విశ్లేషించిన అనంతరం 100 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. ప్రత్యక్ష సాక్షులను సమగ్రంగా విచారించి అతితక్కువ సమయంలో సంచలనాత్మకమైన ఈ కేసును ఛేదించినట్లు కమిషనర్ టీకే రాణా వెల్లడించారు. ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడైన వేముల సతీశ్‌కుమార్ అలియాస్ సత్తిని అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. వడ్డెర కాలనీలో నివాసముండే సతీశ్ భవన నిర్మాణ కార్మికుడని.. సీఎం జగన్‌పై కాంక్రీట్ రాయితో అతను హత్యాయత్నానికి పాల్పడినట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు. సతీశ్‌ను గురువారం కోర్టులో హాజరుపరిచామని.. న్యాయస్థానం 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో నెల్లూరు సబ్ జైలుకు తరలించామని రాణా వివరించారు.

రాష్ట్రానికి మీ కూటమి చేసిన మేలేమిటి?

చంద్రబాబు, పవన్ విషం చిమ్ముతూ ఊరూరా తిరుగుతున్నారు : పేర్ని నాని



సాక్షి, అమరావతి: 2014 నుంచి ఐదేళ్లు అధికారంలో ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బీజేపీ కూటమి రాష్ట్రానికి ఏం మేలు చేసిందో చెప్పే ధైర్యం ఉందా అని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) సవాల్ విసిరారు. జన్మభూమి కమిటీలతో అద్భుతమైన పరిపాలన చేశామని, మళ్లీ అధికారంలోకి వస్తే ఆ కమిటీలు తెస్తామని చెప్పగలరా అని నిలదీశారు. ఆ దమ్ము లేకే సీఎం జగన్ ఏర్పాటు చేసిన ఉత్తమమైన వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామంటున్నారని అన్నారు. ఇదీ చంద్రబాబు, పవన్ దిగజారుడు రాజకీయమని చెప్పారు. గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం జగన్‌పై చంద్రబాబు, పవన్ విషం చిమ్ముతూ ఊరూరా తిరుగుతున్నారని విమర్శించారు. సీఎం జగన్ రాష్ట్రంలోని కోట్లాది మందికి రూ.2.70 లక్షల కోట్లు నేరుగా ఆర్థిక పరిపుష్టి కలగజేస్తే ఈ రాష్ట్రం శ్రీలంక అవుతుందని, ఈ ప్రభుత్వం రద్దయిపోతుందని అన్న ఈ మూడు పార్టీలు ఇప్పుడు సీఎం జగన్ పథకాలనే కాపీ కొడుతున్నాయని చెప్పారు. ఇప్పటికే రూ.6 లక్షల కోట్ల హామీలు ఇచ్చారని, ఇంకా ఇస్తారని అన్నారు. 2014లో పవన్, మోదీ ఫోటోలేసి ఇంటింటికి వెళ్లి పంచిన హామీలన్నీ అమలు చేసినట్లు చంద్రబాబు ప్రజలతో చెప్పించగలరా అని ప్రశ్నించారు. సీఎం జగన్‌ని వారు ఎంత మాటైనా అనొచ్చని, తిరిగి వారిని తాము ఏమైనా అంటే ఏడుపులా అని అన్నారు. ఆడియో ఫంక్షన్‌లో పవన్ ఎందుకు తన గురించి నోరు జారారని నిలదీశారు. మీరు చెప్పుతో కొడతానంటే, మాకూ రెండు చెప్పులున్నాయని చెప్పానని అన్నారు. జడ్జితో మాట్లాడి తోట త్రిమూర్తులుకి బెయిల్ ఇప్పించారని అబద్ధం చెప్పారన్నారు. శిరోముండనం కేసు 1996లో జరిగిందని, అప్పుడు తోట త్రిమూర్తులు ఉన్నది టీడీపీలోనే అని చెప్పారు. ఈ కేసులో ముద్దాయిగా ఉన్నప్పుడు టీడీపీ నుంచి పోటీ చేశారన్నారు. టీడీపీలో ఉన్నప్పుడు త్రిమూర్తులు మంచోడు, మా పార్టీలో ఉంటే చెడ్డోడా అని ప్రశ్నించారు. నిజాయితీగా వాస్తవాలు చెప్పే సీఎం జగన్ కావాలా? పంజా చేతికి చిక్కే వరకూ సాధుజంతువులా నటించే చంద్రబాబు కావాలా ఉద్యోగులు ఆలోచించుకొని అడుగులు వేయాలని సూచించారు.

వాసవీ అమ్మవారి వద్ద ప్రమాణం చేద్దామా?

మచిలీపట్నంలో బాబు మాట్లాడిన ప్రతి మాటా అబద్ధమేనని పేర్ని నాని చెప్పారు. తమ నియోజకవర్గ నేత కొల్లు రవీంద్ర ఏ అబద్ధం చెవిలో చెబితే బాబు అది మాట్లాడారన్నారు. రాం నితీష్ అనే వ్యక్తి మాల్ కట్టుకుంటే ఎన్వోసీ ఇవ్వడానికి తాను లంచం అడిగినట్లు అతనితో చెప్పించాలని చాలెంజ్ చేశారు. తమ్ముని వారి సత్రం ఆక్రమించినట్లు ఆర్యవైశ్య సమాజంలో క్రియాశీలకంగా ఉన్న ఏ ఒక్క సభ్యుడితోనైనా చెప్పించాలని అన్నారు. కొల్లు రవీంద్ర, ఇతర నేతలు వస్తే వాసవీ అమ్మవారి వద్ద ప్రమాణం చేద్దామన్నారు. తన రాజకీయ జీవితంలో పాపపు సొమ్ము రూపాయి కూడా ముట్టుకోలేదన్నారు. కొల్లు రవీంద్ర ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ట్రాన్స్‌ఫర్లలో డబ్బులు దండుకుంటున్నాడని ఆంధ్రజ్యోతి పత్రికలోనే రెండు సార్లు రాశారని చెప్పారు. కొల్లు లంచగొండితనాన్ని బాబే భరించలేకపోయారని, మంత్రి పదవి పీకేస్తానంటే.. కాళ్లపై పడటంతో ఎలాంటి ఫైల్స్ రాని న్యాయ శాఖ, స్పోర్ట్స్ మంత్రిగా ఇచ్చారన్నారు.

కృష్ణమూర్తిపై కిరాతకంగా మాట్లాడతారా?

2019 ఎన్నికల షెడ్యూల్‌కు ముందు బందర్ పోర్టుకు చంద్రబాబు చేసింది మోసపు శంకుస్థాపన అని, ఆ పేరుతో రూ.8.60 కోట్లు దోచేశారని చెప్పారు. జీవో 217 ద్వారా మత్స్యకారులకు ఏం అన్యాయం జరిగిందో బాబు చెప్పాలన్నారు. తన కుమారుడు, నవ యువకుడు పేర్ని కృష్ణమూర్తి మొదటిసారి పోటీ చేస్తుంటే, అతన్ని ప్రజలు గుర్తిస్తే, 75 ఏళ్ల వయసొచ్చిన చంద్రబాబు కిరాతకంగా మాట్లాడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాసేవ చేయాలనే బలమైన ఆకాంక్షతో తన కుమారుడు రాజకీయాల్లోకి వచ్చి నాలుగేళ్లవుతోందని, కరోనా సమయంలో ఎంతో సేవ చేసి ప్రజల మన్ననలు పొందాడని తెలిపారు.

టీడీపీకి ఓటేస్తే.. బీజేపీకి వేసినట్టే..

- టీడీపీ భుజంపై గన్ పెట్టి ముస్లిం సమాజంపైకి గురిపెట్టిన బీజేపీ
- ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నాగుల్ మీరా

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఉనికే లేని బీజేపీని టీడీపీ నెత్తిన పెట్టుకుని మతతత్వ రాజకీయాలకు ఊపిరిపోస్తోందని, ఏపీలో టీడీపీకి ఓటేస్తే.. బీజేపీకి వేసినట్టేనని ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా ఆందోళన వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ అనైతిక పొత్తుపై స్పందించిన ఆయన గురువారం 'సాక్షి'తో మాట్లాడారు. ఏపీలో టీడీపీ భుజంపై గన్ పెట్టిన బీజేపీ దానిని.. ముస్లిం సమాజంపైకి గురిపెట్టిందన్నారు. సీఏఏ, ఎన్ఆర్సీ, ఎన్‌పీఆర్ చట్టాలతో దేశంలో ముస్లింల ఉనికికే ప్రమాదం తెచ్చిన బీజేపీతో టీడీపీ జత కట్టడం ముస్లి సమాజానికి చేటు తేవడమేనన్నారు. ఉమ్మడి పౌరస్మృతి(యూనిఫామ్ సివిల్ కోడ్) చట్టాన్ని అమలు చేసి ముస్లిం షరీయ చట్టాన్ని కనుమరుగు చేస్తారన్నారు. దీని వల్ల ముస్లిం ఆస్తి పంపకాలు, నిఖా వంటి అనేక కీలక అంశాల్లో ఇబ్బందులు తప్పవని ఆందోళన వ్యక్తం చేశారు. ముస్లింలకు వైఎస్సార్ ఇచ్చిన 4 శాతం(బీసీ–ఈ)రిజర్వేషన్‌ను పూర్తిగా ఎత్తివేస్తామని ఇప్పటికే కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, మరో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించారని, అదే జరిగితే ఏపీలోనూ ముస్లింల పిల్లలకు విద్య, ఉద్యోగాల్లో తీవ్ర నష్టం జరుగుతుందని చెప్పారు. ముస్లిం సంప్రదాయమైన హిజాబ్(బుర్ఖా)ను పూర్తిగా నిషేధిస్తారని చెప్పారు. వక్ఫ్ చట్టాన్ని రద్దు చేసి ముస్లింల అభ్యున్నతి కోసం ఉన్న వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేయడానికి బీజేపీ ప్రధాన అజెండాలో టీడీపీ పాలుపంచుకుంటోందని దుయ్యబట్టారు. బీజేపీ–టీడీపీ కూటమి అధికారంలోకొస్తే ముస్లింలపై దేశ ద్రోహం కేసులు పెరుగుతాయన్నారు. సీఎం జగన్ అన్ని విధాలా ముస్లింలను ఆదరించారని చెప్పారు. ఉపముఖ్యమంత్రి, మండలి డిప్యూటీ చైర్మన్, ముగ్గురికి ప్రభుత్వ సలహాదారులుగా అవకాశం ఇవ్వడంతో పాటు ఎంతోమందికి స్థానిక ప్రభుత్వాల్లో అవకాశం కల్పించారన్నారు. జగన్‌తోనే ముస్లిం సమాజానికి భద్రత, మేలు ఉంటాయని నాగుల్ మీరా స్పష్టం చేశారు.

సీజేను కలిసిన ఏపీ బార్ నూతన కౌన్సిల్



జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ను సత్కరిస్తున్న బార్ కౌన్సిల్ చైర్మన్, వైస్ చైర్మన్

సాక్షి, అమరావతి: ఏపీ బార్ కౌన్సిల్ చైర్మన్, వైస్ చైర్మన్లుగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన ఎన్.ద్వారకనాథ్‌రెడ్డి, ఎస్.కృష్ణమోహన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్మన్, వైస్ చైర్మన్‌గా ఎన్నికైనందుకు ద్వారకనాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌లను జస్టిస్ ఠాకూర్ అభినందించారు. ఈ సందర్భంగా వారు న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను సీజే దృష్టికి తీసుకొచ్చారు.

ఏపీ నిట్ రెగ్యులర్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ దిలీప్

తాడేపల్లిగూడెం: ఏపీ నిట్ రెగ్యులర్ డైరెక్టర్‌గా దిలీప్ ఆర్.పేష్వే నియమితులయ్యారని రిజిస్ట్రార్ పి.దినేష్ శంకరరెడ్డి గురువారం తెలిపారు. ఈ మేరకు మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. నాగపూర్ ఎన్ఐటీలో మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ దిలీప్ త్వరలో బాధ్యతలు తీసుకుంటారని తెలిపారు.

విద్య, వైద్యం, ఉపాధితోనే నిజమైన అభివృద్ధి

ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి అజేయ కల్లం



సదస్సులో మాట్లాడుతున్న అజేయ కల్లం

భీమవరం/భీమవరం (ప్రకాశం చౌక్): భవనాలు నిర్మించడం, కాలువలు తవ్వడమే అభివృద్ధి కాదని.. అట్టడుగు వర్గాలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు లభిస్తేనే నిజమైన అభివృద్ధి అని ఏపీ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు అజేయ కల్లం అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పీసీఆర్ కల్యాణ మండపంలో గురువారం 'ఓపెన్ మైండ్ ఫర్ బెటర్ సొసైటీ' ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ నాడు–నేడు సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తన ఉద్యోగానుభవంలో సంక్షేమం, అభివృద్ధి రెండూ చేసిన ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలోనే రెండేళ్లు కరోనా విపత్తు వల్ల తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వచ్చిందన్నారు. మిగిలిన మూడేళ్ల కాలంలో ఒక పక్క పేదలకు సంక్షేమం, మరోపక్క రాష్ట్రంలో శాశ్వత అభివృద్ధి ప్రణాళికలు రచించారని తెలిపారు. ఐదేళ్లలో సంక్షేమం, అభివృద్ధి రెండూ సమపాళ్లలో జరిగాయనేందుకు ఉదాహరణ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, 17 మెడికల్ కళాశాలలు, గ్రామ, వార్డు సచివాలయ భవనాలు, విలేజ్ క్లినిక్‌లు, ఆస్పత్రి భవనాలు అని వివరించారు. చంద్రబాబు హయాంలో పేదరికం నిష్పత్తి 7.7 శాతం ఉంటే.. జగన్ పాలనలో 4.19 శాతానికి తగ్గిందన్నారు. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి కేవలం రూ.3 వేల కోట్ల పెట్టుబడులు వస్తే.. గడచిన ఐదేళ్లలో రాష్ట్రానికి రూ.78 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. నాడు–నేడు పథకం ద్వారా 45,975 ప్రభుత్వ పాఠశాలలను రూ.18 వేల కోట్లతో అభివృద్ధి చేశారన్నారు.

ఓపెన్ మైండ్‌తో చర్చించాలి

ఓపెన్ మైండ్ ఫర్ బెటర్ సొసైటీ చైర్మన్, ఏపీ ఉన్నత విద్యా రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ ఎస్.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు పాలనలో 34వేల ఉద్యోగాలు ఇస్తే.. జగన్ పాలనలో 2.7 లక్షల ఉద్యోగాలు కల్పించారని వివరించారు. 2018–19 వరకు స్థూల రాష్ట్ర ఉత్పత్తి రూ.7,90,800 కోట్లయితే 2023–24లో రూ.11,66,000 కోట్లు అని చెప్పారు. తలసరి ఆదాయం 2018–19లో రూ.1.54 లక్షల కోట్లు అయితే 2023–24లో రూ.2.20 కోట్లకు పెరిగిందన్నారు. ఆర్‌టీఐ మాజీ కమిషనర్, ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు మాట్లాడుతూ.. గత పాలనతో పోలిస్తే మన రాష్ట్రంలో పేదరికం 50 శాతం తగ్గిందన్నారు. పేదల పిల్లలు ఇంజనీరింగ్, ఎంబీబీఎస్, మాస్టర్ డిగ్రీ వంటి ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధిస్తున్నారని, దీనిని మేధావులు గుర్తించాలని కోరారు.

ఏ నోట విన్నా 'ఏపీ నీడ్స్ జగన్' మాటే

- అభివృద్ధి అంటే ఏమిటో ఐదేళ్లల్లో జగన్ చేసి చూపించారు
- వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం
- సినీ నిర్మాత కోన వెంకట్



బాపట్ల టౌన్: రాష్ట్రంలో ఎవరినోట విన్నా 'ఏపీ నీడ్స్ జగన్' అనే మాటే వినిపిస్తోందని సినీ నిర్మాత కోన వెంకట్ అన్నారు. గురువారం బాపట్లలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. గడచిన ఐదేళ్లలో అభివృద్ధి అంటే ఏమిటో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపించారన్నారు. ప్రతి గ్రామంలో కనీసం ఐదు ప్రభుత్వ భవనాలను నిర్మించి.. పరిపాలనను గ్రామస్తుల ముంగిటకే తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ముఖ్యంగా వైఎస్ జగన్ తెచ్చిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమని కొనియాడారు.

బాపట్లలో ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్

బాపట్లలో సినీ స్టూడియో ఏర్పాటుతోపాటు దానికి అనుబంధంగా ఏర్పాటు చేసే ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా బాపట్లను సినీ పరిశ్రమలో ఒక భాగం చేస్తామన్నారు. ఇక్కడ రూపుదిద్దుకోబోతున్న సినీ రంగ అనుబంధ పరిశ్రమల ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కళామతల్లి ముద్దుబిడ్డలకు చిరునామాగా విరాజిల్లుతున్న బాపట్ల ప్రాంతంలో సినీ అనుబంధ పరిశ్రమల ఏర్పాటు ఆలోచన సంతోషాన్ని కలిగించిందన్నారు.

వారితో అను: 'నిశ్చయంగా, నా ప్రభువు తాను కోరిన వారికి జీవనోపాధిని పుష్కలంగా ప్రసాదిస్తాడు, మరియు (తాను కోరిన వారికి) మితంగా ఇస్తాడు. కాని చాలా మందికి ఇది తెలియదు.'

– ఇస్లాం ధర్మం

సాక్షి

శుక్రవారం, 19 ఏప్రిల్ 2024

హర్షం నింపే వర్షపు వార్త!

దేశమంతటా ఎండలు మండుతూ, ఉక్కపోతతో జనం చమటలు కక్కుతున్న సమయంలో చల్లటి కబురు. ఈ ఏడాది నైరుతీ ఋతుపవనాలు సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం తెస్తాయట. జూన్‌లో వచ్చే ఋతుపవనాల గురించి భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తాజాగా వెల్లడించిన తొలి అంచనా ఇది. సాధారణంగా జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో దేశంలో సగటున 87 సెంటీమీటర్ల వర్షపాతం కురుస్తుంది. కానీ, ఈ ఏడాది అదే సమయంలో అంతకన్నా 6 శాతం ఎక్కువగా వర్షం పడుతుందట! నీటిపారుదల వసతులు ఎంత మెరుగుపరిచినప్పటికీ, నైరుతీ ఋతుపవనాల సమయంలో వర్షాలు బాగా పడడం ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయోత్పత్తికి చాలా కీలకం. అదను లేని వానలు, వర్షాభావ పరిస్థితుల వల్ల కొత్త చీడపీడలు, పంట తెగుళ్ళు వచ్చే ప్రమాదం ఉంటే, అందుకు భిన్నంగా మంచి వర్షాల వల్ల పంటలు బాగా పండి, ఉత్పత్తి పెరుగుతుంది. అధిక ఉత్పత్తితో ఆహార ద్రవ్యోల్బణం తగ్గుతుంది. అధిక ధరలతో అల్లాడుతున్న సామాన్యుడికి ఊరట లభిస్తుంది. వ్యవసాయ ఉత్పత్తుల సరఫరాదారుగా ఉన్న పేరును తగ్గించుకుంటూ, ఎగుమతులపై తరచూ నిషేధాలు విధిస్తున్న మన దేశానికి ఆ బాధ తప్పుతుంది. ఇన్ని కారణాల వల్లనే అధిక వర్షపాతపు ఐఎండీ ప్రాథమిక అంచనాతో అంతటా ఆనందం వెల్లివిరుస్తోంది.

గడచిన 2023లో దేశంలో ఋతుపవనాల ప్రభావం అంతంతమాత్రంగా సాగి, 5.6 శాతం మేర వర్షపాతం లోటు ఏర్పడింది. ఖరీఫ్ పంటలు దెబ్బతిన్నాయి. ఈసారి వర్షానికి లోటుండదనీ, సాధారణం కన్నా ఎక్కువగానే వర్షాలు కురుస్తాయనీ అనడం సాంత్వన. మబ్బులు ఏర్పడకుండా చేసి, వర్షపాతాన్ని నిరోధించే ఎల్ నినో పరిస్థితులున్నాయనీ, వర్షాభావంతో కరవు రావచ్చనీ వినిపిస్తున్న సమయంలో ఐఎండీ అంచనా అన్ని వర్గాలకూ ఓ తీపికబురు. 'ఎల్ నినో' బలహీనపడ్డాక, దానికి పూర్తిగా వ్యతిరేకమైన 'లా నినా' పరిస్థితులు ఏర్పడడంతో భారత ఉపఖండంపై ఋతుపవనాలు బలంగా వ్యాపిస్తాయని ఆశిస్తున్నారు. హిందూ మహాసముద్రంలో అనువైన డైపోల్ పరిస్థితులు (తూర్పు హిందూ మహాసముద్రంతో పోలిస్తే అరేబియా సముద్రంలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవడం), ఉత్తరార్ధ గోళంలో సాధారణం కన్నా తక్కువ మంచు లాంటివి కూడా తోడై, వర్షపాతానికి సానుకూలంగా ఉంటాయట. అయితే చిన్న మెలిక ఏమిటంటే ఈ తొలి అంచనా ప్రకారం నైరుతీ ఋతుపవనాలు అన్ని ప్రాంతాలకూ ఒకే విధంగా విస్తరించకపోవచ్చు. ఈశాన్య, వాయవ్య, తూర్పు ప్రాంతాల్లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతమే నమోదు కావచ్చట!

హెచ్చుతగ్గులు ఎలా ఉన్నా మొత్తం మీద ఐఎండీ అంచనా నిజమై, ఋతుపవనాలు చురుగ్గా ఉండి, మంచి వర్షాలు పడితే అనేక విధాల లాభం. ఇప్పటికీ మనది ప్రధానంగా వ్యవసాయాధార దేశం. మన దేశంలోని శ్రామికశక్తిలో దాదాపు 46 శాతం మంది వ్యవసాయ రంగంలోనే ఉన్నారు. ఒకవేళ నిరుటి లానే ఈ ఏడాదీ సరైన వర్షాలు లేకుంటే, ఇప్పటికే తగ్గిన గ్రామీణ ఆదాయాలు మరింత పడిపోతాయి. అదే గనక సమృద్ధిగా వర్షాలు కురిస్తే భూగర్భ జలాలు పెరుగుతాయి. దేశంలో మొత్తం సాగునీటి పారుదలలో 60 శాతం బోరు బావుల ద్వారా జరుగుతున్నదే. అందులోనూ ఏటా నైరుతీ ఋతుపవనాల సమయంలోనే నూటికి 75 పాళ్ళు ఈ భూగర్భ జలాలు పుంజుకుంటాయి. అందుకే, ఈ వర్షాలు కీలకం. అలాగే, అధిక వర్షపాతంతో తాగునీటి కొరత తీరుతుంది. బెంగుళూరు నీటి కొరత లాంటి దృశ్యాలు కనిపించవు. రిజర్వాయర్లు నిండి జలవిద్యుదుత్పత్తి హెచ్చవుతుంది. అందువల్లనే ఈసారి వర్షాలు బాగుంటాయన్న అంచనా వెలువడగానే ఆశలు మోసులెత్తుతున్నాయి.

ప్రతిసారీ పరిస్థితులు ఆశాజనకంగా ఉండకపోవచ్చు. వ్యవసాయానికై అతిగా ఋతుపవనాల్ని నమ్ముకోవడమూ ఏటా అదృష్టపరీక్షే అవుతుంది. కాబట్టి, ఈసారి వర్షాలు బాగుంటాయి కదా అని ఊరుకోకుండా, వర్షపాతంలో ప్రాంతీయ మార్పులకు అతీతంగా పురోగమించడానికి చేయగలిగిందేమిటో ఆలోచించాలి. అలాగని భూగర్భ జలాల అతి వినియోగమూ నష్టమే. మన జలవినియోగ పద్ధతులపై పర్యాలోచన జరపాలి. అనూహ్య వాతావరణ మార్పులు సంభవిస్తున్న వేళ దీర్ఘకాలిక సవాళ్ళు తప్పవు. గత ఏడాది 365 రోజుల్లో 318 రోజులు దేశంలో ఏదో రకంగా భీకర వాతా వరణ ఘటనలు నమోదయ్యాయి. దాదాపు 22.1 లక్షల హెక్టార్ల పంట భూమి దెబ్బతింది. ఆస్తినష్టం, ప్రాణనష్టం సంభవించింది. ఈ ఏప్రిల్ మొదటికి మన ప్రభుత్వం వద్ద 75 లక్షల టన్నుల గోదుమలే ఉన్నాయి. గడచిన 16 ఏళ్ళ కాలంలో ఈ సమయానికి ఇంత తక్కువ నిల్వలుండడం ఎన్నడూ లేదు. ఇలాంటి కారణాల వల్లనే... వచ్చే ఋతుపవనాలు, ఆపైన వచ్చే ఖరీఫ్ దిగుబడి కీలకమయ్యాయి.

లోటు వర్షపాతం వల్ల వ్యవసాయ రంగమే కాదు, సాధారణ జీవనమూ దెబ్బతింటుంది. గత ఏడాది వర్షాలు సరిగా లేక 2022తో పోలిస్తే రిజర్వాయర్లలో నీటిమట్టం 19 శాతం తగ్గింది. ఇది దశాబ్దకాలపు సగటు కన్నా 8 శాతం తక్కువ. ప్రస్తుతం దేశంలోని సగం ప్రధాన రిజర్వాయర్లలో నీటిమట్టం 40 శాతం కన్నా తక్కువే ఉందని కేంద్ర జలసంఘం చెబుతోంది. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది దండిగా వానలు కురిస్తే ఆ వాన నీరు వృథా కాకుండా భూగర్భ నీటిమట్టాలు పెరిగేలా ప్రతి నీటిబొట్టునూ ఒడిసిపట్టాలి. జలాశయాలన్నీ నిండుకుండల్లా కళకళలాడేలా చూసుకోవాలి. ఏటేటా వర్షం కోసం ఆశగా ఆకాశం వైపు చూడడం కాకుండా, దీర్ఘకాలిక జలసంరక్షణ విధానాలను ఆశ్రయించడం మేలు. అధిక నీటి వసతి అవసరమయ్యే వ్యవసాయ పద్ధతుల నుంచి క్రమంగా పక్కకు జరగాలి. మరో నెలలో ఐఎండీ నుంచి రెండో అంచనా వెలువడుతుంది. దానితో ఈసారి వర్షంపై మరింత స్పష్టత వస్తుంది. ఈలోగా విధాన నిర్ణేతలు అన్నిటికీ సిద్ధం కావడం తెలివైన పని.

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు చైత్ర మాసం, **తిథి:** శు.ఏకాదశి రా.8.45 వరకు, తదుపరి ద్వాదశి, **నక్షత్రం:** మఖ ఉ.11.54 వరకు, తదుపరి పుబ్బ, **వర్జ్యం:** రా.8.45 నుండి 10.32 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.14 నుండి 9.05 వరకు, తదుపరి ప.12.23 నుండి 1.14 వరకు, **అమృతఘడియలు:** ఉ.9.16 నుండి 10.43 వరకు.

సూర్యోదయం: 5.46
సూర్యాస్తమయం: 6.12
రాహుకాలం: ఉ.10.30 నుండి 12.00 వరకు
యమగండం: ప.3.00 నుండి 4.30 వరకు

ముసుగులో గుద్దులాట కొనసాగేనా?

విశ్లేషణ



నవదీప్ సూరి

ఒకవైపు ఇజ్రాయెల్... మరోవైపు ఇరాన్, దాని భాగస్వాములు, ప్రచ్ఛన్న ప్రతినిధుల మధ్య సాగుతున్న ముసుగులో గుద్దులాటను ఒక స్థాయి వరకే కొనసాగించవచ్చు. ఏప్రిల్ 13 రాత్రి ఇజ్రాయెల్ వైపుగా కమికేజ్ డ్రోన్లు, క్షిపణులను ఇరాన్ ప్రయోగించడంతో ఆ తెర తొలగింది. తన 'జియోనిస్ట్ శత్రువు'కు వ్యతిరేకంగా నాలుగున్నర దశాబ్దాల ఆవేశపూరిత వాగాడంబరం సాగించిన ఇరాన్ నిజానికి ఇజ్రాయెల్ భూభాగంపై దాడి చేయడం ఇదే మొదటిసారి. దీంతో లక్ష్మణరేఖను దాటినట్లయింది. ఇజ్రాయెల్ ప్రతీకారదాడి ఈ ప్రాంతాన్ని అగాథంలోకి తోస్తుంది. కానీ నిజంగా పరిస్థితి అలా ఉందా? మనం చాలా కాలంగా చూస్తున్న ముసుగులో గుద్దులాట నాటకంలో సరికొత్త అంకాన్ని చూస్తున్నామా అనేది ప్రశ్న.

ప్రస్తుతం ఏడవ నెలలో అడుగుపెట్టిన గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం, ఏ సమయంలో అయినా విస్తృతమైన ప్రాంతీయ పెనుమంటగా మారే ప్రమాదాన్ని కలిగివుంది. అయితే, పాలస్తీనా సమస్య పరిష్కారానికి మద్దతుగా ఇరాన్ తరచుగా చేసే తీవ్రమైన బెదిరింపుతో కూడిన ఆగ్రహ ప్రకటనలు, ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్న ఒక అంతర్లీన వాస్తవాన్ని దాచిపెడుతున్నాయి. దాని అత్యున్నత నాయకుడైన అయతొల్లా అలీ ఖొమేనీ నేతృత్వంలోని ఇస్లామిక్ రిపబ్లిక్ ప్రభుత్వం వాస్తవానికి చాలా జాగ్రత్తగానూ, ప్రమాదాన్ని కోరి ఆహ్వానించని తత్వంతోనూ సాగుతోంది. పైగా ముఖాముఖి ఘర్షణకు అది పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దాడి నిరోధం దిశగా ఇరాన్ ఇష్టపడే విధానం ఏమిటంటే, స్నేహపూర్వకంగా లేని దేశాలకు హెచ్చరికలను పంపడానికి తన ప్రతినిధుల (ప్రాక్సీలు) ద్వారా అసమాన యుద్ధంలో దాని అధునాతన సామర్థ్యాలను అమలు చేయడమే. ఒక పాత హిందీ పాటలోలా 'అర్థమయ్యేవాళ్లకు అర్థమైంది' అనేది దాని కార్యచరణ సూత్రం.

తెహ్రాన్ లేదా దాని ఖుద్స్ బలగాలను హమాస్ దాడులతో అనుసంధానించడానికి తగిన నిర్ధారిత సాక్ష్యాధారం లేనప్పటికీ, అక్టోబరు 7న హమాస్ చేసిన దాడి వెనుక ఇరాన్ హస్తం ఉందని చాలామంది ఊహించారు. గాజాకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ తన విధ్వంసక దాడిని ప్రారంభించినప్పుడు, లెబనాన్ నుండి ఇజ్రాయెల్ భూభాగాలను లక్ష్యంగా చేసుకోవడానికి హెజ్బొల్లాకు చెందిన యుద్ధంలో రాటుదేలిపోయిన క్యాడర్‌లను ఇరాన్ పంపుతుందనే ఆందోళన వాస్తవంగానే ఉండింది. అలాగే, గాజాలోని తన హమాస్ మిత్రపక్షానికి మద్దతు ఇవ్వడానికి ఇరాన్ రెండవ ఫ్రంట్‌ను ప్రారంభించవచ్చని కూడా భావించారు. ఏమైనప్పటికీ, ఆరు నెలల తరువాత కూడా, ఇరాన్, హెజ్బొల్లా రెండూ ఇజ్రాయెల్ ఉత్తర సరిహద్దులోని లెబనాన్‌లో తమ హద్దులలోనే కొనసాగుతూ అసౌకర్యమైన సమతౌల్యాన్ని కొనసాగించాయి. హెజ్బొల్లా వద్ద ఉన్న మారణాయుధాలు ప్రధానంగా ఉత్తర ఇజ్రాయెల్‌లో ఇప్పుడు జనాభా లేని గ్రామాలు, స్థావరాలకు వ్యతిరేకంగా ఉపయోగించబడ్డాయి. దక్షిణాన కొన్ని మైళ్ల దూరంలో ఉన్న సైనిక, పౌర లక్ష్యాలు హెజ్బొల్లా క్షిపణుల పరిధిలో ఉన్నప్పటికీ వాటిని తాకలేదు. వివాదాన్ని హెజ్బొల్లా తీవ్రతరం చేస్తే లెబనాన్‌పై భయంకరంగా స్పందిస్తానని ఇజ్రాయెల్ హెచ్చరించింది. లెబనాన్, సిరియాలోని అగ్రశ్రేణి హెజ్బొల్లా సముదాయం, సైనిక సంపత్తి లక్ష్యంగా వైమానిక దాడులు చేసింది. అయితే హెజ్బొల్లాపై నేరుగా దాడి చేయడానికి ఇజ్రాయెల్ సైతం దూరంగానే ఉంది.

సంవత్సరాల తరబడి ఇరాన్‌చే జాగ్రత్తగా పోషించబడిన మరొక ప్రచ్ఛన్న శక్తి యెమెన్‌లోని హౌతీలు. ఎర్ర సముద్రంలోని సముద్ర మార్గాలలో వాణిజ్య నౌకలతో విధ్వంస క్రీడ ఆడటానికి తమ డ్రోన్‌లను, క్షిపణులను హౌతీలు సానబెట్టారు. హౌతీల ఆయుధ నిల్వలు,



శిక్షణ, వ్యూహాల మూలాల గురించి పెద్ద సందేహమేం లేదు. అయితే రింగ్‌మాస్టర్‌గా ఉండటంలోనే ఇరాన్ సంతృప్తి చెందుతూ, పశ్చిమ దేశాలు తనపట్ల శత్రు వైఖరితో కొనసాగితే విఘాతం కలిగించగలిగే ప్రభావాన్ని నిశ్శబ్దంగా నొక్కిచెప్పింది.

అయితే, ఏప్రిల్ 1న డమాస్కస్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయానికి చెందిన కాన్సులర్ భవనంపై ఇజ్రాయెల్ వైమానిక దాడి జరిపి... సిరియా, లెబనాన్‌లలో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్‌కు చెందిన ఖుద్స్ బలగాల అధిపతి హసన్ మహ్దవీని చంపినప్పుడు ఆ పెళుసైన సమతుల్యత దెబ్బతింది. అత్యంత కచ్చితంగా తలపెట్టిన ఈ దాడి మహ్దవీతో పాటు ఆరుగురు స్వదేశీయులను కూడా మట్టుబెట్టడం, ఇరాన్ ప్రభుత్వాన్ని మండించింది. 2023 డిసెంబర్‌లో కూడా సిరియాలో ఇరాన్ సీనియర్ కమాండర్ అయిన సయ్యద్ రజీ మౌసావీని ఇజ్రాయెల్ హతమార్చింది. తెహ్రాన్ లోని అతివాదుల నుంచి తీవ్రమైన ఒత్తిడి పెరిగింది కాబట్టే నాయకత్వం చేసే తీవ్రమైన ప్రతీకార బెదిరింపులు ఇప్పుడు గట్టి చర్యతో సరిపోలాల్సి ఉంది మరి.

చివరికి ఏప్రిల్ 13న తాను తలపెట్టదలచిన సైనిక చర్య గురించి దాదాపు రెండు వారాల పాటు టెలిగ్రాఫ్ ద్వారా ఇరాన్ ప్రభుత్వం సూచిస్తూనే వచ్చింది. ఈద్–ఉల్–ఫితర్ ఉత్సవాలు ముగిసిన వెంటనే దాడి జరుగనున్నట్లు విస్తృతమైన అంచనాలు వెలువడ్డాయి. అలాగే జరిగింది కూడా. ఈ ప్రాంతంలోని దేశాలకు 72 గంటల నోటీసు ఇచ్చామనీ, విమానాలను నిలిపివేయడానికీ, వారి పౌరులకు హెచ్చరికలు జారీ చేయడానికీ భారత్ సహా ఇతర దేశాలకు తగినంత సమయం ఇచ్చామనీ ఇరాన్ ధ్రువీకరించింది. ఇరాన్ ప్రయోగించిన '99 శాతం' డ్రోన్లు, క్షిపణులను... బలీయమైన ఇజ్రాయెల్ ఐరన్ డోమ్, ఇతర వైమానిక రక్షణ వ్యవస్థలు, అలాగే అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, ఆఖరికి జోర్డాన్‌తో సహా అనేక మిత్రదేశాలు విజయవంతంగా అడ్డుకోవడంలో ఆశ్చర్యపడాల్సింది ఏమీ లేదు. 80కి పైగా డ్రోన్లు, ఆరు బాలిస్టిక్ క్షిపణులను ధ్వంసం చేసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ విడుదల చేసిన ప్రకటన ధ్రువీకరించింది. నెగెవ్ ఎడారిలోని ఒక ఇజ్రాయెలీ వైమానిక స్థావరంలో స్వల్పంగా నష్టం వాటిల్లింది. ప్రస్తుతానికి, ఈ దాడి ఇరాన్ సామర్థ్యాలకు నిజమైన ప్రతిబింబం కాదు లేదా ఇజ్రాయెల్ వైమానిక రక్షణకు నిజమైన పరీక్ష కాదు.

ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహుకు ఇంతకంటే మంచి సమయం ఉండదు. గత వారాంతం వరకు, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి మిత్రదేశాలు గాజాలో జరుగుతున్న అనాలోచిత విధ్వంసం గురించీ, అక్కడి ప్రజల బాధల గురించీ తీవ్రంగా విమర్శిస్తున్నాయి. కానీ ఇరాన్ దాడి జరిగిన కొన్ని గంటల్లోనే, అమెరికా యంత్రాంగం ఇజ్రాయెల్‌కు తన 'గట్టి మద్దతు'ను పునరుద్ఘాటించింది. భవిష్యత్ ప్రమాదాలను నిరోధించడానికి బ్రిటన్, ఫ్రాన్స్ తమ నావికా సంపత్తిని మోహరించాయి. శత్రుదుర్భేద్యమైనదని పేరొందిన ఇజ్రాయెల్ రక్షణ శక్తుల ఖ్యాతి అక్టోబరు 7న హమాస్ దాడితో కాస్త దెబ్బ తిన్నప్పటికీ, తాజాగా ఇరాన్ ప్రయోగించిన డ్రోన్‌లను, క్షిపణులను అధిక సంఖ్యలో తటస్థీకరించడంలో విజయం సాధించడం ద్వారా మళ్లీ తన్ను తాను నిలబెట్టుకోగలిగింది. గాజా ప్రస్తుతానికి మీడియాలో పతాక శీర్షికలకు దూరంగా ఉంది. అంతేకదా! అమెరికా, భారత్, ఇతర దేశాలు తిరుగుదాడి పట్ల సంయమనం పాటించాలనీ, లేకుంటే అది మరింతగా పెరుగుతుందనీ హెచ్చరించడంతో నెతన్యాహు మళ్లీ కేంద్ర స్థానంలోకి చేరుకున్నారు.

తన షాడో–బాక్సర్లు బలంగా పంచ్‌లు విసిరినందున, దాడుల నుంచి వైదొలగడానికి సిద్ధంగా ఉన్నాననీ, అయితే ఇజ్రాయెల్ ప్రతీకార చర్యలకు దిగినట్లయితే తాను గట్టిగా ప్రతిస్పందిస్తాననీ ఇరాన్ సూచించింది. ఇక, ఇజ్రాయెల్‌లో రాజకీయ పార్టీలు నిలువునా చీలిపోయాయి. ప్రమాదకరమైన గీతను దాటినందుకు ఇరాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలని రైట్ వింగ్ నాయకులు కోరుతున్నారు. ఇజ్రాయెల్ ప్రతిఘటనను ప్రారంభించడానికి 'వెంటనే కదలాలి' అని జాతీయ భద్రతా మంత్రి బెన్–గ్విర్ సూచించారు. మధ్యప్రాచ్యంలో భావితరాలు కూడా గుర్తుంచుకునేలా ఇజ్రాయెల్ గట్టిగా ప్రతిస్పందించాలని ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ పిలుపునిచ్చారు. బెన్నీ గాంట్జ్, రక్షణ మంత్రి యోవ్ గాలంట్ వంటి మితవాదులు తీవ్రమైన ప్రతిచర్యకు వ్యతిరేకంగా సలహా ఇచ్చారు. బదులుగా ఇరాన్‌కు వ్యతిరేకంగా వ్యూహాత్మక భాగస్వామ్యం పెంచుకోవాలని సూచించారు. దేశ రాజకీయాలకు వ్యతిరేకంగా అమెరికా పెడుతున్న ఒత్తిడిని బేరీజు వేసుకుని, తీవ్ర పర్యవసానాలు కలిగివుండే ఒక ప్రతిస్పందనను నెతన్యాహు రూపొందించనున్నందున రాబోయే కొద్ది రోజులు కీలకం కానున్నాయి.

వ్యాసకర్త ఈజిప్ట్, యూఏఈల్లో భారత మాజీ రాయబారి
('ద ట్రిబ్యూన్' సౌజన్యంతో)

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా


విధిస్తే మాత్రం?



కోరలు లేని యూరోపియన్ యూనియన్ శుష్కచర్యల్లో దిట్ట. ఎలాంటి వివరాలు విడుదల చేయకుండానే... ఇరాన్ డ్రోన్, క్షిపణి కార్యక్రమాల మీద తన ఆంక్షలను ప్రకటించింది. నిజం ఏమిటంటే, కఠినమైన పాశ్చాత్య ఆంక్షలు ఉన్నప్పటికీ డ్రోన్, క్షిపణి వ్యవస్థల్లో ఇరాన్ వేగంగా అభివృద్ధి సాధించింది.

– బ్రహ్మ చెల్లానీ, వ్యూహాత్మక అంశాల నిపుణుడు

చదవాల్సినవి చదవాలి!



మంచి సమర్థత ఉండీ, మంచి జ్ఞానం ఉండీ, బాగా చదవగలిగీ పరీక్షల్లో మంచి మార్కులు రాని విద్యార్థితో రాహుల్ గాంధీని పోల్చవచ్చు. ఎందుకంటే అతడికి సిలబస్ మీద ఫోకస్ లేదు.

– గుర్చరణ్ సింగ్, ఆర్థికవేత్త

మన ఘనత



ఇవాళ (ఏప్రిల్ 18) ప్రపంచ వారసత్వ దినోత్సవం. ఇవాళ మనం భారతదేశ అద్వితీయ సంస్కృతి, ఘన చరిత్రను ఉత్సవం చేసుకుంటున్నాం. అలాంటి వారసత్వ సంస్కృతిలో భాగం అయినందుకు గర్వంగా భావిస్తున్నాను.

– సైనా నెహ్వాల్, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి

అమ్మలంతే!



తొమ్మిది నెలల తర్వాత నాకు ఉద్యోగ మొచ్చింది. అమ్మకు బాగా సంతోషం కలిగించిన విషయం ఏమిటంటే, ఆఫీసులో భోజనం వాళ్లే ఉచితంగా పెట్టడం. అంతేతప్ప, నా కెరియర్ గానీ, జీతం గానీ కావు.

– కావ్య, ఉద్యోగిని

అదో ప్రదర్శన



నేను ఇటీవల బోస్టన్ (యూఎస్)లోని ఒక ధనిక ప్రాంతం మీదుగా ప్రయాణించాను. మొత్తం శ్రామిక వర్గపు నల్లవాళ్ల ప్రాంతంలో కనబడినన్ని 'బ్లాక్ లైవ్స్ మ్యాటర్' జెండాలు ఈ ఒక్క వీధిలోనే కనిపించాయి. వీళ్లంతా తెల్లవాళ్లని అనుకుంటే, వీళ్లెటూ తమ బుడగల్లోంచి బయటకు రారు. కానీ వాళ్ల సామాజిక వర్గంలో తమ హోదాను పెంచుకోవడానికీ, తమ భావజాలాన్ని విశ్వసించనివారి నుంచి ప్రత్యేకంగా చూపుకోవడానికీ ఈ జెండాలు పనికొస్తాయనిపించింది.

– ఆడమ్ బి. కోల్‌మాన్, రచయిత

స్లిప్ ఇస్తే చాలు!



కాంగ్రెస్ గెలుస్తుందా, బీజేపీ గెలుస్తుందా అన్నదానితో నాకు సంబంధం లేదు. కానీ ప్రతీ ఓటరుకూ ఓటు వేసిన తర్వాత వీవీప్యాట్ స్లిప్ ఇవ్వాలని మాత్రం కోరుకుంటాను. స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు జరగడమే ప్రతి ఒక్కరూ కోరుకునేది!

– సూర్యకాంత్ వాగ్‌మోర్, రచయిత

అదే నైపుణ్యం



చాలా భిన్న రంగాల్లోని నిపుణుల్లో కొట్టొచ్చినట్టు కనబడే ఒకానొక గుణం... వాళ్లు తమ సహజ జ్ఞానాన్ని నమ్ముకుంటారు. కానీ ఇలాంటిదాన్ని మిగతావాళ్లు నేర్చుకోలేరు. వాళ్లకు అది ఎలా పనిచేస్తున్నదంటే... దానిక్కారణం వాళ్లు 'నిపుణులు' కావడమే!

– పాల్ గ్రాహమ్, కంప్యూటర్ శాస్త్రవేత్త

ఇన్ బాక్స్

జయోస్తు! దిగ్విజయోస్తు!



అదిగదిగో వస్తున్నాడు జగనన్న...
మనూరి కొస్తున్నాడు జగనన్న
పేదలకు, అన్నార్తులకు దేవుడన్న
కాలకూటముల కుహనా రాజకీయాలకు
అదరని బెదరని ఉక్కుమనిషి మన 'అన్న'
నవరత్న వజ్ర సంకల్ప సంధాత!
బడుగు బ్రతుకుల్లో వెలుగు ప్రదాత,
వస్తున్నాడదిగో... జనహృదయనేత,
సహృదయ హృదయవిజేత.
జనసాగర తరగలపై తేలియాడుతూ,
మధ్యందిన మార్తండుని కిరణకాంతుల్ని ముద్దిడుతూ,
అవ్వా తాతలు, అక్కచెల్లెళ్ళు, అన్నాతమ్ముళ్ళ కన్నీళ్ళు తుడుస్తూ,
వస్తున్నాడదిగో జన జనార్దనుడు, జనమేజయుడు,
అవ్యాజకరుణ, ప్రేమరసార్ద్రజనజేత,
అందుకో అడుగడుగున మా మనోల్లాస జోత.
ఈ యుగానికి మాకై అరుదెంచిన మహామనిషివి నీవన్నా,
కర్తవ్య దీక్షలో రాజీపడని రాజీవుడ వన్నా
రాజకీయ వినీలాకాశంలో రేచుక్కలు ఎన్ని వున్నా
వెండి వెలుగు జిలుగుల పున్నమి చంద్రుడు నీవే నన్నా,
కుట్రలు, కుహకాలు ఎన్ని పొంచి వున్నా
రేపటి విజయం నీదే నన్నా
అందుకో జన నీరాజనం నీదే నన్నా
ప్రతి పట్టణం, ప్రతి పల్లె జనం నీతోనే నన్నా
ఎవరు అవుననా, కాదన్నా
ఆధునిక దీనజనబంధు నీవన్నా,
ఆంధ్రమాత ముద్దుబిడ్డవి జగనన్నా...
నీవే మా అన్న... జగనన్నా!

– శారద శృంగేరి । 94902 6111

మహిళా సంక్షేమంలో మునుముందుకు

అభిప్రాయం



ఓరుగంటి దుర్గ

ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన విలక్షణమైన పద్ధతిని రూపొందించింది. ముఖ్యంగా మహిళా సంక్షేమాన్ని అభివృద్ధి నమూనాలో ప్రధానాంశంగా తీసుకు వచ్చింది. మహిళలు, పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం సమష్టి ప్రయత్నాలు... రాష్ట్ర అభివృద్ధి పథాన్ని పునర్నిర్వచించడమే కాకుండా భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వ సూత్రాలకు అనుగుణంగా ఉన్నాయి. ప్రస్తుత ప్రభుత్వంలో మహిళా సంక్షేమంలో సాధించిన ప్రగతి, దాని విధానాల పరివర్తన ప్రభావం రానున్న సార్వత్రిక ఎన్నికలలో చైతన్యవంతులైన ఓటర్లలో ప్రతిబింబిస్తుంది.

అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోపే దాదాపు 32 లక్షల ఇళ్ల స్థలాలను పేదలకు పంపిణీ చేయడం, వెనుకబడిన వర్గాలకు ఇళ్లు, భూమిపై హక్కులు కల్పించడం... ప్రభుత్వం చూపించిన అంకితభావానికి నిదర్శనాలు. రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్, తాగునీరుతో సహా కొత్త హౌసింగ్ కాలనీలలో మౌలిక సదుపాయాల కోసం గణనీయమైన నిధులను కేటాయించి అక్కడి పౌరుల సంక్షేమం, అభివృద్ధికి పాటుపడడం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ నిబద్ధతను మరింత నొక్కి చెబుతుంది.

అలాగే 'అమ్మ ఒడి', 'విద్యా దీవెన', 'వసతి దీవెనల'తో సహా 'నవరత్నాలు' అన్నీ... విద్య, ఆర్థిక సాధికారత అంశాలలో మహిళలకు సహాయం చేయడంలో కీలకంగా మారాయి. ఒక్క 'జగనన్న అమ్మ ఒడి పథకం' ద్వారానే 44 లక్షల మంది తల్లులకు లబ్ధి చేకూర్చగా, మొత్తం వ్యయం రూ. 26,067 కోట్లు. 'వైఎస్సార్ ఆసరా' పథకం ద్వారా 78 లక్షల మంది మహిళా పొదుపు సంఘాల సభ్యులకు 25,570 కోట్లు జమయ్యాయి. ఇది స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్థిరత్వాన్ని బలపరిచింది.

'వైఎస్సార్ చేయూత', 'కాపు నేస్తం' పథకాలు అట్టడుగు వర్గాలకు చెందిన మహిళలకు ప్రత్యక్ష ఆర్థిక సహాయాన్ని అందించి వారి ఆర్థిక ప్రగతికీ, స్వాతంత్ర్యానికీ భరోసా ఇచ్చాయి. 'వైఎస్సార్ సంపూర్ణ పోషణ' పథకం ద్వారా పాలిచ్చే తల్లులకూ, శిశువులకూ పౌష్టికాహారం అందింది. ఐదేళ్ల లోపు 17 ప్రభుత్వ వైద్య కళాశాలల స్థాపన... ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు ఆరోగ్య సంరక్షణ, వైద్యవిద్య అవకాశాలను గణనీయంగా విస్తరించింది.



మహిళా సాధికారత పట్ల ప్రభుత్వ నిబద్ధత రాజకీయ రంగంలోనూ స్పష్టంగా కనిపిస్తోంది. 1,356 నామినేటెడ్ పోస్టుల్లో 688 మంది మహిళలను నియమించడం ద్వారానే భర్తీ చేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌లుగా, మేయర్‌లుగా, డిప్యూటీ మేయర్‌లుగా, స్థానిక పాలనా సంస్థల్లో ఇతర కీలక పాత్రల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగడం గుర్తించదగిన విజయం.

ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల కింద డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా గణనీయమైన నిధులను పంపిణీ చేసింది. ప్రయోజనాలు ఎటువంటి పక్షపాతం లేకుండా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూసింది. 'వైఎస్సార్ కళ్యాణమస్తు', 'వైఎస్సార్ షాదీ తోఫా' పథకాలు వివాహ సంబంధిత ఖర్చుల కోసం మహిళలకు ఆర్థిక సహాయం అందించాయి. మొత్తం రూ. 427.27 కోట్లను 56,194 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం పంపిణీ చేసింది. సంక్షేమ పథకాల అమలును కొనసాగించాలనీ, మరిన్ని ప్రముఖ పదవుల్లో మహిళలను నియమించాలనీ జగన్ ప్రభుత్వం భావిస్తోంది.

ఇప్పటి వరకు మహిళా సంక్షేమంపై జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం దృష్టి సారించడం... భారత రాజ్యాంగ సూత్రాల పట్ల, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షల పట్ల ఉన్న నిబద్ధతకు అద్దం పడుతోంది. పరిపాలనా విధానాలు మహిళలకు సాధికారత కల్పించడమే కాకుండా సమగ్రతకు, సమానమైన అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే పాలనకు కొత్త ప్రమాణాన్ని కూడా ఏర్పాటు చేశాయి. రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగుతున్నప్పుడు, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి మహిళ గౌరవంగా, అవకాశంతో, శ్రేయస్సులతో కూడిన జీవితాన్ని గడపడానికి ఈ కార్యక్రమాలు అభివృద్ధి చెందడం, విస్తరించడం తప్పనిసరి.

వ్యాసకర్త నేషనల్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ చైర్‌పర్సన్, ట్రైబల్ డెవలప్‌మెంట్ మిషన్

పంచ యజ్ఞాలు

యజ్ఞం అనగానే వేదబ్రాహ్మణులు చేసేది అనుకుంటాం. అయితే 'పంచ మహా యజ్ఞాలు' ఋత్విక్కులు చేసే యజ్ఞాలు కాదు. శాస్త్ర ప్రకారం ప్రతి వ్యక్తీ అనునిత్యం పాటించ వలసిన విధులు. అవి ఏమిటి?

1. **దేవ యజ్ఞం** : నిత్యం దేవుడికి పూజ చేసి ధూపహారతి, కర్పూర హారతి ఇవ్వడం వల్ల దేవతలు తృప్తి చెందుతారు. ఇది దేవయజ్ఞం. సృష్టికి మూల కారకుడైన దేవదేవుని నిత్యం తలుచుకుని ఆయనకు కృతజ్ఞతలు



తెలపటమే దీని ముఖ్యోద్దేశ్యం. 2. **పితృ యజ్ఞం** : మనల్ని కని పెంచిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కనిపెట్టుకుని వుండటమే 'పితృ యజ్ఞం'. మరణించిన తాత ముత్తాతలు, మన వంశీయులు మనకు పితృదేవతలు. సదా పూజ్యులు. తల్లిదండ్రులు మరణిస్తే వారు మరణించిన తిథిని గుర్తు పెట్టుకుని ఆ రోజున ఆబ్దికం పెట్టి, బంధుమిత్రాదులకు భోజనం పెట్టడం, నిత్యం పితృదేవతలకు తర్పణాలివ్వడం వల్ల వారు తృప్తిచెందు తారు. ఇది కూడా పితృ యజ్ఞంలో భాగమే!

3. **భూత యజ్ఞం** : గృహస్తు సర్వప్రాణికోటి మీద దయ కలిగి వుండాలి. పశుపక్షులు, క్రిమి కీటకాదులు మానవుడి మీద ఆధారపడి వున్నాయి. అందుకే మనిషికి భూత దయ వుండాలి. రోజూ వాటిలో కొన్నింటికన్నా ఆహారం పెట్టాలి. 4. **మనుష్య యజ్ఞం:** తోటి వారి పట్ల దయ కలిగి వుండాలి. అందరితో సఖ్యంగా వుండాలి. ఎవరైనా సహాయం కోరితే, మనం చెయ్యగలిగితే నిస్వార్థంగా చెయ్యాలి. ఇదే మనుష్య యజ్ఞం.

5. **బ్రహ్మ యజ్ఞం** : వేదాన్ని అధ్యయనం చేయడాన్ని స్వాధ్యాయం అంటారు. ఇదే బ్రహ్మయజ్ఞం. కానీ, అది అందరికీ సాధ్యమయ్యేది, అవకాశమున్నదీ కాదు. కనుక మహర్షులు మరొక అవకాశాన్నిచ్చారు. రామాయణం సాక్షాత్తూ వేదమే. భారతం పంచమవేదం. భాగవతం వేదమనే కల్పవృక్షం నుంచి జారిపడిన పండు. కనుక మనం రామాయణ, భారత, భాగవత, భగవద్గీతాదులను చదివినట్లయితే స్వాధ్యాయం చేసినట్లే.

ఈ యజ్ఞాలు ప్రతి ప్రాణి పట్ల మన కర్తవ్యం ఏమిటో చెబుతున్నాయి. ఈ ప్రపంచంలోని అన్ని ప్రాణులూ – ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉన్నాయన్న సత్యాన్ని ఇవి గుర్తు చేస్తాయి. వీటిని మనందరం బాధ్యతగా నిర్వర్తించినట్లయితే మన కుటుంబానికీ, సమాజానికీ శ్రేయస్సును ప్రసాదిస్తాయి.

– భారతి

వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై 'పచ్చ'మూక హత్యాయత్నం

కళ్యాణదుర్గంలో దారుణం


వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై మూకుమ్మడి దాడికి ప్రయత్నిస్తున్న టీడీపీ కార్యకర్తలు

- మూకుమ్మడి దాడికి దిగిన టీడీపీ అభ్యర్థి అమిలినేని బంధువులు, బౌన్సర్లు
- ప్రచార రథం తాళాలు లాక్కుని కవ్వింపు
- వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను కాలువలో పడేసి పిడిగుద్దులు
- గుండెలపై రాళ్లతో కొట్టి, కాళ్లతో తొక్కి చంపే ప్రయత్నం
- గాయపడిన ముగ్గురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, ఎమ్మెల్యే అభ్యర్థి వాహన డ్రైవర్
- విధుల్లో ఉన్న పట్టణ సీఐ హరినాథ్‌పైనా చిందులేసిన టీడీపీ నేతలు

కళ్యాణదుర్గం: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో టీడీపీ మూకలు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై హత్యాయత్నం చేశాయి. రెచ్చిపోయిన పచ్చమూకల దాడిలో నలుగురు గాయపడ్డారు. వీరిలో ముగ్గురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, ఎమ్మెల్యే అభ్యర్థి వాహన డ్రైవర్ ఉన్నారు. కళ్యాణదుర్గం పట్టణంలోని ఎర్రనేల వీధిలో గురువారం రోడ్‌షోకి బయలుదేరిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య కాన్వాయ్‌కి ముందున్న ప్రచార వాహనాన్ని టీడీపీ కార్యకర్తలు అడ్డుకుని తాళాలు లాక్కున్నారు. తాళాలివ్వాలని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు కోరినా ససేమిరా అన్నారు. 'తాళాలిచ్చేది లేదు. ఎవడికి చెప్పుకుంటారో చెప్పుకోండి..' అంటూ టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు అల్లుడు అవినాష్, వ్యాపార భాగస్వామి రాజగోపాల్ ఆ పార్టీ కార్యకర్తలను ఉసిగొల్పారు. దీంతో రెండుపార్టీల కార్యకర్తల మధ్య తోపులాటతో ఉద్రిక్తత మొదలైంది. ప్రచారరథం తాళాలివ్వాలని కోరిన కళ్యాణదుర్గం మార్కెట్ యార్డు మాజీ చైర్‌పర్సన్ బిక్కి నాగలక్ష్మి భర్త బిక్కి హరి, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు మంజునాథ్, అనిల్‌కుమార్‌లపై అవినాష్, రాజగోపాల్ దాడికి దిగారు. వీరితోపాటు అమిలినేని ప్రైవేట్ బౌన్సర్లు సుమారు 20 మంది మూకుమ్మడిగా దాడిచేశారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై పిడిగుద్దులు గుద్దుతూ, ఎదపై కాళ్లతో తన్నుతూ, రాళ్లతో కొడుతూ మురుగు కాలువలోకి పడేశారు. పదేపదే గుండెలపై దాడిచేసి చంపేసేందుకు ప్రయత్నించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య వ్యక్తిగత వాహన డ్రైవర్ శివపైనా దాడి చేశారు. అతడి గొంతు నులిమారు. వారి దాడిలో శివ చేతికి గాయాలయ్యాయి.


దాడిచేస్తున్న టీడీపీ అభ్యర్థి సురేంద్ర అల్లుడు అవినాష్, వ్యాపార భాగస్వామి రాజగోపాల్



టీడీపీ మూకల దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బిక్కి హరి, మంజునాథ్


గాయపడిన అనిల్‌కుమార్

అడ్డుకునేందుకు యత్నించిన స్థానిక వాల్మీకి వర్గానికి చెందిన మహిళలను అమిలినేని వర్గీయులు, కుటుంబసభ్యులు నానా దుర్భాషలాడారు. గొడవ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని రెండు వర్గాలను చెదరగొట్టారు. ఈ సందర్భంగా అక్కడికెళ్లిన కళ్యాణదుర్గం పట్టణ సీఐ హరినాథ్‌పైనా టీడీపీ నాయకులు చిందులు వేశారు. ముఖ్యంగా బ్రహ్మసముద్రం మండల టీడీపీ కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు నానా దుర్భాషలాడారు. సీఐని ఏకవచనంతో మాట్లాడుతూ దౌర్జన్యానికి దిగారు.

విషమంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తల పరిస్థితి

టీడీపీ మూకల దాడిలో గాయపడిన బిక్కి హరి, మంజునాథ్, అనిల్‌కుమార్‌లను కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వారి ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో గురువారం సాయంత్రం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. టీడీపీ మూకలు పిడిగుద్దులు, రాళ్లతో ఎదపై దాడి చేయడంతో వారు శ్వాస తీసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వారి కుటుంబసభ్యులు తెలిపారు. చికిత్స పొందుతున్న కార్యకర్తలను పలువురు నేతలు పరామర్శించి ధైర్యం చెప్పారు. కళ్యాణదుర్గంలో వైఎస్సార్‌సీపీకి వస్తున్న ప్రజాదరణను ఓర్వలేక టీడీపీ కవ్వింపు చర్యలకు పాల్పడుతోందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య చెప్పారు. శాంతికాముకులైన వాల్మీకులపై దాడిచేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. వాల్మీకి కులానికి చెందిన వ్యక్తిననే చిన్నచూపుతోనే తనను బూతులు తిడుతూ, కులం పేరుతో దూషిస్తూ దాడిచేశారని బిక్కి హరి ఆవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబానికి టీడీపీ నుంచి ప్రాణహాని ఉందని, తమకేదైనా జరిగితే టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుదే బాధ్యత అని బిక్కి నాగలక్ష్మి చెప్పారు.

రెండు పార్టీల ఫిర్యాదులపై కేసులు నమోదు

ఈ విషయమై రెండుపక్షాల వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘర్షణకు సంబంధించి రెండు పార్టీల ఫిర్యాదులపై కేసులు నమోదు చేస్తామని కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఎర్రనేల వీధిలో ఎన్నికల ప్రచారం చేయడం, అదే ప్రాంతంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య ఇల్లు, పార్టీ కార్యాలయం ఉన్నట్లు తెలిపారు. ముందస్తుగా ఎలాంటి గొడవలకు తావులేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. రెండు పార్టీల కార్యకర్తలు ఎదురుపడటంతో తోపులాట జరిగిందని తెలిపారు. వివాదం తీవ్రం కాకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీకి 170 సీట్లు ఖాయం

జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్



కృష్ణలంక (విజయవాడతూర్పు): రాష్ట్రంలో వచ్చే నెలలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక సీట్లలో వైఎస్సార్ సీపీ భారీ మెజారిటీతో విజయం సాధించనుందని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలో నిర్వహించిన సర్వేలో రాష్ట్రంలోని మెజారిటీ ప్రజలు వైఎస్సార్ సీపీ వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలిసిందని తెలిపారు. అఖండమైన మెజారిటీతో 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు గానూ 170 స్థానాల్లో వైఎస్సార్ సీపీ విజయకేతనం ఎగరవేస్తుందని, 25 ఎంపీ సీట్లలో 24 సీట్లు కైవసం చేసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని తెలిపారు. చంద్రబాబు కపట ప్రేమను, అబద్ధపు హామీలను, తాయిలాలను ప్రజలు నమ్మడం లేదని పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలంతా మే 13వ తేదీ కోసం ఎదురుచూస్తున్నారని స్పష్టం చేశారు.

మెమో రైల్లో దుండగుల బీభత్సం

ప్రయాణికుల నుంచి నగదు, సెల్‌ఫోన్లు దోపిడీ • ఒకరి అరెస్ట్, పరారీలో ఇద్దరు


నిందితుడు సాగర్

మనుబోలు: విజయవాడ–గూడూరు మెమో ప్యాసింజర్ రైల్లో ముగ్గురు దుండగులు బీభత్సం సృష్టించారు. రైల్వే పోలీసుల కథనం మేరకు వివరాలు.. మెమో ప్యాసింజర్ రైల్లో కోవూరుకు చెందిన ముగ్గురు వ్యక్తులు మండల పరిధిలోని కొండూరుసత్రం సమీపంలో గురువారం వేకువజామున ప్రయాణికులపై దౌర్జన్యానికి దిగి వారి వద్ద నుంచి సెల్‌ఫోన్లు, నగదు లాక్కుని.. చైన్ లాగి రైలు దిగి పారిపోయారు. దోపిడీకి గురైన ప్రయాణికులు గూడూరు రైల్వే స్టేషన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. రైల్వే ఎస్‌ఐ మనుబోలు పోలీసులతో కలిసి కొండూరు సత్రం వద్దకు చేరుకున్నారు. ఇంతలో రైల్లోంచి దిగిన దుండగులు హైవేపైకి వచ్చి లారీ డ్రైవర్లతో గొడవకు దిగారు. ఇదే సమయంలో అక్కడికి చేరుకున్న పోలీసులను చూసి దుండగులు పారిపోతుండగా ఒకరిని పట్టుకున్నారు. మిగిలిన ఇద్దరు తప్పించుకుని పారిపోయారు. పట్టుబడిన వ్యక్తి కోవూరు ఇనమడుగు సెంటర్‌కు చెందిన కొప్పోలు సాగర్‌గా గుర్తించారు. అతన్ని అదుపులోకి తీసుకున్నారు.

మండల సమాఖ్య భవనానికి పసుపు రంగు

గుడివాడలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన టీడీపీ నేతలు



గుడివాడ రూరల్: కృష్ణా జిల్లా గుడివాడ టీడీపీ నేతలు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారు. గుడివాడ మండలంలోని బొమ్ములూరు గ్రామంలో ఉన్న మహిళా సమాఖ్య భవనానికి రాత్రికి రాత్రే పసుపు రంగు పులిమారు. గురువారం టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నేపథ్యంలో అత్యుత్సాహంతో భవనానికి పసుపు రంగు వేయడం గమనార్హం. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు ప్రభుత్వ కార్యాలయ భవనానికి పసుపు రంగు ఎలా వేస్తారని, ఏ వీరికి ఎన్నికల కోడ్ వర్తించదా అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఎన్నికల అధికారులకు సమాచారమిచ్చినా పట్టించుకోలేదని ఆరోపించారు.

వేణుగానాలంకారంలో కోదండరాముడు

నేడు వటపత్రశాయి అలంకారం, సింహ వాహనంపై ఊరేగింపు



ఒంటిమిట్ట: వైఎస్సార్ జిల్లా ఒంటిమిట్టలో వెలసిన శ్రీకోదండ రామాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా టీటీడీ వారు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం కేరళ వాయిద్యాలు, కోలాటాల నడుమ వేణుగానాలంకారంలో ఊరేగుతూ కోదండ రాముడు భక్తులకు అభయమిచ్చారు. రాత్రి ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు హంస వాహనంపై విహరించారు. టీటీడీ డిప్యూటీ ఈవో నటేష్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉదయం వటపత్రశాయి అలంకారంలో స్వామి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. రాత్రికి సింహ వాహనంపై శ్రీకోదండ రాముడు ఒంటిమిట్ట పురవీధుల్లో ఊరేగనున్నారు.

'మంగళగిరి'లో టీడీపీ దాష్టీకం

- ఓటమి భయంతో బరితెగించిన లోకేశ్ అనుచరులు
- ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడి
- ఆపై ద్విచక్రవాహనంతో ఢీకొట్టిన టీడీపీ దుండగులు

తాడేపల్లి రూరల్: గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలో గురువారం రాత్రి టీడీపీ వర్గీయులు వీరంగం చేశారు. టీడీపీ అభ్యర్థి నారా లోకేశ్‌కు, ఆయన అనుచరులకు ఓటమి భయం పట్టుకోవడంతో వైఎస్సార్‌సీపీ వర్గీయులపై దాడులకు తెగబడ్డారు. నియోజకవర్గంలోని తాడేపల్లి రూరల్ మండలం కుంచనపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ వర్గీయులను దుర్భాషలాడటమేగాక ద్విచక్ర వాహనాలతో ఢీకొట్టారు. ఈ దాడిలో ముగ్గురు గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన వైఎస్సార్‌సీపీ నేత మేకా వెంకటరెడ్డి పరిస్థితి విషమంగా ఉంది. స్థానిక సీఎస్‌ఆర్ రోడ్‌లో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలను కొందరు దుండగులు అడ్డుకున్నారు. ఇక్కడ ప్రచారం చేయవద్దన్నారు. మద్యం మత్తులో ద్విచక్ర వాహనాలపై వచ్చినవారు.. ఇక్కడ లోకేశ్ గెలవాలంటూ కేకలు వేశారు. టీడీపీకి, లోకేశ్‌కు అనుకూలంగా, వైఎస్సార్‌సీపీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ బూత్ కన్వీనర్ మేకా వెంకటరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి తదితరుల చుట్టూ ద్విచక్ర వాహనాలను తిప్పారు. వీరిని పట్టించుకోకుండా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, ఆ ప్రాంతంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ క్రమంలో ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై వచ్చి బూతులు తిడుతూ ఎన్నిసార్లు చెప్పాలిరా ప్రచారం చేయవద్దని అని అంటూ దురుసుగా ప్రవర్తించాడు. జేసీఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి కలగజేసుకుని ఇక్కడి నుంచి వెళ్లిపొమ్మనడంతో అతడిపై దాడిచేశారు. అంతలో మరో ఐదుగురు యువకులు ద్విచక్ర వాహనాలపై వచ్చారు. వారిలో ఒక యువకుడు మోటారు సైకిల్‌తో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను ఢీకొట్టాడు. ముగ్గురు వైఎస్సార్‌సీపీ నాయకులు, బూత్ కన్వీనర్లు రోడ్డుపై పడిపోయారు. కుంచనపల్లికి చెందిన బూత్ కన్వీనర్ మేకా వెంకటరెడ్డిని మరోసారి ద్విచక్రవాహనంతో ఢీకొట్టడంతో ఆయన కిందపడిపోయారు. తలకు తీవ్రంగా గాయమైంది. వచ్చిన ఆరుగురిలో ఇద్దరు యువకులు రోడ్డుపై రక్తపుగాయాలతో ఉన్న మేకా వెంకటరెడ్డిని కాళ్లతో తన్నారు. వెంకటరెడ్డిని కొడుతుంటే ఆపేందుకు వెళ్లిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడిచేసి కొట్టి ద్విచక్ర వాహనాలపై పరారయ్యారు. ద్విచక్ర వాహనంపై పారిపోతున్న వారిలో ఒక యువకుడిని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పట్టుకున్నారు. అది గమనించిన టీడీపీ కార్యకర్తలు ద్విచక్రవాహనాలపై వెనక్కివచ్చి పట్టుకున్న వారిని ఢీకొట్టేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో పట్టుబడిన వ్యక్తి విడిపించుకుని పరారయ్యాడు. తలకు తీవ్ర గాయమై కోమాలోకి వెళ్లిన వెంకటరెడ్డిని తాడేపల్లి పట్టణ పరిధిలోని మణిపాల్ ఆస్పత్రిలో చేర్చారు. అతడికి వైద్యులు శస్త్రచికిత్స చేస్తున్నారు. ఈ విషయం తెలిసి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. వైద్యులను అడిగి వెంకటరెడ్డి పరిస్థితి తెలుసుకున్నారు. అతడి పరిస్థితి విషమంగా ఉందని, 24 గంటలు గడిస్తే తప్ప చెప్పలేమని వైద్యులు తెలిపారు.


ఢీకొట్టిన ద్విచక్రవాహనం ఇదే (ఇన్‌సెట్‌లో మేకా వెంకటరెడ్డి (ఫైల్)

బయటి నుంచి దింపారు

ఓటమి భయంతో ఉన్న టీడీపీ నేతలు ఇప్పటికే బయట ప్రాంతాల నుంచి పలువురిని తీసుకొచ్చారు. కొందరు స్థానికులు, బయట నుంచి వచ్చినవారు కలిసి ఈ దాడికి పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దుండగులు వచ్చిన ద్విచక్ర వాహనాల్లో ఒకటి ఏపీ 39 ఎఫ్‌వై 2192 నంబరుతో ఉంది. ఇది విశాఖ అడ్రస్‌తో ఉందని తెలిసింది. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థి లోకేశ్ నియోజకవర్గంలో ప్రచారం చేసే సమయంలో వారి కార్యకర్తలను రెచ్చగొడుతూ ప్రసంగించారని, ఎవరూ ఎక్కడా తగ్గవద్దు.. నేను చూసుకుంటానంటూ చెప్పారని గుర్తుచేశారు. లోకేశ్ అలా మాట్లాడబట్టే ఆ పార్టీ వారు ఇలా దాడులు చేస్తున్నారని చెప్పారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

అంబాపురం (విజయవాడ రూరల్)/భీమవరం/పెనుగొండ: కృష్ణా జిల్లా అంబాపురం గ్రామానికి చెందిన టీడీపీ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మట్టా రత్నకుమారి, గ్రామ సీపీఎం అధ్యక్షుడు పైడిముక్కల రమేష్ గురువారం గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోని 1, 3, 24, 39 వార్డులకు చెందిన టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరారు. పెనుగొండ మండలం సిద్ధాంతంలో శెట్టిబలిజలకు చెందిన టీడీపీ ముఖ్య నేతలు ఎమ్మెల్యే చెరుకువాడ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో టీడీపీ మాజీ ఎంపీటీసీ కుడిపూడి సూర్యనారాయణ (సూరిపండు) తదితరులున్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం వాకపల్లిలో 400 మంది వైఎస్సార్‌సీపీలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు సమక్షంలో పార్టీలో చేరారు.


గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ఎంపీటీసీ మాజీ సభ్యులు రత్నకుమారి, సీపీఎం నేత పైడిముక్కల రమేష్


భీమవరంలో వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్


తూర్పుపాలెంలో శ్రీరంగనాథరాజు సమక్షంలో పార్టీలో చేరికలు


ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు సమక్షంలో పార్టీలో చేరికలు

పోలింగ్ @102 నేడే!

21 రాష్ట్రాల పరిధిలో జరగనున్న ఎన్నికలు

అరుణాచల్, సిక్కిం అసెంబ్లీ స్థానాలకూ పోలింగ్	1.87 లక్షల పోలింగ్ బూత్‌ల ఏర్పాటు

నేతల భవితవ్యం తేల్చనున్న 16.63 కోట్ల ఓటర్లు

కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్న సీఈసీ



గురువారం జమ్మూకశ్మీర్‌లో దోడాలో పోలింగ్ సామగ్రి తీసుకెళ్తున్న పోలింగ్ సిబ్బంది

సాక్షి, న్యూఢిల్లీ: అతిపెద్ద ప్రజాస్వామ్య పండగ అయిన లోక్‌సభ ఎన్నికల తొలి దశ పోరుకు సర్వం సిద్ధమైంది. తొలి విడత ఎన్నికల్లో భాగంగా శుక్రవారం 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలోని మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. వీటితోపాటే అరుణాచల్ ప్రదేశ్‌లోని మొత్తం 60, సిక్కింలోని మొత్తం 32 అసెంబ్లీ స్థానాలకూ ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ జరగనుంది. స్థానిక పరిస్థితులను బట్టి పోలింగ్ వేళల్లో మార్పులుచేర్పే అవకాశముంది. గురువారం కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్, ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్ సుఖ్‌బీర్‌సింగ్ సంధూ పోలింగ్ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఈసీ రాజీవ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.

తొలి దశలో బరిలో నిల్చిన నేతలు..

కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ(నాగ్‌పూర్ నియోజకవర్గం), కిరెన్ రిజిజు(అరుణాచల్ వెస్ట్), సంజీవ్ భలియా(ముజఫర్‌నగర్), జితేంద్ర సింగ్(ఉధమ్‌పూర్), అర్జున్ రామ్ మేఘ్వాల్(బికనీర్), ఎల్.మురుగన్(నీలగిరి), శర్బానంద సోనోవాల్(దిబ్రూగఢ్), భూపేంద్ర యాదవ్(అల్వార్) శుక్రవారం నాటి పోరులో తమ అదృష్టం పరీక్షించుకోనున్నారు. తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, అరుణాచల్ మాజీ సీఎం నబాం టుకీ, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లవ్‌కుమార్ దేవ్, కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్, డీఎంకే నాయకురాలు కనిమొళి, బీజేపీ తమిళనాడు చీఫ్ కె.అన్నామలై, మధ్య ప్రదేశ్ మాజీ సీఎం కమల్‌నాథ్ తనయుడు నకుల్‌నాథ్, లోక్ జనశక్తి పార్టీ చీఫ్ చిరాగ్ పాశ్వాన్, బీజేపీ నేత జితిన్ ప్రసాద, నితిన్ ప్రామాణిక్, తమిళనాడు మాజీ సీఎం పన్నీర్ సెల్వం, కాంగ్రెస్ నేత కార్తీ చిదంబరం, ఏఎంఎంకే చీఫ్ టీటీవీ దినకరన్ పోటీచేస్తున్న స్థానాల్లోనూ శుక్రవారమే పోలింగ్ జరుగుతోంది.

భారీగా ఏర్పాట్లు

తొలి దఫా పోలింగ్ కోసం 18 లక్షల మంది ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. పోలింగ్, భద్రతా సిబ్బందిని తరలించేందుకు 41 హెలికాప్టర్లు, 84 ప్రత్యేక రైళ్లు, లక్ష వాహనాలు సమకూర్చారు.

తప్పకుండా ఓటేయాలి: సీఈసీ రాజీవ్

ప్రతి ఓటరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు ఆయన ఒక వీడియోసందేశం విడుదలచేశారు. "భారత ప్రజాస్వామ్యానికి ఎన్నికలు అనేవి అత్యంత రమణీయమైన భావన. ఇందులో ఓటింగ్‌కు మించింది లేదు. భారతీయ ఓటర్ల ప్రజాస్వామ్య స్ఫూర్తి ఈ ఎండ వేడిమినీ అధిగమిస్తుంది. ఎన్నికలు మీవి. ఎవరిని ఎన్నుకోవాలనేది మీ ఇష్టం. మీ ప్రభుత్వాన్ని మీరే నిర్ణయించుకోండి. మీ కుటుంబం, పిల్లలు, పల్లె, గ్రామం.. అంతెందుకు దేశం కోసం మీరు వేస్తున్న ఓటు ఇది' అని రాజీవ్ వ్యాఖ్యానించారు. 85 ఏళ్లు పైబడినవారు, దివ్యాంగులు ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

నాడు ఈ 102 సీట్లలో 45 చోట్ల యూపీఏ గెలుపు

2019 లోక్‌సభ ఎన్నికల్లో ఈ 102 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 45 చోట్ల యూపీఏ కూటమి విజయం సాధించింది. 41 స్థానాలను ఎన్డీఏ కూటమి కైవసం చేసుకుంది. ఈ 41లో బీజేపీ గెలిచినవే 39 ఉన్నాయి.

సమస్యాత్మక బస్తర్‌లోనూ..

మావోల దాడులు, పోలీసు బలగాల ఎదురుకాల్పుల మోతలతో దద్దరిల్లే ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలోనూ శుక్రవారమే పోలింగ్ జరుగుతోంది. బస్తర్‌లోని కాంకేర్ జిల్లాలో ఈనెల 16న జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 29 మంది నక్సల్స్ మరణించిన నేపథ్యంలో ఈసీ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ఎన్నికలు నిర్వహిస్తోంది. బస్తర్‌లో 61 పోలింగ్‌బూత్‌లు సున్నితమైన ప్రాంతాల్లో, 196 బూత్‌లను సమస్యాత్మక ప్రాంతాల్లో ఏర్పాటుచేశారు. బస్తర్ నుంచి కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ నేత కవాసి లఖ్మా బరిలో నిలిచారు. ఈయనకు పోటీగా మహేశ్ కశ్యప్‌ను బీజేపీ నిలిపింది. భద్రతా కారణాల రీత్యా కొన్ని బూత్‌లలో పోలింగ్‌ను మధ్యాహ్నం మూడు గంటలవరకే అనుమతిస్తారు. 191 'సంఘ్‌వారీ' బూత్‌లను మహిళా సిబ్బంది నిర్వహిస్తారు. 42 'ఆదర్శ్', 8 'దివ్యాంగ్‌జన్', 36 యువ బూత్‌లనూ ఏర్పాటుచేశారు.

తొలి విడత 102 స్థానాలు

జనరల్	73
ఎస్టీ	11
ఎస్సీ	18

తొలిదశ పోలింగ్ మొత్తం అభ్యర్థులు 1,625

పురుషులు	1,491
మహిళలు	134
మొత్తం ఓటర్లు	16.63 కోట్లు
పురుషులు	8.4 కోట్లు
మహిళా ఓటర్లు	8.23 కోట్లు
థర్డ్ జెండర్	11,371
తొలిసారి ఓటేస్తున్నవాళ్లు	35.67 లక్షలు
పోలింగ్ స్టేషన్లు	1.87 లక్షలు

పార్టీల వారీగా అభ్యర్థులు

బహుజన్ సమాజ్ పార్టీ	86
బీజేపీ	77
కాంగ్రెస్	56
ఏఐఏడీఎంకే	36
డీఎంకే	22
సమాజ్‌వాదీ పార్టీ	7
తృణమూల్ కాంగ్రెస్	5
ఆర్జేడీ	4
ఇతరులు (స్వతంత్రులతో కలిపి)	1,332

కొన్ని ఎంపీ స్థానాలకు పోలింగ్ జరిగే రాష్ట్రాలు

రాజస్తాన్	12
ఉత్తరప్రదేశ్	8
మధ్యప్రదేశ్	6
అస్సాం	5
మహారాష్ట్ర	5
బిహార్	4
పశ్చిమబెంగాల్	3
మణిపూర్	2
త్రిపుర	1
జమ్మూకశ్మీర్	1
ఛత్తీస్‌గఢ్	1

2019లో అరుణాచల్, సిక్కిం అసెంబ్లీలో పార్టీల బలాబలాలు

అరుణాచల్ మొత్తం స్థానాలు	60
బీజేపీ	41
జేడీ(యూ)	7
నేషనల్ పీపుల్స్ పార్టీ	5
కాంగ్రెస్	4
పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్	1
స్వతంత్రులు	2
సిక్కింలో మొత్తం స్థానాలు	32
సిక్కిం క్రాంతికారీ మోర్చా	17
సిక్కిం డెమొక్రటిక్ ఫ్రంట్	15
బీజేపీ	0
కాంగ్రెస్	0

అన్ని ఎంపీ స్థానాలకు పోలింగ్ జరిగే రాష్ట్రాల్లో... 2019లో ఎవరికెన్ని సీట్లు

తమిళనాడులో మొత్తం స్థానాలు	39
డీఎంకే	24
కాంగ్రెస్	8
సీపీఐ	2
సీపీఐ(ఎం)	2
అన్నాడీఎంకే	1
ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్	1
విదుతలై చిరుతైగల్ కచ్చి	1

ఉత్తరాఖండ్‌లో మొత్తం స్థానాలు	5
బీజేపీ 5 : కాంగ్రెస్ 0	
అరుణాచల్‌లో మొత్తం స్థానాలు	2
బీజేపీ 2 : కాంగ్రెస్ 0	
మేఘాలయలో మొత్తం స్థానాలు	2
బీజేపీ 0 : కాంగ్రెస్ 1	
నేషనల్ పీపుల్స్ పార్టీ	1

అండమాన్‌లో మొత్తం స్థానాలు	1
బీజేపీ 0 : కాంగ్రెస్ 1	
మిజోరంలో మొత్తం స్థానాలు	1
మిజో నేషనల్ ఫ్రంట్ 1 : కాంగ్రెస్ 0	
నాగాలాండ్‌లో మొత్తం స్థానాలు	1
నేషనలిస్ట్ డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ	1
కాంగ్రెస్	0

సిక్కింలో మొత్తం స్థానాలు	1
సిక్కిం క్రాంతికారీ మోర్చా	1
సిక్కిం డెమొక్రటిక్ ఫ్రంట్	0
లక్షదీవ్‌లో మొత్తం స్థానాలు	1
నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ	1
కాంగ్రెస్	0
పుదుచ్చేరిలో మొత్తం స్థానాలు	1
కాంగ్రెస్	1



ఎన్నికల విచిత్రం

యమధర్మరాజు వేషంలో పోజిచ్చిన ఈయన రామ్ గైక్వాడ్. మహారాష్ట్రలోని మాధా నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి దిగారు. గురువారం నామినేషన్ వేసేందుకు మద్దతుదారులు వెంటరాగా ఆయన ఇలా అట్టహాసంగా బయలుదేరారు.

ఎలక్షన్ బీట్

ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా జరగాలి

కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు సూచన

న్యూఢిల్లీ: దేశంలో ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా జరగాలని కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా నిర్వహించడానికి తీసుకున్న చర్యలను వివరించాలని ఎన్నికల సంఘానికి సూచించింది. ఎన్నికల విధానంలో పవిత్రత ఉండాలని, ఎటువంటి అనుమానాలు, అపోహలకు ఆస్కారం ఉండొద్దని పేర్కొంది. ఎన్నికల వ్యవస్థలో ఓటర్ల సంతృప్తి, విశ్వాసం అనేవి చాలా ముఖ్యమని వెల్లడించింది. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో(ఈవీఎంలు) నమోదైన ఓట్లను వీవీ ప్యాట్ స్లిప్పులతో క్రాస్-వెరిఫికేషన్ చేయాలని కోరుతూ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్)తోపాటు మరికొందరు దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. ఏడీఆర్ తరఫున సీనియర్ అడ్వొకేట్ ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. ఈవీఎంలు, వీవీప్యాట్లపై అనుమానాలు వ్యక్తం చేశారు. ధర్మాసనం స్పందిస్తూ.. అన్నింటికీ అనుమానించవద్దని సూచించింది. పిటిషన్లపై తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది.

ముహూర్తం మించిపోయింది...

నవ్‌సారి(గుజరాత్): 'గురువారం మధ్యాహ్నం 12 గంటల 39 నిమిషాలు. దివ్యమైన ముహూర్తం. సరిగ్గా ఈ సమయానికి ఏది ప్రారంభించినా విజయం ఖాయం'ఇది పూజారి జిగర్ జానీ చెప్పిన మాట. ముహూర్త బలాన్ని బలంగా నమ్మే గుజరాత్ బీజేపీ అధ్యక్షుడు సీఆర్ పాటిల్ నవ్‌సారి లోక్‌సభ స్థానానికి నామినేషన్ వేయాలనుకున్నారు. సీఎం భూపేంద్ర పటేల్ తదితర ప్రముఖులు వెంటరాగా నవ్‌సారిలోని పార్టీ కార్యాలయం నుంచి గురువారం ఉదయం రోడ్ షోతో కలెక్టరేట్‌కు బయలుదేరారు. కార్యక్రమానికి భారీగా జనం తరలిరావడంతో అనుకున్న సమయానికి ఆయన కాన్వాయ్ కలెక్టరాఫీసుకు చేరుకోలేకపోయింది. విజయ ముహూర్తం మించిపోవడంతో పాటిల్ నామినేషన్ వేయకుండానే వెనుదిరిగారు. మళ్లీ అదే పూజారి నిర్ణయం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం అదే 12.39 గంటలకు పాటిల్ నామినేషన్ దాఖలు చేస్తారని సన్నిహితులు తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిపై దాదాపు 6.89 లక్షల ఓట్ల తేడాతో పాటిల్ ఘన విజయం సాధించారు.

శ్రీకృష్ణుని గోపికను నేను: హేమమాలిని

మథుర(యూపీ): గోపాలకృష్ణుని 16 వేల గోపికల్లో ఒకరినంటూ సినీ నటి హేమమాలిని తనను తాను అభివర్ణించుకున్నారు. మథురలో బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన హేమమాలిని గురువారం మీడియాతో మాట్లాడుతూ..'గోపికల్లో ఒక గోపికగా నన్ను నేను ఊహించుకుంటాను. మథుర చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన బ్రిజ్‌వాసులంటే శ్రీకృష్ణునికి ఎంతో ప్రేమ, అభిమానం. అందుకే బ్రిజ్‌వాసులను ఇష్టంతో సేవిస్తే కృష్ణ భగవానుని ఆశీస్సులు లభిస్తాయని నా నమ్మకం. అందుకే వారికి విశ్వాసంతో సేవ చేస్తున్నా'అని ఆమె అన్నారు. పేరు, ప్రఖ్యాతుల కోసమో, మరే ఇతర భౌతిక లాభాపేక్షతోనో రాజకీయాల్లోకి రాలేదన్నారు. మథుర చుట్టుపక్కల 84 కోసుల పరిధి(252 కిలోమీటర్లు)లోని ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని చెప్పారు.

'అమేథీ నుంచి పోటీ చేసే ధైర్యం లేదు'

పత్తనంతిట్ట(కేరళ): 2019 లోక్‌సభ ఎన్నికల్లో అమేథీ నుంచి ఓటమి పాలైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఈ దఫా మళ్లీ అక్కడి నుంచి పోటీ చేసే ధైర్యం లేదని బీజేపీ నేత రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. యూపీలోని అమేథీలో పరాజయం పాలైన రాహుల్ అక్కడ్నుంచి కేరళలోని వయనాడ్‌కు వలసవచ్చారని ఎద్దేవా చేశారు. అయితే, మరోసారి ఆయన్ను ఎంపీగా చేయరాదని ఇప్పటికే వయనాడ్ ప్రజలు నిర్ణయించుకున్నట్లు తెలిసిందన్నారు. కేరళలోని పత్తనంతిట్ట లోక్‌సభ నియోజకవర్గంలో గురువారం జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రాజ్‌నాథ్ ప్రసంగించారు.

మోదీపై ఫిర్యాదు: సీతారాం ఏచూరి

కోజికోడ్: ప్రధాని మోదీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా ప్రకటనలు చేస్తున్నారని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. శ్రీరాముడి అంశంపై ప్రజలను మతపరంగా సంఘటితం చేసేలా పలు ప్రకటనలు చేశారని, దీనిపై తాను ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశానని తెలిపారు. కోడ్‌ను ఉల్లంఘించేలా మోదీ మాట్లాడిన మాటలను ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. ఏచూరి గురువారం కేరళలోని కోజికోడ్‌లో మీడియాతో మాట్లాడారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఎం అలుపెరుగని పోరాటం చేస్తోందని పేర్కొన్నారు.

దక్షిణాదిన అత్యుత్తమ ఫలితాలు: అమిత్ షా

అహ్మదాబాద్: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ అత్యుత్తమ ఫలితాలను సాధించనుందని హోం మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. 'బీజేపీకి ఉన్న అనుకూల వాతావరణాన్ని బట్టి 400 పైగా సీట్లు సాధించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈదఫా ఎన్నికల్లో దక్షిణాదిన మొదటిసారిగా అత్యధిక స్థానాలు సాధించుకుంటాం'అని అమిత్ షా చెప్పారు. దీన్ని బట్టి ప్రతిపక్ష ఇండియా కూటమికి ఎన్ని సీట్లు దక్కుతాయో ఊహించుకోవచ్చునన్నారు.

బెయిల్ కోసం కేజ్రీవాల్ మామిడి పండ్లు, స్వీట్లు తింటున్నారు

- ఢిల్లీ కోర్టులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వాదనలు
- నివేదిక ఇవ్వాలని తిహార్ జైలు అధికారులకు కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ: మద్యం కుంభకోణం కేసులో అరెస్టై, ప్రస్తుతం తిహార్ జైలులో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ కోసం మరో ప్రయత్నం మొదలుపెట్టారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆరోపించింది. టైప్-2 డయాబెటిస్ బాధితుడైన కేజ్రీవాల్ ఒంట్లో చక్కెర స్థాయిలు పెంచుకోవడానికి ఉద్దేశపూర్వకంగా జైలులో నిత్యం మామిడి పండ్లు, మిఠాయిలు, బంగాళదుంప పూరీలు తింటున్నారని ఢిల్లీ కోర్టు ప్రత్యేక జడ్జి కావేరి బవేజా దృష్టికి తీసుకొచ్చింది. తద్వారా మెడికల్ బెయిల్ పొందడానికి లేదా చికిత్స పేరిట ఆసుపత్రిలో చేరడానికి ఒక కారణం సృష్టించుకుంటున్నారని తప్పుపట్టింది. తన ఒంట్లో చక్కెర స్థాయిల్లో తరచుగా హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయని, తన రెగ్యులర్ డాక్టర్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతిరోజూ సంప్రదించడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఈడీ తరఫు లాయర్ వాదనలు వినిపించారు. కేజ్రీవాల్ టైప్-2 డయాబెటిస్ బాధితుడు అయినప్పటికీ అధికంగా చక్కెర పరిమాణం ఉన్న ఆహారం తీసుకుంటుండడం బెయిల్ కోసమేనని పేర్కొన్నారు. దీనిపై ప్రత్యేక జడ్జి కావేరి బవేజా స్పందిస్తూ.. కేజ్రీవాల్ నిత్యం తీసుకుంటున్న ఆహార పదార్థాల జాబితాతో కూడిన నివేదికను శుక్రవారం కల్లా అందజేయాలని తిహార్ జైలు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు. మరోవైపు ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన ఆమ్ ఆద్మీ పార్టీ నేత మనీశ్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 26 దాకా పొడిగిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.

కేజ్రీవాల్ హత్యకు కుట్ర: అతిశీ

అరవింద్ కేజ్రీవాల్ తీసుకుంటున్న ఆహారంపై ఈడీ పచ్చి అబద్ధాలు చెబుతోందని ఢిల్లీ కేబినెట్ మంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేత అతిశీ మండిపడ్డారు. కేజ్రీవాల్ హత్య చేయడానికి పెద్ద కుట్ర జరుగుతోందని అన్నారు. జైలులో ఉన్న కేజ్రీవాల్‌కు ఇంటి నుంచి భోజనం అందించకుండా ఈడీ ద్వారా బీజేపీ కుతంత్రాలకు తెరతీసిందని ధ్వజమెత్తారు. డయాబెటిస్ బాధితుడైన కేజ్రీవాల్‌కు తిహార్ జైలు అధికారులు ఇన్సులిన్, ఔషధాలు ఇవ్వడం లేదని ఆరోపించారు.

శిల్పాశెట్టి దంపతుల రూ.98 కోట్ల ఆస్తుల అటాచ్

న్యూఢిల్లీ: క్రిప్టో ఆస్తుల పోంజీ స్కీమ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో భాగంగా బాలీవుడ్ నటి శిల్పాశెట్టి, ఆమె భర్త అయిన వ్యాపారవేత్త రాజ్ కుంద్రాలకు చెందిన రూ.98 కోట్ల స్థిరచరాస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అటాచ్ చేసింది. బిట్‌కాయిన్ల పేరుతో పెట్టుబడిదారులను మభ్యపెట్టి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారన్న ఉదంతంలో ఈడీ మనీలాండరింగ్ చట్టం కింద కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్న సంగతి తెల్సిందే. ఇందులో భాగంగా ముంబై జుహూలో శిల్పాశెట్టి పేరిట ఉన్న ఫ్లాట్, పుణెలోని ఒక బంగ్లా, రాజ్‌కుంద్రా పేరిట ఉన్న ఈక్విటీ షేర్లను జప్తుచేసినట్లు ఈడీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. "బిట్‌కాయిన్లలో పెట్టుబడులు పెడితే నెలకు 10 శాతం లాభాలు కళ్లజూడొచ్చని చెబుతూ వేరియబుల్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ 2017లో సాధారణ జనం నుంచి రూ.6,600 కోట్ల విలువైన నిధులను బిట్‌కాయిన్ల రూపంలో సేకరించింది. ఈ కంపెనీ ప్రమోటర్లు సహా పలువురు మల్టీలెవల్ మార్కెటింగ్ ఏజెంట్లు ఈ నిధులను సేకరించారు. ఈ నిధులను బిట్‌కాయిన్ల మైనింగ్, పెట్టుబడికి వాడతామని నమ్మబలికారు. కానీ ఆ బిట్‌కాయిన్లను ప్రమోటర్లు తమ ఆన్‌లైన్ వాలెట్లలో దాచుకున్నారు. వీటిలో 285 బిట్‌కాయిట్లు రాజ్‌కుంద్రా వద్ద ఉన్నాయి. వాటి విలువ రూ.150 కోట్లపైమాటే" అని ఈడీ ఆరోపిస్తోంది.



తమ ఓటరు గుర్తింపు కార్డులను చూపిస్తున్న ముగ్గురు అక్కాచెల్లెళ్లు

అక్కా చెల్లెళ్ల 'నిశ్శబ్ద' విప్లవం

లోక్‌సభ ఎన్నికల్లో తొలిసారిగా ఓటేయనున్నారు..

గ్రామానికే స్ఫూర్తిదాయకంగా నిలిచారు..

గందోహ్(జమ్మూకశ్మీర్): ఆరోగ్యంగా ఉండి కూడా ఓటేయడానికి బద్ధకించే పౌరులున్న దేశం మనది. అలాంటిది పుట్టుకతోనే చెవుడు, మూగ సమస్యలతో ఇబ్బందులు పడుతూ కూడా ఓటేయడానికి ముందుకొచ్చి మొత్తంగా గ్రామానికే ప్రేరణగా నిలిచిన ముగ్గురు అక్కాచెల్లెళ్ల స్ఫూర్తిదాయక గాథ ఇది.

గ్రామంలో సగం కుటుంబాలకు సమస్యలు

జమ్మూకశ్మీర్‌లోని డోడా జిల్లాలోని భద్రవాహ్ పట్టణానికి 105 కిలోమీటర్ల దూరంలోని కొండప్రాంతంలో దద్‌కాయ్ గిరిజన గ్రామం ఉంది. గ్రామంలో కేవలం 105 కుటుంబాలే నివసిస్తున్నాయి. ఇందులో సగానికి పైగా అంటే 55 కుటుంబాలను దశాబ్దాలుగా ఆరోగ్యసమస్యలు చుట్టుముట్టాయి. ప్రతి కుటుంబంలో కనీసం ఒక్కరైనా మూగ, చెవిటివారిగా మిగిలిపోతున్నారు. ఇలా గ్రామంలో 84 మంది ఉన్నారు. వారిలో 43 మంది మహిళలు, పదేళ్లలోపు 14 మంది చిన్నారులు ఉన్నారు. ఎక్కువ మంది మాట్లాడలేని కారణంగా ఈ గ్రామానికి సైలెంట్ విలేజ్ ఆఫ్ ఇండియా అనే పేరు పడిపోయింది. రేహమ్ అలీ ముగ్గురు కూతుళ్లు రేష్మా బానో(24), పర్వీన్ కౌసర్(22), సైరా ఖాటూన్(20)లకూ ఏమీ వినిపించదు. మాట్లాడలేరు కూడా. అయితే ఓటేసి తమ హక్కును వినియోగించుకోవాలనే కోరిన ఈ ముగ్గురు అక్కాచెల్లెళ్లలో బలంగా నాటుకుపోయింది. ఈసారి ఎలాగైనా ఓటేస్తామని ముగ్గురూ ఘంటాపథంగా చెబుతున్నారు. వీళ్లు ఓటేస్తుండటం ఇదే తొలిసారికావడం విశేషం. బీజేపీ నేత జితేంద్రసింగ్ పోటీచేస్తున్న ఉధమ్‌పూర్ ఎంపీ నియోజకవర్గం పరిధిలోనే ఈ గ్రామం ఉంది. శుక్రవారం జరగబోయే పోలింగ్‌లో ఓటేసేందుకు సిద్ధంగా ఉన్నామని తమ ఊరికొచ్చిన మీడియా వాళ్లకు ఈ అక్కాచెల్లెళ్లు తమ ఓటర్ ఐడీ కార్డులు చూపించిమరీ చెబుతున్నారు. 'మొదటిసారిగా ఓటేయనున్న మ్యూట్ మహిళల ఉత్సాహం ఊరి జనం మొత్తానికి స్ఫూర్తినిస్తోంది' అని పొరుగింటి వ్యక్తి జమాత్ దానిష్ ఆనందం వ్యక్తంచేశారు. "ఔత్సాహిత యువ మహిళా ఓటర్లను చూసి మొత్తం గ్రామమే గర్వపడుతోంది. ప్రతి ఇంట్లో ఇదే చర్చ. ఈ సారి ఇక్కడ 100 శాతం పోలింగ్ నమోదైనా ఆశ్చర్యపోనక్కర్లేదు" అని గ్రామ మాజీ వార్డు సభ్యుడు మొహమ్మద్ రఫీఖ్ వ్యాఖ్యానించారు.

బీజేపీని విమర్శిస్తే దూషిస్తారా?

- మీడియా సంస్థలపై రాహుల్ గాంధీ ఆగ్రహం
- బీజేపీ విధానాలు ప్రజలకు శాపంగా మారాయని విమర్శ



కన్నూర్: కేంద్రంలోని అధికార బీజేపీ విధానాలను, సిద్ధాంతాలను విమర్శించినందుకు కొన్ని మీడియా సంస్థలు నిత్యం తనను దూషిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. తన ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించడం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. గురువారం కేరళలోని కన్నూర్, పాలక్కాడ్, కొట్టాయంలో సార్వత్రిక ఎన్నికల ప్రచార సభల్లో రాహుల్ మాట్లాడారు. బీజేపీ తీరుపై నిప్పులు చెరిగారు. ఆ పార్టీ విధానాలు దేశ ప్రజలకు శాపంగా మారాయన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌పై తాను పోరాటం సాగిస్తున్నానని చెప్పారు. అందుకు దూషణలు ఎదుర్కోవాల్సి వస్తోందని అన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన మీడియా చానళ్లు తనను లక్ష్యంగా చేసుకొని రోజంతా తిట్లదండకం వల్లిస్తున్నాయని ఆక్షేపించారు.

బీజేపీతో పినరయి విజయన్ లాలూచీ

భారతదేశం ఇప్పుడున్నంత అస్తవ్యస్తంగా గతంలో ఎన్నడూ లేదని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. సంపద పంపిణీలో ఇప్పుడున్న అసమానతలు గతంలో లేవని గుర్తుచేశారు. అందుకే రాబోయే తమ ప్రభుత్వంలో పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై రాహుల్ మండిపడ్డారు. బీజేపీతో విజయన్ లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం ఇద్దరు ముఖ్యమంత్రులు జైలులో ఉన్నారని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయన్ ఎందుకు వెళ్లలేదని నిలదీశారు. ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు ఆయనను ఎందుకు విచారించడం లేదని ప్రశ్నించారు. దేశ ప్రజలపై ఒకే భాష, ఒకే చరిత్రను రుద్దడానికి కమల దళం కుట్రలు పన్నుతోందని పేర్కొన్నారు.

రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొనే ఎన్నికలివి

ఈ ఎన్నికలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొనేందుకు జరుగుతున్న ఎన్నికలు అని రాహుల్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు వీడియో సందేశం ఇచ్చారు. భారతదేశం అనే భావనను నిర్వీర్యం చేసేందుకు బీజేపీ సాగిస్తున్న కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్‌కు కార్యకర్తలే వెన్నుముక అని, వారిపై పెద్ద బాధ్యత ఉందని చెప్పారు. స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థలపై, న్యాయ వ్యవస్థపై బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ దాడికి దిగుతున్నాయని ఆరోపించారు.

స్వదేశీ క్రూయిజ్ క్షిపణి పరీక్ష విజయవంతం

భువనేశ్వర్(ఒడిశా): దేశీయంగా అభివృద్ధి చేసిన ఇండిజినస్ టెక్నాలజీ క్రూయిజ్ మిస్సైల్(ఐటీసీఎం)ను గురువారం ఒడిశా తీరంలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి విజయవంతంగా పరీక్షించారు. ఇందులో ఉపవ్యవస్థలను అంచనాల మేరకు పనిచేశాయని రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) తెలిపింది. క్షిపణి ప్రయాణ మార్గంలో ఏర్పాటు చేసిన రాడార్, ఎలక్ట్రో ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్, టెలిమెట్రీ వంటి సెన్సార్ల ద్వారా పనితీరును అంచనా వేసినట్లు పేర్కొంది. దీంతోపాటు, వాయుసేనకు చెందిన ఎస్‌యూ-30 ఎంకే-ఐ విమానం ద్వారా కూడా క్షిపణి ప్రయాణం తీరును అంచనా వేసినట్లు డీఆర్‌డీవో వివరించింది.

ఇరాన్ నుంచి స్వదేశానికి చేరుకున్న మహిళా క్యాడెట్

న్యూఢిల్లీ: ఇరాన్ అధీనంలో ఉన్న సరుకు రవాణా నౌక ఎంఎస్‌సీ ఏరీస్‌లోని 17 మంది భారతీయ సిబ్బందిలోని ఏకైక మహిళా క్యాడెట్ సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారు. కేరళలోని త్రిసూర్‌కు చెందిన ఆన్ టెస్సా జోసెఫ్‌ను ఇరాన్ ప్రభుత్వం విడుదల చేయడంతో గురువారం మధ్యాహ్నం విమానంలో కొచ్చిన్‌కు చేరుకున్నట్లు విదేశాంగ శాఖ తెలిపింది. మిగతా 16 మంది భారతీయ సిబ్బందిని సురక్షితంగా విడుదల చేయించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని స్పష్టం చేసింది. వారంతా ఆరోగ్యంగానే ఉన్నారని, భారత్‌లోని కుటుంబసభ్యులతో ఫోన్‌లో సంభాషిస్తున్నట్లు కూడా వివరించింది. విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ నాలుగు రోజుల క్రితం ఇరాన్ విదేశాంగ మంత్రి అమిర్ అబ్దొల్లాహియన్‌తో మాట్లాడిన విషయాన్ని గుర్తు చేసింది. ఇజ్రాయెల్‌తో సంబంధాలున్నాయనే అనుమానంతో ఇరాన్ ప్రత్యేక బలగాలు ఈ నెల 13న హొర్ముజ్ జలసంధిలో ఉన్న ఎంఎస్‌సీ ఏరీస్ నౌకను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

సాక్షి విజయవాడ సిటీ


ఎన్టీఆర్ జిల్లా

శుక్రవారం, 19, ఏప్రిల్, 2024



బెజవాడలో భారీ అగ్ని ప్రమాదం

విజయవాడలో గురువారం జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో రూ.కోటి ఆస్తి నష్టం వాటిల్లింది. మందుల, వస్త్రాల గోడౌన్‌లో ప్రమాదం సంభవించింది. ▸8లో



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 508.20 అడుగుల వద్ద ఉంది. సాగర్ జలాశయం నుంచి కుడి కాలువకు 5,496 క్యూసెక్కులు వదిలారు.

వెండితొడుగు బహూకరణ



పామర్రు మండల పరిధి రావర్లలో వేంచేసియున్న వీరాంజనేయస్వామి దేవాలయానికి భక్తులు వెండి సర్వాంగాన్ని బహూకరించారు. ▸8లో

న్యూస్‌రీల్

నిత్యాన్నదానానికి రూ.10 లక్షల విరాళం



మోపిదేవి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కృష్ణాజిల్లా మోపిదేవిలోని శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి దేవస్థానంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విజయవాడకు చెందిన కేతినేని రత్నాకరరావు, లక్ష్మీ శమంతకమణి దంపతులు రూ.10 లక్షలు విరాళంగా సమర్పించారు. గురువారం ఉదయం స్వామివార్లను దర్శించుకున్న అనంతరం శాశ్వత నిత్యాన్నదాన పథకం కింద ఈ విరాళాన్ని ఆలయ ఏసీ ఎస్ఎస్ చక్రధరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాలు అందించి ఆలయ మర్యాదలతో సత్కరించారు. దాత కుటుంబ సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో పలు రైళ్లు రద్దు

గుంటూరు రైల్వే డివిజన్ డీసీఎం ప్రదీప్ కుమార్

లక్ష్మీపురం: దక్షిణ మధ్య రైల్వే గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనుల నేపథ్యంలో పలు రైళ్లను రద్దు చేయడం జరిగిందని గుంటూరు రైల్వే డివిజన్ సీనియర్ డీసీఎం ప్రదీప్ కుమార్ గురువారం తెలిపారు. రైలు నంబరు 07791 కాచిగూడ - నడికుడి, రైలు నంబరు 07792 నడికూడి-కాచిగూడ రైళ్లను మే 6న రద్దు చేయడం జరిగిందని తెలిపారు. రైలు నంబరు 17646 రేపల్లె- సికింద్రాబాద్ రైలును మే 6 నుంచి పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. 07779 గుంటూరు-మాచర్ల, 07780 మాచర్ల- గుంటూరు, 07580 మాచర్ల- నడికుడి, 07579 నడికుడి - మాచర్ల, 17646 రేపల్లె-సికింద్రాబాద్, 17645 సికింద్రాబాద్- రేపల్లె రైళ్లను ఈ నెల 30న రద్దు చేయడం జరిగిందని తెలిపారు. ప్రయాణికులు గమనించాల్సిందిగా కోరారు.

పవిత్రతకు చిహ్నాలు ఆలయాలు



పామర్రు: పవిత్రతకు చిహ్నాలు మన ఆలయాలు అని వాటిని మనం అందరం కలిసి కాపాడుకోవాలని దేవదాయ ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ డి.శాంతి అన్నారు. స్థానిక ఉండ్రపూడి-పోలవరం అడ్డరోడ్డు వద్ద ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో గురువారం ఆమె పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన దేవాలయాల పరిరక్షణకు దేవదాయ ధర్మదాయ శాఖ ఎంతో కృషి చేస్తోందని అన్నారు. జీర్ణోద్ధరణలో ఉన్న ఆలయాలను గుర్తించి వాటి అభివృద్ధికి కృషి చేస్తోందని చెప్పారు. తొలుత ఆలయానికి వచ్చిన ఏసీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎల్.సత్యవతి, ఆలయ అర్చకులు అగ్నిహోత్రం రామాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్కడ వ్యాపారుల

సొమ్మంతా ప్రసాదార్పణం

- ఆ నియోజకవర్గంలో టీడీపీ కూటమి అభ్యర్థి వసూళ్ల పర్వం
- వసూళ్ల కోసం ప్రత్యేకంగా కమిటీ నియామకం
- బిల్డర్లు, వ్యాపారులు, ఎన్ఆర్ఐలే లక్ష్యం
- కోట్లు వసూలు చేసి ఇల్లు చక్కబెట్టుకునే యత్నం
- ఇప్పటికే బోలెడుడె నేషన్ల వసూలు

ఎన్నికలొస్తే ఆ అగ్రకుల అభ్యర్థికి పండగే...తన సామాజిక వర్గం దండిగా ఉన్న ఆ నియోజకవర్గంలో గ్రామాల వారీగా కోటీశ్వరులు, ఎన్ఆర్ఐల జాబితాలు తయారుచేసి వసూళ్ల పర్వం మొదలెడతాడు. వచ్చిన దాంట్లో సగం ఖర్చు పెట్టి, మిగతా సగం వెనకేసుకుంటాడు. గతంలో ఇలాగే చేశాడు. ఈసారి ఆ పార్టీ టికెట్ కోసం విపరీతమైన పోటీ రాగా ఎన్ఆర్ఐల ఫండ్ గ్యారంటీతోనే చివరి నిమిషంలో టికెట్ దక్కించుకున్నాడు. ప్రస్తుతం గెలుపుపై ఆశలు సన్నగిల్లిన ఆయన బరితెగించి వసూళ్ల కోసం ఏకంగా ఓ కమిటీనే నియమించాడు. ఊరూరా ఎన్ఆర్ఐలు, బడా వ్యాపారుల జాబితాలు సేకరించి వసూళ్ల పర్వం మొదలెట్టాడు.



సాక్షి ప్రతినిధి, విజయవాడ: సార్వత్రిక ఎన్నికల ఫండ్ పేరుతో కూటమి అభ్యర్థి అందినకాడికి వసూలు చేసేస్తున్నాడు. మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో భాగమైన ఆ నియోజకవర్గంలో ఆ అగ్రకుల పెత్తందారు సీటు దక్కించుకునే దగ్గర నుంచి అన్నింటా వసూళ్లే. ఈ ఎన్నికల్లో ఎలాగూ గెలిచేది లేదని నిర్ధారణకు వచ్చిన ఆయన కొత్త ఎత్తుగడ వేశారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే చందాన, వసూళ్లకు తెగబడి అందినకాడికి దోచుకోవాలనే వ్యూహానికి తెర లేపారు. విజయవాడ సిటీకి ఆనుకుని ఉండే ఈ నియోజకవర్గాన్ని కైవసం చేసుకుని తద్వారా ఇక్కడ ఉన్న సహజవనరులు దోచుకోవాలని, రియల్ వ్యాపారంలో కోట్లు కూడబెట్టాలన్నది ఆయన లక్ష్యం. అది ఫలించే సూచనలు కనిపించకపోవడంతో ఆయా రంగాల్లో ఉన్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని తనకు ఇప్పుడు సహకరిస్తేనే...రేపు తన వంతు సహకారం ఉంటుందని అన్యాపదేశంగా హెచ్చరిస్తుండటం గమనార్హం.

కప్పం కట్టాల్సిందేనంటూ ఇండెంట్లు

జిల్లాలో హాట్ సీట్..ఇన్‌కం క్రియేట్ సీట్‌గా పేరున్న ఆ నియోజకవర్గంలో రియల్ వ్యాపారం అధికంగా జరిగే ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని బిల్డర్లు, రియల్ వ్యాపారులకు ఇప్పటికే ఇండెంట్‌లు ఇచ్చేశారు. వైద్యం, విద్య, వ్యాపార రంగంలో స్థిరపడ్డ వ్యక్తులను కూడా టార్గెట్ చేశారు. అన్నీ సజావుగా సాగాలంటే కప్పం కట్టాలని హుకుం జారీ చేస్తున్నారు. భవిష్యత్తు ''కమ్మ''గా ఉండాలంటే మీకు బాధ్యత ఉందా? లేదా? అనే సెంటిమెంట్‌నూ వాడుకుంటున్నారు. గ్రామాల వారీగా ఎన్ఆర్ఐల జాబితాను సిద్ధం చేసి తన అనుయాయుల ద్వారా ఫోన్‌లు చేయించి ఫండ్ రెడీ చేసుకోమని తాము చెప్పిన వ్యక్తుల ఖాతాలకు డబ్బులు పంపాలని సూచిస్తున్నట్టు తెలిసింది. 2014లో అధికారాన్ని అనుభవించిన ఆయన ఉచిత ఇసుక, రియల్ వ్యాపారం, విద్య, వైద్య రంగాల్లో వ్యాపారాలకు తన వంతు సహాయ సహకారాలను అందించారు. అడ్డగోలుగా సహజవనరుల్ని బొక్కేసి, అనుయాయులకు నాలుగురాళ్లు వెనకేసుకునేలా తోడ్పాటునందించారు. ఈ దఫా వాళ్లందరినీ ఫండ్స్ కోసం టార్గెట్ చేసి గల్లా పెట్టె నింపుకొనే పనిలో పడ్డారు.

ఎన్ఆర్ఐల ఫండ్‌తోనే సీటు దక్కింది

ఆది నుంచి సీటు లేదని తేలిపోవటంతో ఏడ్పి పెడబొబ్బలు పెట్టాడాయన. ఎన్ఆర్ఐల ద్వారా అధిష్టానంపై ఒత్తిడి తెచ్చి, వారి ద్వారా కప్పం కట్టించి మరీ చివరి నిమిషంలో అభ్యర్థిత్వం ఖరారు చేసుకున్నారు. ఇప్పుడిక వసూళ్ల పర్వానికి తెరలేపారు. ఇండెంట్లు పెట్టడానికి, ముక్కుపిండి వసూలు చేసేందుకు ఓ పది మందితో కూడిన కమిటీని వేశారు. ఓ మాజీ సర్పంచ్‌కు ఆ కమిటీ అధ్యక్ష పీఠం కట్టబెట్టి రంగంలోకి దించారు. ఇక ఆ కమిటీ కొద్ది రోజులుగా ఇదే పనిలో ఉంది. ఎన్నికల నేపథ్యంలో ఖర్చులకు కనీసం రూ.25 కోట్లకు పైగా వసూలు చేయాలని ఆయన టార్గెట్ పెట్టుకుని జల్లెడ పట్టేస్తున్నారు.

• గత ఎన్నికల్లో సైతం...

కూటమి అభ్యర్థి 2019లో అధిష్టానం ఇచ్చిన సొమ్ము, ఇతరత్రా ఫండ్స్‌లో ఖర్చుపెట్టగా తమ ప్రభుత్వమే వస్తుందన్న ధీమాతో సుమారు రూ.4 కోట్లకు పైగా పందేలు కట్టారు. సొమ్ము పోయి శని పట్టింది. ఈ దఫా అలాంటి పరిస్థితి రాకుండా కొంత జాగ్రత్త వహిస్తున్నారు. గత ఎన్నికల్లో పోయిన సొమ్ముతో పాటుగా ఈ దఫా అధికమొత్తంలో వసూలు చేసుకుంటున్నారు. ఈ చందాల వసూళ్లు నియోజక వర్గంలో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల ముందే ఈ రేంజ్‌లో దోపిడీ ఉంటే... పొరపాటున ఈయన గెలిస్తే ఇంకెలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓట్ల రూపంలో ఆయనకు బుద్ధి చెప్పేందుకు రెడీ అవుతున్నారు.

ముగిసిన వసంత నవరాత్రోత్సవాలు



అమ్మవారికి విశేష పుష్పార్చన చేస్తున్న అర్చకులు

- పూర్ణాహుతితో పరిసమాప్తం
- నేటి నుంచి బ్రహ్మోత్సవాలు
- ఆది దంపతులకు మంగళ స్నానాలు
- ధ్వజారోహణతో దేవతలకు ఆహ్వానం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో నిర్వహిస్తున్న వసంత నవరాత్రోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రతి నిత్యం అమ్మవారికి పుష్పార్చన నిర్వహించారు. చివరి రోజు అమ్మవారికి అన్ని రకాల పుష్పాలతో అర్చన చేశారు. దేవస్థాన యాగశాలలో మహా పూర్ణాహుతితో ఉత్సవాలు లాంఛనంగా ముగిసాయి. అమ్మవారికి అర్చన నిర్వహించే పుష్పాలతో ఆలయ ఈవో కెఎస్.రామరావు దంపతులు, స్థానాచార్య శివప్రసాద్ శర్మ, ఏఈవో రమేష్‌బాబు, ఇతర అధికారులు ఊరేగింపుగా వేదిక వద్దకు చేరుకున్నారు. పుష్పార్చన వీక్షించేందుకు పెద్ద ఎత్తున భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. భక్తులకు పుష్పాలను పంపిణీ చేశారు. యాగశాలలో ఆలయ స్థానాచార్య శివప్రసాద్ శర్మ, వైదిక కమిటీ సభ్యులు యజ్ఞనారాయణ మూర్తి, రంగావజ్ఝల శ్రీనివాసశాస్త్రి పర్యవేక్షణలో పూర్ణాహుతి నిర్వహించారు.



పూర్ణాహుతిలో ఆలయ అర్చకులు, ఈవో రామరావు దంపతులు

19 నుంచి 23 వరకు

ఇంద్రకీలాద్రిపై శుక్రవారం నుంచి చైత్రమాస బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహించే ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ద్వాదశ ప్రదక్షిణలు, పవళింపు సేవలు నిర్వహిస్తారు. శుక్రవారం ఉదయం 9-30 గంటలకు దుర్గా మల్లేశ్వరస్వామి వార్లకు మంగళస్నానాలను నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకాలు, మంగళస్నానాలు, నూతన వధూవరులుగా అలంకరణ చేస్తారు. సాయంత్రం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, ఉత్సవాలకు అంకురార్పణ, అఖండ దీపస్థాపన, కలశారాధన, బలిహరణ, అగ్నిప్రతిష్ఠాపన, ఉత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ ధ్వజారోహణం నిర్వహిస్తారు.

కూటమి షో అట్టర్ ఫ్లాప్

- జనాకర్షణ ఏ మాత్రం లేని చంద్రబాబు, పవన్ పర్యటన
- గళం వినే జనం లేక గంటల సేపు బస్సులోనే బాబు
- మూడు పార్టీలు కలిసి సమీకరించినా అంతంతమాత్రంగానే హాజరు
- మచిలీపట్నంలో కనిపించని బీజేపీ నేతలు, జెండాలు
- బాబు మైకు అందుకోగానే సోది వినలేక వెనుతిరిగిన జనం



పెడనలో చంద్రబాబు ప్రసంగిస్తుండగా వెనుదిరిగిపోతున్న జనం(ఫైల్)

సాక్షి, మచిలీపట్నం: టీడీపీ అధినేత చంద్రబాబు మూడు పార్టీల కూటమితో కలిసి నిర్వహిస్తున్న షోలు వరుసగా అట్టర్ ఫ్లాప్ అవుతున్నాయి. ప్రజల మద్దతు లేకపోవడంతో అసహనానికి గురవుతున్న ఆ పార్టీ నేతలు సంక్షేమ ప్రభుత్వంపై విమర్శలు చేయడం, వైఎస్సార్ సీపీ అధినేత, సీఎం జగన్‌పై ఆరోపణలు చేయడమే లక్ష్యంగా తమ ప్రచారాలు నిర్వహిస్తున్నారు. జనసేన, బీజేపీలతో జతకట్టిన తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న షోలు, సభలకు ఏ మాత్రం స్పందన కానరావడం లేదు. ఈ నేపథ్యంలో రోజువారీ కూలీలకు డబ్బు, మందు, బిర్యానీలు ఆఫర్ ఇచ్చి రప్పించినా.. సభ పూర్తయ్యే వరకు కూడా వారు ఉండడం లేదు. పాడిందే పాట అన్నట్లు చంద్రబాబు చెప్పిందే చెబుతుండడంతో ఆ సోది వినలేక సభ ప్రారంభమై, బాబు మైకు అందుకోగానే జనం వెనక నుంచి గుంపులు గుంపులుగా ఇళ్లకు వెళ్లిపోతున్నారు.

పెడన, మచిలీపట్నంలో...

ఎన్నికల నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఆయన జనసేన నేత పవన్ కల్యాణ్‌తో కలిసి జిల్లాలోని పెడన, మచిలీపట్నంలలో కార్యక్రమం నిర్వహించారు. సభను జయప్రదం చేసి, ఉనికి కాపాడుకోవాలనే తాపత్రయంలో కూటమి నేతలు ఎంత కసరత్తు చేసినా ప్రజల నుంచి అంతంత మాత్రంగానే స్పందన లభించింది. ఇది ముందే ఊహించిన పార్టీ నేతలు తమ సభలను మైదానాల్లో కాకుండా ఇరుకు సందులు, ట్రాఫిక్ ఉండే రోడ్లలో ఏర్పాటు చేసుకుంటుండటం గమనార్హం. పెడనలో బస్టాండ్ సెంటర్‌లో, మచిలీపట్నంలో కోనేరు సెంటర్ నుంచి విజయవాడ వెళ్లే రోడ్డులో ట్రాఫిక్ నిలిపివేసి సభలు నిర్వహించారు. పెడనలో మూడు పార్టీలు కలిసినా 3వేలకు మించని జనం.. మచిలీపట్నంలో సైతం 5వేలు దాటలేదు. గతంలో పామర్రు, ఉయ్యూరుల్లోనూ ఇదే పరిస్థితి.

జనం లేక ఆలస్యంగా సభలు

జన సమీకరణ కోసం కూటమి అభ్యర్థులు పెద్దఎత్తున ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. షెడ్యూల్ ప్రకారం పెడనలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం కావాల్సిన సభ సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమైంది. మచిలీపట్నంలో రాత్రి 7 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా 9 గంటలకు ఆరంభమైంది. ఆచరణకు సాధ్యం కాని అబద్ధపు హామీలతో కూడిన చంద్రబాబు ప్రసంగం వినే ఓపిక తమకు లేదని జనం అనుకుంటున్నారు. బాబు మాట్లాడడం ప్రారంభమైన వెంటనే జనం గుంపులు గుంపులుగా వెనుతిరిగి వెళ్లిపోవడం ప్రారంభించారు.

ఎక్కడా కనిపించని బీజేపీ జెండాలు

ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలనే లక్ష్యంతో చంద్రబాబు జనసేన, బీజేపీలతో జత కట్టారు. అయితే ఆయన ఆ పార్టీ అధినేతలను తన వైపు తిప్పుకున్నప్పటికీ కింది స్థాయి కేడర్, కార్యకర్తల నుంచి పూర్తి స్థాయి మద్దతు కరువైంది. మచిలీపట్నంలో జరిగిన సభలో బీజేపీ జెండాలు ఎక్కడా కనిపించలేదు.

జగన్‌కు అడుగడుగునా జన ప్రవాహం

సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచారానికి ఎక్కడకు వెళ్లినా జన ప్రవాహం ఉవ్వెత్తున కదిలివస్తోంది. ఈ నెల 15వ తేదీన వైఎస్ జగన్ కృష్ణా జిల్లాలో మేమంతా సిద్ధం బస్సు యాత్ర నిర్వహించారు. జిల్లాలో ప్రవేశించినప్పటి నుంచి పశ్చిమ గోదావరి జిల్లాలోకి వెళ్లే వరకు అడుగడుగునా జనం నీరాజనం పలికారు. గన్నవరం బస్సు యాత్రలో, బహిరంగ సభ ఏర్పాటు చేసిన గుడివాడలో వీధులన్నీ జనంతో నిండిపోయాయి. 10 ఎకరాల సభా మైదానం కిక్కిరిసిపోయి వేల మంది రోడ్లపైనే ఉండిపోయారు. జగన్ సభలకు వచ్చిన జనంతో పోలిస్తే... చంద్రబాబు కూటమి షోలు జనం లేక వెలవెలపోయాయి.

20, 21 తేదీల్లో ఉచితంగా పుస్తకాల పంపిణీ

పటమట(విజయవాడతూర్పు): ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఏప్రిల్ 20, 21 తేదీల్లో విజయవాడ సర్వోత్తమ గ్రంథాలయంలో నిర్వహిస్తున్నామని సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావి శారద ఒక ప్రకటనలో తెలిపారు. బెంగళూరులోని మనసు ఫౌండేషన్ స్థాపకులు ఎం.వి.రాయుడు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ఇందులో సాధారణ గ్రంథాలతో పాటు తత్వశాస్త్రం, మతాలు, ఆధ్యాత్మిక, సాంఘిక, భాష, ఇంజినీరింగ్, వైద్య, విజ్ఞాన శాస్త్రాలు, కళలు, తెలుగు, ఆంగ్ల సాహిత్య గ్రంథాలు, చరిత్ర, బాల సాహిత్యం, వ్యక్తిత్వ వికాసం తదితర పుస్తకాలు ఉంటాయని పేర్కొన్నారు. అలానే పదవ, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు సంబంధించిన స్టడీ మెటీరియల్స్‌తో కలిపి దాదాపు 35 వేలకు పైగా పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే వారితోపాటు, వత్తి విద్యా కోర్సులు అభ్యసించే వారికి కూడా ఉపయోగపడే వేలాది పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పౌరులందరూ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఎన్టీఆర్ జిల్లాకు ఎన్నికల వ్యయ పరిశీలకుల నియామకం



వ్యయ పరిశీలకులు జస్టిన్‌కు పుష్ప గుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా ఐఆర్ఎస్ అధికారి వి.జస్టిన్ నియమితులయ్యారు. విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, తిరువూరు, మైలవరం నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా ఐఆర్ఎస్ అధికారి సౌరభ్ శర్మ, విజయవాడ తూర్పు, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాలకు ఎన్నికల వ్యయ పరిశీలకులుగా ఐఆర్ఎస్ అధికారి మదన్ కుమార్ నియమితులయ్యారు. గురువారం వీరిని పంచాయతీరాజ్ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, జేసీ పి.సంపత్ కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

నామినేషన్ల ఘట్టం ప్రారంభం

- ఎన్టీఆర్ జిల్లాలో తొలి రోజు అసెంబ్లీకి 11 నామినేషన్లు
- పార్లమెంట్‌కు రెండు నామినేషన్ల దాఖలు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): సార్వత్రిక ఎన్నికల్లో కీలక ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఫారం -1 పబ్లిక్ నోటీసు జారీ చేయడంతో ఈ నామినేషన్ల పర్వం మొదలైంది. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఆర్వో కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు పబ్లిక్ నోటీసు జారీ చేశారు. ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ కార్యాలయాల్లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు తొలి రోజు 13 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో విజయవాడ పార్లమెంట్‌కు సంబంధించి 2, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 11 నామినేషన్లు వేశారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి తొలి రోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. వైఎస్సార్ సీపీ, బీజేపీ, టీడీపీ, జనసేన కూటమికి సంబంధించి ముగ్గురు అభ్యర్థులు మాత్రమే తొలి రోజు నామినేషన్లు దాఖలు చేశారు.

- తిరువూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసు ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఆయన ఒక సెట్ మాత్రమే సమర్పించారు.
- విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి యలమంచలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.
- జగ్గయ్యపేట నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి శ్రీరాం తాతయ్య, ఆయన సతీమణి శ్రీరాం శ్రీదేవి నామినేషన్లు వేశారు. బహుజన సమాజ్ పార్టీ, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ, తెలుగు రాజ్యాధికారి సమితి పార్టీ అభ్యర్థులు నామినేషన్లు వేశారు.
- నందిగామ ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం నుంచి తెలుగు రాజ్యాధికారి సమితి పార్టీ అభ్యర్థి రెండు సెట్లు , ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు.
- విజయవాడ సెంట్రల్, మైలవరం నియోజకవర్గాల్లో తొలి రోజు స్వతంత్ర అభ్యర్థులు మాత్రమే నామినేషన్లు వేశారు.
- విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గానికి తొలి రోజు రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్టు) అభ్యర్థి గుజ్జుల లలిత రెండు సెట్లు, తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లాకు చెందిన అర్జున్ చేవేటి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. వీరు తమ నామినేషన్ పత్రాలను కలెక్టరేట్‌లోని పార్లమెంట్ రిటర్నింగ్ కార్యాలయంలో ఆర్వో, కలెక్టర్ ఢిల్లీరావుకు సమర్పించారు.

కట్టుదిట్టమైన భద్రత....

నామినేషన్ల సందర్భంగా నియోజకవర్గాల రిటర్నింగ్ కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. అభ్యర్థితో పాటు మరో నలుగురుని మాత్రమే ఆర్వో కార్యాలయంలోకి అనుమతిస్తున్నారు. ఆర్వో కార్యాలయానికి 100, 200 మీటర్ల వరకు పోలీసు బందోబస్తు కల్పించారు. 100 మీటర్ల పరిధి వరకు మాత్రమే అభ్యర్థుల కార్లను అనుమతించారు. ఎండలు తీవ్రంగా ఉండటంతో ఆర్వో కార్యాలయాల వద్ద టెంట్లు ఏర్పాటు చేశారు.

స్వామిదాసు వార్షికాదాయం రూ.5.50 లక్షలు

ఎన్నికల అఫిడవిట్ సమర్పించిన నల్లగట్ల



నామినేషన్ దాఖలు చేసేందుకు ప్రదర్శనగా వస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి స్వామిదాసు

తిరువూరు: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు గురువారం తన నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ఆస్తులు, అప్పుల వివరాలు తెలుపుతూ అఫిడవిట్‌ను రిటర్నింగ్ అధికారి మాధవికి సమర్పించారు. తనకు 2023-24 ఆర్థిక సంవత్సరంలో వార్షికాదాయం రూ.5.50 లక్షలని, తన భార్య సుధారాణి ఆదాయం రూ.4.80 లక్షలుగా చూపారు. స్వామిదాసు పేరుతో వివిధ బ్యాంకుల్లో రూ.13 లక్షలు, తియ్యగూర కోల్డ్‌స్టోరేజీలో రూ.7.85 లక్షలు పెట్టుబడి, నగదు రూ.5 లక్షలు బ్యాలెన్స్ ఉన్నాయని, తన భార్య పేరుతో రూ.4 లక్షల నగదు, బ్యాంకులలో డిపాజిట్ రూ.8 లక్షలు ఉన్నట్లు పేర్కొన్నారు. తమ కుటుంబానికి ఉన్న చరాస్తుల విలువ కోటీ 46 లక్షల 37 వేల 353 రూపాయలుగా పేర్కొన్నారు. స్థిరాస్తుల విలువ రూ.కోటీ 59 లక్షలుగా తెలిపారు. బ్యాంకులు, సహకార సంఘాల్లో రూ.17.50 లక్షల అప్పులు ఉన్నాయని ప్రకటించారు.

క్లుప్తంగా

రాజకీయ ప్రకటనలకు అనుమతి తప్పనిసరి

చిలకలపూడి(మచిలీపట్నం): సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ముందు, పోలింగ్ రోజున ప్రింట్ మీడియాలో రాజకీయ ప్రకటనలకు మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ(ఎంసీఎంసీ) అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకే బాలాజీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యంతరకరమైన, తప్పుదోవ పట్టించే ప్రకటనలు ప్రచురితమైన ఉదంతాలు గతంలో ఎన్నికల కమిషన్ దృష్టికి వచ్చాయన్నారు. ఇలాంటి ప్రకటనలు ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగిస్తాయన్నారు. ఆవేశపూరిత, విచిత్రమైన ప్రకటనల కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ఎన్నికల కమిషన్ నిబంధనలను ఆయా పార్టీలు, అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాల్సి ఉందన్నారు. రాజకీయ ప్రకటనలను జిల్లాస్థాయిలో ఎంసీఎంసీకి తెలియజేసి, అనుమతి పొందిన తర్వాతనే ఆయా ప్రకటనలను ప్రచురితం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ప్రతిభ చూపిన ఎస్ఎంసీ విద్యార్థులు



లబ్బీపేట(విజయవాడతూర్పు): ఏలూరు ఆశ్రం వైద్య కళాశాలలో ఈనెల 13 నుంచి 15 వరకూ జరిగిన డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ అంతర వైద్య, దంత వైద్య కళాశాలల పోటీల్లో సిద్ధార్థ వైద్య కళాశాల(ఎస్ఎంసీ) విద్యార్థులు చెస్, బాల్ బ్యాడ్మింటన్‌లో సత్తా చాటారు. చెస్‌లో ఎం. సాయిదివ్య, టి.లక్ష్మీ ప్రియాంక, డి.వర్ష తృతీయ స్థానం పొందారు. బాల్ బ్యాడ్మింటన్‌లో ఎం. శివజ్యోతి, స్నిగ్ధ ప్రియాంక, జి.గౌరిశ్రీ, జి.నీలోత్పల, బి.అన్నపూర్ణదేవి, కె.ప్రజ్ఞ, టి.నవ్యలు తృతీయ స్థానం పొందారు. ఈ సందర్భంగా గురువారం వారిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కంచర్ల సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి శ్రీనివాసరావు, అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ బి.సుమైల, ఫిజికల్ డైరెక్టర్ జె.రాము అభినందించారు.



పట్టుమని పదిమంది కూడా లేని టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము ఎన్నికల ప్రచారం (ఫైల్)



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కొడాలి నానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు (ఫైల్)

గుడివాడ టీడీపీలో గ్రూపుల గోల

- వెనిగండ్లను వ్యతిరేకిస్తున్న టీడీపీ నేతలు
- టీడీపీ ప్రచారానికి స్పందన కరువు
- నిస్తేజంలో తెలుగు తమ్ముళ్లు
- మరోవైపు ప్రచారంలో దూసుకుపోతున్న కొడాలి నాని

గుడివాడ రూరల్: గుడివాడ టీడీపీ గ్రూపుల గోలతో సతమతమవుతోంది. రాజకీయాలకు కొత్త అయిన వెనిగండ్ల రాముకు టీడీపీ సీటు దక్కగా...ఆ టిక్కెట్ ఆశించి భంగపడిన మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు తీవ్రఅసంతృప్తితో ప్రచారంలో అంటీముట్టనట్లు ఉంటుండటంతో గుడివాడ నియోజకవర్గంలో టీడీపీ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఓవైపు ఇప్పటికే నాలుగుసార్లు గెలిచిన ఊపుతో కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుండగా, మరోవైపు టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము ఎన్నికల ప్రచారానికి జనం స్పందన అంతంత మాత్రంగానే ఉండటం టీడీపీ దుస్థితికి అద్దం పడుతోంది. ఇటీవల గుడివాడ పట్టణంలో మచిలీపట్నం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరితో కలసి వెనిగండ్ల రాము నిర్వహించిన ప్రచార ర్యాలీలో పట్టుమని 50మంది కూడా లేకపోవడమే ఇందుకు నిదర్శనం. దీంతో ఎంపీ అభ్యర్థి వల్లభనేని సైతం అసహనం వ్యక్తంచేసినట్లు సమాచారం. ఎన్ఆర్ఐగా ఎన్నికల బరిలో దిగుతున్న వెనిగండ్ల రాము విచ్చలవిడిగా డబ్బు వెదజల్లుతూ ప్రచారానికి వచ్చేవారికి రోజువారీగా తగినమొత్తం ఇస్తామని చెబుతున్నప్పటికీ జనం రాకపోతుండటంతో టీడీపీ కేడర్ రోజురోజుకు డీలాపడుతోంది. కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నా గుడివాడలో పార్టీకి ఇంకా ఓ ఊపురావడం లేదని రాము వర్గీయులతోపాటు తెలుగుతమ్ముళ్లు మథన పడుతున్నారు.

రావి వర్గీయుల నుంచి తీవ్ర వ్యతిరేకత....

గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు వర్గీయుల నుంచి టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాముకు తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వ్యాపారాలు వదిలేసి అధినేత ఆదేశాల మేరకు కోట్లు ఖర్చుచేసి పార్టీని నిలబెట్టిన రావికి సీటు ఇవ్వకుండా ఆర్థికంగా బలవంతుడైన ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాముకు సీటు కేటాయించినప్పటి నుంచి రావి వర్గీయులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు మండలాలతోపాటు పట్టణంలో కూడా రావికి బలమైన వర్గం ఉంది.అదేసమయంలో వెనిగండ్ల రాము, రావి వర్గానికి ప్రాధాన్యం ఇవ్వకపోతుండటంతో కూడా వారు దూరంగా ఉండటానికి మరో కారణమని చెప్పవచ్చు. ఇటీవల టీడీపీ ఎన్నికల కార్యాలయంలో రావి వర్గానికి చెందిన మైనార్టీ నాయకుడుపై నాయకులంతా చూస్తుండగానే వెనిగండ్ల వర్గానికి చెందిన ఓ మహిళ కుర్చీతో దాడిచేయడంపై రావి వర్గీయులు రగిలిపోతున్నారు. రావి కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉండే బీసీ నాయకుడు దేవరపల్లి కోటి కూడా వెనిగండ్ల వర్గీయులతో ఇమడలేక వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కొడాలి నాని సమక్షంలో ఇటీవల పార్టీలో చేరడం గమనార్హం.

ఒంటెద్దు పోకడలే కారణం..

టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాముకు కూటమి పార్టీలైన జనసేన, బీజేపీ నేతలతోనూ అంటీముట్టనట్లుగా ఉంటుండటంతో వారు కూడా ఆయనపై గుర్రుగా ఉన్నారు. జనసేనలో కేవలం ఒకరిద్దరికి మాత్రమే ప్రాధాన్యం ఇస్తూ, మిగిలినవారిని పట్టించుకోకపోతుండటంతో ఆపార్టీ నాయకులు అసహనం వ్యక్తంచేస్తున్నారు. పార్టీలో దళితులకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఇటీవల జనసేన దళిత నేతలు ఆవేదన వ్యక్తంచేయడం గమనార్హం. బీజేపీ నాయకులను కూడా పట్టించుకోకపోతుండటంతో కూటమి అభ్యర్థి రాముతీరుపై వారు కూడా తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ఇలా ఒంటెద్దు పోకడల కారణంగానే కూటమి పార్టీల నాయకులు రాముకు దూరమవుతున్నారని రాజకీయవిశ్లేషకులు భావిస్తున్నారు.

దూసుకుపోతున్న కొడాలి..

ప్రతిష్టాత్మక గుడివాడ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అభ్యర్థి కొడాలి నాని ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా కొడాలి నానికి నియోజకవర్గంపై గట్టిపట్టు ఉంది. సాయం కావాలని ఎవరూ వచ్చినా, వారికి సాయం చేసి నేను ఉన్నానంటూ ధైర్యం చెప్పడంతోపాటు వారికి అండగా నిలబడటం కొడాని నాని ప్రత్యేకత. ప్రజా సమస్యల పరిష్కారానికి తనదైనశైలిలో కృషిచేస్తూ, ప్రజలకు అండగా ఉంటుండటంతో ఎన్నికల ప్రచారంలో ఏవార్డు..గ్రామానికి వెళ్లినా ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. అదేవిధంగా గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో కూడా ఎమ్మెల్యే కొడాలి నానికి మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. గుడివాడలో ఇటీవల సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన మేమంతా సిద్ధం సభతో వైఎస్సార్ సీపీ శ్రేణులు మరింత రెట్టింపు ఉత్సాహంతో ప్రచారంలో దూసుకుపోతున్నాయి. ఈ ఐదేళ్లలో గుడివాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొడాలి నాని చేసిన అభివృద్ధి, సంక్షేమం ఆయన విజయానికి దోహదపడతాయనడంలో ఎటువంటి సందేహం లేదు. గత 20ఏళ్లుగా ప్రజాబలంతో అప్రతిహతంగా వరుస విజయాలు సాధిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నానితో తలపడే విషయంలో టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోతున్నారని టీడీపీ నాయకులే గుసగుసలాడుకుంటుండటం గమనార్హం.

టీడీపీ ప్రజల విశ్వాసం కోల్పోయింది

ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: తెలుగుదేశం పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నందిగామలోని ఏడోవార్డుకు చెందిన 80మంది పెద్దముతా సభ్యులు టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ అరుణకుమార్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ టీడీపీ నాయకులు చెప్పిన కల్లబొల్లి మాటలు నమ్మి ఆపార్టీలో చేరిన పెద్దముతా సభ్యులు, టీడీపీ వారి మోసపూరిత హామీలను గ్రహించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. అబద్ధాలు, మాయమాటలు చెప్పి పార్టీలో చేర్చుకోవడం టీడీపీ నేతలకు పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా టీడీపీ నాయకులు తీరు మార్చుకోవాలని హితవు పలికారు. నాయకులు మాడుగుల మనోహర్, బోజవాడ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్లలో 42కుటుంబాలు చేరిక

కంచికచర్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాల ద్వారా లబ్ధిపొంది, అభివృద్ధిపథంలో పయనిస్తున్న మహిళలే ఈ ఎన్నికల్లో జగనన్నకు స్టార్ క్యాంపెయినర్లని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. కంచికచర్ల అరుంధతీ, అంబేడ్కర్‌నగర్ నుంచి 42కుటుంబాలు టీడీపీని వీడి గురువారం రాత్రి వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్సీ అరుణకుమార్ వారికి పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నందిగామ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావును మరోసారి గెలిపించాలని వారికి సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ చంద్రబాబు మహిళలు నమ్మించి మోసం చేయగా, సీఎం జగనన్న మహిళలకు ఆర్థికంగా అండగా నిలవడంతోపాటు అన్నిరంగాల్లో సముచితస్థానం కల్పించారన్నారు. అందుకే మళ్లీ ప్రతి మహిళ జగనన్నకు అండగా ఉంటామని చెబుతున్నారన్నారు. అందరికీ మేలు చేసిన సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కంచికచర్ల పట్టణ కన్వీనర్ వేమా సురేష్‌బాబు, నాయకులు అమర్లపూడి యోహాన్, మహిళలు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ఎమ్మెల్సీ అరుణకుమార్



కంచికచర్లలో పార్టీలో చేరినవారితో ఎమ్మెల్సీ అరుణకుమార్, సురేష్‌బాబు

తల్లిదండ్రులకు బాలుడి అప్పగింత

రైల్వేస్టేషన్(విజయవాడ పశ్చిమ): ఆత్మహత్య చేసుకోవాలని ఇంటి నుంచి వెళ్లిన బాలుడిని రైల్వే అధికారులు, జీఆర్పీ పోలీసులు కాపాడారు. ఆ బాలుడిని అతని కుటుంబసభ్యులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే..కాకినాడకు చెందిన రేష్మన్(17) ఈనెల 12న విడుదలైన ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో ఫెయిల్ కావడంతో తల్లిదండ్రులు మందలించారు. దీంతో మనస్తాపం చెందిన రేష్మన్ ఈనెల 16వతేదీన ఇంటినుంచి వెళ్లిపోయాడు. దీంతో తల్లిదండ్రులు చుట్టుపక్కల గాలించినా కనిపించకపోవడంతో బస్టాండ్, రైల్వేస్టేషన్‌లోనూ బాలుడి ఫొటో చూపించి వాకబు చేశారు. ఈ క్రమంలో కాకినాడ నుంచి బెంగుళూరు వెళ్లే శేషాద్రి ఎక్స్‌ప్రెస్‌లో బాలుడు ఎక్కినట్లు అక్కడి రైల్వే పోర్టర్లు తెలిపారు. దీంతో బాలుడి తల్లిదండ్రులు విషయాన్ని రైల్వే అధికారులకు తెలియజేయగా, వారు శేషాద్రిలో విధులు నిర్వర్తిస్తున్న టీటీఈ, జీఆర్పీ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈక్రమంలో రాజమండ్రి రైల్వేస్టేషన్‌లో రైలు ఆగినపుడు, రైలులోని ఎస్–11 బోగీలో ఫుట్‌బోర్డుపై రేష్మన్ కూర్చొని ఉండటాన్ని టీటీఈ ఎస్.చంద్రమౌళి గుర్తించారు. బాలుడిని రాజమండ్రి రైల్వే పోలీసులకు అప్పగించారు. రైల్వే పోలీసులు ఆ బాలుడిని బుధవారం అతని కుటుంబసభ్యులకు అప్పగించారు. సకాలంలో స్పందించి బాలుడిని ఆచూకీ కనుగొన్న టీటీఈ చంద్రమౌళి, జీఆర్పీ సిబ్బందిని ఈసందర్భంగా విజయవాడ డివిజనల్ మేనేజర్ నరేంద్ర ఏ పాటిల్ గురువారం అభినందించారు.

యార్డులో 88,176 బస్తాల మిర్చి

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు గురువారం 88,176 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 83,908 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల సగటు ధర రూ.8,000 నుంచి రూ. 17,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల సగటు ధర రూ.8,000 నుంచి 19,300 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.11,000 వరకు ధర పలికింది. యార్డులో ఇంకా 68,946 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు ఇన్‌చార్జి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కృష్ణలంక(విజయవాడతూర్పు): కృష్ణానదిలో ఇసుకలో ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. కృష్ణానదిలో రైల్వేట్రాక్ కింద రెండు, మూడు నంబర్ల పిల్లర్ మధ్యన ఇసుకలో ఓ వ్యక్తి మృతదేహం ఉన్నట్లు గురువారం ఉదయం 8.30 గంటల సమయంలో సమాచారం అందడంతో పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. మృతుని ఆచూకీ తెలిపే వివరాలేవి లభ్యం కాలేదని పోలీసులు తెలిపారు. మృతుడి వయస్సు 40ఏళ్లు ఉంటుందని, ఎరుపు, తెలుపు, బ్లూ, బ్లాక్ డిజైన్ గుర్తులు కలిగిన తెలుపురంగు ఫుల్‌హాండ్స్ చొక్కా, నలుపురంగు జీన్స్ ఫ్యాంట్ ధరించి ఉన్నాడని వివరించారు. కాళ్లకు ఆరెంజ్, తెలుపు, బ్లాక్ రంగు కలిగిన షూ వేసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడు రైల్లోంచి ప్రమాదవశాత్తు జారి కిందపడి మరణించాడా, ఆత్మహత్యకు పాల్పడ్డాడా లేక ఎవరైనా హత్యచేసి నదిలో పడేసి ఉంటారా అనేకోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆ యువకుడు.. మృత్యుంజయుడు



అపస్మారక స్థితిలో ఉన్న కత్తుల పవన్

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం బొమ్ములూరులో 150 అడుగుల లోతైన వ్యవసాయ గాడిబావిలో ప్రమాదవశాత్తూ పడిన ఓ యువకుడిని అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు రక్షించారు. వివరాల్లో వెళ్లితే..గ్రామానికి చెందిన కత్తుల పవన్ అనే యువకుడు గురువారం రాత్రి ప్రమాదవశాత్తూ వ్యవసాయ గాడిబావిలో పడిపోయాడు. గమనించిన తోటిమిత్రులు భయాందోళనతో హనుమాన్‌జంక్షన్ పోలీసులకు సమాచారం అందించగా, ఎస్ఐ ఏడీఎల్ జనార్దన్ హుటాహుటిన సంఘటనాస్థలికి చేరుకున్నారు. వెంటనే హనుమాన్ జంక్షన్ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. దీంతో ఫైర్ ఆఫీసర్ గరికపాటి రామ్మోహనరావు తన సిబ్బందితో ఘటనాస్థలికి చేరుకుని 150అడుగుల లోతైన గాడిబావిలో పడిన యువకుడిని సురక్షితంగా ప్రాణాలతో బయటకు తీశారు. అపస్మారకస్థితిలో ఉన్న కత్తుల పవన్‌ను చినఅవుటపల్లి పిన్నమనేని సిద్దార్థ వైద్యశాలకు చికిత్సనిమిత్తం తరలించారు. రాత్రివేళలో పవన్, అతని మిత్రులు వ్యవసాయ గాడిబావి వద్దకు ఎందుకు వెళ్లారు?, ప్రమాదవశాత్తూ గాడిబావిలో పడ్డాడా? లేక మరేదైనా కారణం ఉందా ? అనే కోణంలో హనుమాన్‌జంక్షన్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ఏసీబీకి చిక్కిన ఇద్దరు సీఆర్డీఏ ఉద్యోగులు

- భవన నిర్మాణ అనుమతులకు రూ.30వేలు లంచం డిమాండ్
- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు
- మరో ప్రైవేటు బిల్డింగ్ ప్లానర్‌పై కూడా కేసు నమోదు



ఏసీబీకి చిక్కిన చంద్రశేఖరరావు(ఎడమ), పక్కన ప్రైవేటు బిల్డింగ్ ప్లానర్ ఇమ్రాన్‌ఖాన్

తెనాలి రూరల్: ఏసీబీ వలకు ఇద్దరు సీఆర్డీఏ ఉద్యోగులు, మరో ప్రైవేట్ బిల్డింగ్ ప్లానర్ చిక్కారు. ఓ భవన నిర్మాణానికి అనుమతులిచ్చేందుకు రూ.30 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. గుంటూరు ఏసీబీ అడిషనల్ ఎస్పీ మహేంద్ర మాతే వివరాల మేరకు.. చేబ్రోలు మండలం వడ్లమూడికి చెందిన ఓ వ్యక్తి జీ ప్లస్ టూ భవన నిర్మాణం కోసం తెనాలిలోని సీఆర్డీఏ జోనల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. నిర్మాణ అనుమతుల కోసం కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న లీల చంద్రశేఖరరావు, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర సాయినాథ్ అతనిని రూ.30 వేలు లంచం డిమాండ్ చేశారు. నగదును తెనాలిలోని ప్రైవేటు బిల్డింగ్ ప్లానర్ ఇమ్రాన్ ఖాన్ ద్వారా పంపాలని షరతు పెట్టారు. అనుమతులకు దరఖాస్తు చేసుకున్న సదరు వ్యక్తి, సమీప బంధువు రత్నబాబుతో కలిసి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు సూచించిన విధంగానే నగదును ఇమ్రాన్‌ఖాన్‌కు గురువారం అందజేయగా అతను తీసుకెళ్లి సీఆర్డీఏ కార్యాలయంలో ఉన్న చంద్రశేఖరరావు, రాజేంద్రసాయినాథ్‌కు ఇచ్చాడు. వెంటనే ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి వీరిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇద్దరు సీఆర్డీఏ ఉద్యోగులతో పాటు ప్రైవేటు బిల్డింగ్ ప్లానర్‌పైనా కేసు నమోదు చేసినట్లు ఏఎస్పీ తెలిపారు. దాడుల్లో ఏసీబీ డీఎస్పీలు సత్యానంద్, ప్రతాప్‌కుమార్, ఆరుగురు ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

రూ.1.01లక్షల విరాళం



నగదును అందిస్తున్న రాజేంద్రప్రసాద్, నందకిషోర్

కోడూరు: కోడూరులో నూతనంగా నిర్మిస్తున్న శివరామకృష్ణ క్షేత్రానికి అల్లంశెట్టి రాజేంద్రప్రసాద్-లక్ష్మి, నందకిషోర్-సుమప్రియ దంపతులు రూ.1,0,1,116 నగదును విరాళంగా అందజేశారు. ఈ మేరకు నగదును గురువారం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. పూర్తి గ్రానైట్‌తో నిర్మిస్తున్న ఆలయానికి తమవంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని రాజేంద్రప్రసాద్, నందకిషోర్ దంపతులు తెలిపారు. కమిటీ సభ్యులు అన్నం వెంకటసుబ్బారావు, బూరగడ్డ హరినాథ్‌బాబు, జూపూడి సుభాష్‌చంద్రబోస్, బడే భావన్నారాయణ, అన్నం శివరామకృష్ణ, ఉల్లి రంగారావు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో రూ.కోటి ఆస్తినష్టం



మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): విజయవాడ బందరు రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయం ఎదురుగా ఉన్న జనరిక్ మందుల గోడౌన్, వస్త్రాల గోడౌన్‌లో గురువారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో రూ. కోటి వరకు ఆస్తినష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా. సేకరించిన వివరాల మేరకు.. బందరు రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయం ఎదురుగా ఉన్న జీప్లస్2 కమర్షియల్ బిల్డింగ్ ఫస్ట్ ఫ్లోర్‌లో ఆఫీసు, జనరిక్ మందుల గోడౌన్, సెకండ్ ఫ్లోర్‌లో వస్త్రాల గోడౌన్ నిర్వహిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో దుకాణాలు ఉన్నాయి. మధ్యాహ్నం సమయంలో బిల్డింగ్ టెర్రస్‌పై నున్న వర్కర్లు మెట్ల మార్గం గుండా కిందికి వస్తూ కిటికీల్లోంచి దట్టమైన పొగ వస్తుండాన్ని గమనించి, దీంతో వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకున్నారు. నగరంలోని ఎనిమిది అగ్నిమాపక వాహనాలను రప్పించి మంటలను అదుపుచేశారు. మంటలు పక్క భవనాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. ప్రమాదంలో రూ.కోటి వరకు నష్టం వాటిల్లి ఉండొచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. మధ్యాహ్నం సమయంలో కరెంట్ పోయిందని ఆ సమయంలో మంటలు వ్యాపించినట్లు గుర్తించామని స్థానికులు చెబుతున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందా? మరే ఇతర కారణాలు ఉన్నాయా? అన్న కోణంలో దర్యాప్తు సాగుతోందని, పూర్తి స్థాయిలో ఆస్తినష్టం అంచనా వేస్తున్నట్లు అగ్నిమాపక అధికారులు తెలిపారు.

జగనన్న రావాలి.. పథకాలు అందుకోవాలి



బంటుమిల్లిలో జరిగిన ప్రజాదీవెన కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ హారిక, అభ్యర్థి ఉప్పాల రాము

ప్రజాదీవెనలో జెడ్పీ చైర్‌పర్సన్ హారిక

బంటుమిల్లి: రాష్ట్రంలో తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుంటే సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా లబ్ధిదారుల ఇంటి ముందుకు వస్తాయని ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బంటుమిల్లిలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ అభ్యర్థి ఉప్పాల రమేష్(రాము) నాయకులు, కార్యకర్తలతో కలసి ఆమె పాల్గొన్నారు. ఇందులో భాగంగా హారిక, రాము ఇద్దరు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా రామును, మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖరరావును గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వి. చినబాబు, వైస్ ఎంపీపీ ఒ.చిన్నారి బాబు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ టి.శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్‌చైర్మన్ పి. బాబూరావు, ఎంపీటీసీ సభ్యులు కమాల్ బాషా, పి.వీరబాబు, ఆలీం, కె. శ్రీనివాసరావు, కె.నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎస్. మహేష్, నాయకులు ఎం. నాగేశ్వరరావు, ఎం.రాజబాబు, ఎం.వెంకటేశ్వరరావు, జి.బాల, సీహెచ్ రాధాకృష్ణ, బి. గాంధీ, పి.నాని పాల్గొన్నారు.

వీరాంజనేయునికి వెండితొడుగు బహూకరణ

పామర్రు: మండల పరిధి రాపర్లలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయానికి భక్తులు వెండి సర్వాంగాన్ని బహూకరించారు. స్థానికులు చప్పిటి సత్యనారాయణ, లక్ష్మి దంపతులు స్వామివారికి వెండి తొడుగును గురువారం అందజేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పోతన భోగేశ్వరరావు, కుందేటి నాగరాజు, పూర్ణబసవయ్య, కాకర్ల ప్రభాకరరావు, తుంగల అంజియ్య, కాకర్ల రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్‌పై పోక్సో కేసు

బల్లికురవ: బాలికను మాయమాటలతో తీసుకెళ్లి లైంగిక దాడి చేసిన ఘటనపై ఆటోడ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు బల్లికురవ పోలీసు స్టేషన్ ఏఎస్ఐ సి.బాలకృష్ణ గురువారం తెలిపారు. మండలంలోని కూకట్లపల్లి ఎస్సీ కాలనీకి చెందిన జొన్నలగడ్డ అవినాష్ కూలీలను ఆటోలో వ్యవసాయ పనులకు వివిధ గ్రామాలకు తీసుకువెళ్తుంటాడు. ఈ క్రమంలో అదే కాలనీకి చెందిన బాలిక ఆటోలో పనులకు వస్తోంది. ఆమెకు మాయమాటలు చెప్పి ఈనెల 15న బయటకు తీసుకెళ్లాడు. మూడు రోజులైనా గ్రామానికి రాకపోవటంతో బాలిక తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. గురువారం ఇంటికి వచ్చిన బాలిక తనపై అవినాష్ అత్యాచారం చేశాడని తల్లిదండ్రులకు వివరించటంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదుతో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏఎస్ఐ వివరించారు.

క్లుప్తంగా

సమాజంపై అవగాహన అవసరం



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): నేటితరం విద్యార్థుల్లో సమాజంపై అవగాహన పెరగాలని రోటరీ క్లబ్–3020 గవర్నర్ రావూరి వెంకట సుబ్బారావు సూచించారు. గాంధీనగర్‌లోని చిట్టూరి పబ్లిక్ స్కూల్ సమావేశ మందిరంలో ఆయన గురువారం విద్యార్థులతో సమావేశమై ప్రసంగించారు. రోటరీ క్లబ్ ప్రధాన లక్ష్యమైన పోలియో నిర్మూలన అంశంపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందిస్తున్నామన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు బాయన బాబ్జి మాట్లాడుతూ.. క్లబ్ నిరంతర కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల కోసం దంత, నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. సెక్రటరీ ఎం.మోహన్ రావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. సత్యనారాయణపురంలోని గాయత్రీ ఫంక్షన్ హాల్‌లో పేదలకు సరుకులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు చిట్టూరి ఆనంద రామ సుధాకర్, అమానుల్లా, పోతిన సురేష్, సుబ్బరాజు, జి.వి.రావు, జె.కె. సుబ్బారావు, ఎం.భాస్కర్ పాల్గొన్నారు.

కేబీఎన్ కళాశాలలో కౌన్సెలింగ్ సెంటర్

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సౌకర్యార్థం కేబీఎన్ కళాశాలలో కౌన్సెలింగ్ సెంటర్‌ను నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలను ఉత్తీర్ణులైన విద్యార్థులు ముందుముందు ఏ కోర్సులు తీసుకుంటే మంచిది, ఏ కోర్సుల ద్వారా ఏ విధమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయి, డిగ్రీ కోర్సులకు ఏలా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చనే అంశాలను అధ్యాపకులు కౌన్సెలింగ్ సెంటర్‌కు వచ్చే విద్యార్థులకు వివరిస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. అలాగే తగిన సలహాలు ఇస్తామని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 9182907747, 9494759593లో సంప్రదించాలని కోరారు.

ఘనంగా ముగిసిన వసంత నవరాత్రి ఉత్సవాలు




మధురానగర్(విజయవాడసెంట్రల్): అయోధ్య నగర్ శ్రీదత్త సాయి శివకామేశ్వరీ పీఠంలో శ్రీధర్మపరిషత్ మహాసంస్థానం ఆధ్వర్యాన గురువారం వసంత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. అమ్మవారికి విశేషంగా చీరలతో అర్చనలు జరిపించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. పూజా కార్యక్రమాలను పీఠం వ్యవస్థాపకుడు అవ్వా హేమసుందర వరప్రసాద్ పర్యవేక్షించారు.

అపురూపం.. శ్రీరామ పట్టాభిషేకం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): వసంత నవరాత్రోత్సవాలు, శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో విజయవాడకు చెందిన యల్లాజ్యోసుల అనురాధ బృందం ప్రదర్శించిన శ్రీరామ పట్టాభిషేక నృత్యరూపకం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. నృత్యరూపకంలో అయోధ్యలో పుత్రకామేష్టి యాగం, రామ లక్ష్మణ, భరత, శత్రుఘనల జననం, యాగ రక్షణ, సీతా స్వయంవరం, అరణ్యవాసం, రామ రావణ యుద్ధం, శ్రీరామ పట్టాభిషేకం వంటి అంశాలను చక్కటి నృత్య రూపకంలో ప్రదర్శించారు. అనంతరం కళాకారులకు ఆలయ ఈవో రామరావు సత్కరించి అమ్మవారి ప్రసాదాలు, చిత్రపటాలను అందజేశారు.

అలరించిన మ్యాజిక్ షో



మధురానగర్(విజయవాడసెంట్రల్): దేవీనగర్ శ్రీ కోదండ రామాలయం శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా గురువారం సాయంత్రం టీవీ మిమిక్రీ ఆర్టిస్ట్ శ్రీనివాస్ చేసిన మిమిక్రీ భక్తులను అలరించింది. శ్రీనివాస్ చేసిన మ్యాజిక్, ఇంద్రజాల ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా పెద్ద సంఖ్యలో భక్తులు, కళాభిమానులు మిమిక్రీ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. అనంతరం మిమిక్రీ శ్రీనివాస్‌ను ఆలయ కమిటీ ఆధ్వర్యాన సత్కరించారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కె.వీర్రాజు, గంగిశెట్టి సాంబశివరావు పర్యవేక్షించారు.

సకలం.. సచివాలయం

పాలనకు సరికొత్త నిర్వచనం ఇచ్చిన వ్యవస్థ

- తూర్పు నియోజకవర్గంలో వంద వార్డు సచివాలయాలు
- సంక్షేమ పథకాల అమలులో కీలకం
- ఐదేళ్లల్లో రూ.900 కోట్లకు పైగా వివిధ పథకాల ద్వారా లబ్ధి
- మీసేవ, సీఎస్సీ సేవలు సైతం అందుబాటులో
- కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలూ ఇక్కడే



వార్డు సచివాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది(ఫైల్)

లబ్బీపేట(విజయవాడతూర్పు): రాష్ట్రంలో ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి. ప్రతి 2,500 జనాభాకు ఒక వార్డు/గ్రామ సచివాలయం ఏర్పాటు చేయడంతో పాలన కూడా సులభతరం అయ్యింది. ప్రజలు ఏ పని కావాలన్నా ఇంటి సమీపంలోని వార్డు సచివాలయానికి వెళ్తే అయిపోతుంది అనే నమ్మకం వారిలో ఏర్పడింది.

సేవాలయాలు..

- ఒకప్పుడు కుల, ఆధాయ ధ్రువీకరణ పత్రాలు పొందాలంటే మండల రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. తమ ఇంటి సమీపంలోని వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే నిర్దేశిత కాల వ్యవధిలో సర్టిఫికెట్ మంజూరవుతోంది.
- గతంలో ఆధార్‌లో పేరు సవరించాలన్నా, అప్‌డేట్ చేయాలన్నా ఆధార్ కేంద్రాల వద్దకు వెళ్లి బారులు తీరి క్యూలో ఉండాల్సి వచ్చేది. ప్రస్తుతం ఎంపిక చేసిన సచివాలయాల్లో ఆధార్ సేవలను సైతం అందుబాటులోకి తెచ్చారు. దీంతో తమకు కుదిరిన సమయంలో వెళ్లి సేవలు పొందగలుగుతున్నారు.

ఈ సేవలే కాదు ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, మీ సేవ కేంద్రంలో అందించే సేవలు, కామన్ సర్వీస్ సెంటర్(సీఎస్సీ) ద్వారా అందించే 60 రకాల సేవలను ఈ వార్డు సచివాలయాల ద్వారా అందిస్తున్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వార్డు సచివాలయాలు ఏర్పాటు ద్వారా ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చారు. అంతేకాదు తూర్పు నియోజకవర్గంలో రూ.900 కోట్ల సంక్షేమ పథకాలు అందించడంతో ఈ సచివాలయాలు కీలకంగా వ్యవహరించాయి.

తూర్పులో 100 వార్డు సచివాలయాలు..

విజయవాడ తూర్పు నియోజకవర్గంలో వంద వార్డు సచివాలయాలు ఉన్నాయి. వాటిలో అడ్మిన్, వెల్ఫేర్, డిజిటల్, శానిటేషన్(ఎన్విరాన్‌మెంట్), హెల్త్, ప్లానింగ్, వర్క్ సెక్రటరీ, మహిళా పోలీసులు పనిచేస్తున్నారు. ఈ సెక్రటరీలు ఆయా విభాగాలకు సంబంధించి సేవలు అందిస్తుంటారు. అంతేకాదు వీరికి అనుసంధానంగా ఒక్కో సచివాలయం పరిధిలో 10 నుంచి 13 మంది వలంటీర్లు పనిచేస్తున్నారు.

సేవల్లో కీలకంగా..

ప్రస్తుతం వార్డు సచివాలయాలు అన్ని రకాల ప్రభుత్వసేవల్లో కీలకంగా మారాయి. ముఖ్యంగా నవరత్నాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా లబ్ధిదారులకు గుర్తించి, పథకాలు పంపిణీలో సచివాలయ కార్యదర్శుల పాత్ర కీలకంగా మారింది. అంతేకాదు ఇంటి నిర్మాణానికి ప్లాన్ అప్రూవల్స్ దరఖాస్తులు, రేషన్ కార్డులు మంజూరు, కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాల జారీ, పన్నులు చెల్లింపులు, పన్నుల్లో పేర్లు మార్పులు, పారిశుద్ధ్య నిర్వహణ, వంటి అనేక రకాల సేవలను సచివాలయాల్లో అందిస్తున్నారు. అంతేకాదు తాజాగా ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు సైతం సచివాలయాల్లో అందుబాటులోకి తెచ్చింది. రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు వంటి నిర్వహణను కూడా ఇక్కడి కార్యదర్శులు చూస్తుంటారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రతినెలా మొదటి తేదీనే పెన్షన్‌లు అందించడంలో కీలకంగా మారాయి.

ఇంటి సమీపంలోనే సేవలు



వార్డు సచివాలయాలు ఏర్పాటు చేయడం ద్వారా ఏ పని ఉన్నా అక్కడకు వెళ్లి చేయించుకోలుగుతున్నాం. కుల ధ్రువీకరణ పత్రాల కోసం మండల రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ ఇబ్బంది లేదు. సచివాలయంలోనే ఇచ్చేస్తున్నారు. రేషన్ కార్డు కావాలన్నా, ఇతర పన్నులు చెల్లింపులు అన్నీ అక్కడే అందుతున్నాయి.

– పోతురాజు, ఫకీరుగూడెం

అన్ని రకాల సేవలు అందుతున్నాయి..



వార్డు సచివాలయాలు ఏర్పాటు చేయడం ద్వారా వాటిలో అన్ని రకాల సేవలు అందుతున్నాయి. ఏ పని కావాలన్నా అక్కడకు వెళ్తే సరిపోతుంది. మున్సిపల్, రెవెన్యూ ఇలా అన్ని శాఖల సమన్వయంతో ఇక్కడ సేవలు అందిస్తున్నారు. అంతేకాకుండా ఇంటి సమీపంలోనే సచివాలయాలు ఏర్పాటు చేయడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల చెంతకే పాలనను తీసుకు వచ్చారు.

– ఎండీ మొయిన్, మాచవరం

అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టండి



22వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దేవినేని క్రాంతి

కృష్ణలంక(విజయవాడతూర్పు): కుల, మత, రాజకీయ పార్టీలకతీతంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ సోదరి దేవినేని క్రాంతి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం కృష్ణలంక, 22వ డివిజన్‌లోని మెట్లబజార్, సత్యం గారి హోటల్ రోడ్డు, పోస్టాఫీస్ రోడ్డులలో ఆమె పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ధి చేకూరిందన్నారు. సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా దేవినేని అవినాష్‌ను, ఎంపీగా కేశినేని నాని(శ్రీనివాస్)ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయం ఖాయం

ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి అవినాష్



ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్

గుణదల (విజయవాడ తూర్పు): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పాలన సాగిస్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని వైఎస్సార్ సీపీ విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ అన్నారు. గురువారం స్థానిక సున్నపు బట్టీల సెంటర్‌లో వీరిరువురు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ హయాంలో విజయవాడ నగరం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. నగరంలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. నగరంలోని అన్ని ప్రాంతాలలో తాగునీరు, రోడ్లు, విద్యుత్, వంటి మౌలిక వసతులు కల్పించిందన్నారు. కొండ ప్రాంతాలలో సైతం మెట్ల మార్గాలు, భూగర్భ డ్రైనేజీలు నిర్మించడం మంచి విశేషమన్నారు.

పేదల పక్షపాతి..

అవినాష్ మాట్లాడుతూ ప్రజల నాడి తెలిసిన నాయకుడిగా సీఎం జగన్ మోహన్ రెడ్డి మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. కేవలం పేదల పక్షపాతిగా సంక్షేమ పాలన అందించిన ఆయనకు ప్రజా క్షేత్రంలో ఆదరణ పెరుగుతోందన్నారు. గత ఐదేళ్ల పాలనలో కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. సీఎం జగన్‌కు పెరుగుతున్న ఆదరణకు ఓర్వలేక టీడీపీ, జనసేన నాయకులు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.

ప్రజా సమస్యలు గాలికొదిలేసిన నాయకులు ఇప్పుడు జగన్‌ను అడ్డుకునేందుకు తెరవెనుక రాజకీయాలు నడుపుతున్నారని విమర్శించారు. ఎంత మంది ఎన్ని రకాల వ్యూహ రచనలు చేసినా సీఎం జగన్‌ను అడ్డుకోలేరని తేల్చి చెప్పారు. 5వ డివిజన్ కార్పొరేటర్ కలపాల అంబేడ్కర్, వైఎస్సార్ సీపీ నాయకులు విఠల్, రమేష్, మట్టా ప్రసాద్, లోకేష్ పాల్గొన్నారు.

కేసును పక్కదారి పట్టించేయత్నం

పూర్ణానందంపేట(విజయవాడ పశ్చిమ): ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని ఖండించాల్సింది పోయి టీడీపీ నాయకుడు వర్ల రామయ్య కేసును పక్కదారి పట్టించే విధంగా మాట్లాడుతున్నారని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొలిమెట్ల శరత్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పెజ్జొనిపేట 35వ డివిజన్ వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సుయాత్రకు రోజు రోజుకు పెరుగుతున్న ప్రజాదరణను చూసి రాష్ట్రంలో ఇక టీడీపీ కూటమి అధికారంలోకి రాదనే సంగతి తెలుసుకున్న టీడీపీ నాయకులు ముఖ్యమంత్రిపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. దాడిని ప్రోత్సహించింది టీడీపీ నాయకులే అని పోలీసుల విచారణలో బయటకొస్తున్న నేపథ్యంలో వర్ల రామయ్య కేసును తప్పుదారికి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పోలీసు వృత్తిని నిర్వర్తించిన ఆయనకు పోలీసుల దర్యాప్తులో జోక్యం చేసుకోకూడదన్నా ఇంగిత జ్ఞానం కూడా లేకుండా పోయిందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు సంగీత్‌బాబు, యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

ప్రచారంలో ఓటర్లకు దేవినేని అవినాష్ విజ్ఞప్తి



ఎన్నికల ప్రచారంలో దేవినేని అవినాష్

పటమట(విజయవాడతూర్పు): రాష్ట్రంలో అన్ని పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి దేవినేని అవినాష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన పటమట 13వ డివిజన్ ఎలక్ట్రిసిటీ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి అంటే జగన్ ప్రభుత్వమే గుర్తుకు వస్తుందని పేర్కొన్నారు. టీడీపీ ఎమ్మెల్యే నిరంతరం ప్రజలను మభ్యపెట్టి కాలం గడపటమే ఆనవాయితీగా చేసుకున్నారన్నారు. నియోజకవర్గంలో ఏ గడపను తాకినా తమకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయని సంతోషంగా చెబుతున్నారని, రాష్ట్రంలో మళ్లీ జూన్ 4 తర్వాత రామరాజ్యం తలపించేలా జగన్ మళ్లీ పాలన సాగిస్తారని అన్నారు. రామాయణంలో రాముడు ఒకవైపు.. రావణ సమూహం ఒకవైపు ఉన్నాయని అదే విధంగా జగన్ ఒకవైపు, చంద్రబాబు కూటమి ఒకవైపు నిలిచాయని, ఈ పోరాటంలో జగనే అంతిమంగా గెలుస్తారని పేర్కొన్నారు. లాకా వెంగళరావు యాదవ్, రామాయణపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే దేవినేని అవినాష్ విజయాన్ని కాంక్షిస్తూ ఆయన కుటుంబ సభ్యులు దేవినేని సుధీర, దేవినేని క్రాంతి గురువారం పటమటలో ప్రచారం చేశారు. దేవినేని సుధీర పటమట 11వ డివిజన్ హైస్కూల్ రోడ్డులో ప్రచారం చేయగా దేవినేని క్రాంతి పటమట 10వ డివిజన్ ఆర్టీసీ కాలనీ, రామాయణపు శ్రీనివాస్ స్ట్రీట్ ప్రాంతంలో పర్యటించి అవినాష్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ



పెనమలూరు: జాతీయ స్థాయిలో జరిగిన చిత్రలేఖన పోటీల్లో పోరంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పతకాలు సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మలినేని సుమలత గురువారం వివరాలు తెలుపుతూ ఉగాది పండుగ సందర్భంగా నెల్లూరు అమీర్‌జాన్ అకాడమీ, విజయవాడ డీమ్ చిల్డ్రన్ ఆర్ట్ అకాడమీ, ఏపీ కల్చరల్ కమిషన్ సంయుక్తంగా విజయవాడలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారన్నారు. ఈ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎ.మణికంఠ, జె.చరణ్‌కుమార్, పి.వరుణ్, కె.నాగమణి, వి.భార్గవి బంగారు పతకాలు, బి.సాత్విక్, ఎ.అఖిల, ఎస్.ఉమామహేశ్వరరావు వెండి పతకాలు సాధించారని తెలిపారు. పోరంకి పాఠశాలలో డ్రాయింగ్ మాస్టారు పోస్టు ఖాళీగా ఉన్నందున విశ్రాంత డ్రాయింగ్ మాష్టారు అరేపల్లి అప్పారావు విజయవాడ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనంపై ఉచితంగా శిక్షణ ఇస్తూ ప్రోత్సహిస్తున్నారన్నారు. అప్పారావుతో పాటు విద్యార్థులను అభినందించారు.

రమణీయం.. కల్యాణ రాముని రథోత్సవం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): వన్‌టౌన్‌లో సీతాలక్ష్మణ ఆంజనేయ సమేతుడైన కల్యాణరాముని రథోత్సవం గురువారం సాయంత్రం కనులపండువగా జరిగింది. కొత్తపేట కోమలవిలాస్ సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీనగరాల సీతారామస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా సాయంత్రం రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మేళతాళాలు, వేదమంత్రాలు, విచిత్ర వేషధారణలు, భక్తుల జయజయధ్వానాల మధ్య స్వామి వారి రథోత్సవం ఘనంగా ముందుకు సాగింది. తొలుత డీసీపీ హరికృష్ణ కొబ్బరికాయ కొట్టి ఉత్సవాన్ని ప్రారంభించారు. కమిటీ ప్రముఖులు అతిథులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి రథానికి వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో నయనానందరంగా అలంకరణ చేశారు. అనంతరం సీతా, లక్ష్మణ సమేత శ్రీరామచంద్ర స్వామి వారి ఉత్సవమూర్తులను మేళతాళాలతో రథంపై అధిష్ఠింపజేశారు. రథోత్సవానికి తొలుత పలు ప్రత్యేక వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. వారు పోసి, కుంభం సమర్పించి రథాన్ని ముందుకు లాగారు. బ్రాహ్మణవీధి ఆలయం నుంచి ప్రారంభమై నెహ్రూ బొమ్మ సెంటర్, కేటీరోడ్డు, కోమలవిలాస్ సెంటర్ తదితర ప్రాంతాల మీదుగా ముందుకు సాగి తిరిగి ఆలయానికి చేరుకుంది. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు లింగపల్లి అప్పారావు, మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు తదితర ప్రముఖులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. రథోత్సవం సందర్భంగా స్థానిక ప్రజానీకం దారిపొడవునా హారతులిస్తూ స్వాగతం పలికారు. రథోత్సవాన్ని పురస్కరించుకొని ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్‌శాఖ, పోలీస్ శాఖలు ప్రత్యేక బందోబస్తు చేపట్టాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో ఈ రథోత్సవంలో పాల్గొన్నారు.



వన్‌టౌన్‌లో సాగుతున్న రథోత్సవం



పూజలు నిర్వహిస్తున్న డీసీపీ హరికృష్ణ



కోలాటం ఆడుతున్న మహిళలు, చిన్నారులు


రాజమహేంద్రవరం ఆజాద్ చౌక్ వద్ద అశేష జనవాహినికి అభివాదం చేస్తున్న సీఎం జగన్


రాజమహేంద్రవరం దేవీ చౌక్ వద్ద సీఎం జగన్‌కు హారతి పడుతున్న అక్కచెల్లెమ్మలు


రావులపాలెం రోడ్‌షోలో భారీ జన సందోహానికి అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ఉరకలెత్తిన జనం..

17వ రోజు సీఎం జగన్ బస్సు యాత్రకు పోటెత్తిన జనవాహిని

'ఇన్నాళ్లూ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించా. పక్షవాతం వచ్చి కాలు చేయి పడిపోయాయి. వయసు మళ్లడంతో కష్టపడే ఓపిక లేదు. ఇలాంటి పరిస్థితుల్లో జగన్ బాబు ఇంటికే నెలకు రూ.3 వేలు పెన్షన్ ఇస్తున్నారు. ఆరోగ్యశ్రీ కార్డుతో ఉచితంగా వైద్యం చేయించారు. దేవుడు లాంటి ఆ బాబును చూడ్డానికి పొద్దునే వచ్చా'..

– తేతలి హైవేపై ముఖ్యమంత్రి రాక కోసం నిరీక్షిస్తున్న 75 ఏళ్ల విష్ణుమూర్తి అంతరంగం.

'నాకు ఇద్దరు కొడుకులు. కూలి చేసుకునే బతుకులు మావి. పిల్లలను చదివించుకోలేక పోయా. ఇప్పుడు నా మనవళ్లను జగన్ గారు ఉచితంగా చదివిస్తున్నారు. అలాంటి గొప్ప మనిషిని చూడడం మా అదృష్టం'..

– తణుకు ప్రాంతానికి చెందిన పంపన ఇందిర సంతోషం ఇదీ.

'మా ఇద్దరు తోటికోడళ్లకు జగన్ గారు ఇంటి స్థలం ఇచ్చారు. మా బాబుకు అమ్మఒడి ఇస్తున్నారు. మా సొంత ఇంటి కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు మా ఊరు వచ్చారు.. ఎంతసేపైనా సరే ఇక్కడే ఉండి ఆయనకు స్వాగతం పలుకుతాం'..

– ఇందిర కోడలు అపర్ణ ఆనందం ఇదీ.

మేమంతా సిద్ధం బస్సు యాత్ర నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి: మండుటెండల్లోనూ గోదారమ్మ పోటెత్తింది! ఉభయ గోదావరులూ ఉప్పొంగాయి! కోనసీమ కోలాహలమైంది! గోదావరి తీరం జన సంద్రమైంది! రావులపాలెం నుంచి రాజమహేంద్రి దాకా ఎటుచూసినా జన ప్రవాహమే! తమకు మంచి చేసిన జననేతను స్వయంగా చూసేందుకు పెద్దల నుంచి పిల్లల దాకా ప్రతి ఒక్కరూ ఎండను లెక్క చేయకుండా వెల్లువలా తరలి వచ్చారు. అభిమాన నేతను దగ్గరి నుంచి చూడాలని.. వీలైతే మాట్లాడాలని.. ఒక్క ఫొటో తీసుకోవాలని ఉత్సాహం చూపారు. ఊర్లన్నీ జాతీయ రహదారి బాటపట్టాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర సందర్భంగా 17వ రోజైన గురువారం కనిపించిన దృశ్యాలివి. తేతలి నుంచి తణుకు వరకు రోడ్డుకు ఇరువైపులా మానవహారంలా నిలబడి సీఎం జగన్‌ను ఆశీర్వదించారు. ప్రభుత్వ రంగంలో కొత్త మెడికల్ కాలేజీలను నెలకొల్పి తమ కలను నెరవేర్చిన సీఎం జగన్‌కు రాజమహేంద్రవరంలో వైద్య విద్యార్థులు థాంక్యూ సీఎం సర్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించి కృతజ్ఞతలు తెలియచేశారు. ఇక రాజమహేంద్రవరం చరిత్రలో ఇంతవరకూ ఏ రాజకీయ నేత నిర్వహించిన యాత్రలో ఇంత జనసందోహాన్ని చూడలేదని స్థానికులు చెబుతున్నారు.

తేతలి రాత్రి బస కేంద్రం నుంచి ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన మేమంతా సిద్ధం బస్సు యాత్ర జన సందోహం తరలిరాగా పశ్చిమ గోదావరి జిల్లా తణుకు చేరుకుంది. తేతలి నుంచి యాత్ర ప్రారంభం కాగానే దారి పొడవునా అక్కచెల్లెమ్మలు, వృద్ధులు రోడ్డుకు ఇరువైపులా నిలబడి సీఎం జగన్‌కు స్వాగతం పలికారు. అంతకుముందు తేతలి బస వద్ద సీఎంను తణుకు, తాడేపల్లిగూడెం, ఆచంట నియోజకవర్గాలతో పాటు పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన పలువురు నేతలు కలిశారు. దారిలో తమ సమస్యలు చెప్పుకునేందుకు ఎదురు చూస్తున్న దివ్యాంగులు, స్థానికులను సీఎం పరామర్శించి వినతి పత్రాలు స్వీకరించారు. యాత్ర అక్కడకు రెండు కి.మీ. దూరంలోని తణుకు చేరుకునే సరికి 40 నిమిషాల సమయం పట్టింది.

బైక్ ర్యాలీతో కోనసీమ స్వాగతం..

జాతీయ రహదారి వెంట సాగిన సీఎం జగన్ యాత్రలో ఎక్కడ చూసినా పెద్ద ఎత్తున మహిళలు కనిపించారు. సిద్ధాంతం సెంటర్ జనంతో కిక్కిరిసిపోయింది. ఈతకోటలో యువకులు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీగా వచ్చి తమ ప్రియతమ నేతను అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోకి ఆహ్వానించారు. అమ్మ ఒడితో ఆదుకున్న జగన్ మామయ్యను చూసేందుకు స్కూల్ పిల్లలు తరలివచ్చారు. ఉచితంగా ఉన్నత విద్యను అందిస్తున్న సీఎం జగన్‌కు మద్దతుగా లిడియా ఫార్మసీ కాలేజీ విద్యార్థులు మానవహారం నిర్వహించారు. కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం గోపాలపురం సెంటర్ వద్ద గోదావరి సాక్షిగా సీఎం జగన్ బస్సు యాత్రకు మహిళలు మేమంతా సిద్ధం అంటూ స్వాగతం పలికారు. రావులపాలెం సెంటర్ జన సందోహంతో కిక్కిరిసిపోయింది. మండుటెండను లెక్క చేయకుండా జగన్ కోసం గంటల తరబడి ఎదురు చూశారు.

ఎడ్లబండ్లపై వచ్చిన రైతన్నలు..

మధ్యాహ్నం పొట్టిలంక వద్ద స్వల్ప విరామం అనంతరం సీఎం జగన్ యాత్రను తిరిగి ప్రారంభించారు. వేమగిరి సెంటర్‌లో రైతులు ఎడ్లబండ్లపై వచ్చి స్వాగతం పలికారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక సంస్కరణలు, ఆర్బీకేలతో మాకు ఎంతో మేలు చేసిన సీఎం జగన్ అంటూ బ్యానర్లు ప్రదర్శించారు. అక్క చెల్లెమ్మలు 108 గుమ్మడి కాయలతో దిష్టి తీశారు. రావులపాలెం నుంచి బొమ్మూరు, రాజమండ్రిలోని పలు కూడళ్లు మధ్యాహ్నం నుంచే జనంతో కిక్కిరిసిపోయాయి. బొమ్మూరు నుంచి మొదలు దేవీచౌక్ వరకు ఇసుకేస్తే రాలనంతగా జనంతో నిండిపోయాయి. జగన్ పాలనకు మద్దతుగా రాజీనామా చేసిన వలంటీర్లు మేమంతా నీ వెంటేనంటూ వేమగిరిలో ప్లకార్డులు ప్రదర్శించారు.

రాజమహేంద్రి జనసంద్రం...

సాయంత్రం 4.30 గంటలకు బొమ్మూరు జంక్షన్ చేరుకున్న సీఎం జగన్ యాత్ర 5.45కి మోరంపూడికి చేరుకుంది. రోడ్డు మొత్తం జనంతో నిండిపోవడంతో 3 కి.మీ ప్రయాణానికి దాదాపు 1.15 గంటల సమయం పట్టింది. అనంతరం యాత్ర ఆర్టీసీ కాంప్లెక్స్, జాంపేట, దేవిచౌక్, గోకవరం బస్టాండ్, సీతంపేట, పేపర్‌మిల్లు, మల్లయ్యపేట, దివాన్‌చెరువు మీదుగా రాజానగరం చేరుకుంది. మోరంపూడి సెంటర్ నుంచి 16 కి.మీ కొనసాగిన యాత్ర రాత్రి 9 గంటలకు దివాన్‌చెరువు చేరుకుంది. మధ్యలో ప్రతి సెంటర్ జనంతో నిండిపోయింది. రాజమండ్రి వాసులే కాకుండా చుట్టుపక్కల 10 కి.మీ పరిసరాల్లో ప్రజలు జగన్ కోసం ఎదురు చూశారు.

మండుటెండలోనూ..

58 నెలల పాలనలో తామంతా ఆత్మగౌరవంతో తలెత్తుకుని జీవించే అవకాశం కల్పించారని, పిల్లలకు అత్యుత్తమ విద్యను ఉచితంగా అందుబాటులోకి తెచ్చిన సీఎం జగన్‌ను స్వయంగా చూడాలన్న ప్రజల కోరిక ముందు భగభగమండే సూరీడు సైతం చిన్నబోయాడు. మిట్ట మధ్యాహ్నం 43 డిగ్రీలకు పైగా ఉన్న ఎండను సైతం లెక్క చేయకుండా తణుకు బైపాస్ నుంచి పెరవలి, ఖండవల్లి, సిద్ధాంతం, ఈతకోట, రావులపాలెం, జొన్నాడ, చెముడులంక, పొట్టిలంక, కడియపులంక, వేమగిరి వరకు యువత, వృద్ధులు, విద్యార్థులు, పిల్లలతో కలసి మహిళలు రోడ్లకు ఇరువైపులా బారులు తీరారు. కడియపులంక వద్ద జగన్‌పై పూల వర్షం కురిపించారు. రాజమహేంద్రవరంలో యువ లాయర్లు సీఎం జగన్‌కు మద్దతుగా ప్లకార్డులు ప్రదర్శించారు. సీఎం జగన్ యాత్ర సాయంత్రం 4.30 గంటలకు బొమ్మూరు చేరుకుంది. రాత్రి 9.15 గంటలకు ఎస్‌టీ రాజాపురం వద్ద ఏర్పాటు చేసిన రాత్రి బస శిబిరానికి సీఎం జగన్ చేరుకున్నారు. తేతలి నుంచి ఎస్‌టీ రాజపురం వరకు మొత్తం 88 కి.మీ. మేర గురువారం బస్సు యాత్ర కొనసాగింది.

అనారోగ్య బాధితుడికి భరోసా



ఆలమూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి గ్రామంలో బస్టాండు వద్ద అంబులెన్స్‌ను గమనించిన సీఎం జగన్ తన బస్సును ఆపాలని ఆదేశించారు. కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డితో కలిసి అంబులెన్స్ వద్దకు చేరుకున్నారు. చిలకలపాడుకు చెందిన రాయుడు సత్తిబాబు రెండేళ్ల నుంచి నరాల సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నట్లు బాధితుడి కుటుంబ సభ్యులు సీఎంకు విన్నవించారు. వైద్యం కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. దీంతో సీఎం జగన్ చలించిపోయి సత్తిబాబుకు ఆరోగ్యం చేకూరేందుకు ఎంత వ్యయమైనా భరించేందుకు సిద్ధమని హామీ ఇచ్చారు. వెంటనే బాధితుడి వివరాలు తీసుకోవాలని వ్యక్తిగత సిబ్బందికి సూచించారు. తక్షణమే స్పందించడం పట్ల బాధితుడి కుటుంబ సభ్యులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీ, జనసేన నేతల చేరిక

తేతలిలో రాత్రి బస కేంద్రం వద్ద తనను కలసిన మాజీ మంత్రి ఇందుకూరి రామకృష్ణరాజును సీఎం జగన్ ఆత్మీయంగా పలుకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాలకు చెందిన టీడీపీ, జనసేన కీలక నేతలు ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి కండువాలు వేసి సీఎం జగన్ పార్టీలోకి ఆహ్వానించారు. రాజోలు జనసేన కీలక నేత బొంతు రాజేశ్వరరావు, మాజీ పీఏసీ చైర్మన్ మేకల వీరవెంకట సత్యనారాయణ (ఏసుబాబు), టి.త్రిమూర్తులు, ఎం.నరసింహస్వామి, దొమ్మేటి సత్యనారాయణ, మంద సత్యనారాయణ, కేశనపల్లి మాజీ సర్పంచ్ డి.సూర్యనారాయణ, జనసేన సర్పంచ్ కాకర శ్రీను, చింతా సత్యప్రసాద్, తాడేపల్లిగూడేనికి చెందిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఏపీ కన్వీనర్ గమ్మిని సుబ్బారావు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. పి.గన్నవరం నుంచి మాజీ ఎమ్మెల్యే ఎస్.గణపతిరావు కుమారుడు గణేష్ బాబు, మనవడు గణపతిరావు, టీడీపీ నుంచి వడ్లమూడి గంగరాజు పార్టీలో చేరారు.


బొంతుకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం వైఎస్ జగన్


రావులపాలెం: రోడ్ షోకు హాజరైన అశేష జనసందోహానికి అభివాదం చేస్తున్న సీఎం జగన్


బొమ్మూరు: రోడ్ షోకు హాజరైన అశేష జనవాహినికి అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి


బొమ్మూరు: చిన్నారికి అక్షరాభ్యాసం చేయిస్తూ...


తేతలి: దివ్యాంగ బాలుడి ఆరోగ్య సమస్య తెలుసుకుంటూ...


గోపాలపురం: సీఎం జగన్‌ను చూసి భావోద్వేగానికి గురైన మహిళ


తణుకు: వృద్ధురాలి యోగక్షేమాలు తెలుసుకుంటూ...


తేతలి: దివ్యాంగ బాలిక ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని భరోసా కల్పిస్తున్న సీఎం జగన్


బొమ్మూరు: జగన్ మామ మా ఊరు వచ్చారోచ్...


తణుకు: ఓ అభిమాని ఆకాంక్ష...


రావులపాలెం: అభిమాన నేత కోసం అలుపెరగని పరుగు


కోనేరుపేట: సీఎం జగన్‌కు దిష్టితీసి స్వాగతం పలుకుతున్న మహిళలు



రాజమండ్రి పేపర్ మిల్లు సెంటర్లో 175కి 175 అసెంబ్లీ సీట్లు సాధిస్తామని నినదిస్తున్న యువత


కోనేరుపేట: రాజమండ్రిలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్న వైద్య విద్యార్థులు

రాజానగరం వద్ద భారీగా హాజరైన జనసందోహానికి అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



వివేకా హత్యపై దుష్ప్రచారం ఆపండి

షర్మిల, సునీత, చంద్రబాబు, పవన్, పురందేశ్వరి, లోకేశ్‌లకు కడప జిల్లా కోర్టు ఆదేశం

వీరు పరువు నష్టం కలిగించేలా మాట్లాడారనేందుకు ప్రాథమిక ఆధారాలున్నాయి

- పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి మాట్లాడొద్దు
- ప్రజలను ఉద్దేశించి మాట్లాడేటప్పుడు పద్ధతిగా మాట్లాడండి.. ఇప్పటికే చేసిన వ్యాఖ్యలను మాధ్యమాల నుంచి తొలగించండి
- రాజకీయ మైలేజీ కోసమే సీఎం జగన్, అవినాశ్‌లపై దుష్ప్రచారం
- రాజకీయ పార్టీలు, మీడియా సొంత తీర్పులు ఇచ్చేస్తున్నాయి
- ఇది న్యాయ పాలనలో జోక్యం చేసుకోవడమే
- తీవ్రంగా ఎండగట్టిన కడప జిల్లా కోర్టు.. తాత్కాలిక మధ్యంతర ఉత్తర్వులు జారీ
- తదుపరి విచారణ 30కి వాయిదా



సాక్షి, అమరావతి: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డిలపైన దుష్ప్రచారం చేయొద్దని కడప జిల్లా కోర్టు ఆదేశించింది. ఈ మేరకు టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన కుమారుడు నారా లోకేశ్, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, వివేకా కుమార్తె నర్రెడ్డి సునీత, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, పులివెందుల టీడీపీ అభ్యర్థి బీటెక్ రవి తదితరులకు విస్పష్ట ఆదేశాలు జారీ చేసింది. సీఎం వైఎస్ జగన్, ఎంపీ అవినాశ్‌రెడ్డిల పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేయొద్దని కోర్టు తేల్చిచెప్పింది. కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి మాట్లాడొద్దని సూచించింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడే మాట్లాడాలని కుండబద్దలు కొట్టింది. ప్రజలను ఉద్దేశించి మాట్లాడేటప్పుడు పద్ధతిగా మాట్లాడాలని హెచ్చరించింది. ఇప్పటికే చంద్రబాబు, లోకేశ్, షర్మిల, సునీత తదితరులు తాము చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను పత్రికలు, టీవీలు, సోషల్ మీడియా మాధ్యమాల నుంచి తొలగించాలని ఆదేశించింది. వీరు సీఎం వైఎస్ జగన్, వైఎస్ అవినాశ్‌రెడ్డిలపై దుష్ప్రచారం చేశారనేందుకు ప్రాథమిక ఆధారాలున్నాయని కోర్టు తెలిపింది. రాజకీయంగా మైలేజీ కోసమే దుష్ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించింది. రాజకీయ పార్టీలు, మీడియా పబ్లిక్ కోర్టుగా అవతరించి న్యాయపాలనలో జోక్యం చేసుకుంటున్నాయని కడప జిల్లా కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 30కి వాయిదా వేసింది. ఈ మేరకు కడప ప్రిన్సిపల్ జిల్లా జడ్జి జి.శ్రీదేవి రెండు రోజుల క్రితం తాత్కాలిక మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.

ఆరోపణలు, వక్రీకరణలు ఆపండి..

ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ధ్రువీకరణ కాని ఆరోపణలతో, వక్రీకరణలతో వ్యక్తిగత దాడులు, విమర్శలు చేయడం మానాలని కాంగ్రెస్, టీడీపీ, జనసేన నేతలను, వారి పార్టీల క్యాడర్‌ను కడప జిల్లా కోర్టు ఆదేశించింది. వైఎస్ వివేకా హత్య కేసు విచారణ హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టు ముందు పెండింగ్‌లో ఉందని కోర్టు గుర్తు చేసింది. ఈ నేపథ్యంలో వైఎస్ అవినాశ్‌రెడ్డిని హంతకుడిగా ఆరోపిస్తూ మీడియా, సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆపాలని ఆయా పార్టీల అధినేతలను, అనుచరులకు కోర్టు విస్పష్ట ఆదేశాలు జారీ చేసింది. అవినాశ్‌రెడ్డిని వైఎస్ జగన్ రక్షిస్తున్నారంటూ చేస్తున్న దుష్ప్రచారాన్ని కూడా ఆపాలని తేల్చిచెప్పింది. వ్యక్తిగత విమర్శలు మాని తమ పార్టీల ఎజెండాలపైన, ఇతర పార్టీల వైఫల్యాలపైన దృష్టి సారించాలని వారికి కోర్టు హితవు పలికింది. వివేకా హత్య కేసులో జగన్ నిందితుడు కాదన్న విషయాన్ని గుర్తెరగాలంది. రాజకీయ మైలేజీ కోసమే జగన్, అవినాశ్‌లపై.. షర్మిల, చంద్రబాబు, లోకేశ్ తదితరులు వ్యాఖ్యలు

తప్పుడు ప్రచారంపై వైఎస్సార్‌సీపీ న్యాయ పోరాటం..

చంద్రబాబు ప్రోద్బలంతో వైఎస్ వివేకా హత్యపై షర్మిల, పురందేశ్వరి, పవన్ కళ్యాణ్, నారా లోకేశ్, సునీత తదితరుల దుష్ప్రచారంపై విసిగిపోయిన వైఎస్సార్‌సీపీ న్యాయ పోరాటానికి దిగింది. తమ పార్టీతో పాటు సీఎం వైఎస్ జగన్, ఎంపీ అవినాశ్‌రెడ్డి, తదితరులపై పత్రికలు, టీవీలు, సామాజిక మాధ్యమాల ద్వారా ఎలాంటి తప్పుడు ప్రచారం, అనుచిత వ్యాఖ్యలు చేయకుండా షర్మిల, చంద్రబాబు, సునీతలను నిరోధించాలంటూ కడప జిల్లా కోర్టులో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.సురేష్ బాబు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రిన్సిపల్ జిల్లా జడ్జి జి.శ్రీదేవి విచారణ జరిపారు. పిటిషనర్ తరఫున ఎం.నాగిరెడ్డి, కె.ఎస్.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. చంద్రబాబు, షర్మిల, సునీత తదితరులు చేసిన దుష్ప్రచారానికి సంబంధించిన డాక్యుమెంట్లను, తప్పుడు ఆరోపణల వీడియోలను న్యాయవాదులు కోర్టు ముందుంచారు.

చేశారంది. ఆ వ్యాఖ్యలు ఖచ్చితంగా పరువు నష్టం కలిగించేవేనని తేల్చిచెప్పింది.

అందుకు ప్రాథమిక ఆధారాలున్నాయి..

వాదనలు విన్న జిల్లా జడ్జి శ్రీదేవి పిటిషనర్ వాదనలతో ఏకీభవించారు. వాక్ స్వాతంత్ర్యం సహేతుక పరిమితులకు లోబడి ఉంటుందన్న సుప్రీంకోర్టు తీర్పును ఉదహరించారు. వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వేచ్ఛ ముసుగులో ఓ వ్యక్తి ప్రతిష్టను, మంచితనాన్ని ఉద్దేశపూర్వకంగా దెబ్బతీయడం ఆ స్వేచ్ఛపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. 'వైఎస్ వివేకా హత్య కేసు ప్రస్తుతం హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టు ముందు పెండింగ్‌లో ఉంది. ఎన్నికల ప్రచారంలో ప్రధానంగా షర్మిల, చంద్రబాబు, లోకేశ్ ప్రజల ముందు వైఎస్సార్‌సీపీ, దాని అధినేత వైఎస్ జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి తదితరులపై తప్పుడు, పరువు నష్టం కలిగించేలా మాట్లాడుతున్నారనేందుకు, అసభ్యంగా పరిహాసం చేస్తున్నారనేందుకు ప్రాథమిక ఆధారాలున్నాయి. వారి మాటలను, వ్యాఖ్యలను పత్రికలు, టీవీలు, సామాజిక మాధ్యమాలు పదే పదే ప్రచురించాయి, ప్రసారం చేశాయి. ముఖ్యంగా అవినాశ్‌రెడ్డిని హంతకుడిగా పేర్కొన్నారు. ఆయనను సీఎం జగన్ రక్షిస్తున్నారని పేర్కొన్నాయి.' అని జడ్జి తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఇతరులు సొంత తీర్పులివ్వరాదు..

'పౌర హక్కుల దురాక్రమణను నిరోధించడానికి, నిందితుల హక్కులను కాపాడేందుకు, మీడియా ప్రవర్తనకు అడ్డుకట్ట వేసేందుకు న్యాయవ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరించే విషయంలో సరైన నిబంధనలు లేవు. ఓ వ్యక్తి అరెస్ట్ సమయంలో అతడిని దోషిగా నిర్ధారించే ట్రెండే ప్రస్తుతం కొనసాగుతోంది. రాజకీయ నేతలు, రాజకీయ పార్టీలు, మీడియా ఉన్నది ప్రజలకు వాస్తవాలను తెలియజేసేందుకే తప్ప, తమ ఇష్టాఇష్టాలకు అనుగుణంగా తీర్పులు ఇచ్చేందుకు ఎంతమాత్రం కాదు. ప్రస్తుత కేసులో ఈ కోర్టు ముందుంచిన డాక్యుమెంట్లు, వీడియోలు, పత్రికా కథనాలను విశ్లేషిస్తే.. బహిరంగంగా వైఎస్ అవినాశ్‌రెడ్డిని హంతకుడిగా ప్రచారం చేస్తున్నారు. అలాగే ఆయనను వైఎస్ జగన్ రక్షిస్తున్నట్లు కూడా ప్రచారం చేస్తున్నారు. ఓ కేసు కోర్టు ముందు పెండింగ్‌లో ఉన్నప్పుడు.. ఎవరూ కూడా తమ సొంత తీర్పులు ఇవ్వడానికి వీల్లేదు. ఆ అధికారం ఎవరికీ లేదు. అలాంటి కేసులో ఉన్న వ్యక్తిని తమ ఇష్టానుసారం హంతకుడిగా, దోషిగా ప్రకటించడానికి వీల్లేదు. నిష్పాక్షిక ట్రయల్ నిర్వహించి నిందితుడిని దోషిగా నిర్ధారించేంత వరకు ఆ వ్యక్తి అమాయకుడే అన్నది న్యాయ సూత్రం. ఓ వ్యక్తి నేరాన్ని నిరూపించాల్సిన బాధ్యత ప్రాసిక్యూషన్‌పైన మాత్రమే ఉంది. పెండింగ్‌లో ఉన్న కేసు గురించి మూడో వ్యక్తి ఎవరూ కూడా తమ తప్పుడు ప్రయోజనాల కోసం బహిరంగంగా మాట్లాడటం, వ్యాఖ్యలు చేయడం, తీర్పులిచ్చేయడానికి ఎంతమాత్రం వీల్లేదు' అని జడ్జి శ్రీదేవి తేల్చిచెప్పారు.

కోర్టు ప్రొసీడింగ్స్‌లో మీడియా, రాజకీయ పార్టీలు జోక్యం చేసుకుంటున్నాయి

'రాజకీయ పార్టీలు మీడియా ద్వారా పబ్లిక్ కోర్టుగా అవతరించాయి. అటు మీడియా, ఇటు రాజకీయ పార్టీలు సొంతంగా దర్యాప్తు చేసేస్తున్నాయి. తద్వారా కోర్టు ప్రొసీడింగ్స్‌లో జోక్యం చేసుకుంటున్నాయి. నిందితుడు, దోషికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని విస్మరించాయి. దోషిగా నిర్ధారణ అయ్యే వరకు నిరపరాధే అనే సూత్రాన్ని కూడా పట్టించుకోవడం లేదు. కోర్టులు కేసును విచారణకు స్వీకరించడానికి ముందే నిందితులకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని మలుస్తున్నాయి. ఇది ప్రజలపై, జడ్జీలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. తత్ఫలితంగా అమాయకుడైన నిందితుడిని నేరస్తుడిగా చూడాల్సి వస్తోంది. నిందితుల హక్కులు, స్వేచ్ఛను పట్టించుకునే పరిస్థితి ఉండటం లేదు. ట్రయల్‌కు ముందు ఓ అనుమానితుడు, నిందితుడు విషయంలో మీడియా సాగించే పరిమితికి మించిన ప్రతికూల ప్రచారం ట్రయల్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. తద్వారా అతడే నేరం చేశాడని భావించాల్సి వస్తోంది. ఇలా చేయడం న్యాయ పాలనలో జోక్యం చేసుకోవడమే అవుతుంది' అని జడ్జి తన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

దుష్ప్రచారాన్ని ఆపండి..



ఎన్నికల ప్రచారంలో షర్మిల తదితరులు వైఎస్ వివేకా హత్య కేసులో వైఎస్ అవినాశ్‌రెడ్డిని సీఎం జగన్ కాపాడుతున్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తెచ్చారు. అవినాశ్‌రెడ్డిని ఏకంగా హంతకుడంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న ఉద్దేశంతోనే ఇలాంటి తప్పుడు ప్రకటనలు, వ్యాఖ్యలు చేస్తున్నారని నివేదించారు. చంద్రబాబు కూడా ప్రొద్దుటూరు సభలో వివేకాను హత్య చేసిన వ్యక్తిని ఎంపీగా నిలబెట్టారంటూ దుష్ప్రచారం చేశారని గుర్తు చేశారు. ఇక లోకేశ్ అయితే నేరుగా ముఖ్యమంత్రి జగనే తన బాబాయి వివేకాను హత్య చేశారని ఆరోపించారన్నారు. పురందేశ్వరి, పవన్ కళ్యాణ్ తదితరులు కూడా ఇలాగే దుష్ప్రచారం చేస్తున్నారని వివరించారు. వివేకా హత్య కేసు సీబీఐ కోర్టులో పెండింగ్‌లో ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో జగన్, అవినాశ్, వైఎస్సార్‌సీపీపైన ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఆయా పార్టీల అధినేతలను, క్యాడర్‌ను నిరోధించాలన్నారు.

రాజకీయ మైలేజీ కోసమే సీఎం జగన్, అవినాశ్‌పై వ్యాఖ్యలు..

'ప్రస్తుత కేసులో షర్మిల, సునీత, చంద్రబాబు, లోకేశ్, పురందేశ్వరి, పవన్ కళ్యాణ్, బీటెక్ రవి వారి రాజకీయ మైలేజీ కోసం వైఎస్సార్‌సీపీపై, వైఎస్ జగన్, ఎంపీ అవినాశ్‌రెడ్డి పరువు, ప్రతిష్టలకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారు. వివేకా హత్య కేసులో జగన్ ఎన్నడూ కూడా నిందితుడు కాదు. కాబట్టి వివేకాను జగన్ చంపారంటూ ప్రజలందరి ముందు లోకేశ్ చేసిన ప్రకటన పరువు నష్టం కలిగించేదే. సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకుంటూ.. ఈ కోర్టు ఈ కేసులో తాత్కాలిక మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ ఉత్తర్వుల వల్ల షర్మిల, చంద్రబాబు, లోకేశ్ తదితరులకు ఎలాంటి నష్టం వాటిల్లదు. మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వకుంటే వైఎస్సార్‌సీపీ, జగన్, అవినాశ్ రెడ్డిలకు తీరని నష్టం కలుగుతుంది. ఇదే సమయంలో షర్మిల, చంద్రబాబు, లోకేశ్ తదితరులు పదే పదే పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేస్తారు. ఎన్నికల వేళ ఇది వైఎస్సార్‌సీపీ, ఎన్నికల్లో పోటీ చేసే ఆ పార్టీ అభ్యర్థులకు తీరని నష్టం కలిగిస్తుంది. అందుకే అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నాక ఈ కేసులో తాత్కాలిక మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని నిర్ణయించా' అని జిల్లా జడ్జి తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మాదిగలంతా సీఎం జగన్‌కి అండగా నిలబడతాం

- బస్సుయాత్రలో సీఎం జగన్‌ను కలసి మద్దతు ప్రకటించిన మాదిగ సంఘాలు


సీఎం జగన్‌ను కలిసిన మాదిగ సంఘాల నేతలు

సాక్షి, అమరావతి: ఈ ఎన్నికలలో తమ సంపూర్ణ మద్దతు సీఎం వైఎస్ జగన్‌కే ఉంటుందని మాదిగ సంఘాల నేతలు చెప్పారు. వారు మేమంతా సిద్ధం బస్సుయాత్రలో తణుకు వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసి మద్దతు ప్రకటించారు. ఎంఆర్‌పీఎస్ ఫౌండర్ ప్రెసిడెంట్ బ్రహ్మయ్య మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు సువర్ణ రాజు, నవ్యాంధ్ర ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు మాదిగ, ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు గద్దం బాగ్యరాజు, మాదిగ మహాసేన అధ్యక్షుడు కొరిటపాటి ప్రేమ్‌కుమార్, దళితసేన అధ్యక్షుడు రవిప్రకాష్ సీఎం జగన్‌ను కలిశారు.

సజ్జలను కలిసిన మాదిగ సంఘాల నేతలు
అనంతరం ఎంఆర్‌పీఎస్ ఫౌండర్ ప్రెసిడెంట్ బ్రహ్మయ్య మాదిగ నేతృత్వంలో వారు గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

బస్సు ఆపి.. బాధలు తెలుసుకున్న సీఎం


కీళ్లవాతంతో బాధపడుతున్న బుడ్డిగ శ్రీనివాస్


అనారోగ్యంతో బాధపడుతున్న తారక్‌రామ్

రాజమహేంద్రవరం రూరల్/రాజమహేంద్రవరం సిటీ:మేమంతా సిద్ధం బస్సుయాత్ర గురువారం రాత్రి రాజమహేంద్రవరం పరిధిలోని కాతేరులో కొనసాగుతుండగా రోడ్డు పక్కన కొందరు వైద్య సహాయం కోసం వేచి ఉన్నారు. వారిని చూసిన సీఎం జగన్ వెంటనే బస్సు ఆపించారు. ప్రత్యేక కార్యదర్శి ధనుంజయరెడ్డి, ఆరోగ్యశ్రీ ఇన్‌చార్జి హరికృష్ణను వారి వద్దకు పంపి వివరాలు సేకరించారు. కొంతమూరు అఫీషియల్ కాలనీకి చెందిన బడుగు నర్సశ్రీ తన కుమారుడు సోహిత్ శివకుమార్‌కు కంటి ఆపరేషన్ చేయించినప్పటికీ రెటీనా దెబ్బతినడంతో కంటి చూపుపోయిందన్నారు. కంటిచూపు వచ్చేలా చూడాలని విన్నవించింది. దేవీపట్నం మండలం చిన్నదేవరపేటకు చెందిన బుడ్డిగ శ్రీనివాస్ కీళ్లవాతంతో బాధపడుతున్నాడని అతడి భార్య ఆవేదన వ్యక్తం చేసింది. తన భర్తకు వైద్య సహాయం చేయాలని వేడుకుంది. రాజమహేంద్రవరంలోని తాడితోట జంక్షన్ వద్ద ఓ కుటుంబం తమ కుమారుడికి వైద్య సహాయం కోసం వేడుకుంది. బస్సులోంచి వారిని గమనించిన సీఎం జగన్ వెంటనే వారిని దగ్గరకు పిలిపించి వివరాలు తెలుసుకున్నారు. రాజమహేంద్రవరంలోని ఇన్నీసుపేటలో గల ముత్యాలమ్మ గుడి వీధికి చెందిన గుర్సర్తి శ్రీకాంత్ చిరు వ్యాపారి. రెండో కుమారుడు తారకరామ్ ఊపిరి పీల్చుకోవడంలో ఇబ్బంది పడుతున్నాడు. అతడికి వైద్యం చేయించేందుకు సాయం చేయాలని వారు కోరారు.


కంటిచూపు కోల్పోయిన బడుగు సోహిత్

అండగా ఉంటా.. ఆదుకుంటా

పలువురు అనారోగ్య బాధితులకు సీఎం వైఎస్ జగన్ భరోసా

మేమంతా సిద్ధం బస్సు యాత్ర చేస్తున్న సీఎం వైఎస్ జగన్ గురువారం డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం గోపాలపురం సెంటర్‌లో కొద్దిసేపు ఆగి ప్రజలతో మమేకమయ్యారు. తనను కలిసిన పలువురు అనారోగ్య బాధితులకు 'నేనున్నానంటూ' భరోసా ఇచ్చారు. వారి సమస్యలను సావధానంగా విని.. అర్జీలు స్వీకరించారు. అండగా ఉంటానంటూ కన్నీళ్లు తుడిచారు. వారంతా సంతోషంతో సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. -కొత్తపేట/రావులపాలెం

జగనన్న న్యాయం చేస్తానన్నారు..



గతేడాది దీపావళి సమయంలో బాణసంచా పేలి నా కుమారుడు వినోద్ కుమార్ కుడిచేతికి తీవ్ర గాయమైంది. మణికట్టు వరకు తొలగించారు. కృత్రిమ చేయి పెట్టించేందుకు అవసరమైన సాయం కోసం ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ద్వారా జగనన్నను కలిశాను. నా బాధ విన్న జగనన్న తప్పకుండా న్యాయం చేస్తానని చెప్పారు. ఈ ఐదేళ్లలో ఆయన అమలు చేసిన పథకాల ద్వారా రూ.4.75 లక్షలు లబ్ధి పొందాం. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాం. - పువ్వల చినబాబు, జార్జిపేట, తాళ్లరేవు మండలం

అడగకుండానే.. నా కాలికి ఆపరేషన్ చేయిస్తానన్నారు



మా కుటుంబానికి సీఎం జగన్ మరో దేవుడు. ఆయన వస్తున్నారని తెలిసి చూద్దామని వచ్చాను. కానీ ఆయన్ని కలిసి మాట్లాడే అదృష్టం దక్కింది. నా పోలియో కాలును చూసిన జగనన్న.. 'ఏమ్మా ఆపరేషన్ చేయించుకోలేదా' అని అడిగారు. ఇరవై ఏళ్ల క్రితం చేయించుకున్నాను సార్.. అయినా ప్రయోజనం లేదని చెప్పాను. దీంతో జగనన్న ఆపరేషన్ చేయిస్తానని మాట ఇచ్చారు. అడగకుండానే అన్నీ ఇస్తున్న జగనన్నే మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నా. - మెరుగు పువ్వు శాంతి, గోపాలపురం, రావులపాలెం మండలం

భరోసా దొరికింది..



నాకు గుండె సమస్య ఉంది. ఏడాది కిందట ఒకసారి, ఇటీవల మరోసారి గుండెపోటు రాగా.. కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స చేయించుకొని నిన్ననే డిశ్చార్జ్ అయ్యాను. అయినా ఖరీదైన చికిత్స అవసరమని వైద్యులు చెప్పారు. దీంతో సీఎం జగన్‌ను కలిసి నా బాధ చెప్పుకున్నాను. ఆయన ఆదుకుంటానంటూ భరోసా ఇచ్చారు. - మెర్ల చంద్రరావు, ర్యాలీ, ఆత్రేయపురం మండలం

అభిమాన నేత కోసం ఎందాకైనా....!


మోకాళ్లపై నడుస్తున్న థామస్


బైక్ యాత్ర చేస్తున్న గొర్ల సన్యాసిరావు

రామకుప్పం/పిఠాపురం: సీఎం వైఎస్ జగన్ పై ఉన్న ప్రేమను పలువురు వివిధ రూపాల్లో కనబరుస్తున్నారు. ఈ కోవకు చెందిన వారే చిత్తూరు జిల్లా రామకుప్పం మండలంలోని బల్ల సర్పంచ్ విజయ్ థామస్. ఇతను జగన్ మరోసారి సీఎం కావాలని కోరుతూ తమిళనాడులోని వేళాంగణి చర్చిలో 2 కి.మీ మోకాళ్లతో నడిచి ప్రార్థించాడు. అలాగే, సీఎం జగన్‌ను కలవాలనే లక్ష్యంతో శ్రీకాకుళం జిల్లా గార మండలం అంపోలుకు చెందిన గొర్ల సన్యాసిరావు నెల రోజులుగా బైక్ యాత్ర చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ఆయన కాకినాడ జిల్లా పిఠాపురం చేరుకున్నారు. వైఎస్సార్‌సీపీ మరోసారి గెలవాలని, వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో తాను యాత్ర చేపట్టానని చెప్పారు. రూ.4.5 లక్షలతో మోటార్ సైకిల్ కొనుగోలు చేసి రూ.1.5 లక్షలతో వైఎస్సార్ సీపీ రంగులు, గుర్తులు వేయించి, ప్రతి నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నానని తెలిపారు. ఇప్పటి వరకూ 138 నియోజకవర్గాల్లో పర్యటించానన్నారు.

సీఎం కాన్వాయ్‌లో మొబైల్ కమాండ్ కంట్రోల్ వాహనం



ఏలూరు (మెట్రో): 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా సీఎం జగన్ భద్రత కోసం నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు. మునుపెన్నడూ లేని విధంగా సీఎం కాన్వాయ్‌లో డ్రోన్ బేస్డ్ సెక్యూరిటీ సర్వైలెన్స్ సిస్టంతో కూడిన మొబైల్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఆ వాహనాన్ని పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం తేతలి నుంచి గురువారం ప్రారంభమైన సీఎం బస్సు యాత్ర కాన్వాయ్‌లో భాగం చేశారు. దీని ద్వారా బస్సు యాత్రలో 2 కి.మీ ముందుగానే డ్రోన్ కెమెరాలు ఫొటోలు తీస్తుంటాయి. డ్రోన్‌లు, వాహనానికి ఉన్న సీసీ కెమెరాలు పంపిన విజువల్స్‌ను మొబైల్ కమాండ్ కంట్రోల్ సెంటర్ వాహనంలో ఉండే నలుగురు ఆపరేటర్లు, పోలీస్ సిబ్బంది పర్యవేక్షిస్తుంటారు. అనుమానాస్పదమైన విజువల్స్ ఉంటే కాన్వాయ్‌ను అప్రమత్తం చేస్తారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకునేందుకు అది ఉపయోగపడుతుంది. కమాండ్ కంట్రోల్ సెంటర్ వాహనం కాన్వాయ్‌లో ఉండే అన్ని శాఖలతో పాటు పోలీస్ శాఖతో అనుసంధానించుకుంటూ ముందుకు సాగుతుంది. ఈ వాహనంలోని డ్రోన్‌లతో పాటు వేరే డ్రోన్‌లు సీఎం పర్యటించే ప్రాంతాల్లో ఎగిరినట్లు గుర్తిస్తే యాంటీ డ్రోన్ సిస్టం ద్వారా ఆ వేరే డ్రోన్స్‌ను కూల్చివేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఐటీ విభాగం సలహాదారు పాటూరి శేఖర్‌రెడ్డి చెప్పారు. ఇటీవల ముఖ్యమంత్రిపై జరిగిన దాడి ఘటన నేపథ్యంలో ఈ విధానాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు.

నేడు 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర ఇలా..



- ఉదయం 9 గంటలకు ఎస్‌టీ రాజపురం నుంచి సీఎం యాత్ర ప్రారంభం
- మధ్యాహ్నం ఉండురు క్రాస్ వద్ద భోజన విరామం
- గొడిచర్ల క్రాస్ వద్ద రాత్రి బస

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్ చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర 18వ రోజైన శుక్రవారం(ఏప్రిల్ 19) షెడ్యూల్‌ను ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం గురువారం విడుదల చేశారు. ఈ యాత్రలో భాగంగా సీఎం వైఎస్ జగన్ గురువారం రాత్రి బస చేసిన ఎస్‌టీ రాజపురం ప్రాంతం నుంచి శుక్రవారం ఉదయం 9 గంటలకు బయలుదేరుతారు. రంగంపేట, పెద్దాపురం బైపాస్, సామర్లకోట బైపాస్ మీదుగా ఉండురు క్రాస్ చేరుకొని భోజన విరామం తీసుకుంటారు. ఆయన ఉండురు క్రాస్, కాకినాడ బైపాస్ మీదుగా సాయంత్రం 3:30 గంటలకు కాకినాడ అచ్చంపేట జంక్షన్ వద్దకు చేరుకొని బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం పిఠాపురం బైపాస్, గొల్లప్రోలు బైపాస్, కత్తిపూడి బైపాస్, తుని బైపాస్, పాయకరావుపేట బైపాస్ మీదుగా గొడిచర్ల క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన రాత్రి బస శిబిరానికి చేరుకుంటారు.

తూర్పుగోదావరి జిల్లా సిద్ధమా?

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర గురువారం తూర్పు గోదావరి జిల్లాలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా 'తూర్పు గోదావరి జిల్లా సిద్ధమా?' అంటూ సీఎం జగన్ ట్వీట్ చేశారు. ప్రజలు కూడా తామంతా సిద్ధమంటూ పెద్ద సంఖ్యలో సీఎం జగన్‌తో కలిసి బస్సు యాత్రలో పాల్గొన్నారు. -సాక్షి, అమరావతి


క్లుప్తంగా...

తొలిరోజే భారీగా నామినేషన్లు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో లోక్‌సభ, శాసన సభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన తొలి రోజే గురువారం భారీ ఎత్తున నామినేషన్లు దాఖలయ్యాయి. దశమి, గురువారం మంచి రోజు కావడంతో తొలిరోజునే అభ్యర్థులు భారీ ర్యాలీలతో వెళ్లి నామినేషన్లు దాఖలు చేశారు. 25 లోక్‌సభ స్థానాలకు 39 మంది అభ్యర్థులు 43 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. తొలి రోజు పార్లమెంటుకు నామినేషన్లు దాఖలు చేసిన ముఖ్యుల్లో వైఎస్సార్‌సీపీ తరఫున రాజంపేట నియోజకవర్గం నుంచి పి.మిథున్ రెడ్డి, హిందూపురం నుంచి జె.శాంత, తెలుగుదేశం తరఫున నరసరావుపేట నుంచి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఒంగోలు నుంచి మాగుంట శ్రీనివాసులురెడ్డి, చిత్తూరు (ఎస్సీ) నుంచి డి.ప్రసాదరావు ఉన్నారు. 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు 190మంది అభ్యర్థులు 236 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అసెంబ్లీకి నామినేషన్లు దాఖలు చేసిన ప్రముఖుల్లో వైఎస్సార్‌సీపీ తరఫున ఆళ్ల నాని, అనంత వెంకటరామిరెడ్డి, ఎస్.చక్రపాణిరెడ్డి, ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, బుట్టా రేణుక, కేతిరెడ్డి పెద్దారెడ్డి, బూచేపల్లి, కొరుముట్ల శ్రీనివాసులరెడ్డి, నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి, తెలుగుదేశం తరఫున పయ్యావుల కేశవ్, లోకేశ్, గంటా శ్రీనివాసరావు, పల్లె రఘునాథ్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి, బీజేపీ తరఫున సుజనాచౌదరి, ఆదినారాయణరెడ్డి తదితరులున్నారు.

24న టెక్కలిలో 'మేమంతా సిద్ధం' యాత్ర ముగింపు

ఎంపీ వైవీ సుబ్బారెడ్డి వెల్లడి



టెక్కలి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర ఈ నెల 24న శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ముగుస్తుందని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో–ఆర్డినేటర్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ రీజనల్ కో–ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాస్ తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం టెక్కలిలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. దీంతో ఓటమి భయం తట్టుకోలేక ప్రతిపక్షాలు సీఎం జగన్‌పై దాడులకు తెగబడుతున్నాయని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో కుప్పం, టెక్కలి సహా అన్ని నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ విజయ ఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల కల అయిన మూలపేట పోర్టును ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తెస్తున్న సీఎం జగన్ రుణాన్ని తీర్చుకోవాలని కోరారు. జిల్లా నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

టీడీపీకి మద్దతు ప్రకటించలేదు

మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు శరత్‌బాబు

హనుమాన్‌జంక్షన్ రూరల్: ఎన్నికల్లో టీడీపీకి మాల మహానాడు మద్దతు ప్రకటించినట్లుగా వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బేతాళ శరత్‌బాబు స్పష్టం చేశారు. ఈ మేరకు కృష్ణా జిల్లా హనుమాన్‌జంక్షన్‌లో గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబును తాను కలిసినట్లుగా, ఆ కూటమి అభ్యర్థులకు మద్దతు ప్రకటించినట్లుగా సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

లోకేశ్‌కు మళ్లీ భంగపాటే

ఎన్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నవీన్

రామవరప్పాడు: మంగళగిరి ప్రజలు నారా లోకేశ్‌ను 2019లో తిరస్కరించారని.. 2024 లోనూ తట్టా బుట్టా సర్దుకుని హైదరాబాద్ బాట పట్టాల్సిందేనని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మానుపాటి నవీన్ అన్నారు. విజయవాడ కరెన్సీనగర్‌లోని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. బీసీ ఆత్మ గౌరవ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేశనం హేమంత్ సాయి మాట్లాడుతూ నామినేషన్ వేస్తేనే గెలిచినట్లుగా లోకేశ్ అనుకుంటున్నాడన్నారు.

నేడు బాబు తరఫున నామినేషన్

కుప్పం(చిత్తూరు జిల్లా): టీడీపీ అధినేత చంద్రబాబు తరఫున శుక్రవారం ఆయన సతీమణి భువనేశ్వరి కుప్పంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు లక్ష్మీపురం వరదరాజులు దేవాలయంలో నామినేషన్ పత్రాలకు పూజలు నిర్వహించి.. అనంతరం 12 గంటలకు నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేస్తారు.

బాబు, పవన్‌పై ఈసీకి ఫిర్యాదు

సాక్షి, అమరావతి: ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తూ సీఎం జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, టీడీపీ నాయకుడు చింతకాయల అయ్యన్న పాత్రుడిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి గురువారం ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. బాబు ఎన్నికల నియమావళిని తుంగలో తొక్కుతూ సీఎం జగన్‌పై వ్యక్తిగత విమర్శలు, దూషణలకు పాల్పడ్డారని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు ఈ నెల 17న పెడన, మచిలీపట్నంలో పర్యటిస్తూ సీఎం జగన్ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యాఖ్యానించిన అంశాలను ఆధారాలతో సహా కమిషన్‌ను అందజేశారు.

దళితులపై పెత్తందారీ తోడేలు

దొంగ ప్రేమ



దళితుల భూములు లాక్కుని ఫిలిం సిటీ నిర్మించింది రామోజీయే

రామోజీరావు: వేలాది దళిత కుటుంబాలను రోడ్డు మీదకు లాగి వారి ఆశలను చిదిమేసి హైదరాబాద్‌లో ఫిలిం సిటీని నిర్మించిన పెత్తందారీ కర్కోటకుడు. ఫిలిం సిటీ కోసం దళితుల నుంచి వందలాది ఎకరాల అసైన్డ్, భూదాన్ భూములను నిర్దాక్షిణ్యంగా లాక్కున్న కబ్జాకోరు. గ్రామాలకు వెళ్లే రోడ్లను ఫిలిం సిటీలో కలిపేసుకుని గోడ గట్టి, ఆ గ్రామాల ప్రజలను నానా తిప్పలు పెట్టి, వారి ఉసురు తీసిన రక్త పిపాసి. వేలాది దళిత కుటుంబాలను నిర్దాక్షిణ్యంగా చిదిమేసి రాజసౌధాలను నిర్మించుకుని రాజులా చలామణి అవుతున్న ఆధునిక నరకాసురుడు. ఇప్పుడు వారిపై తనకు అమిత ప్రేమ ఉన్నట్లు నటిస్తున్న తోడేలు.

చంద్రబాబు: రాష్ట్రంలో పచ్చ ముఠాకు నాయకుడు. దళితులంటే అస్సలు పడని ఓ పెత్తందారు. ఆయన హయాంలో దళితులపై లెక్కలేనన్ని దాడులు, అవమానాలు. ముఖ్యమంత్రిగా ఉండగానే ఎస్సీలలో పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అంటూ వ్యాఖ్యానించిన దళిత ద్వేషి. ఈయనే కాదు.. ఈయన వెంట ఉన్న నేతలదీ అదే తీరు. దళితులకు రాజకీయాలెందుకురా అంటూ హుంకరించిన టీడీపీ మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. దళితుల దగ్గర కంపు కొడుతుందంటూ ఈసడించుకున్న ఆదినారాయణ రెడ్డి. వీళ్లే కాదు.. టీడీపీలో అనేక మంది నేతలది ఇదే తీరు. వీళ్లంతా రామోజీ నమ్మిన బంటు చంద్రబాబు బ్యాచ్. అందుకే దళితులపై వీళ్లెంతగా వీరంగం వేసిన రామోజీకి కనిపించదు, వినిపించదు.

సీఎం వైఎస్ జగన్: నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ దళితులను కుటుంబ సభ్యుల్లా అక్కున చేర్చుకున్న నాయకుడు. వారిని రాజకీయంగా, అన్ని రంగాల్లో ఉన్నత స్థితి కల్పిస్తూ, వారి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి, ఎవరినీ పైసా అడగాల్సిన పని లేకుండా ఆర్థికంగా బలోపేతం చేస్తున్న ముఖ్యమంత్రి. వారిని సాధికారత వైపు నడిపించి, సమాజంలో గౌరవం కల్పించి, తలెత్తుకొని తిరిగేలా చేసిన నేత. దళితులను తన కుటుంబ సభ్యులుగా భావిస్తారు కాబట్టే ఎన్నికల్లో పోటీ చేసే వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల జాబితాను ఇటీవల ఆ వర్గానికి చెందిన నేత నందిగం సురేష్‌తో విడుదల చేయించారు. ఒక్క మాటలో చెప్పాలంటే దళితుల మనసు గెల్చుకున్న దళిత బంధువు.

– సాక్షి, అమరావతి

రామోజీ కపట నాటకం

తానే స్వయంగా దళితుల భూములు లాక్కొని, వారి కంటి నుంచి రక్తం కారేలా ఏడిపించిన రామోజీ.. ఇప్పుడు దళితులపై ప్రేమ అంటూ కపట నాటకమాడుతున్నారు. జగన్ చేతుల నిండా దళితుల నెత్తురు అంటిందంటూ ఈనాడులో రక్తపు రాతలు రాసి అక్కసును బయటపెట్టుకున్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో దళితులకు దక్కిన గౌరవం ఏ పాటిదో రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ తెలుసు. ఇది తమ ప్రభుత్వమని ప్రతి దళితుడూ చెప్పుకునే రాష్ట్రంలో అనుకోకుండా జరిగిన ఒకట్రెండు ఘటనలను బూచిగా చూపి దళితుల నెత్తురు జగన్ చేతులకు అంటిందని నిస్సిగ్గుగా రాయడం ఆకాశంపై ఉమ్మి వేయడం లాంటి ప్రయత్నమేనని విశ్లేషకులు చెబుతున్నారు. దళితులంటే అంటరాని వారనే ఆదిమ సమాజపు భావజాలంతో వారిని అడుగడుగునా అవమానిస్తున్న చంద్రబాబు బ్యాచ్‌కు మద్దతు పలికిన రామోజీరావు.. దళితులకు అన్ని విధాలుగా అండదండలందిస్తూ వారి ఉన్నతికి కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌పై బురద జల్లేలా రాసిన రాతలను అసలు ఎవరైనా నమ్ముతారా? ఈ లాజిక్ రామోజీ బుర్రకు అందదు. ఎందుకంటే.. చంద్రబాబుకు ఈ ఎన్నికల్లో లబ్ధి చేకూర్చాలన్నదే ఆయన ఏకైక అజెండా. అందుకే తప్పుడు రాతలతో ప్రజలను పక్కదోవ పట్టించాలని ప్రయత్నిస్తున్నారు.

బాబు హయాంలో దారుణ దమనకాండ

చంద్రబాబు హయాంలో దళితులపై దారుణమైన దమనకాండ జరిగినా అసలు ఏమీ జరగనట్లు దొంగ నిద్ర నటించాడు రామోజీ. సాక్షాత్తూ బాబు సీఎంగా ఉన్నప్పుడే వారి పుట్టుకనే అవమానపరిచేలా అన్యాయమైన వ్యాఖ్యలు చేసినా కిమ్మనలేదు. ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని బాబు అన్నప్పుడు దళిత సమాజం మొత్తం భగ్గుమంది. అప్పుడు రామోజీ వంత పలికింది దళితులకు కాదు.. బాబుకు. బాబు మంత్రివర్గ సభ్యుడు ఆదినారాయణరెడ్డి దళితులను అవహేళన చేసినప్పుడు, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నీచంగా తూలనాడినా రామోజీకి దళితులపై ప్రేమ పుట్టలేదు. 2017 డిసెంబర్‌లో పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అనుచరులు ఓ దళిత మహిళపై దాడి చేసి, ఆమె బట్టలు చింపి పొలం నుంచి ఈడ్చిపడేసినా పట్టించుకునే నాథుడే లేడు. బాబు హయాంలో దళితులు నిత్యం భయంగా బతికే పరిస్థితులు ఉండేవి. తమపై దాడులు జరిగితే పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యేవి కాదు. కేసు పెట్టడానికి దళితులు పోరాడాల్సివచ్చేది. బాబు హయాంలో ఎస్సీలపై నేరాల సంఖ్య పెరిగినట్లు క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కలే చెబుతున్నాయి. జగన్ అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు తగ్గిపోయాయి. దళితుల భద్రతకు పెద్దపీట వేయడంతో పాటు దళిత మహిళనే హోంమంత్రిగా చేసిన ఘనత వైఎస్ జగన్‌ది. అలాంటి జగన్ చేతులు దళితుల రక్తం అంటిందంటూ అడ్డగోలు రాతలతో రామోజీ ఆక్రోశం వెనుక బాబును పీఠం ఎక్కించాలన్న తపన ఉందని మేధావులు అంటున్నారు.

దళితుడిపై దాడి చేసేది టీడీపీ నాయకులే



రాష్ట్రంలో దాడులు చేసేది టీడీపీ నాయకులే. వారు అధికారంలో ఉన్నా, లేకపోయినా దళితులే లక్ష్యంగా దాడులు చేస్తుంటారు. దళిత నాయకుడినైన నాపై అంబేడ్కర్ జయంతి రోజున టీడీపీ అభ్యర్థి బోనెల విజయచంద్ర తన అనుచరులతో దాడికి దిగారు. మా ఇంటికి వచ్చి తలుపులు పగులగొట్టి వీరంగం సృష్టించారు. ఇవి ఈనాడు రామోజీరావుకు కనిపించవు. దళిత ద్రోహి చంద్రబాబే. ఈ రోజు ఆయనకు మద్దతుగా ఈనాడులో తప్పుడు కథనాలు ఇవ్వడం దారుణం. టీడీపీ పాలనలో దళితులపై జరిగిన దాడులు రాయాలంటే పేపర్లు చాలవు.

– అలజంగి జోగారావు, ఎమ్మెల్యే, పార్వతీపురం

ఎవరు మేలు చేశారో తెలుసు



దళితులకు సీఎం జగన్ పాలనలోనే మేలు జరిగింది. దళితులను అక్కున చేర్చుకొని, ఉన్నత స్థితికి చేర్చింది సీఎం వైఎస్ జగన్ మాత్రమే. ఎన్నికల వేళ ఈనాడు అధినేత రామోజీరావుకు మతి భ్రమించింది. ఎస్సీ సామాజిక వర్గం ఓట్ల కోసం తప్పుడు కథనాలు వండివార్చితే నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరు. ఓటమి భయంతో నిత్యం కట్టు కథలు అల్లుతున్నారు. గత ఎన్నికల్లోనూ వారిది ఇదే ధోరణి. ప్రజలు ఎప్పుడూ వాస్తవాలనే స్వీకరిస్తారు. ప్రజలంతా బాబు అండ్‌కోను ఛీ కొడుతుంటే ఎలాగైనా బాబును గద్దెనెక్కించాలని, తద్వారా కేసుల నుంచి తప్పించుకోవాలని రామోజీ తాపత్రయపడుతున్నారు.

– రేగాన శ్రీనివాసరావు, టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్

బాబుపై పుస్తకం రాయొచ్చు



దళితులంటే బాబుకు గిట్టదు. కేవలం ఓట్లు దండుకోవడానికే మాత్రమే బాబుకు ఎస్సీలు కావాలి. తర్వాత తన సామాజికవర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తారు. ఎస్సీలపై ఆయన చేసిన దాడులన్నీ చెప్పుకుంటూ పోతే పుస్తకం రాయొచ్చు. ఎవరైనా ఎస్సీలుగా పుడతారా అని హేళన చేసింది చంద్రబాబే. ఇటీవల ఓ మైనారిటీ సమావేశంలో ఎస్సీలను చులకన చేసి మాట్లాడారు. క్రైస్తవులంతా ఎస్సీలని, అధికారంలోకి వస్తే వాళ్ల అంతు చూస్తామన్నట్లుగా బెదిరింపు ధోరణిలో వ్యవహరించారు. ఇటువంటివన్నీ పచ్చ పత్రికలు కప్పిపుచ్చి బాబును వెనకేసుకుని వస్తున్నాయి. దళితులకు సీఎం జగన్ మాత్రమే మేలు చేస్తున్నారు.

– ప్రసాద్, మాల మహానాడు అధ్యక్షుడు, చిత్తూరు

పచ్చ పత్రిక విషపు రాతలు



సీఎం జగన్, దళితులపై పచ్చ పత్రిక విషపు రాతలు రాసింది. సీఎం జగన్ బస్సు యాత్రకు తండోపతండాలుగా వస్తున్న వారిలో అధికంగా ఉండేది ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీలే. మరి ఈ పచ్చ రాతలు రాసే వాళ్లకు ఇలాంటి నిజమైన యాత్రలు కనిపించవా?. దళితులకు తీవ్ర అన్యాయం చేసింది బాబే. ఆయన దళిత ద్రోహి. గతంలో మాల, మాదిగలను విడదీసి గద్దెనెక్కిన బాబు దళిత జాతిని అవహేళనగా మాట్లాడుతూ దళిత విద్యార్థులపై కుట్ర పూరిత పాలన కొనసాగించాడు. గతంలో ఎన్నడూ లేని విధంగా బయటికి కూడా రాని విధంగా చంద్రబాబు దళిత జాతి అణచివేతకు పెద్ద కుట్ర చేశాడు.

– ఎగ్గుల శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు

చంద్రబాబే దళిత ద్రోహి



టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడే దళిత ద్రోహి. టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా దళితులపైన దాడుల కేసులు 3400 పైగా నమోదయ్యాయి. నమోదవని ఇంకా చాలా ఉన్నాయి. దళితులుగా పుట్టాలని ఎవరైనా అనుకుంటారా అని చంద్రబాబు అన్న మాటలు ఇప్పటికీ మేం మర్చిపోలేదు. చింతమనేని ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు కూడా గుర్తున్నాయి. దళితులపైన టీడీపీ నేతలు, ఆ ప్రభుత్వంలో చేసిన అన్యాయాలు ఎన్నో. లేనిపోని రాతలు రాసి జగనన్న ప్రభుత్వంపై బురద చల్లాలని చూస్తే సహించేది లేదు.

– మాస్టీల మంజు, ఎస్సీ నేత, ఏఎంసీ మాజీ అధ్యక్షురాలు, కంచిలి

దళితుల గురించి చంద్రబాబు, టీడీపీ నేతలు చేసిన దారుణ వ్యాఖ్యలు

➢ ఎవరు మాత్రం ఎస్సీ కులంలో పుట్టాలని కోరుకుంటారు? అందరూ సంపన్న వర్గాల్లోనే పుట్టాలని కోరుకుంటారు. అందరూ రాజుల కులంలో పుడితే రాజ్యాలు ఏలవచ్చనుకుంటారు. కులాలను బట్టి ఓట్లు రావు. వాటితో ఎవడూ గెలవలేదు. మంద కృష్ణ ఎన్నికల్లో పోటీ చేసి గెలవలేకపోయాడు.

– సీఎం హోదాలో 2016 ఫిబ్రవరి 9న చంద్రబాబు

➢ దళితులు శుభ్రంగా ఉండరు. వారి దగ్గర వాసన వస్తుంది. వాళ్లు సరిగా చదవరు. అయినా ఎస్సీలు అవుతారు. రిజర్వేషన్లు పదేళ్ల కోసం ఇస్తే 70 ఏళ్లుగా కొనసాగిస్తున్నారు. పట్టాలిస్తే వాటిని నిలుపుకోరు.

– 2017లో చంద్రబాబు మంత్రివర్గం సభ్యుడిగా ఉన్నప్పుడు ఆదినారాయణరెడ్డి

➢ రాజకీయంగా మీరు ఒక్కటి గుర్తు పెట్టుకోండి. మీరు దళితులు. మీరు వెనుకబడిన వారు. మీరు షెడ్యూల్డ్ క్యాస్ట్ వారు. రాజకీయాలు మాకుంటాయి. మాకు పదవులు. మీకెందుకురా పిచ్చి ---------------

– 2019 ఫిబ్రవరి 20న టీడీపీకి చెందిన అప్పటి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా



సాక్షి, అమరావతి: రాజకీయాలకు అతీతంగా.. అత్యంత పారదర్శకంగా.. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా చెప్పారు. లోక్‌సభ ఎన్నికలకు రాష్ట్రపతి, శాసనసభ ఎన్నికలకు గవర్నర్ గురువారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ మొదలయిందని తెలిపారు. సచివాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ పార్టీల నుంచి అత్యధికసంఖ్యలో ఫిర్యాదులు వస్తుండటంతో కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేకంగా పర్యవేక్షిస్తోందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నామనడానికి.. షెడ్యూల్ విడుదల అయినప్పటి నుంచి ఇప్పటివరకు టీడీపీకి చెందిన 126 మందిపైన, వైఎస్సార్‌సీపీకి చెందిన 136 మందిపైన కేసులు నమోదు చేయడమే నిదర్శనమని చెప్పారు. 12,459 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో తొలిసారిగా పోలింగ్ గది లోపల, వెలుపల క్యూలైన్ల వద్ద వెబ్‌కెమెరాలు బిగించినట్లు తెలిపారు. అభ్యర్థులు ఇంకా సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను తమ దృష్టికి తీసుకొస్తే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో 30,111 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌టెలికాస్టింగ్ ద్వారా నిరంతరం పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో అక్రమ మద్యం సరఫరాను అరికట్టడానికి దేశంలోనే తొలిసారిగా జియోట్యాగింగ్‌తో రోజూ పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. మద్యం సరఫరా కేంద్రాల వద్ద వినియోగిస్తున్న ముడిపదార్థాల నుంచి ఉత్పత్తి గోడౌన్లు, అక్కడినుంచి షాపులు, బార్లకు వెళ్లేవరకు వాహనాలను నిరంతరం ట్రాక్‌చేసే విధంగా జియోట్యాగింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.

జప్తు నుంచి సాధారణ ప్రజలకు ఊరట

ఎన్నికల నిఘా సందర్భంగా జప్తుచేస్తున్న నగదు, వస్తువుల విషయంలో సాధారణ ప్రజలపై ఎఫ్ఆర్ఐలు నమోదు చేయడంపై ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. రాజకీయపార్టీలు, చట్టవ్యతిరేక కార్యక్రమాలతో సంబంధంలేని నగదు, వస్తువులు జప్తుచేసినప్పుడు సరైన ఆధారాలు చూపిస్తే 24 గంటల్లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా వెనక్కి ఇస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ రోజూ రెండుసార్లు సమావేశమై ఇటువంటి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఇప్పటివరకు రూ.121.91 కోట్ల విలువైన నగదు, వస్తువులను జప్తు చేశామన్నారు. దీన్లో రూ.31.75 కోట్ల నగదు ఉందని, సరైన ఆధారాలు చూపించిన రూ.18 కోట్లను వెనక్కి ఇచ్చేశామని చెప్పారు.

వీఐపీల భద్రతపై ప్రత్యేక మార్గదర్శకాలు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం కేసు దర్యాప్తు కేంద్ర పోలీస్ అబ్జర్వర్ల పర్యవేక్షణలో కొనసాగుతోందని మీనా తెలిపారు. దర్యాప్తు వివరాలను రోజూ ఎన్నికల సంఘానికి అందజేస్తున్నారన్నారు. ఈ సంఘటన తర్వాత వీఐపీల ఎన్నికల ప్రచారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక ప్రణాళికను రూపొందించి ఎస్పీలకు ఇచ్చినట్లు తెలిపారు. ఉన్నతాధికారులపై వచ్చిన ఫిర్యాదులను కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలిస్తోందని, ఈసీఐ ఆదేశాల మేరకు ఆ ఉద్యోగుల వివరణ తీసుకుని పంపామని చెప్పారు. రాజీనామా చేసిన ప్రభుత్వ ఉద్యోగులు, వలంటీర్లపై ఎటువంటి ఆంక్షలు ఉండవన్నారు. వారిని ఎన్నికల ఏజెంట్లుగా కూర్చోనీయకూడదంటూ రాజ్యాంగంలో ఎక్కడా నిబంధన లేదని చెప్పారు. రాజీనామా చేసిన వలంటీర్లను ఏజెంట్లుగా అనుమతించకూడదంటూ ఇప్పటికే అందిన ఫిర్యాదులను కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదించినట్లు తెలిపారు.

మే 5 నుంచి 10 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఈసారి పోస్టల్ బ్యాలెట్లను పోస్టు ద్వారా కాకుండా ఫెసిలిటేషన్ సెంటర్‌లో వినియోగించుకోవాల్సి ఉంటుందని ముఖేష్‌కుమార్ మీనా చెప్పారు. పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నవారు గతంలో వలే పోస్టు ద్వారా పంపడం కాకుండా స్థానికంగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటుహక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఇందు కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కేవలం సర్వీసు ఓటర్లు మాత్రమే పోస్టల్ ద్వారా బ్యాలెట్‌ను వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తయిన తర్వాత మే 2వ తేదీ నుంచి మే 10 వరకు ఇంటి వద్ద ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునే విధంగా జిల్లా అధికారులు తేదీలను నిర్ణయిస్తారని చెప్పారు. 85 ఏళ్లు దాటిన వృద్ధులు, అంగవైకల్యం 40% దాటినవారు ఇంటివద్దే ఓటుహక్కును మే 2 నుంచి మే 10వ తేదీలోగా, పోస్టల్ బ్యాలెట్‌ను మే 5 నుంచి మే 10వ తేదీ వరకు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఒక్కసారి ఇంటి వద్ద ఓటుహక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకుంటే వారు ఇంటివద్దే ఓటు హక్కు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. 10వ తేదీలోగా ఇంటింటి ఓటింగ్ ప్రక్రియను పూర్తిచేసే విధంగా ఎన్నికల సిబ్బంది రూట్ మ్యాప్ సిద్ధం చేసుకుని ముందస్తు సమాచారం అందిస్తారని చెప్పారు. ఇద్దరు పోలింగ్ సిబ్బంది, వీడియోగ్రాఫర్, భద్రతా సిబ్బంది ఇంటి దగ్గరకు వచ్చి ఓటింగ్ ప్రక్రియను పూర్తిచేస్తారని తెలిపారు. రాష్ట్రంలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ కోసం సుమారు 5.50 లక్షలమంది సిబ్బందిని వినియోగిస్తున్నామని, వీరందరికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని చెప్పారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగులే కాకుండా ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న డ్రైవర్లు, వీడియోగ్రాఫర్లు వంటి బయట వ్యక్తులకు కూడా పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

'అరకు'లో పోలింగ్ సమయం కుదింపు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 25 లోక్‌సభ స్థానాలు, 175 అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికలకు మే 13వ తేదీ పోలింగ్ నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. అందుకనుగుణంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలుగు, ఇంగ్లిషుల్లో గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారు. దీంతో నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్రంలో అరకు లోక్‌సభ స్థానం పరిధిలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ సమయం కుదించారు. మిగతా అన్ని నియోజకవర్గాలకు మే 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అరకు లోక్‌సభ పరిధిలో కొండ ప్రాంతాలున్నందున పాలకొండ, కురుపాం, సాలూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. అరకు వ్యాలీ, పాడేరు, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ ప్రాంతాలకు పోలింగ్ సామగ్రి, సిబ్బంది తరలింపునకు హెలికాప్టర్లను వినియోగించనున్నారు. చీకటిపడితే హెలికాప్టర్‌లో ఈవీఎంలను, సిబ్బందిని తిరిగి స్ట్రాంగ్‌రూమ్‌లకు చేర్చడం కష్టమవుతుందని పోలింగ్ సమయాన్ని కుదించారు. మిగతా అన్ని నియోజకవర్గాల్లో సాయంత్రం 6 గంటల వరకు క్యూలైన్‌లో ఉన్న ఓటర్లందరికీ ఎంత సమయమైనా ఓటువేసే అవకాశం కల్పిస్తారు.

బాబు వళ్లంతా దళితుల రక్తంతోనే తడిసింది

వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్‌రావు



సాక్షి, అమరావతి: చంద్రబాబు వళ్లంతా దళితుల రక్తంతోనే తడిసిందన్న విషయం రామోజీరావు మరిచిపోతే ఎలా అని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్‌రావు ప్రశ్నించారు. ఆయన గురువారం తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. అన్నదమ్ములుగా బతుకుతున్న దళితుల్ని విడగొట్టింది బాబేనని చెప్పారు. వారిలో మనస్పర్థలు తెచ్చి, కోర్టులకెక్కేలా చేసి, దాడులకు ఉసిగొల్పిందీ చంద్రబాబేనన్నారు. ఈ విషయాలు తెలిసి కూడా రామోజీరావుకు బాబు మంచోడులా కనిపిస్తాడన్నారు. సీఎం జగన్ పేదల పక్షాన నిలిచి, పనిచేస్తున్నారన్న విషయాన్ని ప్రతి పేద కాలనీల్లో అందరూ ఒప్పుకునే మాట అని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచనలు, రాజ్యాంగ సూత్రాలను ముందుకు తీసుకెళ్లిన నాయకుడు వైఎస్ జగన్ ఒక్కరేనని చెప్పారు. దళిత బంధువైన సీఎం వైఎస్ జగన్‌పై ఈనాడు దినపత్రిక ద్వారా రామోజీ విషం కక్కారని అన్నారు. సీఎం జగన్‌ను దళితుల నుంచి దూరం చేయాలనే కుట్రకు దిగిందని, అందులో భాగంగా బాబు దళితుల ఆపద్బాంధవుడంటూ విచిత్రమైన కథనాన్ని రాసుకొచ్చిందని చెప్పారు. ఈ కథనం రాసిన ఈనాడు భయంకర కుట్రలకు వేదికగా చరిత్రలో నిలచిపోతుందన్నారు. దళితుల్ని బాబు గుర్రాలతో తొక్కిస్తే వార్త రాయలేదెందుకు అని నిలదీశారు. అసలు ఏనాడైనా బాబు దళితుల్ని మనుషుల్లా చూశారా అని ప్రశ్నించారు. కారంచేడు, చుండూరు, పదిరికుప్పం బాబు సామాజికవర్గ దాష్టీకాలేనన్నారు. కారంచేడులో ఏరులై పారింది దళితుల రక్తం కాదా? దళితుల్ని ముక్కలుగా నరికి శవాల్ని మూటగట్టిన రక్తచరిత్ర మీది కాదా బాబూ అని నిలదీశారు. చంద్రబాబు పాలనలో దళితులకు అడుగడుగునా అవమానాలే జరిగాయని తెలిపారు. వైఎస్ కుటుంబానికి దళితులు బంధువులని, ఆత్మ బంధువులని చెప్పారు. దళితులతో వియ్యమొందిన చరిత్ర చంద్రబాబు, రామోజీ కుటుంబాలలో ఉందా అని ప్రశంసించారు. ఈనాడు పుట్టిన దగ్గర్నుంచీ గడచిన 50 ఏళ్లల్లో ఈ రాష్ట్రంలో దళితులు వెనుకబడి ఉన్నారని, వారు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాల్సిన అవసరం ఉందని వార్త రాశావా రామోజీ అని నిలదీశారు.

చంద్రబాబు రక్తంలోనే దళిత వ్యతిరేకత

బాబుకు దళితులంటేనే గిట్టదని జూపూడి చెప్పారు. ఆయన రక్తంలోనే ఎస్సీ, ఎస్టీలపై వ్యతిరేకత ఉందన్నారు. ఎస్సీల్లో పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అంటూ సీఎం స్థానంలో కూర్చొని నోరుపారేసుకున్నారని చెప్పారు. ఇలాంటి వ్యక్తి నీచత్వాన్ని పక్కన బెట్టి, నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటూ పేదలకు అండగా ఉండే సీఎం జగన్‌ని విమర్శిస్తూ రాసే మాయ రాతలను ప్రజలు నమ్మరని చెప్పారు. సామాజిక న్యాయ సూత్రాలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమేనని తెలిపారు. దళితుల అభ్యున్నతికి పాటుపడుతూ, దళితవాడల్లో అభివృద్ధి ఫలాల్ని పూయిస్తూ, పేద పిల్లల చదువు ఖరీదు కాకూడదని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖల్ని మార్చి వారికి ఇంగ్లిషు మీడియం విద్యాబోధన చేయించిన సీఎం వైఎస్ జగన్ అని తెలిపారు. వైద్యం, ఆరోగ్యం విషయంలోనూ ఎన్నడూ ఊహించని విధంగా గ్రామస్థాయిలో మార్పు తెచ్చిన సీఎం జగనే అని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సీఎం జగన్‌ని మరిచిపోయే దళితులు ఎవరైనా ఉంటారా అని ప్రశ్నించారు. రేపటి ఎన్నికల్లో 175 స్థానాలకు 175 స్థానాలు వైఎస్సార్ సీపీ గెలవబోతోందని చెప్పారు.

నామినేషన్ల తొలిరోజే కూటమికి షాక్

టెక్కలి/నూజివీడు: శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం, ఏలూరు జిల్లా నూజివీడులో టీడీపీ–బీజేపీ–జనసేన కూటమికి నామినేషన్ల తొలి రోజే షాక్ తగిలింది. ఈ రెండుచోట్లా కూటమికి వ్యతిరేకంగా రెబల్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. టెక్కలిలో టీడీపీ అభ్యర్థిగా కింజరాపు అచ్చెన్నాయుడు పోటీలో ఉన్నారు. అయితే, నందిగాం మండలం బీజేపీకి చెందిన అట్టాడ రాజేష్ కూటమి రెబల్ అభ్యర్థిగా గురువారం తన నామినేషన్ దాఖలు చేశారు. ఇది జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అట్టాడ రాజేష్‌ను కొన్ని ప్రభంజన, గౌడ కృష్ణారావు, పిన్నింటి జగదీష్‌నాయుడు తదితరులు బలపరిచారు. నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్‌కు సమర్పించారు. ఇక అట్టాడ రాజేష్ బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ రాష్ట్ర కమిటీ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు.

నూజివీడులో ముద్దరబోయిన..

అలాగే, ఏలూరు జిల్లా నూజివీడు అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా టీడీపీ మాజీ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నూజివీడు ఆర్డీఓ వై.భవానీశంకరికి ముద్దరబోయిన ఒక సెట్ నామినేషన్ పత్రాలను మ.12.30కు అందజేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి కార్యకర్తలు, అభిమానులు తరలిరాగా ముద్దరబోయిన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఇదిలా ఉంటే.. ఈసారి కూడా నూజివీడు టికెట్ ముద్దరబోయినదేనని 2023 ఏప్రిల్‌లో బాబు బహిరంగ సభలో ప్రకటించారు. కానీ, ఎన్నికలు వచ్చేసరికి టికెట్‌ను వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కొలుసు పార్థసారథికి కట్టబెట్టారు. దీంతో ముద్దరబోయిన స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు.

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
శుక్రవారం ॥ 19-4-2024



పగలు ఉద్యోగం... రాత్రి చదువు

ఇప్పుడు ఐ.ఏ.ఎస్.

సృష్టి దబాస్ ముంబై ఆర్.బి.ఐ.లో హెచ్.ఆర్.లో పని చేస్తుంది. ఉద్యోగానికి రానూ పోనూ సమయం పని ఒత్తిడి ఇవేవీ ఆమె ఐ.ఏ.ఎస్. లక్ష్యానికి అంతరాయం కలిగించలేదు. కేవలం సొంతంగా చదువుకొని యు.పి.ఎస్.సి. 2023లో టాప్ 6 వ ర్యాంక్ సాధించింది. ఆమె పరిచయం.

ముంబై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మేనేజర్ స్థాయిలో హెచ్.ఆర్.లో పని చేస్తున్న సృష్టి దబాస్ నెల జీతం 2,80,000. బహుశా ఒక జిల్లా కలెక్టర్‌కు కూడా అంతే ఉండొచ్చు. లేదా దరిదాపుల్లో ఉండొచ్చు. 25 ఏళ్ల వయసులో అంత జీతం వస్తున్న ఉద్యోగం (కాంపిటిటివ్ ఎగ్జామ్ రాసి సాధించింది) వేరొకరికి ఉంటే చాలు ఈ జీవితానికి అనుకునేవారు. కాని సృష్టి అలా అనుకోలేదు. ముంబైలో తన రూమ్ నుంచి ఆఫీస్‌కు రోజూ తిరుగుతూనే, ఉద్యోగం చేస్తూనే ఐ.ఏ.ఎస్ కల నెరవేర్చుకోవాలనుకుంది. సాధించింది. యు.పి.ఎస్.సి. 2023 ఫలితాల్లో జాతీయ స్థాయిలో 6వ ర్యాంకు సాధించడం అంటే మాటలు కాదు. ఆమె చెప్పినట్టుగా 'దాని వెనుక చాలా కష్టం ఉంది'. అవును. కష్టం లేనిది ఏ విజయమూ దక్కదు.

ముందు కుటుంబం

ఢిల్లీలో పొలిటికల్ సైన్స్‌లో గ్రాడ్యుయేషన్ చేసిన సృష్టి వెంటనే ఉద్యోగం చేసి ఆర్థికంగా కుటుంబాన్ని ఆదుకోవాలనుకుంది. పోటీ పరీక్ష రాసి 'సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్'మంత్రిత్వ శాఖ'లో ఉద్యోగం సంపాదించింది. మరో పోటీ పరీక్ష రాసి రిజర్వ్ బ్యాంకులో ఉద్యోగం సంపాదించి ముంబైకి షిఫ్ట్ అయ్యింది. 'నా కుటుంబం కుదురుకోవాలనుకున్నాను. అందుకే ఉద్యోగాలు చేశాను. నాకు చదువుకోవాలని ఉన్నా ఓపెన్ యూనివర్సిటీ ద్వారానే ఎం.ఏ. పొలిటికల్ సైన్స్ చదివాను' అని చెప్పిందామె. సృష్టి తండ్రి కానిస్టేబుల్ స్థాయి నుంచి ఏ.ఎస్.ఐ. స్థాయికి వచ్చిన మధ్యతరగతి ఉద్యోగి. తల్లి గృహిణి. సృష్టి బాల్యం నుంచి కూడా చదువులో చురుగ్గా ఉండేది.

మొదటి అటెంప్ట్

టాప్ 10 ర్యాంకుల్లో స్థానం సంపాదించాలంటే చాలామంది రెండోసారి, మూడోసారి ప్రయత్నించి సాధిస్తుంటారు. కాని సృష్టి తన మొదటి ప్రయత్నంలోనే 6వ ర్యాంకు సాధించింది. అదీ ఉద్యోగం చేస్తూ. 'ఇదెలా సాధ్యం' అనడిగితే 'ఉద్యోగం చేస్తూ చదవాలని నిశ్చయించుకున్నాను కాబట్టి దానికి తగ్గట్టుగా నా మనసుకు తర్ఫీదు ఇచ్చుకున్నాను. నా ఉద్యోగం ఐదు రోజులే. శని, ఆదివారాలు పూర్తిగా చదివేదాన్ని. తెల్లవారు జామున లేవడం నాకు అలవాటు. అప్పుడు చదివేదాన్ని. ఆఫీసు నుంచి తిరిగి వచ్చి అలసట ఉన్నా చదివేదాన్ని. మా అమ్మ నా కష్టం చూసి సతమతమయ్యేది. కాని నేను గట్టిగా నిశ్చయించుకున్నాను. మా ఆఫీస్‌లో కూడా నాకు ప్రోత్సాహం దొరికింది. పనిలో కాసేపు విరామం దొరికినా ఆర్.బి.ఐ.లోని లైబ్రరీకి వెళ్లి చదువుకునేదాన్ని. నాకున్న సెలవులని పొదుపుగా వాడి ప్రిలిమ్స్‌కు, మెయిన్స్‌కు, ఇంటర్వ్యూకు ముందు ఉపయోగించుకున్నాను' అని తెలిపింది సృష్టి.

చట్ట ప్రకారం

సృష్టి అటెండ్ అయిన మాక్ ఇంటర్వ్యూల్లో 'మీ నాన్న పోలీస్ కదా. నువ్వు పోలీసు వారి పని స్వభావంలో ఎటువంటి మార్పు తెస్తావ్' అని అడిగితే 'ముందు ఉన్న ఖాళీలను భర్తీ చేయాలి. ఖాళీల వల్ల పని ఒత్తిడి పోలీసులకు ఎక్కువ. అలాగే సాంకేతికంగా వారికి ఆధునిక ఆయుధాలు, ఎక్విప్‌మెంట్ సమకూర్చాలి' అని చెప్పింది. 'ఉత్తర ప్రదేశ్‌లో జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లను ఎలా చూస్తావ్' అనంటే 'అది చట్టసమ్మతం కాదు. నేనైతే ఎన్‌కౌంటర్‌లను కేవలం ఆత్మ రక్షణకు మాత్రమే ఉపయోగిస్తాను' అని తెలిపింది. 'బుల్‌డోజర్‌లతో ఆక్రమణల తొలగింపు పై నీ అభిప్రాయం ఏమిటి?' అనడిగితే 'కూల్చడం కన్నా అక్కడ ఉన్నవారికి పునరావాసం కల్పించడం కీలకం' అంది.

అంతర్జాతీయల వ్యవహారాలను తన ప్రధాన ఆసక్తిగా చెప్పిన సృష్టి మన దేశ అంతర్జాతీయ వ్యవహారాలపై లోతైన అవగాహన కలిగి ఉంది. ఆమె కథక్ డాన్సర్ కూడా. 'భారతదేశంలో ఎన్ని క్లాసికల్ డాన్సులున్నాయి?' అనే ప్రశ్నకు 'మన సంగీత నాటక అకాడెమీ 8 డాన్సులను గుర్తించింది. కాని సాంస్కృతిక మంత్రిత్వ శాఖ చౌవ్ డాన్స్‌ను కూడా క్లాసికల్‌గా పేర్కొంది. కాబట్టి సరైన ఆన్సర్ 8 కావచ్చు. 9 కూడా కావచ్చు' అంది సృష్టి.

ఆమె సక్సెస్ స్టోరీ చాలామందికి తప్పకుండా స్ఫూర్తి అవుతుంది

బ్యూటిప్స్

పసుపుతో పింక్ లిప్స్



- పాలలో చిటికెడు పసుపు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని పెదవులకు రాసి పావుగంట మర్దన చేయాలి. రాత్రంతా అలానే ఉంచుకుని ఉదయం నీటితో కడిగేయాలి. రోజూ రాత్రిపూట క్రమం తప్పకుండా ఇలా చేయడం వల్ల పెదవులు గులాబి రంగులోకి మారతాయి.



- చిటికెడు పసుపులో మూడు చుక్కల నెయ్యి వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని పెదవులకు రాసి ఐదు నిమిషాలు మర్దన చేయాలి. రాత్రంతా ఉంచుకుని ఉదయాన్నే కడిగేయాలి. తరచూ ఇలా చేయడం వల్ల పెదవులపై ఏర్పడిన మచ్చలు పోతాయి.



- హెయిర్ కలర్‌గానీ హెన్నాగానీ జుట్టుకు పెట్టే ముందుకు చెవులు, నుదురుకు పెట్రోలియం జెల్లిని రాయాలి. తరువాత హెన్నా పెట్టుకోవాలి. చెవులు, నుదురు ప్రాంతంలో హెన్నా పట్టినప్పటికీ నీటితో కడిగితే ఇట్టే పోతుంది.



- పెట్రోలియం జెల్లి లానే ఆలివ్ ఆయిల్‌ను కూడా డైకు ముందు చెవులు, నుదురు, మెడకు అప్లై చేసి మర్దన చేయాలి. తరువాత డై పడినా నీటితో కడిగితే పోతుంది.

ఫ్యాషన్



వేసవికి నప్పే

వింటేజ్ స్టైల్

పెరిగే ఉష్ణోగ్రతలకు తట్టుకునేలా ఉండాలి. మిక్స్ అండ్ మ్యాచ్ ఎంపిక క్యాజువల్ అనిపించాలి. పాతకాలపు కాంతులు కట్టిపడేస్తున్నట్టే ఉండాలి. వెస్టర్న్ టచ్‌తో ఆకట్టుకునేలా ఉండాలి. కాలానికి తగినట్టు, కలర్‌ఫుల్‌గా కనిపించాలి. తమవైన నైపుణ్యాలను జోడించే ఫ్యాషన్ ఔత్సాహికులు వింటేజ్ స్టైల్‌ని మెరిపిస్తున్నారు.

మట్టి రంగులు

సాధారణంగా లేత రంగులను ఈ సీజన్‌కి ఎంచుకుంటాం. అయితే, వెస్టర్న్ వింటేజ్ స్టైల్‌కి ముదురు గోధుమ, ఎరుపు, నారింజ ఈ సీజన్‌లో మొదటి వరసలో ఉంటాయి. ఈ రంగులు వెస్టర్న్ వస్త్రధారణకు సహజ సౌందర్యాన్ని జోడించడమే ఇందుకు ప్రధాన కారణం. ఈ రంగులు ప్రకృతితో ఉన్న అనుబంధాన్ని వెల్లడిస్తాయి. క్యాజువల్ వేర్‌కి సొగసును అందిస్తాయి.

లేసులు, అల్లికలు

ఈ సీజన్‌లో మరో ఆకర్షణగా కనిపించేది డెనిమ్ ఎలిమెంట్స్, లేసులు, అల్లికల అంచులు గల డ్రెస్సులు వెస్టర్న్ ఫ్యాషన్‌లో మనకు ప్రధానంగా కనిపిస్తుంటాయి. ఇవి, డ్రెస్సులకు ఉల్లాసభరితమైన అలంకరణను జోడిస్తాయి. ముదురు గోధుమ రంగులో ఉండే ప్లెయిన్ స్వెడ్ టాప్ లేదా జాకెట్స్, అంచులతో డిజైన్ చేసినవి ఈ సీజన్ స్టైల్‌కి బాగా నప్పుతాయి. ఇవి మోడ్రన్ టచ్, వింటేజ్ స్టైల్‌తో ఆకట్టుకుంటాయి.

***

డెనిమ్‌తో జత చేసే ప్రింటెడ్ ఫ్యాబ్రిక్ స్కర్టులు, బ్లేజర్లతో మ్యాక్సీ డ్రెస్సులు ధరిస్తే ఆధునికపు హంగులతో మెరిసిపోతారు.

***

స్టెట్సన్ టోపీలు, కౌబాయ్ బూట్లు డ్రెస్సులకు వెస్టర్న్ లుక్‌ని ఇట్టే తీసుకువస్తాయి. పూసల దండలు, ఇతర ఫ్యాషన్ జ్యువెలరీ, సన్నని హ్యాండిల్ గల బ్యాగ్‌తో పూర్తిగా వింటేజ్ లుక్‌తో అట్రాక్ట్ చేస్తారు.











వంటిల్లు

పచ్చడి మామిడి

మామిడి కాయల సీజన్ కదా... ఎక్కడ చూసినా గుట్టలు గుట్టలుగా మామిడి కాయలు కనిపిస్తున్నాయి. అలాగని తొందరపడి ఆవకాయ, మాగాయ పెట్టేయకూడదు. ఎందుకంటే ఎండలు ఇంకాస్త ముదరాలి. ఎండలతోపాటే మామిడి కాయలు కూడా బాగా టెంకపట్టాలి. అప్పుడయితేనే ఏడాదంతా నిల్వ ఉంటుంది ఆవకాయ. అయితే అప్పటిదాకా చూస్తూ ఊరుకోవాలా? ఏమక్కరలేదు. ఆవకాయ పెట్టేలోగా రెండు మూడు వారాల నుంచి నెలరోజుల దాకా తాజాగా ఉండే ఈ పచ్చళ్లు ట్రై చేద్దామా మరి!

మ్యాంగో ఇన్‌స్టంట్ పికిల్



కావలసినవి: పచ్చి మామిడి కాయ – ఒకటి; కశ్మీర్ మిరప్పొడి – టేబుల్ స్పూన్; నువ్వుల నూనె– 3 టేబుల్ స్పూన్‌లు; ఆవాలు– టీ స్పూన్; మెంతులు – అర టీ స్పూన్; పసుపు – అర టీ స్పూన్; ఇంగువ – పావు టీ స్పూన్; ఉప్పు – టీ స్పూన్.

తయారీ:
- మామిడికాయను శుభ్రంగా కడిగి తుడిచి, సొన పోయేటట్లు తొడిమను తొలగించాలి. గింజను తొలగించి, తొక్కతో సహా ముక్కలు తరగాలి. ముక్కలకు ఉప్పు కలిపి పక్కన పెట్టాలి. సుమారు ఒక కప్పు ముక్కలు వస్తాయి
- బాణలిలో మెంతులు వేసి (నూనె లేకుండా) దోరగా వేయించాలి. చల్లారిన తర్వాత మిక్సీలో వేసి పొడి చేసుకోవాలి
- అదే బాణలిలో నువ్వుల నూనె వేడి చేసి అందులో ఆవాలు వేసి చిటపటలాడిన తర్వాత ఇంగువ, మెంతిపొడి, మిరప్పొడి, పసుపు వేసి స్టవ్ ఆపేయాలి. వేడి తగ్గిన తర్వాత ఈ పోపును మామిడి ముక్కల్లో వేసి కలపాలి. అరగంట సేపటికి ఉప్పు, కారం, మసాలా దినుసుల రుచి ముక్కలకు పడుతుంది. ఈ పచ్చడిని తేమ లేని పాత్రలో నిల్వ చేసుకుంటే నాలుగు రోజుల వరకు తాజాగా ఉంటుంది.

చనా మేథీ మ్యాంగో పికిల్



కావలసినవి: పచ్చి మామిడి ముక్కలు – కప్పు; మామిడి తురుము – కప్పు; పచ్చి శనగలు – అర కప్పు; మెంతులు – అర కప్పు; ఆవాలు – అర కప్పు; ఉప్పు – అర కప్పు; మిరప్పొడి– అర కప్పు, నూనె – కప్పు.

తయారీ:
- మందపాటి బాణలి వేడి చేసి పచ్చి శనగపప్పును దోరగా వేయించి పక్కన పెట్టాలి. ఆ తర్వాత మెంతులు, ఆవాలను (నూనె లేకుండా) వేయించి చల్లారిన తర్వాత పొడి చేసుకోవాలి.
- ఒక పాత్రలో మామిడి ముక్కలు, మామిడి తురుమును వేయాలి. అందులో శనగలు, మెంతిపొడి, ఆవపిండి, మిరప్పొడి, ఉప్పు, పసుపు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని తడిలేని సీసాలో కూరినట్లు పెట్టి గట్టిగా మూతపెట్టాలి. మూడు రోజుల తర్వాత నూనెను మరిగించి చల్లార్చిన తర్వాత ఆ నూనెను సీసాలో ఉన్న మిశ్రమం పై నుంచి పోయాలి. ఈ పచ్చడిని మూడు రోజుల తర్వాత తినవచ్చు. నెల రోజుల పాటు తాజాగా ఉంటుంది. ఇది గుజరాతీ శైలి మామిడి పచ్చడి.

మామిడి తురుము పచ్చడి



కావలసినవి: మామిడి తురుము – 2 కప్పులు; మిరప్పొడి– పావు కప్పు; ఉప్పు – పావు కప్పు; ఆవ పిండి– టేబుల్ స్పూన్; మెంతిపిండి– టేబుల్ స్పూన్; వెల్లుల్లి రేకల తురుము – టేబుల్ స్పూన్; నల్లజీలకర్ర (కలోంజి) – అర టీ స్పూన్; మెంతులు – టీ స్పూన్; ఇంగువ – అర టీ స్పూన్; ఆవ నూనె – పావు కప్పు; పసుపు – టీ స్పూన్; జీలకర్ర – టీ స్పూన్.

తయారీ:
- మామిడి తురుములో పసుపు, ఉప్పు, వెల్లుల్లి, కలోంజి వేసి బాగా కలిపి పక్కన ఉంచాలి.
- బాణలి వేడి చేసి (నూనె లేకుండా) మెంతులు, జీలకర్ర వేయించి చల్లారిన తర్వాత మిక్సీలో పొడి చేసి మామిడి తురుములో వేసి కలపాలి. ఇప్పుడు మామిడి తురుములో ఆవపిండి, మెంతిపిండి, మిరప్పొడి, నూనె వేసి కలిపి ఉప్పు సరి చూసుకోవాలి. అవసరమైతే మరికొంత ఉప్పు కలుపుకోవచ్చు. ఇది నాలుగు రోజుల నుంచి వారం వరకు తాజాగా ఉంటుంది. మామిడి తురుమును పలుచని వస్త్రంలో కట్టి నీరు పోయేటట్లు చేసిన తర్వాత మసాలా దినుసులు కలిపి, నూనె పైకి తేలేటంత మోతాదులో పోసినట్లయితే ఆ పచ్చడి నెలల పాటు నిల్వ ఉంటుంది.

కిచెన్ టిప్స్

కుల్చాను కాల్చేటప్పుడు...



- పాన్ మీద కుల్చాను వేసి చుట్టుపక్కల కొద్దిగా నీళ్లు చల్లి మూతపెట్టాలి. ఒక వైపు కాలాక మరో వైపు తిప్పి చుట్టుపక్కల కొద్దిగా నీళ్లు చల్లి మూతపెడితే కుల్చా చక్కగా కాలుతుంది. చివరగా నూనె లేదా నెయ్యి చల్లుకుని సర్వ్ చేసుకుంటే కుల్చా చక్కగా కాలి రుచిగా వస్తుంది.



- ఉల్లిపాయను ముక్కలుగా తరిగాక చేతులు ఉల్లివాసన వస్తుంటాయి. ఇలాంటప్పుడు బంగాళ దుంప ముక్కతో చేతులను ఐదు నిమిషాలు రుద్ది, తరువాత నీటితో కడిగితే ఉల్లివాసన వదులుతుంది.



● క్వెంటిన్ టరంటినో

చివరి సినిమా ఆగిపోయింది!

డైరెక్టర్ క్వెంటిన్ టరంటినో సినిమా అనగానే స్టయిలిష్ వయొలెన్స్, లెంగ్తీ డైలాగ్స్ కామన్ అని హాలీవుడ్ ప్రేక్షకులు అంటుంటారు. దర్శకుడిగా చాలా పాపులార్టీ సంపాదించుకున్న ఆయన తన రెండో చిత్రం 'పల్ప్ ఫిక్షన్' (1994)కే బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్‌ప్లేకి ఆస్కార్ అవార్డు అందుకున్నారు. ఆ తర్వాత క్వెంటిన్ దర్శకత్వం వహించిన వాటిలో 'ఇన్ గ్లోరియస్ బాస్టర్డ్స్, జాంగో అన్ చైన్డ్, ది హేట్‌ఫుల్ ఎయిట్, వన్స్ అపాన్ ఎ టైమ్ ఇన్ హాలీవుడ్' చిత్రాలకు వివిధ విభాగాల్లో ఆస్కార్ అవార్డులు దక్కాయి. నటుడిగానూ పలు చిత్రాల్లో నటించారు. ఇప్పటివరకూ తొమ్మిది చిత్రాలకు దర్శకత్వం వహించిన క్వెంటిన్ తన పదో చిత్రంగా 'ది మూవీ క్రిటిక్'ని ప్రకటించారు. ఇదే తనకు చివరి చిత్రం అన్నట్లుగా కూడా పేర్కొన్నారు. 1977లో దక్షిణ కాలిఫోర్నియాకి చెందిన ఓ పత్రికకు సినిమా రివ్యూలు అందించిన ఓ క్రిటిక్ నేపథ్యంలో ఈ చిత్రాన్ని రూపొందించాలనుకున్నారు. తాను యుక్త వయసులో ఉన్నప్పుడు ఆ జర్నలిస్ట్ రాసిన రివ్యూలు చదివి చాలా ఘాటుగా ఉన్నట్లు భావించానని, అదే విధంగా కామెడీగా కూడా అనిపించిందని ఓ సందర్భంలో క్వెంటిన్ పేర్కొన్నారు కూడా. అందుకే అతని జీవితంతో సినిమా తీయాలనుకుని, 2023 జూన్‌లో ప్రీ ప్రొడక్షన్ పనులు ఆరంభించారు. తన గత చిత్రం 'వన్స్ అపాన్ ఎ టైమ్ ఇన్ హాలీవుడ్'లో నటించిన బ్రాడ్ పిట్‌ని 'ది మూవీ క్రిటిక్'లో హీరోగా ఎంపిక చేసుకున్నారని కూడా వార్త ప్రచారమైంది. అయితే హఠాత్తుగా ఏమైందో ఏమో కానీ 'ది మూవీ క్రిటిక్'ని తెరకెక్కించాలనే ఆలోచనను క్వెంటిన్ విరమించుకున్నారట. ఇప్పుడు హాలీవుడ్‌లో ఇది హాట్ టాపిక్ అయింది. మరి... 61 ఏళ్ల క్వెంటిన్ చివరి చిత్రం 'ది మూవీ క్రిటిక్' కాకపోతే వేరే ఏ చిత్రం అవుతుందనే చర్చ జరుగుతోంది.



● రాశీ ఖన్నా

రాబిన్ హుడ్‌తో జోడీ?

హీరో నితిన్–హీరోయిన్ రాశీ ఖన్నా మరోసారి జోడీగా నటించనున్నారా? అంటే అవుననే అంటున్నాయి ఫిల్మ్‌నగర్ వర్గాలు. నితిన్–రాశీ ఖన్నా 'శ్రీనివాస కళ్యాణం' (2018) మూవీలో జోడీగా నటించిన సంగతి తెలిసిందే. తాజాగా వీరిద్దరూ 'రాబిన్ హుడ్' సినిమాలో నటించనున్నారని టాక్. 'భీష్మ' (2020) వంటి హిట్ మూవీ తర్వాత హీరో నితిన్–డైరెక్టర్ వెంకీ కుడుముల కాంబినేషన్‌లో వస్తున్న ద్వితీయ చిత్రం 'రాబిన్ హుడ్'. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమా డిసెంబర్ 20న విడుదల కానుంది. అయితే ఈ మూవీలో కథానాయిక ఎవరు? అనే విషయంపై స్పష్టత లేదు. తొలుత రష్మికా మందన్న హీరోయిన్‌గా నటిస్తారనే వార్తలొచ్చాయి. ఆ తర్వాత శ్రీలీల పేరు తెరపైకి వచ్చింది. తాజాగా రాశీ ఖన్నాని తీసుకున్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మరి నితిన్‌కి జోడీగా రాశీ ఖన్నా ఫిక్స్ అయ్యారా? లేకుంటే మరో హీరోయిన్ తెరపైకి వస్తారా? అనే విషయంపై చిత్ర యూనిట్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది.

ఇన్నేళ్ల కెరీర్‌లో ఎక్కడా రాజీపడలేదు

- శేఖర్ కమ్ముల



"కోవిడ్ తర్వాత ప్రేక్షకుల అభిరుచి, సినిమాల పరిధి పెరిగింది. ఇప్పుడంతా పాన్ ఇండియా అంటున్నారు. మాది పాన్ ఇండియా మూవీ అని ప్రకటించుకుంటే సరిపోదు. ప్రేక్షకుల మైండ్ సెట్ గమనించాలి. కథ పరంగా మన నేటివిటీకి తగినట్లు సరైన సినిమా తీస్తే తప్పకుండా పాన్ ఇండియా స్థాయికి చేరుతుంది" అని దర్శకుడు శేఖర్ కమ్ముల అన్నారు. ఆయన దర్శకత్వం వహించిన 'హ్యాపీ డేస్' మూవీ 2007లో విడుదలై, హిట్‌గా నిలిచింది. ఆ సినిమాను నేడు రీ రిలీజ్ చేస్తున్నారు. అలాగే శేఖర్ కమ్ముల చిత్ర పరిశ్రమలోకి వచ్చి 25 ఏళ్లవుతోంది. ఈ రెండు సందర్భాలను పురస్కరించుకుని శేఖర్ కమ్ముల పంచుకున్న విశేషాలు.

● చిత్ర పరిశ్రమలో 25 సంవత్సరాల ప్రయాణంలో నేను నిలబడడం చూస్తే చాలా గర్వంగా ఉంది. నా తొలి చిత్రం 'డాలర్ డ్రీమ్స్' (2000) నుంచి 'లవ్ స్టోరీ' (2021) సినిమా వరకూ ఇన్నేళ్ల కెరీర్‌లో ఎక్కడా రాజీ పడకుండా నా విలువలకు తగినట్లు సినిమా తీయడం గొప్పగా అనిపిస్తోంది. నేను ఏ సినిమా చేసినా విలువలు, సిద్ధాంతాలతో తీయాలని, చెడు చెప్పకూడదు అనే ఆలోచనతోనే తీశాను. పేరు, డబ్బు కోసం చిత్ర పరిశ్రమకి రాలేదు. అలాంటి ఆలోచనతో సినిమాలూ తీయలేదు.. అదే నాకు గర్వంగా ఉంది. ఇప్పుడు సినిమా రంగంలో పోకడ చాలా హార్ష్‌గా ఉంది.

● 'హ్యాపీ డేస్' సినిమా చేస్తున్నప్పుడు నా గ్రాడ్యుయేషన్ పూర్తయి పదేళ్లయింది. అప్పటి పరిస్థితుల రీత్యా ఆ మూవీకి స్టూడెంట్ బ్యాక్‌గ్రౌండ్ చక్కగా కుదిరింది. అయితే నేడు టెక్నాలజీ మారింది. ప్రతి స్టూడెంట్ చేతిలో మొబైల్ ఫోన్స్ ఉంటున్నాయి. కోవిడ్, గ్లోబలైజేషన్ వంటి పరిస్థితుల తర్వాత ఆలోచనా విధానం మారింది. సాంకేతిక పరంగా ఇప్పుడు విద్యార్థులు ఎవరి లోకంలో వారు ఉన్నారు. 'హ్యాపీ డేస్' సినిమా విడుదలై ఇన్నేళ్లయినా చాలా ఫ్రెష్‌గా ఉంది. రీ రిలీజ్ కూడా యూత్‌కు ఓ పండగలా ఉంటుందని అనిపించింది. 'హ్యాపీ డేస్'కి సీక్వెల్ తీయాలనిపించింది.. కానీ, కథ కుదరలేదు.

● ఇన్నేళ్ల నా ప్రయాణంలో పది చిత్రాలు చేశాను. అయితే నా ప్రయాణం నిదానంగా సాగుతోందనుకోవడం లేదు. నేను ఏ సినిమా చేసినా ఈ కథ అవసరమా? అని ఆలోచించి చేస్తాను. నేను సినిమా చేసే పద్ధతి, నా సినిమాలే మాట్లాడతాయి. కాపీ కొట్టే కథలు నేను చేయను. కంటెంట్ పరంగా బాగా, సూటిగా చెప్పాలనుకుంటాను. మనసులో ఓ ఆలోచన రావడానికి, అది కార్యరూపం దాల్చడానికి సమయం పడుతుంది. అలా కాకుండా వెంట వెంటనే సినిమాలు చేయాలనుకోను.

● నా తొలి చిత్రం 'డాలర్ డ్రీమ్స్'కి జాతీయ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఆ తర్వాత నంది అవార్డులతో పాటు మరికొన్ని అవార్డులు కూడా అందుకున్నాను. అయితే మళ్లీ జాతీయ అవార్డు అందుకోవాలనే ఆలోచన లేదు. నేను రాజీపడకుండా సినిమా తీస్తున్నాను.. అందుకే సంతోషంగా ఉన్నాను. నా చిత్రాలకు ప్రేక్షకులు ఇచ్చే అవార్డే గొప్పది. ఒక్కో ఏడాది జాతీయ స్థాయిలో మనకంటే మంచి సినిమాలు వస్తుంటాయి.. వాటిని కూడా పరిగణనలోకి తీసుకుని అవార్డుకి ఎంపిక చేస్తారు. అయితే మంచి కంటెంట్ తీసుకుని ముందుకెళ్లడమే మన పని.

● నా కెరీర్‌లో తొలిసారి నాగార్జున, ధనష్ వంటి స్టార్ హీరోలతో 'కుబేర' అనే మల్టీస్టారర్ సినిమా చేస్తున్నాను. ఈ కథకు వారిద్దరూ సరిపోతారనిపించి చేస్తున్నాను.. అంతేకానీ, పెద్ద ప్రాజెక్ట్, బిగ్ స్కేల్‌లో సినిమా చేయాలనే ఆలోచనతో కాదు. వారిద్దరితో పని చేయడం గొప్ప అనుభూతి. నిర్మాత, దర్శకుడికి మధ్య స్వేచ్ఛ, నమ్మకం అనేది ఉండాలి. అది ఏషియన్ మూవీస్ బేనర్‌లో నాకెక్కువగా ఉంది. 'లీడర్' సినిమాకి సీక్వెల్ తీయాలనే ఆలోచన ఉంది. కానీ సమయం కుదరడం లేదు. చేస్తే మాత్రం తప్పకుండా రానాతోనే చేస్తాను.

వినోదాలు పంచే కృష్ణ



● దిగంగనా సూర్యవన్షీ, ఆది సాయికుమార్, 'దిల్' రాజు

ఆది సాయికుమార్ హీరోగా 'కృష్ణ ఫ్రమ్ బృందావనం' అనే సినిమా ఆరంభం అయింది. 'చుట్టాలబ్బాయ్' సినిమా తర్వాత ఆది–డైరెక్టర్ వీరభద్రమ్ చౌదరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న రెండో చిత్రమిది. దిగంగనా సూర్యవన్షీ కథానాయిక. తూము నరసింహా, జామి శ్రీనివాసరావు నిర్మిస్తున్న 'కృష్ణ ఫ్రమ్ బృందావనం' మూవీ గురువారం ఆరంభమైంది. తొలి సన్నివేశానికి నటుడు సాయికుమార్ కెమెరా స్విచ్చాన్ చేయగా, నిర్మాత 'దిల్' రాజు క్లాప్ కొట్టారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. ఆది సాయికుమార్ మాట్లాడుతూ– ''కృష్ణ ఫ్రమ్ బృందావనం' కుటుంబమంతా కలిసి చూసి నవ్వుకునేలా ఉంటుంది. జూన్‌లో రెగ్యులర్ షూట్ ఆరంభిస్తాం'' అన్నారు. ''ఆద్యంతం వినోదభరితంగా ఉండే చిత్రమిది. విలేజ్ డ్రామా, ఫ్యామిలీ, లవ్, ఎమోషన్.. ఇలా అన్ని అంశాలు ఉంటాయి'' అన్నారు వీరభద్రమ్. ''ఆదిగారితో 'క్రేజీ ఫెలో' సినిమా చేశాను. మళ్లీ 'కృష్ణ ఫ్రమ్ బృందావనం'లో నటిస్తుండటం హ్యాపీ'' అన్నారు దిగంగనా సూర్యవన్షీ. ఈ చిత్రానికి కెమెరా: శ్యామ్, సంగీతం: అనూప్ రూబెన్స్.

మిరాయ్... ఓ శాసనం



● సురేష్‌బాబు, కార్తీక్, తేజ, టీజీ విశ్వప్రసాద్

'హను–మాన్' మూవీ ఫేమ్ తేజ సజ్జ హీరోగా 'ఈగల్' ఫేమ్ కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో ఓ సినిమా ప్రకటన వచ్చిన సంగతి తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ సినిమాకి 'మిరాయ్' అనే టైటిల్‌ని ఫిక్స్ చేశారు. గురువారం జరిగిన సమావేశంలో ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్‌ని నిర్మాత డి. సురేష్ బాబు రిలీజ్ చేశారు. ఈ మూవీని తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ, బెంగాలీ, మరాఠీ, చైనీస్ భాషల్లో 2025 ఏప్రిల్ 18న 2డీ, 3డీలలో రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా కార్తీక్ ఘట్టమనేని మాట్లాడుతూ– ''అశోక చక్రవర్తి కాలంలో రహస్యమైన ఓ శాసనం పేరే 'మిరాయ్'. దాన్ని కొందరు కాపాడుతుంటారు. సినిమా రిలీజ్ తర్వాత దాని గురించి బాగా అర్థమవుతుంది'' అన్నారు. ''మిరాయ్'ని పాన్ వరల్డ్ సినిమాగా చేయనున్నాం'' అన్నారు టీజీ విశ్వప్రసాద్. ''హను–మాన్' తర్వాత ప్రతిదీ జాగ్రత్తగా చేయాలని తీసుకున్న నిర్ణయమే 'మిరాయ్. ఈ చిత్రంలో నన్ను సూపర్ యోధునిగా చూపించనున్నారు కార్తీక్'' అన్నారు తేజ. ఈ చిత్రానికి సంగీతం: గౌరవ హరి, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్: కృతీ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సుజిత్ కుమార్ కొల్లి.

మాస్ డ్యాన్స్ చేసేద్దాం...



● కరీనా కపూర్

అజయ్ దేవగన్, అక్షయ్ కుమార్, రణ్‌వీర్ సింగ్, అర్జున్ కపూర్, టైగర్ ష్రాఫ్‌లతో కలిసి మాస్ డ్యాన్స్ చేసేద్దాం అంటూ కరీనా కపూర్ సందడి చేస్తున్నా రట. అజయ్ దేవగన్, కరీనా కపూర్ జంటగా అక్షయ్ కుమార్, రణ్‌వీర్, అర్జున్ కపూర్, టైగర్ ష్రాఫ్, దీపికా పదుకోన్ కీలక పాత్రల్లో రూపొందుతున్న చిత్రం 'సింగమ్ ఎగైన్'. 'సింగమ్ ఫ్రాంచైజీ చిత్రాలకు దర్శకత్వం వహించిన రోహిత్ శెట్టి 'సింగమ్ ఎగైన్'కి కూడా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలోని ముఖ్య తారాగణం పాల్గొనగా భారీ ఓ మాస్ సాంగ్‌ని చిత్రీకరిస్తున్నారు. ప్రముఖ నృత్యదర్శకుడు గణేశ్ ఆచార్య ఆధ్వర్యంలో ఈ పాట చిత్రీకరణ జరుగుతోందని టాక్. కీలక తారాగణంతో పాటు దాదాపు నాలుగు వందల మంది డ్యాన్సర్లు పాల్గొంటున్నారని భోగట్టా. కాగా ప్రస్తుతం దీపికా పదుకోన్ గర్భవతి కావడంతో ఆమె ఈ పాటలో కనిపించే చాన్స్ లేదని బాలీవుడ్ అంటోంది.

జిల్లా వార్తలు

పెనమలూరులో పేట్రేగుతున్న టీడీపీ

- కవ్వింపు చర్యలు.. ఆపై దౌర్జన్యకాండ
- వైఎస్సార్ సీపీ కార్యకర్తలు లక్ష్యంగా దాడులు
- మొన్న గంగూరులో వైఎస్సార్ సీపీపై దూషణలు
- నిన్న యనమలకుదురులో ప్రచార వాహనం ధ్వంసం
- తాజాగా ఆకునూరులో వైఎస్సార్ సీపీ కార్యకర్తపై దాడి
- ప్రచారార్భాటానికి వరిగడ్డి వామి దగ్ధం



బుధవారం రాత్రి ఆకునూరు ఎస్సీ కాలనీలో బాణసంచా పడి దగ్ధమవుతున్న గడ్డివామి

కంకిపాడు/ఉయ్యూరు: పెనమలూరులో పచ్చ మూక పేట్రేగుతోంది. వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, ప్రచార వాహనాలే లక్ష్యంగా దాడులకు తెగబడుతోంది. కవ్వింపు చర్యలకు దిగుతూ అడుగడుగునా దౌర్జన్యం ప్రదర్శిస్తూ భయానక వాతావరణం సృష్టిస్తోంది. కూటమి అభ్యర్థి కనుసన్నల్లోనే దౌర్జన్యకాండ సాగుతోంది. వరుస దాడులతో కూటమి శ్రేణులు బరితెగిస్తున్నాయి. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి వ్యవహారతీరుపై ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ప్రచార వేళ ఇలాంటి వాతావరణం ఉంటే, రేపటి పరిస్థితి ఏంటన్న ఆందోళనతో నియోజకవర్గ ప్రజలకు కంటిమీద కునుకు కరువైంది.

వరుస దాడులతో విస్మయం

పెనమలూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా బోడె ప్రసాద్‌ను అధిష్టానం ప్రకటించింది. వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్‌ను పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. సంక్షేమ పథకాలు, గడప గడపకూ కార్యక్రమాలతో జోగి రమేష్ అన్ని వర్గాలకూ చేరువయ్యారు. రోజు రోజుకూ జోగి రమేష్‌కు ప్రజల్లో ఆదరణ పెరుగుతోంది. బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి కావటంతో అన్ని వర్గాలూ చేరువ అయ్యి, సొంత మనిషిలా ఆదరిస్తున్నాయి. ఈ పరిణామాన్ని కూటమి జీర్ణించుకోలేకపోతోంది. అసహనంతో దాడులకు తెరతీసింది. రెచ్చగొడుతూ.. కవ్వింపు చర్యలకు పాల్పడుతూ.. అధికారపక్షంపై బురద చల్లే యత్నం చేసి రాజకీయంగా లబ్ధి పొందాలన్నది కూటమి కుట్ర. గంగూరులో జరిగిన పింఛను లబ్ధిదారు మృతి ఘటనలో మృతురాలి కుటుంబానికి బాసటగా నిలిచిన వైఎస్సార్ సీపీపై అదే సమయంలో అక్కడికి చేరిన కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్, ఆయన అనుచరులు తిట్ల పురాణం అందుకున్నారు. బెదిరింపు ధోరణితో వ్యవహరించారు. అక్కడే ఉన్న మహిళలు తిరగబడటంతో చేసేదేమీ లేక అక్కడి నుంచి జారుకున్నారు. ఎలాగైనా అధికారపక్షాన్ని అభాసుపాలు చేయాలనే లక్ష్యంతో యనమలకుదురు గ్రామంలో కూటమి ఎన్నికల ప్రచారం జరుగుతుండగానే అక్కడ ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార వాహనంపై ఫ్లెక్సీలను టీడీపీ కార్యకర్తలు చించి ధ్వంసం చేశారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు ప్రతిఘటించటంతో కూటమి శ్రేణి జారుకుంది.

ఆకునూరులో కార్యకర్తపై దాడి



కాలుతున్న కట్టెతో దాడి చేయటంతో ఆలీ వీపుపై దాడిగుర్తులు



టీడీపీ కార్యకర్త సుభానీ దాడిలో గాయపడ్డ ఆలీ

ఆకునూరులో బుధవారం రాత్రి టీడీపీ ఎన్నికల ప్రచారం సాగింది. ఈ సమయంలో పార్టీ కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించి విచ్చలవిడిగా బాణసంచా కాల్చారు. టపాసుల మోతకు గ్రామస్తులు హడలిపోయారు. బాణసంచా ఎస్సీ కాలనీ సమీపంలోని ఓ రైతు వరిగడ్డి వామిపై పడి మంటలు వ్యాపించాయి. పశువుల కోసం తెచ్చి నిల్వ చేసుకున్న వరిగడ్డి కాలిపోవటంతో రైతు లబోదిబోమన్నాడు. మరి కొద్దిసేపటికి గ్రామంలోని బీసీ కాలనీలో ప్రచారం సాగుతుండగా వైఎస్సార్ సీపీ కార్యకర్త రాలిక్ ఆలీ రోడ్డు వెంట నడిచి వెళ్తుండగా టీడీపీ కార్యకర్త సుభాని ఎదురుగా వచ్చి తమ పార్టీ కండువా కప్పుకోవాలని ఒత్తిడి చేశాడు. ఒప్పుకోకపోయే సరికి కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్ సమక్షంలోనే ఆలీపై సుభాని దూషణకు పాల్పడ్డాడు. ఇద్దరి మధ్య వాదం పెరగటంతో స్థానికులు జోక్యం చేసుకుని సర్దిచెప్పారు. అక్కడి నుంచి ఇంటికి వెళ్లిపోయిన ఆలీపై సుభాని కట్టెల పొయ్యిలో కట్టెతో దాడిచేశాడు. అడ్డుకోబోయిన ఆలీ భార్యపైనా దూషణకు దిగాడు. కట్టెతో చేసిన దాడితో ఆగకుండా రోడ్డు మార్జిన్‌లో పడి ఉన్న బీరుసీసా పగలకొట్టి ఆలీని పొడవబోయాడు. స్థానికులు అడ్డుకోవటంతో ఆలీకి ప్రాణాపాయం తప్పింది. ఈ విషయమై ఆలీ ఉయ్యూరు రూరల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. కూటమి సాగిస్తున్న దౌర్జన్యకాండపై ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేయనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల ప్రధాన కార్యదర్శి గారపాటి నాని, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రమావత్ శ్రీకాంత్ తెలిపారు.

వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం



పట్టాభిషేక మహోత్సవాన్ని జరిపిస్తున్న ఆలయ అర్చకులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై శ్రీరామ పట్టాభిషేక మహోత్సవాన్ని గురువారం ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ధర్మపథం వేదికపై హనుమ సమేత శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి వార్ల ఉత్సవ మూర్తులకు అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీరామ పట్టాభిషేకం విశేషాలను ఆలయ వేద పండితులు చక్కటి వ్యాఖ్యానంతో వివరించారు. పట్టాభిషేక కార్యక్రమానికి ఆలయ ఈఓ కె.ఎస్.రామరావు, ఆలయ అర్చకులు, సిబ్బంది హాజరయ్యారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులు పట్టాభిషేక మహోత్సవాన్ని కనులారా వీక్షించారు. అనంతరం భక్తులకు ప్రసాదాల పంపిణీ జరిగింది.


దక్షిణామూర్తికి విశేష పూజలు

ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వర స్వామి వారి ఆలయం వద్ద దక్షిణా మూర్తికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దక్షిణామూర్తికి ఆలయ అర్చకులు పూజలు నిర్వహించగా, ఈఓ కె.ఎస్.రామరావు పాల్గొన్నారు. ఆలయ వైదిక కమిటీ పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలను నిర్వహించగా, పలువురు ఉభయదాతలు, భక్తులు ఈ సేవలో పాల్గొన్నారు.



దక్షిణామూర్తికి పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు



వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులతో ఎంపీ అభ్యర్థి కేశినేని నాని

విజయవాడస్పోర్ట్స్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన టీడీపీ నాయకులు ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులు సత్యాల దుర్గారావు, కాటమాల రాజేశ్వరి, అరుణాచలం మూర్తి, మాదాసు మోహన్, కాటమాల సందీప్ గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. కేశినేని భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపీ కేశినేని నాని వారికి వైఎస్సార్ సీపీ జెండాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పేదలు, మధ్య తరగతి ప్రజలను నిర్లక్ష్యం చేస్తూ.. పెత్తందార్ల కోసమే టీడీపీ పని చేస్తోందని ఈ సందర్భంగా కేశినేని నాని విమర్శించారు. పేదల ఆర్థికాభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్న వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించేందుకు కృషి చేయాలని పార్టీలో చేరిన వారికి సూచించారు.

రాముడు రాజైన వేళ..

- కనులపండువగా ఇనకుల తిలకుడి రథోత్సవం
- వేలాదిగా హాజరైన భక్తజనంతో పోటెత్తిన యనమదల
- రథం లాగేందుకు పోటీబడ్డ యువత
- వేడుకగా శ్రీరామ మహాసామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం



పోటెత్తిన భక్తజన సందోహం నడుమ కనుల పండువగా జరుగుతున్న రథోత్సవం

యనమదల (ప్రత్తిపాడు): నింగీ, నేల మురిసేలా అత్యంత వైభవోపేతంగా జరిగిన అయోధ్యాధీశుని రథోత్సవంతో పల్లె పులకించిపోయింది. వేద పండితుల మంత్రోచ్చారణలు, భక్తుల పూజల, జయజయ ధ్వానాల మధ్య గ్రామస్తులు, భక్తులు చేయిచేయి కలిపి జై శ్రీరామ్.. జై శ్రీరామ్.. జైజై శ్రీరామ్ అంటూ సీతారాములు కొలువుదీరిన రథాన్ని ముందుకు లాగారు. 201వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం యనమదల శ్రీ సీతారామస్వామి దేవాలయంలో గురువారం 131వ దివ్య రథోత్సవం జరిగింది. స్వామి వారిని రాజోచిత అలంకారంతో భారీ రథంపై ఊరేగించారు. రెండవ భద్రాద్రిగా ప్రసిద్ధి గాంచిన సీతారామస్వామి రథోత్సవ వైభవాన్ని వీక్షించేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులతోపాటు మహిళలు కూడా అత్యధిక సంఖ్యలో తరలి రావడంతో యనయదల భక్త జనసంద్రమైంది. రథాన్ని ముందుకు లాగేందుకు యువకులు పోటీపడ్డారు. ఉత్సాహంగా రథాన్ని ముందుకు లాగారు.

జగదానందకరం.. జగదభిరాముని పట్టాభిషేకం

తొలుత ఉదయం పూజా కార్యక్రమాల అనంతరం నిత్య ఔపాసన, బలిహరణ జరిగాయి. మధ్యాహ్నం సమయంలో యనమదల సీతారామస్వామి దేవాలయంలో శ్రీరామ మహాసామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. చలువ పందిరి కింద కల్యాణ మండపంలో శాస్త్రోక్తంగా జరిగిన జగదభిరాముడు, నీలమేఘశ్యాముని పట్టాభిషేక వేడుకను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఆలయ అర్చకులు, ట్రస్టీలు, గ్రామస్తులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాన్ని చూసేందుకు భక్తులు ఆసక్తి చూపారు.

తిరునాళ్ల సందడి

సీతారాముల కల్యాణ మహోత్సవం తదుపరి రోజున యనమదలలో జరిగిన తిరునాళ్లకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు తిరునాళ్లకు విచ్చేశారు. తిరునాళ్ల ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



పట్టాభిషిక్తుడైన రాములవారు

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
455	152
72,489	21,996

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

నాస్‌డాక్	15,635	▽	49
డోజోన్స్	37,726	▽	27
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,877	△	29
డాక్స్	17,837	△	67
షాంఘై	3,074	△	3
నికాయ్	38,080	△	67

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో

ముంబై

బంగారం (99.9 స్వచ్ఛత)	73,477
బంగారం (99.5 స్వచ్ఛత)	73,183
వెండి (కేజీ)	83,327

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	83.04	84.06
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	104.56	106.76
€	యూరో	ఎస్‌బీఐ	87.82	90.16
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	53.77	54.97
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	53.20	55.12
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	59.26	63.40
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	21.37	22.88
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	21.84	23.58
¥	చైనా యువాన్	థామస్‌కుక్	10.40	12.38



ఇన్ఫోసిస్ ఓకే

- క్యూ4 నికర లాభం 30 శాతం అప్
- మొత్తం ఆదాయం రూ. 37,923 కోట్లు
- 2024–25 ఆదాయ అంచనాలు అంతంతే
- జర్మన్ సంస్థ ఇన్‌టెక్ కొనుగోలుకు రెడీ

న్యూఢిల్లీ: సాఫ్ట్‌వేర్ సేవల దిగ్గజం ఇన్ఫోసిస్ లిమిటెడ్ గత ఆర్థిక సంవత్సరం(2023–24) చివరి త్రైమాసికంలో పటిష్ఠ ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం వార్షికంగా 30 శాతం జంప్ చేసింది. రూ. 7,969 కోట్లను తాకింది. అంతక్రితం ఏడాది(2022–23) ఇదే కాలంలో రూ. 6,128 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం నామమాత్ర(1 శాతం) వృద్ధితో రూ. 37,923 కోట్లకు చేరింది. అంతక్రితం క్యూ4లో రూ. 37,441 కోట్ల టర్నోవర్ నమోదైంది. తయారీ రంగ సేవలు నెమ్మదించగా.. 20.1 శాతం నిర్వహణ మార్జిన్లను అందుకుంది. క్యూ4లో 84.8 కోట్ల డాలర్ల ఫ్రీక్యాష్ ఫ్లో సాధించింది. గత 11 త్రైమాసికాలలోనే ఇది అత్యధికం.

1–3 శాతం వృద్ధి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024–25)లో ఇన్ఫోసిస్ ఆదాయంలో 1–3 శాతం వృద్ధిని అంచనా(గైడెన్స్) వేసింది. 20–22 శాతం నిర్వహణ లాభ మార్జిన్లను ఆశిస్తోంది.



సీఈవో పరేఖ్‌తో సీఎఫ్‌వో జయేష్(కుడి)

> **డీల్స్‌లో రికార్డ్**
>
> గతేడాది భారీ డీల్స్‌లో కొత్త రికార్డు సాధించాం. ఇది కంపెనీపట్ల క్లయింట్లకున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. జనరేటివ్ ఏఐలో సిబ్బంది సామర్థ్యాల విస్తరణ కొనసాగుతుంది. క్లయింట్ల ప్రోగ్రామ్‌లు, విభిన్న లాంగ్వేజీలపై పనిచేయడం, కస్టమర్ సపోర్ట్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ప్రాసెస్ వినిమయం తదితరాలకు ప్రాధాన్యత ఇస్తున్నాం.
>
> – సలీల్ పరేఖ్, ఎండీ, సీఈవో, ఇన్ఫోసిస్ లిమిటెడ్

అయితే గతేడాది ప్రకటించిన 4–7 శాతం వృద్ధితో పోలిస్తే తాజాగా బలహీన గైడెన్స్‌ను వెలువరించింది. గతేడాది సాధించిన ఫలితాలతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వృద్ధి అంచనాలు(గైడెన్స్) అధికమేనని సీఈవో పరేఖ్ పేర్కొన్నారు. విభాగాలవారీగా చూస్తే గతేడాదికంటే రానున్న 12 నెలల్లో ఫైనాన్షియల్ సర్వీసుల్లో ఉత్తమ పనితీరు చూపేందుకు అవకాశమున్నట్లు తెలియజేశారు. విచక్షణా వ్యయాల తీరు, కన్సాలిడేషన్, వ్యయ నియంత్రణపై దృష్టి ద్వారా గైడెన్స్‌ను ప్రకటించినట్లు వెల్లడించారు. కాగా.. మార్చితో ముగిసిన గతేడాదికి 20.7 శాతం నిర్వహణ మార్జిన్లు సాధించింది. ఈ కాలంలో నికర లాభం 9% ఎగసి రూ. 26,233 కోట్లను తాకింది. మొత్తం ఆదాయం 4.7% బలపడి రూ. 1,53,670 కోట్లయ్యింది. 2022–23లో రూ. 24,095 కోట్ల నికర లాభం, రూ. 1,46,767 కోట్ల టర్నోవర్ నమోదైంది. వ్యూహాత్మక, నిర్వహణ సంబంధ నగదు అవసరాలను పరిగణించాక రానున్న ఐదేళ్ల కాలానికి పెట్టుబడుల కేటాయింపుల విధానాన్ని బోర్డు సమీక్షించడంతోపాటు, అనుమతించినట్లు సీఎఫ్‌వో జయేష్.ఎస్ పేర్కొన్నారు. ఈ కాలంలో వాటాదారులకు వార్షికంగా డివిడెండ్‌ను పెంచడం ద్వారా 85 శాతం కేటాయింపుల(రిటర్నులు)కు వీలున్నట్లు అంచనా వేశారు.

ఇతర విశేషాలు..

- పూర్తి ఏడాది(2023–24)కి కంపెనీ చరిత్రలోనే అత్యధికంగా 17.7 బిలియన్ డాలర్ల విలువైన భారీ కాంట్రాక్టులు(టీసీవీ) కుదుర్చుకుంది. వీటిలో 52 శాతం కొత్త ఆర్డర్లు.
- షేరుకి రూ. 28 తుది డివిడెండ్ ప్రకటించింది. దీనిలో రూ. 8 ప్రత్యేక డివిడెండ్ కలసి ఉంది.
- పూర్తి ఏడాదిలో 25,994 మంది ఉద్యోగులు తగ్గారు. దీంతో 2001 తదుపరి మొత్తం ఉద్యోగుల సంఖ్య(7.5%) క్షీణించింది. 3,17,240కు పరిమితమైంది. 2022–23లో సిబ్బంది సంఖ్య 3,43,234గా నమోదైంది.
- ఉద్యోగ వలసల (అట్రిషన్) రేటు 12.6%గా నమోదైంది.

రూ. 4,000 కోట్లతో..

జర్మనీ సంస్థ ఇన్‌టెక్‌లో 100 శాతం వాటాను పూర్తి నగదు చెల్లింపు ద్వారా కొనుగోలు చేయనున్నట్లు ఇన్ఫోసిస్ వెల్లడించింది. ఇందుకు 45 కోట్ల యూరోలు(రూ. 4,000 కోట్లు) వెచ్చించనుంది. ఈమొబిలిటీ, కనెక్టెడ్, అటానమస్ డ్రైవింగ్, ఈవీలు, ఆఫ్‌రోడ్ వాహనాల విభాగంలో కంపెనీ సొల్యూషన్లను అభివృద్ధి చేస్తున్నట్లు ఇన్ఫోసిస్ పేర్కొంది. ఈ కొనుగోలుతో జర్మన్ ఓఈఎం క్లయింట్లను పొందడంతోపాటు 2,200 మంది సుశిక్షిత సిబ్బందిని సొంతం చేసుకోనున్నట్లు తెలియజేసింది. ఈ ఏడాది తొలి అర్ధభాగానికల్లా డీల్ పూర్తికాగలదని అంచనా వేస్తోంది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

19-4-2024 ఫామ్ ధర...

విశాఖ	430–00
చిత్తూరు	493–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	415–00
విజయవాడ	415–00
రిటైల్ ధర (డజను)	60.00
హైదరాబాద్	410–00
వరంగల్	412–00
రిటైల్ ధర	4.70

బజాజ్ ఆటో లాభం హైజంప్

- క్యూ4లో రూ. 1,936 కోట్లు
- షేరుకి రూ. 80 డివిడెండ్

న్యూఢిల్లీ: ద్విచక్ర, త్రిచక్ర వాహన దిగ్గజం బజాజ్ ఆటో గత ఆర్థిక సంవత్సరం(2023–24) చివరి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి(క్యూ4)లో స్టాండెలోన్ నికర లాభం 35 శాతం జంప్‌చేసింది. రూ. 1,936 కోట్లను తాకింది. 2022–23 ఇదే కాలంలో రూ. 1,433 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం 29% వృద్ధితో రూ. 11,485 కోట్లకు చేరింది. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి నికర లాభం 33 శాతం ఎగసి రూ. 7,479 కోట్లయ్యింది. 2022–23లో కేవలం రూ. 5,628 కోట్లు ఆర్జించింది. మొత్తం టర్నోవర్ రూ. 36,248 కోట్ల నుంచి రూ. 44,685 కోట్లకు వృద్ధి చెందింది. వాటాదారులకు షేరుకి రూ. 80 చొప్పున తుది డివిడెండ్ ప్రకటించింది.

వాహన విక్రయాలు జూమ్

క్యూ4లో బజాజ్ ఆటో మొత్తం వాహన విక్రయాలు 24 శాతం పెరిగి 10,68,576 యూనిట్లకు చేరాయి. వీటిలో ద్విచక్ర వాహనాలు 26 శాతం పుంజుకుని 9,16,817ను తాకగా.. 13 శాతం అధికంగా 1,51,759 వాణిజ్య వాహనాలు విక్రయించింది.

బజాజ్ ఆటో షేరు బీఎస్‌ఈలో 1.1 శాతం లాభంతో రూ. 9,018 వద్ద ముగిసింది.

ఐటీసీ ఇన్ఫోటెక్ చేతికి బ్లేజ్‌క్లాన్



న్యూఢిల్లీ: విభిన్న రంగాల్లో ఉన్న ఐటీసీ లిమిటెడ్‌కు చెందిన ఐటీసీ ఇన్ఫోటెక్ ఇండియా క్లౌడ్ సేవల్లో ఉన్న బ్లేజ్‌క్లాన్ టెక్నాలజీస్‌ను కొనుగోలు చేసింది. డీల్ విలువ రూ.485 కోట్లు. గురువారం ఈ మేరకు ఇరు సంస్థలు వాటా కొనుగోలు ఒప్పందం చేసుకున్నాయి. 6–8 వారాల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి అవుతుందని ఐటీసీ లిమిటెడ్ వెల్లడించింది. మల్టీ క్లౌడ్, హైబ్రిడ్ క్లౌడ్ విభాగాల్లో తమ క్లయింట్లకు సేవలకై సంస్థ సామర్థ్యం పెంపొందించేందుకు ఈ డీల్ దోహదం చేస్తుందని తెలిపింది.

గోగ్యాస్ ఎల్‌పీజీ ఏజెన్సీ అవకాశం

హైదరాబాద్: కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా గోగ్యాస్ బ్రాండ్‌తో ఎల్‌పీజీ ఏజెన్సీ ప్రారంభించే అవకాశం కల్పిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాలో డిస్ట్రిబ్యూటర్ల నెట్‌వర్క్ ద్వారా వంట గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయాల్సి ఉంటుంది. ఈ వ్యాపార అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గోగ్యాస్ ఒక ప్రకటన ద్వారా తెలిపింది.

లాభాల్లోంచి నష్టాల్లోకి

- మిడ్ సెషన్‌లో ఒక్కసారిగా అమ్మకాలు
- సూచీలు నాలుగో రోజూ నేలచూపులు
- సెన్సెక్స్ 455 పాయింట్లు పతనం
- 22,000 పాయింట్ల దిగువకు నిఫ్టీ



ముంబై: బ్యాంకింగ్ షేర్ల భారీ పతనం, విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలతో స్టాక్ సూచీలు నాలుగోరోజూ నష్టాలు చవిచూశాయి. ప్రపంచ ఈక్విటీ మార్కెట్ల రికవరీతో ఉదయం లాభాలతోనే మొదలయ్యాయి. అయితే మిడ్‌సెషన్ సమయంలో ఒక్కసారిగా అమ్మకాలు వెల్లువెత్తడంతో లాభాల్లోంచి నష్టాల్లోకి మళ్లాయి. ఇంట్రాడేలో 1,107 పాయింట్ల పరిధిలో ట్రేడైన సెన్సెక్స్ చివరికి 455 పాయింట్లు నష్టపోయి 72,489 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో 72,366 వద్ద కనిష్టాన్ని 73,473 వద్ద గరిష్టాన్ని నమోదు చేసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 365 పాయింట్ల శ్రేణిలో కదలాడింది. ఆఖరికి 152 పాయింట్లు కోల్పోయి 21,996 వద్ద నిలిచింది. రోజంతా 21,962 – 22,327 పాయింట్ల మధ్య ట్రేడైంది. మీడియా మినహా అన్ని రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. బీఎస్‌ఈ మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు 0.39%, 0.06 శాతం చొప్పున నష్టపోయాయి. ఎఫ్‌పీఐలు రూ.4,260 ఈక్విటీలను విక్రయించగా, డీఐఐలు రూ.2,286 కోట్ల షేర్లు కొన్నారు. ఆసియా, యూరప్ మార్కెట్లు 0.50%– ఒకశాతం వరకు లాభపడ్డాయి.

- సెన్సెక్స్ నాలుగు రోజుల్లో 2,549 పాయింట్ల(3.39%) పతనంతో బీఎస్‌ఈలో రూ.9.30 లక్షల కోట్లు మాయమ్యాయి. దీంతో ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.392 లక్షల కోట్లకు దిగివచ్చింది.

'ఎండీ' డీప్‌ఫేక్ సిఫార్సులతో జాగ్రత్త

ఇన్వెస్టర్లకు బీఎస్‌ఈ సూచన

ఎండీ, సీఈవో సుందరరామన్ రామమూర్తి పేరిట వస్తున్న డీప్‌ఫేక్ వీడియోలపై బీఎస్‌ఈ ఇన్వెస్టర్లను హెచ్చరించింది. ఆయన స్టాక్స్ సిఫార్సులను ఇస్తున్నట్లుగా ఉన్న ఆ వీడియోల విషయంలో జాగ్రత్త వహించాలని సూచించింది. పెట్టుబడులు, స్టాక్స్ సిఫార్సులపై రామమూర్తి పేరుతో మోసపూరిత, అనధికారిక, ఫేక్ వీడియోలు, ఆడియోలు సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న విషయం తాము గుర్తించినట్లు బీఎస్‌ఈ వివరించింది.

ఈ నెల 24 నుంచి నిఫ్టీ నెక్ట్స్ 50 డెరివేటివ్స్

ఎన్‌ఎస్‌ఈ ఏప్రిల్ 24 నుంచి నిఫ్టీ నెక్ట్స్ 50 ఇండెక్స్‌కి సంబంధించిన డెరివేటివ్ కాంట్రాక్టులను ప్రారంభించనుంది. ఇందుకు సెబీ నుంచి అనుమతులు వచ్చినట్లు తెలిపింది. 10 లాట్ సైజుతో 3 నెలల ఇండెక్స్ ఫ్యూచర్స్, ఇండెక్స్ ఆప్షన్స్ కాంట్రాక్టులను ప్రవేశపెట్టనున్నట్లు, వీటి కాలవ్యవధి ఎక్స్‌పైరీ నెలలో చివరి శుక్రవారంతో ముగుస్తుందని పేర్కొంది. 2024 మార్చి నాటికి ఈ ఇండెక్స్‌లో ఆర్థిక సర్వీసుల రంగం స్టాక్స్ వాటా 23.76 శాతంగా, క్యాపిటల్ గూడ్స్ రంగం వాటా 11.91 శాతం, కన్జూమర్ సర్వీసెస్ వాటా 11.57 శాతంగా ఉంది. 1997 జనవరి 1న ఈ ఇండెక్స్‌ను ప్రవేశపెట్టారు.

సాక్షి స్పోర్ట్స్



క్వార్టర్ ఫైనల్లో అనిరుధ్ జోడీ

జీఎన్‌పీ సెగురోస్ ఓపెన్ ఏటీపీ చాలెంజర్-125 టెన్నిస్ టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో హైదరాబాద్ ప్లేయర్ అనిరుధ్ చంద్రశేఖర్ శుభారంభం చేశాడు. మెక్సికోలో జరుగుతున్న ఈ టోర్నీ తొలి రౌండ్‌లో అనిరుధ్(భారత్)-హాన్స్ హచ్ వెర్డొగో (మెక్సికో) ద్వయం 4-6, 6-4, 11-9తో చార్లెస్ బ్రూమ్ (బ్రిటన్)-ఆడమ్ వాల్టన్ (ఆస్ట్రేలియా) జోడీపై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. 88 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అనిరుధ్ జంట తమ సర్వీస్‌ను రెండుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండుసార్లు బ్రేక్ చేసింది. నిర్ణాయక 'సూపర్ టైబ్రేక్'లో అనిరుధ్ జోడీ పైచేయి సాధించింది. మరో తొలి రౌండ్ మ్యాచ్‌లో నాలుగో సీడ్ జీవన్ నెడున్‌జెళియన్-అర్జున్ ఖడే (భారత్) ద్వయం 3-6, 6-3, 7-10తో ఆంటోని బెలిర్ (స్విట్జర్లాండ్)-లుకా సాంచెజ్ (ఫ్రాన్స్) జోడీ చేతిలో ఓడిపోయింది.

హంపి, వైశాలి విజయం



టొరంటో: క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్ మహిళల విభాగంలో పోటీపడుతున్న భారత గ్రాండ్‌మాస్టర్లు కోనేరు హంపి, వైశాలి 11వ రౌండ్‌లో విజయం సాధించారు. సలీమోవా నుర్గుయెల్ (బల్గేరియా)తో జరిగిన గేమ్‌లో హంపి 90 ఎత్తుల్లో... అలెగ్జాండ్రా గొర్యాక్‌చినా (రష్యా)తో జరిగిన గేమ్‌లో వైశాలి 70 ఎత్తుల్లో గెలిచారు. ఈ టోర్నీలోకి హంపికిది రెండో విజయంకాగా, వైశాలి ఖాతాలో మూడో గెలుపు చేరింది. 11వ రౌండ్ తర్వాత హంపి 5.5 పాయింట్లతో నాలుగో స్థానంలో, వైశాలి 4.5 పాయింట్లతో ఏడో స్థానంలో ఉన్నారు. మరోవైపు ఓపెన్ విభాగంలో 11వ రౌండ్‌లో భారత గ్రాండ్‌మాస్టర్లు ప్రజ్ఞానంద, విదిత్‌లకు ఓటమి ఎదురు కాగా, దొమ్మరాజు గుకేశ్ 'డ్రా' నమోదు చేశాడు. ప్రజ్ఞానంద 54 ఎత్తుల్లో హికారు నకమురా (అమెరికా) చేతిలో, విదిత్ 67 ఎత్తుల్లో నిపోమ్‌నిషి (రష్యా) చేతిలో పరాజయం పాలయ్యారు. గుకేశ్, కరువానా (అమెరికా) గేమ్ 40 ఎత్తుల్లో 'డ్రా'గా ముగిసింది. 11వ రౌండ్ తర్వాత గుకేశ్ 6.5 పాయింట్లతో రెండో స్థానంలో, ప్రజ్ఞానంద 5.5 పాయింట్లతో 5వ స్థానంలో, విదిత్ 5 పాయింట్లతో ఆరో స్థానంలో ఉన్నారు.


పారిస్ ఒలింపిక్స్‌కు శ్రీశంకర్ దూరం



న్యూఢిల్లీ: భారత స్టార్ లాంగ్‌జంపర్ మురళీ శ్రీశంకర్ మోకాలి గాయంతో పారిస్ ఒలింపిక్స్ నుంచి వైదొలిగాడు. ప్రాక్టీస్ సమయంలో శ్రీశంకర్ మోకాలికి గాయమైంది. ఈ గాయానికి శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించడంతో ఈ ఏడాది మొత్తం శ్రీశంకర్ బరిలోకి దిగే అవకాశాలు కనిపించడం లేదు. కేరళకు చెందిన 25 ఏళ్ల శ్రీశంకర్ గత ఏడాది ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో 8.37 మీటర్ల దూరం దూకి రజత పతకం సాధించాడు. ఈ క్రమంలో పారిస్ ఒలింపిక్ బెర్త్‌ను కూడా సంపాదించాడు. 2022 కామన్వెల్త్ గేమ్స్‌లో రజతం, 2023 ఆసియా క్రీడల్లో రజతం నెగ్గిన శ్రీశంకర్ 2020 టోక్యో ఒలింపిక్స్‌లో పోటీపడినా ఫైనల్‌కు అర్హత పొందలేకపోయాడు.

వినేశ్‌పైనే దృష్టి

ఒలింపిక్ క్వాలిఫయింగ్ రెజ్లింగ్ టోర్నీ



బిష్కెక్ (కిర్గిస్తాన్): భారత మహిళా స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ వరుసగా మూడోసారి ఒలింపిక్స్‌కు అర్హత సాధించేందుకు సమాయత్తమైంది. నేటి నుంచి మూడు రోజులపాటు జరిగే ఆసియా ఒలింపిక్ క్వాలిఫయింగ్ టోర్నీలో వినేశ్ బరిలోకి దిగనుంది. వినేశ్ రెగ్యులర్ వెయిట్ కేటగిరీ 53 కేజీలు అయినప్పటికీ ఈ విభాగంలో ఇప్పటికే భారత్ నుంచి అంతిమ్ పంఘాల్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. దాంతో వినేశ్ 50 కేజీల విభాగంలో పోటీపడాలని నిర్ణయం తీసుకుంది. గత ఏడాది భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై లైంగిక వేధింపులకు సంబంధించిన వివాదంలో సాక్షి మలిక్, బజరంగ్ పూనియాలతో కలిసి వినేశ్ పోరాడింది.

గట్టెక్కిన ముంబై

- 9 పరుగులతో పంజాబ్‌పై గెలుపు
- చెలరేగిన సూర్య, బుమ్రా, కొయెట్జీ
- అశుతోష్ మెరుపులు వృథా



ముల్లాన్‌పూర్: ముంబై ఇండియన్స్ నిర్దేశించిన పెద్ద లక్ష్యం ముందు పంజాబ్ కింగ్స్ 14/4 స్కోరుతో ఆరంభంలోనే మోకరిల్లింది. శశాంక్ సింగ్, అశుతోష్ శర్మల మెరుపులు కింగ్స్‌ను గెలుపు ట్రాక్‌లో పడేశాయి. కానీ వికెట్లు అందుబాటులో లేక 6 బంతుల్లో సులువైన 12 పరుగుల్ని చేయలేక చివరకు పంజాబ్ ఆలౌటైంది. దీంతో గురువారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో ముంబై 9 పరుగులతో గెలిచి ఊపిరి పీల్చుకుంది. తొలుత ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. సూర్యకుమార్ (53 బంతుల్లో 78; 7 ఫోర్లు, 3 సిక్స్‌లు), తిలక్ వర్మ (18 బంతుల్లో 34 నాటౌట్; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధాటిగా ఆడారు. హర్షల్ పటేల్ 3, స్యామ్ కరన్ 2 వికెట్లు తీశారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన పంజాబ్ కింగ్స్ 19.1 ఓవర్లలో 183 పరుగులకు ఆలౌటైంది. అశుతోష్ శర్మ (28 బంతుల్లో 61; 2 ఫోర్లు, 7 సిక్స్‌లు), శశాంక్ (25 బంతుల్లో 41; 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఆశలు రేపారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' జస్‌ప్రీత్ బుమ్రా, కొయెట్జీ చెరో 3 వికెట్లు తీశారు.

సూర్య ప్రతాపం...

ఆరంభంలోనే ఇషాన్ (8) అవుట్ కాగా... కెరీర్‌లో 250వ ఐపీఎల్ మ్యాచ్ ఆడిన రోహిత్ శర్మ (25 బంతుల్లో 36; 2 ఫోర్లు, 3 సిక్స్‌లు), సూర్యకుమార్ పవర్ ప్లేలో జట్టు స్కోరును 54/1కు తీసుకెళ్లారు. తర్వాత సూర్య దూకుడు కొనసాగడంతో పరుగుల వేగం పెరిగింది. సగం ఓవర్లు ముగిసేసరికి ముంబై 86/1 స్కోరు చేసింది. ఆ మరుసటి ఓవర్లోనే సూర్యకుమార్ 34 బంతుల్లో అర్ధశతకాన్ని పూర్తిచేసుకున్నాడు. అయితే 12వ ఓవర్ వేసిన స్యామ్ కరన్... రోహిత్ ఆట ముగించడంతో రెండో వికెట్‌కు 81 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అదే ఓవర్లో ముంబై వంద పరుగులను చేరుకుంది. 14 ఓవర్లలో 115/2 స్కోరు చేసిన ముంబై... సూర్య, తిలక్ ధాటిగా ఆడటంతో మిగిలిన 6 ఓవర్లలో 77 పరుగుల్ని సాధించింది. కెప్టెన్ హార్దిక్ పాండ్యా (10) తక్కువే చేసినా... తిలక్ మెరుపులు ముంబై జోరుకు దోహదం చేశాయి. హర్షల్ వేసిన ఆఖరి ఓవర్లో డేవిడ్ (14), షెఫర్డ్ (1), నబీ (0) అవుట్ కావడంతో కేవలం 7 పరుగులే వచ్చాయి.

14/4 అయినా... వణికించిన అశుతోష్!

పంజాబ్ ఇన్నింగ్స్ ఇలా మొదలైందో లేదో... అలా కుదేలైంది. 2.1 ఓవర్లలోనే 14/4 స్కోరు వద్ద పీకల్లోతు కష్టాల్లో పడింది. అటు కొయెట్జీ, ఇటు బుమ్రా ధాటికి ఓపెనర్లు స్యామ్ కరన్ (6), ప్రభ్‌సిమ్రన్ (0), రోసో (1), లివింగ్‌స్టోన్ (1) పెవిలియన్‌కు దారి కట్టారు. ఈ దశలో శశాంక్, అశుతోష్ సిక్సర్లతో అలరించారు. కానీ 12.1 ఓవర్లలో 111/7 వద్ద శశాంక్ నిష్క్రమించడంతో పంజాబ్‌కు ఓటమి ఖాయమైంది. ఈ దశలో అశుతోష్, హర్‌ప్రీత్ బ్రార్ (20 బంతుల్లో 21; 2 ఫోర్లు, 1 సిక్స్) ఎనిమిదో వికెట్‌కు చకచకా 57 పరుగుల జోడించడంతో ఊహించని ఉత్కంఠ వచ్చేసింది. కానీ 168 పరుగుల వద్ద అశుతోష్ ఎనిమిదో వికెట్‌గా నిష్క్రమించడంతో పంజాబ్ గెలుపు ఆశలు ఆవిరయ్యాయి.



స్కోరు వివరాలు

ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్: ఇషాన్ (సి) హర్‌ప్రీత్ (బి) రబడ 8; రోహిత్ (సి) హర్‌ప్రీత్ (బి) స్యామ్ కరన్ 36; సూర్యకుమార్ (సి) ప్రభ్‌సిమ్రన్ (బి) సామ్ కరన్ 78; తిలక్ వర్మ (నాటౌట్) 34; హార్దిక్ పాండ్యా (సి) హర్‌ప్రీత్ (బి) హర్షల్ 10; డేవిడ్ (సి) స్యామ్ కరన్ (బి) హర్షల్ 14; షెఫర్డ్ (సి) శశాంక్ (బి) హర్షల్ 1; నబీ (రనౌట్) 0; ఎక్స్‌ట్రాలు 11; మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 192. వికెట్ల పతనం: 1–18, 2–99, 3–148, 4–167, 5–190, 6–192, 7–192. బౌలింగ్: లివింగ్‌స్టోన్ 2–0–16–0, అర్‌్షదీప్ 3–0–35–0, రబడ 4–0–42–1, హర్షల్ 4–0–31–3, స్యామ్ కరన్ 4–0–41–2, హర్‌ప్రీత్ బ్రార్ 3–0–21–0.

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: స్యామ్ కరన్ (సి) ఇషాన్ (బి) బుమ్రా 6; ప్రభ్‌సిమ్రన్ (సి) ఇషాన్ (బి) కొయెట్జీ 0; రోసో (బి) బుమ్రా 1; లివింగ్‌స్టోన్ (సి అండ్ బి) కొయెట్జీ 1; హర్‌ప్రీత్ సింగ్ (సి అండ్ బి) గోపాల్ 13; శశాంక్ (సి) తిలక్ వర్మ (బి) బుమ్రా 41; జితేశ్ (ఎల్బీడబ్ల్యూ) (బి) ఆకాశ్ 9; అశుతోష్ (సి) నబీ (బి) కొయెట్జీ 61; హర్‌ప్రీత్ బ్రార్ (సి) నబీ (బి) పాండ్యా 21; హర్షల్ (నాటౌట్) 1; రబడ (రనౌట్) 8; ఎక్స్‌ట్రాలు 21; మొత్తం (19.1 ఓవర్లలో ఆలౌట్) 183. వికెట్ల పతనం: 1–10, 2–13, 3–14, 4–14, 5–49, 6–77, 7–111, 8–168, 9–174, 10–183. బౌలింగ్: కొయెట్జీ 4–0–32–3, బుమ్రా 4–0–21–3, ఆకాశ్ మధ్వాల్ 3.1–0–46–1, పాండ్యా 4–0–33–1, శ్రేయస్ గోపాల్ 2–0–26–1, షెఫర్డ్ 2–0–20–0.

ఐపీఎల్‌లో నేడు

లక్నో × చెన్నై
వేదిక: లక్నో

రాత్రి 7: 30 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే
రాజస్తాన్	7	6	1	12	0.677
కోల్‌కతా	6	4	2	8	1.399
చెన్నై	6	4	2	8	0.726
హైదరాబాద్	6	4	2	8	0.502
లక్నో	6	3	3	6	0.038
ఢిల్లీ	7	3	4	6	-0.074
ముంబై	7	3	4	6	-0.195
గుజరాత్	7	3	4	6	-1.303
పంజాబ్	7	2	5	4	-0.198
బెంగళూరు	7	1	6	2	-1.185

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్



ఛేజింగ్‌లో శ్రీలంక రికార్డు

చమరి అటపట్టు 195 నాటౌట్

పోచెఫ్‌స్ట్రూమ్: మహిళల వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన జట్టుగా శ్రీలంక రికార్డు నెలకొల్పింది. దక్షిణాఫ్రికాతో జరిగిన చివరిదైన మూడో వన్డేలో శ్రీలంక 302 పరుగుల లక్ష్యాన్ని అధిగమించింది. ముందుగా దక్షిణాఫ్రికా 50 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 301 పరుగులు చేసింది. ఓపెనర్ లౌరా వొల్వార్ట్ (147 బంతుల్లో 184 నాటౌట్; 23 ఫోర్లు, 4 సిక్స్‌లు) అజేయ శతకం సాధించింది. అనంతరం శ్రీలంక 44.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 305 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. ఓపెనర్, కెప్టెన్ చమరి అటపట్టు (139 బంతుల్లో 195 నాటౌట్; 26 ఫోర్లు, 5 సిక్స్‌లు) అసాధారణ ఆటతీరుతో అజేయ సెంచరీ సాధించి శ్రీలంకకు చిరస్మరణీయ విజయాన్ని అందించింది. స్కోరు 299/4 వద్ద చమరి సిక్స్ కొట్టి లంకను గెలిపించింది. ఈ క్రమంలో 2012 నుంచి ఆస్ట్రేలియా (289/6 న్యూజిలాండ్ జట్టుపై) పేరిట ఉన్న అత్యధిక పరుగుల ఛేజింగ్ రికార్డును కూడా శ్రీలంక బద్దలు కొట్టింది. మహిళల వన్డేల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన మూడో బ్యాటర్‌గా చమరి గుర్తింపు పొందింది. ఈ జాబితాలో న్యూజిలాండ్ ప్లేయర్ అమెలియా కెర్ (232 నాటౌట్; 2018లో ఐర్లాండ్‌పై), ఆస్ట్రేలియా ప్లేయర్ బెలిండా క్లార్క్ (229 నాటౌట్; 1997లో డెన్మార్క్‌పై) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు.

సెమీస్‌లో యూకీ జోడీ



మ్యూనిక్: బీఎండబ్ల్యూ ఓపెన్ ఏటీపీ-250 టెన్నిస్ టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో యూకీ బాంబ్రీ (భారత్)-అల్బానో ఒలివెట్టి (ఫ్రాన్స్) జోడీ సెమీఫైనల్లోకి ప్రవేశించింది. గురువారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో యూకీ-ఒలివెట్టి ద్వయం 6-3, 6-3తో రాబర్ట్ గాలోవే-ఇవాన్ కింగ్ (అమెరికా) జంటపై విజయం సాధించింది. 97 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో యూకీ-ఒలివెట్టి జోడీ ఎనిమిది ఏస్‌లు సంధించడంతోపాటు ప్రత్యర్థి సర్వీస్‌ను మూడుసార్లు బ్రేక్ చేసింది.

మరోసారి వాయిదా కోరొద్దు

ఓటుకు కోట్లు కేసులో చంద్రబాబు, తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు

- జూలై 24కు విచారణ వాయిదా
- వివరాలు అందించడానికి సమయం కావాలన్న తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది
- ఇప్పటికే పలుసార్లు వాయిదా కోరారు
- ప్రతిసారి వాయిదా వేయడం సరికాదు
- ఎమ్మెల్యే ఆళ్ల తరఫు న్యాయవాదులు



సాక్షి, న్యూఢిల్లీ: ఓటుకు కోట్లు కేసులో విచారణను వాయిదా వేయాలని మరోసారి కోరొద్దని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ మేరకు టీడీపీ అధినేత చంద్రబాబు, తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. కేసులో చంద్రబాబును ముద్దాయిగా చేర్చాలని.. విచారణను సీబీఐకు అప్పగించాలంటూ మంగళగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లను గురువారం న్యాయమూర్తులు జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా తొలిసారి కేసు విచారణకు హాజరవుతున్నానని.. మరికొన్ని వివరాలు అందజేయాల్సి ఉందని తెలంగాణ ప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి న్యాయస్థానానికి నివేదించారు. ఈ నేపథ్యంలో విచారణను మరో రెండు వారాలు వాయిదా వేయాలని కోరారు. దీనికి పిటిషనర్ ఆళ్ల రామకృష్ణారెడ్డి తరఫు న్యాయవాదులు ఆర్.బసంత్, రమేశ్ అల్లంకి అభ్యంతరం తెలిపారు. చిన్న చిన్న అంశాలు సాకుగా చూపి ఇప్పటికే పలుసార్లు వాయిదా కోరారన్నారు. ఇదే ధర్మాసనం ముందు కూడా వాయిదా పొందారని గుర్తుచేశారు. పిటిషనర్ వాదనలు వినిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. హైకోర్టులో ప్రతివాదులకు అనుకూలంగానే వచ్చిందని, ఇంకా అదనంగా వివరాలు అందజేయడానికి ఏముంటుందని ప్రశ్నించారు. ప్రతిసారి వాయిదా కోరడం సరికాదన్నారు. అనంతరం రెండు వారాలు వాయిదా వేస్తామని ధర్మాసనం చెప్పగా స్పష్టమైన తేదీని ప్రకటించాలని రామకృష్ణారెడ్డి తరఫు న్యాయవాదులు కోరారు. ఈ సమయంలో చంద్రబాబు తరఫు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్రా జోక్యం చేసుకొని వేసవి సెలవుల అనంతరం కేసును విచారించాలని అభ్యర్థించారు. జూలైకు వాయిదా వేయడం అసలు సరికాదని మరోసారి ఆళ్ల తరఫు న్యాయవాదులు అభ్యంతరం తెలిపారు. తమ వాదనలు ఇప్పుడే వినాలని కోరారు. అనంతరం తదుపరి విచారణను జూలై 24న చేపడతామని ధర్మాసనం వాయిదా వేసింది.

చంద్రబాబు, రేవంత్ మరోసారి కుమ్మక్కు: ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

ఓటుకు కోట్లు కేసులో చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి కుమ్మక్కయ్యారని ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. విచారణను వాయిదా వేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరడం చూస్తేనే ఈ విషయం అర్థమవుతోందన్నారు. ఓటుకు కోట్లు కేసు విచారణ అనంతరం గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో చంద్రబాబు ఆదేశాల మేరకు నాడు టీడీపీలో ఉన్న రేవంత్‌రెడ్డి రూ.5 కోట్లకు బేరం కుదుర్చుకొని రూ.50 లక్షలు బయానాగా ఇచ్చిన విషయాన్ని దేశ ప్రజలందరూ స్పష్టంగా చూశారన్నారు. సెక్షన్ 39 సీఆర్‌పీసీ ప్రకారం అనుకోని ఘటన, ప్రమాదం జరిగినప్పుడు ఏ పౌరుడైనా పోలీసుస్టేషన్, మేజిస్ట్రేట్ దగ్గరకు వెళ్లొచ్చని.. దీని ఆధారంగానే తాను కోర్టును ఆశ్రయించానని తెలిపారు. 2017లో సుప్రీంకోర్టును ఆశ్రయించానని, తనకు అనుగుణంగా ఆదేశాలు వచ్చినా ఇప్పటివరకు అనేక సాకులతో చంద్రబాబు న్యాయవాదులు కేసును సాగదీస్తూ వచ్చారని ఆరోపించారు. ఈసారి తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాదులు వాయిదా కోరడం ఆశ్చర్యంగా ఉందన్నారు. తెలంగాణ న్యాయవాదులకు బాబు న్యాయవాదులు వత్తాసు పలకడం చూస్తుంటే చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కుమ్మక్కైనట్టు తెలుస్తోందన్నారు. జూలై 24 నుంచి వాదనలు ప్రారంభమవుతాయని, వారిద్దరూ తప్పించుకోలేరని తేల్చి చెప్పారు. ఈ కేసులో చంద్రబాబుకు శిక్ష తప్పదన్నారు.

సుజనా వ్యక్తిగత దివాలా ప్రక్రియకు ఎన్‌సీఎల్‌టీ అనుమతి

- స్లెండిడ్ మెటల్ ప్రొడక్ట్స్ రుణం కేసులో ఉత్తర్వులు
- ట్రిబ్యునల్ తీర్పుతో బీజేపీ నేతకు షాక్



సాక్షి, హైదరాబాద్: బీజేపీ నేత, మాజీ ఎంపీ, ఎన్డీఏ కూటమి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి సుజనా చౌదరి వ్యక్తిగత దివాలా ప్రక్రియకు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) హైదరాబాద్ బెంచ్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. దివాళా పరిష్కారకర్త (రెజల్యూషన్ ప్రొఫెషనల్)ను నియమిస్తూ.. ఈ ప్రక్రియ పూర్తయ్యేవరకు ఆయన ఆస్తుల క్రయవిక్రయాలను నిలిపివేసింది. దివాలా ప్రక్రియకు వెళ్లిన స్లెండిడ్ మెటల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఎస్‌బీఐలో రూ.500 కోట్లకు రుణం తీసుకుంది. దీనికి సుజనా చౌదరి వ్యక్తిగతంగా గ్యారెంటీ ఇచ్చారు. దీంతో సుజనా చౌదరి వ్యక్తిగత దివాలా ప్రక్రియ ప్రారంభించి, పరిష్కారాన్ని చేపట్టాలని ఎస్‌బీఐ 2021లో ఎన్‌సీఎల్‌టీలో పిటిషన్ దాఖలు చేసింది. ఆయన ఆస్తుల మదింపు చేపట్టి, వేలం ద్వారా ఎస్‌బీఐ రుణాలను చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. ఈ పిటిషన్‌పై ఎన్‌సీఎల్‌టీ జ్యుడిషియల్ సభ్యుడు రాజీవ్ భరద్వాజ్, టెక్నికల్ సభ్యుడు సంజయ్ పూరి బెంచ్ విచారణ జరిపి, తాజా ఉత్తర్వులు జారీ చేసింది. పిటిషనర్ తరఫున న్యాయవాది వీవీఎస్ఎన్ రాజు వాదనలు వినిపించారు. రుణదాతకు ఏదైనా కంపెనీ, వ్యక్తులు రుణాన్ని ఎగవేసినప్పుడు దానికి వ్యక్తిగతంగా గ్యారెంటీ ఉన్న వాళ్లు బాధ్యత వహించాలని చట్టం చెబుతోందన్నారు. గతంలో సుప్రీంకోర్టు కూడా ఈ విషయాన్ని పలు తీర్పుల సందర్భంగా చెప్పిందన్నారు. హామీదారుగా ఉన్న సుజనా చౌదరి తప్పకుండా బాధ్యత వహించేలా ఆదేశాలివ్వాలని కోరారు. సుజనా తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు పూర్తికావడం, మధ్యంతర పరిష్కార ప్రక్రియ (ఐఆర్‌పీ) ఇచ్చిన నివేదికను పరిశీలించిన బెంచ్.. సుజనా వ్యక్తిగత దివాలా ప్రక్రియకు అనుమతించింది. దీంతో బీజేపీ నేతకు షాక్ తగిలినట్లయింది. దీని ప్రకారం దివాలా ప్రక్రియను ప్రారంభించేందుకు పరిష్కారకర్తను నియమిస్తారని, ఆయన సుజనా అప్పులు, ఆస్తులను పరిశీలించి, ఆయా రుణదాతలకు ఇవ్వాల్సిన నిష్పత్తి మేరకు పరిష్కారాన్ని సూచిస్తారని సమాచారం.

వడగాడ్పుల విజృంభణ

- నేడు, రేపు మరింత తీవ్రం
- అక్కడక్కడా తేలికపాటి వానలు



సాక్షి, విశాఖపట్నం: రాష్ట్రంలో ఉష్ణోగ్రతలతో పాటు వడగాడ్పులు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. సాధారణం కంటే 3–6 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఫలితంగా గురువారం రాష్ట్రంలో సగానికి పైగా జిల్లాల్లో వడగాడ్పులు, తీవ్ర వడగాడ్పులు వీచాయి. రానున్న రెండు రోజులు ఉష్ణోగ్రతలు, వడగాడ్పులు మరింత తీవ్రం కానున్నాయి. అదే సమయంలో ద్రోణి ప్రభావంతో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయి. కాగా.. గురువారం అత్యధికంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎర్రంపేట, పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడల్లో 45.8 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. నందవరం (నంద్యాల)లో 45.6, జామి (విజయనగరం)లో 45.5, కొవిలం (శ్రీకాకుళం), కొంగలవీడు (వైఎస్సార్)ల్లో 45.4, రేణిగుంటలో, దరిమడుగు (ప్రకాశం)లో 45.3, ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు 16 జిల్లాల్లో నమోదైనట్టు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. గురువారం 84 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 120 మండలాల్లో వడగాడ్పులు వీచాయి. శుక్రవారం 91 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 245 మండలాల్లో వడగాడ్పులు వీయనున్నాయి. శనివారం 39 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 215 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశాలున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.

ద్రోణి ప్రభావంతో తేలికపాటి వానలు

గల్ఫ్ ఆఫ్ మన్నార్ నుంచి దక్షిణ తెలంగాణ వరకు వ్యాపించి ఉన్న ద్రోణి గురువారం కొమరిన్ ప్రాంతం నుంచి దక్షిణ తెలంగాణ, అంతర్గత తమిళనాడు, రాయలసీమ మీదుగా కొనసాగుతోంది. ఫలితంగా శుక్ర, శనివారాలు కోస్తాంధ్ర, రాయలసీమల్లో ఒకట్రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. అదే సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు అక్కడక్కడా పిడుగులకు ఆస్కారం ఉందని, గంటకు 30–40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది.



ప్రధాన నగరాలు, పట్టణాల్లో గురువారం నమోదైన ఉష్ణోగ్రతలు

నగరం/పట్టణం	గరిష్ఠం	కనిష్ఠం
రెంటచింతల	44.7	27.4
కర్నూలు	44.0	32.0
కడప	43.2	24.4
విజయవాడ	43.0	28.0
గుంటూరు	42.0	28.0
మార్కాపురం	42.0	27.0
ఏలూరు	42.0	26.0
రాజమహేంద్రవరం	42.0	26.0
తిరుపతి	42.0	25.0
విజయనగరం	41.0	35.0
నెల్లూరు	41.1	27.6
విశాఖపట్నం	38.0	27.2

వెంకట్రామిరెడ్డి సస్పెన్షన్

వైఎస్సార్‌సీపీకి ప్రచారం చేశారని చర్యలకు కలెక్టర్ సిఫార్సు

సాక్షి, అమరావతి: ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించడంతో పాటు సర్వీసు నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర సచివాలయ అసోసియేషన్ అధ్యక్షుడు కె. వెంకట్రామిరెడ్డి వైఎస్సార్‌సీపీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారనే కారణంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేసింది. సెక్షన్ ఆఫీసరైన వెంకట్రామిరెడ్డి ప్రస్తుతం పంచాయతీరాజ్ శాఖలో ఇన్‌చార్జి అసిస్టెంట్ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఈయన వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ప్రచారం నిర్వహించారని టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. పచ్చ మీడియా వార్తలు ప్రచురించింది. వీటి ఆధారంగా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించారు. ఎన్నికల కోడ్, సర్వీసు రూల్స్‌ను ఉల్లంఘించినందున సస్పెండ్ చేయాలని సిఫారసు చేశారు. దీంతో ఆయన్ను సస్పెండ్ చేస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు.

ఈడీ కేసు పెండింగ్‌లో ఉంది: ఎన్నికల అఫిడవిట్‌లో సుజనా

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): మనీలాండరింగ్ చట్టం కింద డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈడీ) నమోదు చేసిన కేసు పెండింగ్‌లో ఉందని బీజేపీ నేత యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) ఎన్నికల అఫిడవిట్‌లో తెలిపారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అసెంబ్లీ కూటమి అభ్యర్థిగా ఆయన గురువారం నామినేషన్ దాఖలు చేశారు. అఫిడవిట్‌లో తనపై ఉన్న కేసుల వివరాలు వెల్లడించారు. మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ నమోదు చేసిన కేసు చెన్నై కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. అలాగే పార్టీ ఎన్నికల ప్రచారంలో నిబంధనల ఉల్లంఘనలపై విజయవాడ భవానీపురం పీఎస్‌లో రెండు, నెల్లూరు జిల్లా కావలి పీఎస్‌లో ఒక కేసు నమోదైనట్లు పేర్కొన్నారు.

నరసాపురం కూటమి ఎంపీ అభ్యర్థిని నేనే..

బీఫామ్ అందుకున్న బీజేపీ నేత భూపతిరాజు శ్రీనివాసవర్మ

భీమవరం: తన పోటీపై అనేక ఊహాగానాలు సాగాయని, వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ బీజేపీ అధిష్టానం తనకు బీఫామ్ ఇచ్చిందని పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం కూటమి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు. గురువారం భీమవరంలోని బీజేపీ ఎన్నికల కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాకా వెంకట సత్యనారాయణ, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు చేతుల మీదుగా ఆయన బీఫామ్ అందుకున్నారు. నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో తనకు వెనుకబడిన వర్గాల మద్దతు సంపూర్ణంగా ఉందని, కేవలం కుల ఓట్లతో కాకుండా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారానే ఓట్లు సంపాదించుకోగలనని ఆయన చెప్పారు.

అత్యుత్తమ బోధన అందించాలి

టీచర్లకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ సూచన

సాక్షి, అమరావతి: వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉపాధ్యాయులు మరింత మెరుగైన బోధన అందించేందుకు వీలుగా వేసవి సెలవుల్లో ప్రత్యేక దృష్టి సారించాలని పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ గురువారం ఓ ప్రకటనలో సూచించారు. ఈనెల 23తో ప్రస్తుత విద్యా సంవత్సరం ముగుస్తుందని, జూన్ 12 నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు. ఈ మధ్య 47 రోజుల సమయాన్ని విద్యా బోధనలో అత్యున్నత మెలకువలను సాధించేందుకు వినియోగించాలని సూచించారు. ప్రముఖ విద్యావేత్త డౌగ్ లెమోవ్ రాసిన 'టీచ్ లైక్ ఏ చాంపియన్' పుస్తకం (పుస్తకాం కోసం లింక్‌లో https://teachlikeachampion.org/resources/grab-and-go/) ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు చదవాలని కోరారు. తద్వారా ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రాచుర్యం పొందిన దాదాపు 49 బోధనా పద్ధతులు నేర్చుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. తద్వారా ప్రభావవంతమైన ఉపాధ్యాయులుగా తమను తాము మార్చుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే అవకాశం ఉంటుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.

సాక్షి 2024

శుక్రవారం
ఏప్రిల్, 19



జైత్రయాత్ర



గుసగుస

బాబోయ్.. అబ్బోయ్..



శ్రీకాకుళం టీడీపీలో బాబాయ్(అచ్చెన్నాయుడు), అబ్బాయ్(రామ్మోహన్‌నాయుడు) రాజకీయాలకు ఇద్దరు సీనియర్లు(గుండ అప్పలసూర్యనారాయణ, కలమట వెంకటరమణ) బలయ్యారు. పూర్తిగా పార్టీకే దూరమయ్యారు. దండిగా డబ్బులిచ్చే మామిడి గోవిందరావు కోసం పాతపట్నంలో కలమటను, భవిష్యత్తులో తన(అచ్చెన్న) కొడుకు కృష్ణమోహన్ కోసం శిష్యుడు గొండు శంకర్‌ను శ్రీకాకుళంలో రంగంలోకి దించి గుండ దంపతుల్ని పక్కనెట్టారు. వీరిద్దరూ రానున్న ఎన్నికల్లో ఎలాగూ గెలవలేరని, దీంతో జిల్లా పార్టీని గంపగుత్తగా బాబాయ్, అబ్బాయే ఏలాలనుకుంటున్నారని శ్రేణుల గుసగుసలు.

చెల్లబోనివ్వ..



విశాఖ దక్షిణం నుంచి కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న చెన్నుబోయిన వంశీకృష్ణకు కూటమి పార్టీ టీడీపీకి చెందిన సీతంరాజు సుధాకర్ రూపంలో ఓటమి వెంటాడుతోందట. చాన్నాళ్ల నుంచి సీతంరాజు దక్షిణ సీటు కోసం ఆశపడుతున్నారు. వైఎస్సార్‌సీపీలో అవకాశం లేకపోవడంతో టీడీపీకి జంప్ చేశారు. ప్రస్తుతం దక్షిణంలో టీడీపీకి సరైన అభ్యర్థే లేరు. దీంతో వంశీకృష్ణకు వెన్నుపోటు పొడిస్తే, వచ్చే ఎన్నికల్లో టీడీపీకి అంతా తానే అవుతానని సీతంరాజు నమ్మకం. టీడీపీ తనకు ఉత్తర నియోజకవర్గ బాధ్యతలు అప్పగించినా, దక్షిణంపైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. దీంతో చెన్నుబోయిన ఈసారీ చెల్లబోయేది లేదని సమాచారం.

వరుసగా మూడో'సారీ'!



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటయ్యాక ఓటర్లు వరుసగా ఏ అభ్యర్థినీ మూడోసారి గెలిపించలేదు. ఇది పాలకొల్లు ఓటరు సెంటిమెంట్. 1955, 1962లో జరిగిన ఎన్నికల్లో అద్దేపల్లి సత్యనారాయణమూర్తిని గెలిపించారు. తర్వాత చేగొండి హరిరామజోగయ్య 1972, 89లో గెలిచారు. 1978, 83, 85 ఎన్నికల్లో ఆయన బరిలో నిలవలేదు. దీంతో వరుసగా పోటీ చేసిన రెండు పర్యాయాలూ గెలిచినట్లయింది. 1983, 85లో అల్లు వెంకటసత్యనారాయణ గెలిచారు. 1989లో మూడోసారి పోటీ చేసినా ఓటర్లు సారీ చెప్పేశారు. తర్వాత మళ్లీ 1994, 1999లో అల్లు బరిలో నిలిచి, గెలిచారు. ప్రస్తుత ఎమ్మెల్యే నిమ్మలకు కూడా ఈ సెంటిమెంట్ గుబులు పట్టుకుంది.


'ఉండి'న్!

టీడీపీలో సీట్ల పంచాయితీ కొలిక్కి రావట్లేదు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి అసెంబ్లీ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే మంతెన రామరాజుకు తొలి జాబితాలో సీటు దక్కింది. అయితే గతంలో తాను త్యాగం చేసిన ఆ స్థానాన్ని ఈసారి తనకే ఇవ్వాలని శివరామరాజు పట్టుబట్టినా చంద్రబాబు పట్టించుకోలేదు. దీంతో ఆగ్రహించిన ఆయన రెబల్‌గా బరిలో ఉంటానంటూ ప్రచారం చేసుకుంటున్నా రు. మరోవైపు నరసాపురం ఎంపీ స్థానాన్ని ఆశించి భంగపడ్డ రఘురామకృష్ణరాజును ఉండి అసెంబ్లీ నుంచి బరిలో నిలుపుతారన్న వార్తలింకా నడుస్తున్నాయి. ఈ పరిణామాలన్నింటినీ గమనిస్తున్న నియోజకవర్గ ప్రజలు మాత్రం వెన్నుపోటు పార్టీకి ఓటు పోటు తప్పదంటున్నారు.

'గత 58 నెలల మీ బిడ్డ పాలనలో మీ ఇంటికి మంచి జరిగి ఉంటేనే ఓటు వేసి ఆశీర్వదించండి'.
-బస్సు యాత్రలో ప్రజలకు విన్నవిస్తున్న సీఎం వైఎస్ జగన్

'నన్ను కాదు.. ఎన్‌డీఏను చూసి కూటమికి ఓటు వేయండి. కూటమిలో భాగస్వామికాని వైఎస్సార్‌సీపీకి రెండోసారి అవకాశం ఇవ్వడంలో అర్థం లేదు'.
-ప్రజాగళం సభల్లో ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు

నన్ను చూడొద్దు.. ఎన్‌డీఏను చూడండి



సాక్షి, అమరావతి: ప్రజాగళం సభల్లో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ప్రజలకు చేస్తున్న విజ్ఞప్తిని పరిశీలిస్తే.. రాష్ట్రంలో 2014–19 మధ్య అధికారంలో ఉన్నప్పుడు ఆయన ప్రజలకు చేసిందేమీ లేదని అంగీకరించినట్లు స్పష్టమవుతోంది. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో పది శాతం కూడా అమలు చేయకుండా ప్రజలను వంచించారు. ఇటు ప్రజలకు.. అటు రాష్ట్రానికి చేసిన మంచేమీ లేకపోవడంతో తన పరిపాలనను చూసి ఓటు వేయాలని అడిగే నైతికతను చంద్రబాబు కోల్పోయారు. అందుకే తన పరిపాలనను చూసి కాకుండా, ఎన్‌డీఏకు ఓటు వేయాలని చంద్రబాబు కోరుతుండటం చర్చనీయాంశమైంది. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి 1995లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. మద్య నిషేధానికి మంగళం పాడి, రూ.2కే కిలో బియ్యాన్ని రూ.5.50కు పెంచేసి అప్పట్లో మోసం చేశారు. మొన్నటికి మొన్న.. విభజన నేపథ్యంలో 2014 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో జట్టు కట్టిన చంద్రబాబు.. 650కి పైగా హామీలిచ్చి కేవలం ఐదు లక్షల ఓట్ల తేడాతో అధికారంలోకి వచ్చారు. చంద్రబాబు నేతృత్వంలో 2014 జూన్ 8న కొలువుదీరిన సర్కార్ మాటలతో మాయ చేస్తూ పాలన సాగించింది. చంద్రబాబు, మోదీ, పవన్ కల్యాణ్ ఫొటోలతో, చంద్రబాబు సంతకం చేసి మరీ ఇంటింటికీ లేఖలు పంపి ఇచ్చిన ప్రధాన హామీల్లో రూ.87,612 కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేయకుండా వంచించారు. రూ.14,205 కోట్ల డ్వాక్రా రుణాలు మాఫీ చేయకుండా అక్క చెల్లెమ్మలను బాబు దగా చేశారు. ఇంటికో ఉద్యోగం లేదా నిరుద్యోగ భృతిగా నెలకు రూ.2 వేలు చొప్పున ఇస్తామని నమ్మబలికి యువతను మోసగించారు. ఆడపిల్ల పుడితే

- మిగతా IVలో

ప్రజాగళం సభల్లో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు వేడుకోలు

- తద్వారా తాను అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రానికి, ప్రజలకు చేసిందేమీ లేదని ఒప్పుకోలు
- ఇచ్చిన 650 హామీల్లో 10% కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన బాబు
- చేసిన మంచేమీ లేక ప్రజలను ఓటు వేయాలని అడిగే నైతికత కోల్పోయిన వైనం
- సూపర్ సిక్స్ పేరుతో ప్రకటించిన మినీ మేనిఫెస్టోను పట్టించుకోని జనం
- అందుకే తన పాలనను చూసి కాకుండా.. ఎన్‌డీఏకు మద్దతు ఇవ్వాలని పిలుపు
- ఎన్‌డీఏలో భాగస్వామికాని వైఎస్సార్‌సీపీకి రెండోసారి అవకాశం ఇవ్వొద్దని ప్రచారం
- కమీషన్ల కక్కుర్తితో పోలవరం కోసం ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టింది ఈయనే
- ప్రత్యేక హోదా కంటే ప్రత్యేక ప్యాకేజీతోనే అధిక ప్రయోజనమంటూ అప్పట్లో సమర్థన
- విషయం లేకే బాబు ఎన్‌డీఏ పేరుతో విన్యాసాలు చేస్తున్నారంటోన్న రాజకీయ విశ్లేషకులు
- 58 నెలల్లో సంక్షేమాభివృద్ధి పథకాల ద్వారా చేసిన మంచిని వివరిస్తున్న సీఎం జగన్
- 2014లో అధికారంలోకి వచ్చాక బాబు చేసిన మోసాన్ని ఎండగడుతున్న ముఖ్యమంత్రి

మీ ఇంట్లో మంచి జరిగిందా.. లేదా?

మంచి జరిగి ఉంటేనే నాకు ఓటు వేయండి: సీఎం జగన్

ఎన్నికల తొలి విడత ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగన్ మేమంతా సిద్ధం పేరుతో చేపట్టిన బస్సు యాత్రలో భాగంగా నిర్వహిస్తున్న బహిరంగ సభల్లో గత 58 నెలల పాలనలో సంక్షేమాభివృద్ధి పథకాలు.. సుపరిపాలన వల్ల చేసిన మంచిని వివరిస్తున్నారు. సంస్కరణలతో విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో అగ్రభాగాన నిలపడం గురించి స్పష్టీకరిస్తున్నారు. 2014 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో జట్టుకట్టి అధికారంలోకి వచ్చాక చంద్రబాబు చేసిన మోసాలు, అరాచకాలను ఎండగడుతున్నారు. 2019 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో వేరుపడిన చంద్రబాబు.. ఇప్పుడు మళ్లీ వాటితో కలిసి మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. మీ బిడ్డ పాలనలో మీ ఇంటికి మంచి జరిగి ఉంటేనే ఓటు వేసి ఆశీర్వదించాలని వినమ్రంగా కోరుతున్న సీఎం జగన్‌కు జనం అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారు.

భూ'దండు' పాళ్యం బ్యాచ్-5

అమరావతి కలిపింది ఇద్దరినీ..

ఏపీలో చంద్రబాబు.. సింగపూర్‌లో ఈశ్వరన్ అమరావతి భూదోపిడీలో ఈ ఇద్దరూ భాగస్వాములు

స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు అరెస్ట్... మరో 5 కేసుల్లో చార్జిషీట్లు	సింగపూర్‌లో అవినీతి కేసులో అడ్డంగా దొరికిన ఈశ్వరన్
రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో **52** రోజులు రిమాండ్ ఖైదీగా..	**27** తీవ్ర అభియోగాలతో ఈశ్వరన్‌పై చార్జిషీట్లు



సాక్షి, అమరావతి

ప్రపంచంలో అవినీతి రహిత దేశాల్లో సింగపూర్‌ది ఐదో స్థానం.. అలాంటి దేశానికి మంత్రిగా ఉండి భారీ అవినీతికి బరితెగించి సింగపూర్ ప్రతిష్టకు మాయని మచ్చ తీసుకొచ్చిన అమాత్యుడు ఈశ్వరన్.. అతనికి మన అమరావతి రింగ్ మాస్టర్ బినామీ బాబు జతకలిశారు. ఇంకేముంది రాజధాని పేరుతో ప్రజలకు గ్రాఫిక్స్ చూపించి అందినంత దోచేశారు. తోడుదొంగలు ఇద్దరూ కలిసి అమరావతిలో స్టార్టప్ ఏరియా అంటూ ఏకంగా 1,400 ఎకరాలను కొల్లగొట్టేందుకు పన్నాగం పన్నారు. పాపం పండి ఇద్దరి బాగోతం బట్టబయలైంది. స్కిల్ స్కామ్ కేసులో 'రాజధాని ఫైల్స్' సూత్రధారి చంద్రబాబు, సింగపూర్‌లో అవినీతి అభియోగాలతో ఈశ్వరన్ అరెస్టయ్యారు. వీరిద్దరి అవినీతి లింకులు కలిసింది మాత్రం అమరావతిలోనే..

అవినీతి 'ఆట'లో ఈశ్వరన్ వాటా..

సింగపూర్‌లో భారీ ఎత్తున అవినీతికి బరితెగించిన ఆ దేశ మంత్రి ఈశ్వరన్ ఆట కట్టింది. ఫార్ములా వన్ రేసింగ్ కాంట్రాక్టులో ఈశ్వరన్ అక్రమాలకు పాల్పడ్డారని సింగపూర్ అవినీతి నిరోధక విభాగం కరప్ట్ ప్రాక్టీసెస్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో'(సీపీఐబీ) నిగ్గు తేల్చింది. ఈ కేసులో నేరం రుజువైతే కనీసం ఏడేళ్ల శిక్ష పడవచ్చు. సింగపూర్‌కు ఫార్ములా వన్ కార్ రేసింగ్ ముసుగులో ఆయన ముడుపులు స్వీకరించారని ఆ దేశ అవినీతి నిరోధక విభాగం నిగ్గు తేల్చింది. సింగపూర్ గ్రాండ్ ప్రిక్స్, సింగపూర్ పర్యాటక విభాగం మధ్య కాంట్రాక్టు రూపంలో ఆయన ముడుపులు తీసుకున్నారు. సింగపూర్ గ్రాండ్ ప్రిక్స్ రేసింగ్, ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, మ్యూజికల్ షోస్, బ్రిటన్‌లో హ్యారీపోటర్ షోలకు భారీ సంఖ్యలో టికెట్లు యథేచ్ఛగా విక్రయించారని వెల్లడైంది. సింగపూర్ గ్రాండ్ ప్రిక్స్ నిర్వాహకుడు ఓంగ్ బెంగ్ సంగ్‌తోపాటు ఈశ్వరన్‌ను గతేడాది జూలై 12న సీపీఐబీ అధికారులు అరెస్ట్ చేశారు. అప్పుడే ఆయన తన పదవికి రాజీనామా చేశారు. సీపీఐబీ పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ఈశ్వరన్ అవినీతిని నిగ్గు తేలుస్తూ 27 అభియోగాలతో చార్జ్‌షీట్లు దాఖలు చేసింది. మంత్రి హోదాలో భారీ ముడుపులు తీసుకున్నట్లు 24 అభియోగాలు, అవినీతికి కేంద్ర

- మిగతా IIIలో

బాబుతో కలిసి అభూతసిలో

కృష్ణా నదీ తీరాన స్టార్టప్ కేంద్రం అంటూ రూ.66 వేల కోట్ల పన్నాగాన్ని చంద్రబాబు, ఈశ్వరన్ రక్తి కట్టించారు. అమరావతి ప్రాంతంలో అతి పెద్ద వాణిజ్య కేంద్రంగా 1,691 ఎకరాల్లో స్టార్టప్ ఏరియాను అభివృద్ధి చేయాలని బాబు ప్రభుత్వం నిర్ణయించింది. అక్కడ ప్రభుత్వ ఖర్చుతో మౌలిక సదుపాయాలు కల్పించి వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చేశాక దానిని బినామీల పేరిట హస్తగతం చేసుకోవాలని కుట్ర పన్నారు. ఇందులో సింగపూర్‌కు చెందిన అసెండాస్ కంపెనీని తెరపైకి తెచ్చారు. సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందమని నమ్మించి, తనకు సన్నిహితుడైన అప్పటి సింగపూర్ మంత్రి ఈశ్వరన్ ఓ ప్రైవేటు కంపెనీ అసెండాస్‌ను తెరపైకి తెచ్చారు. స్విస్ చాలెంజ్ విధానంలో ప్రాజెక్టుల ఖరారును గతంలో సుప్రీంకోర్టు తప్పుపట్టినా.. స్టార్టప్ ఏరియా ప్రాజెక్ట్‌ను తన బినామీ కంపెనీకి కట్టబెట్టేందుకే స్విస్ చాలెంజ్ విధానాన్ని చంద్రబాబు అనుసరించారు. గ్లోబల్ టెండర్లు లేకుండానే ఏకపక్షంగా ప్రాజెక్టును సింగపూర్ కన్సార్షియానికి అప్పగించారు. ఆ 1,691 ఎకరాల్లోని 371 ఎకరాల్లో ప్రభుత్వం రూ.5,500 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తుంది. సింగపూర్ కన్సార్షియం అసెండాస్‌కు ప్రభుత్వం 250 ఎకరాలను ఉచితంగా ఇస్తుంది. మిగిలిన 1,070 ఎకరాలను ప్లాట్లుగా విభజించి వేలం ద్వారా విక్రయిస్తారు. ఎకరా కనీస ధర రూ.4 కోట్లుగా నిర్ణయించారు. 1,070 ఎకరాల విలువ రూ.4,280 కోట్లుగా లెక్కతేల్చారు. నిధులు సమకూర్చే రాష్ట్ర ప్రభుత్వానికి అందులో 42 శాతం వాటా, కేవలం పర్యవేక్షించే సింగపూర్ కంపెనీకి 58 శాతం వాటా దక్కేలా ఒప్పందం చేసుకున్నారు.

చదువులు నాడు-నేడు.. 1



ఆనందాల ఏలుబడి

44,617 ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పులు

సర్కారు బడి అంటే పెచ్చులూడిన శ్లాబులు, నేల మీద చదువులు.. చదువు'కొనే'ందుకు స్తోమత లేని పేదవారు చదివే స్కూళ్లు..

యూనిఫాంలు, బ్యాగులు, నోటు పుస్తకాలు, షూలు, గ్రీన్‌బోర్డులు, రంగురంగుల బెంచీలు ఇవన్నీ వారికి అందని ద్రాక్ష..

పేదోడి పిల్లల కలల ప్రపంచానికి దూరంగా చెట్ల కింద చదువులు..

జగనన్న రాకతో ఇప్పుడు సర్కారు చదువులు మారాయి..

రంగులతో కళకళలాడే స్కూళ్లు, కార్పొరేటు పాఠశాలలకు దీటుగా సకల సౌకర్యాలు..

అంతర్జాతీయ స్థాయిలో మన పిల్లలు రాణించేలా ప్రాథమిక స్థాయి నుంచే ఇంగ్లిష్ మీడియం పాఠశాలలు, ఐబీ సిలబస్..

ఆ స్కూళ్లలో చదువుకుని ఐక్యరాజ్య సమితిలో ప్రసంగించేలా రాణింపు..

నాణ్యమైన చదువు, పౌష్టికాహారం, చదువుకు అవసరమయ్యే ఇతర అవసరాలు తీరుస్తూ ఈ ఐదేళ్లలో జగన్ సర్కారు ప్రాథమిక విద్యలో ఆవిష్కరించిన అద్భుతం ఇది..

- టాయిలెట్ నుంచి కాంపౌండ్ వాల్ వరకు 11 రకాల వసతుల కల్పన
- జగనన్న విద్యా కానుకలో నోట్ బుక్స్ నుంచి బెల్టులు, బూట్లు
- ఒకటో తరగతి నుంచే ఇంగ్లిష్ మీడియం చదువులు, ఐబీ సిలబస్
- మూడో తరగతి నుంచే సబ్జెక్టు టీచర్‌తో బోధన
- డిజిటల్ బోధనకు 62 వేల స్క్రీన్లు, 45 వేల స్మార్ట్ టీవీలు
- అమ్మ ఒడితో రూ.25,809.5 కోట్లు తల్లుల ఖాతాల్లోకి..
- ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించే స్థాయికి మన చిన్నారులు
- దేశంలో అత్యుత్తమ విద్యా సంస్కరణలు అమలు చేసిన రాష్ట్రంగా గుర్తింపు



ప్రభుత్వ బడుల్లో కల్పించిన సదుపాయాలు

1. నిరంతరం నీటి సరఫరాతో మరుగుదొడ్లు
2. శుద్ధి చేసిన తాగునీరు
3. పూర్తి స్థాయి మరమ్మతులు
4. ఫ్యాన్లు, లైట్లతో విద్యుదీకరణ
5. విద్యార్థులు, సిబ్బందికి ఫర్నిచర్
6. గ్రీన్ చాక్‌బోర్డులు
7. భవనాలకు పెయింటింగ్
8. ఇంగ్లిష్ ల్యాబ్
9. కాంపౌండ్ వాల్; 10. కిచెన్ షెడ్
11. అదనపు తరగతి గదుల నిర్మాణం

వివరాలు IVలో

'నల్లబాలు.. నల్లతాచు లెక్క' అంటూ ఓ సినిమాలో డైలాగ్ ఉంటుంది. కానీ బాపట్ల జిల్లాకు చెందిన 'దేశం' ఎమ్మెల్యే నిజంగా 'నల్ల'తాచు లెక్క.. ఆయన దురాగతాలకు అంతేలేదు. నాసిరకం బయో మందులు విక్రయిస్తూ రైతులను వంచిస్తారు. ఎన్ఆర్ఐలు, గ్రానైట్ పరిశ్రమల నుంచి వసూలు చేసిన 'నల్లధనం'తో ఎన్నికల బరిలోకి దిగుతారు. ఓట్లు కొంటారు, దొంగ ఓట్లు వేయిస్తారు. ఎలాగైనా గెలిచి మళ్లీ ప్రజలను పీడించుకుతినడమే ఆయన నైజం. పేరుకే ఆయన 'శివుడు'. కానీ పనులన్నీ భస్మాసురుడిని తలపిస్తాయి.

ఆ ఎమ్మెల్యే నల్లతాచు

IVలో

శివ..శివా..



ఫ్లెక్సీ అభ్యర్థులు?

ఆ ఏడు స్థానాల్లో బిగ్ ఫైట్

తమిళనాట డీఎంకే, బీజేపీ హోరాహోరీ

- కోయంబత్తూర్లో అన్నామలైకి మొగ్గు
- తమిళిసై తదితరులకూ చాన్స్
- డీఎంకే నేత ఎ.రాజా ఎదురీత
- నీలగిరీస్ బరిలో వీరప్పన్ కుమార్తె

లోక్‌సభ సీట్లపరంగా దక్షిణాదిన అతి పెద్ద రాష్ట్రమైన తమిళనాడులో పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొత్తం 39 స్థానాలకూ శుక్రవారం తొలి దశలోనే ఎన్నికలు పూర్తవనున్నాయి. ఈ ద్రవిడనాడులో ఎప్పుడూ డీఎంకే, అన్నాడీఎంకే మధ్య ద్విముఖ పోటీయే రివాజు. ఈసారి అన్నాడీఎంకే బలహీనపడిపోగా దాని స్థానాన్ని క్రమంగా బీజేపీ చేజిక్కించుకుంటున్నట్టు కన్పిస్తోంది. డీఎంకేకు కమళదళం గట్టి పోటీ ఇస్తోందని పరిశీలకులు చెబుతున్నారు. సొంతంగా రికార్డు సంఖ్యలో స్థానాలు గెలిచినా ఆశ్చర్యం లేదంటున్నారు. అంతేగాక చాలా స్థానాల్లో డీఎంకే భాగ్యరేఖలను బీజేపీ మార్చేసేలా కన్పిస్తోందని సమాచారం. గత లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే, కాంగ్రెస్ కూటమి ఏకంగా 38 సీట్లు కైవసం చేసుకుంది. ఈ విడత వాటికి సీట్లు బాగా తగ్గుతాయని అంచనా. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై పాదయాత్రతో బీజేపీకి తమిళనాట సానుకూల వాతావరణం ఏర్పడినట్టు కనిపిస్తోంది. దీంతో బీజేపీ ఓటు బ్యాంక్ ఏకంగా రెండంకెలకు చేరుతుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు హాట్ సీట్లలో పోటీ మరింత రసవత్తరంగా మారింది...

– సాక్షి, నేషనల్ డెస్క్

కోయంబత్తూర్



• అన్నామలై

బీజేపీ గెలుపుపై గట్టిగా నమ్మకం పెట్టుకున్న స్థానాల్లో ఇదొకటి. అన్నామలై ఇక్కడ పోటీలో నిలిచారు. తాను గెలిస్తే నియోజకవర్గంలో ఐఐఎంతో పాటు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సీబీ) శాఖలను ఏర్పాటు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. దివంగత సీఎం కె.కామరాజ్ పేరిట 24 గంటలూ మొబైల్ ఆహారశాలలు అందుబాటులో ఉండేలా చూస్తామన్నది బీజేపీ హామీల్లో మరొకటి. ఇక్కడ 1999లో బీజేపీ తరఫున సి.పి.రాధాకృష్ణన్ విజయం సాధించారు. తర్వాత డీఎంకే మిత్రపక్షాలైన సీపీఐ, సీపీఎం గెలుస్తూ వస్తున్నాయి. 2014లో మాత్రం అన్నాడీఎంకే అభ్యర్థి పి.నాగరాజన్ నెగ్గారు. అయితే గత రెండు లోక్‌సభ ఎన్నికల్లోనూ బీజేపీ ఇక్కడ రెండో స్థానంలో ఉండటం విశేషం. ఈసారి మోదీ మేనియాకు అన్నామలై పాపులారిటీ తోడై బీజేపీ గెలుస్తుందన్న అంచనాలున్నాయి. డీఎంకే నుంచి పి.రాజ్‌కుమార్, అన్నాడీఎంకే నుంచి సింగై రామచంద్రన్ పోటీలో ఉన్నారు.

తూత్తుకుడి



• కనిమొళి

ఇక్కడ త్రిముఖ పోటీ నెలకొంది. డీఎంకే తరఫున సిట్టింగ్ ఎంపీ, దివంగత సీఎం కరుణానిధి కూతురు, సీఎం స్టాలిన్ సోదరి కనిమొళి మరోసారి బరిలోకి దిగారు. ఎన్డీఏ భాగస్వామి తమిళ మానిల కాంగ్రెస్ (మూపనార్) నుంచి విజయశీలన్, అన్నాడీఎంకే నుంచి ఆర్.శివస్వామి వేలుమణి బరిలో ఉన్నారు. కనిమొళి 2019లో వేలుమణిపై ఏకంగా 3.47 లక్షల మెజారిటీతో ఘనవిజయం సాధించడం విశేషం. అయితే వేలుమణి స్థానికంగా బాగా పట్టున్న నేత. పుత్తూర్ బోన్ అండ్ జాయింట్ సెంటర్ అధినేత. చారిత్రకంగా ఇక్కడి నుంచి డీఎంకే లేదంటే అన్నాడీఎంకే గెలుస్తూ వస్తున్నాయి. ఈసారి మాత్రం స్థానిక అంశాలను బాగా ప్రస్తావిస్తూ విజయశీలన్ ఓటర్లకు దగ్గర అవుతున్నారు. బీజేపీ దన్ను కూడా ఆయనకు బాగానే కలిసొస్తోంది. ఈసారి సౌత్ నుంచి బీజేపీ నుంచి పోటీ చేస్తున్న తమిళిసై సౌందరరాజన్ 2019 తూత్తుకుడిలో 2,15,934 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలవడం విశేషం!

చెన్నై సౌత్



• తమిళిసై సౌందరరాజన్

ఈ ఎన్నికల ముందు దాకా తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళిసై సౌందరరాజన్ హుటాహుటిన రాజీనామా చేసి చెన్నై సౌత్ నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగారు. బీజేపీ నేతగానే గాక డాక్టర్‌గా కూడా ఈ నియోజకవర్గానికి ఆమె చిరపరిచితులే. దీనికి తోడు ఇక్కడ బ్రాహ్మణ ఓటర్లు బాగా ఉండడం ఆమెకు మరింత కలిసొచ్చే అంశం. 2019లో ఇక్కడ డీఎంకే తరఫున తమిళాచి తంగపాండియన్ 2.62 లక్షల ఓట్ల మెజారిటీతో అన్నాడీఎంకే అభ్యర్థి జయవర్ధన్‌పై గెలిచారు. ఆమె మాజీ మంత్రి తంగపాండియన్ కుమార్తె కావడంతో తమ సంస్థాగత బలంతో మరోసారి గెలుపు తమదేనన్న ధీమాతో డీఎంకే ఉంది. ఇక్కడ కూడా త్రిముఖ పోటీ ఉంది.

నీలగిరీస్



• ఎ.రాజా

ఇది ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం. డీఎంకే నేత ఎ.రాజా ఇక్కడ బలమైన నేతగా ఉన్నారు. 2009, 2019 లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించారు. 2019లోనైతే ఏకంగా 5.47 లక్షల ఓట్లు (54.2 శాతం) సొంతం చేసుకున్నారు! అయితే యూపీఏ హయాంలో కేంద్ర మంత్రిగా 2జీ కుంభకోణం ఆరోపణల దెబ్బకు 2014 ఎన్నికల్లో ఇక్కడ ఆయన ఓటమి చవిచూశారు. గత రెండు ఎన్నికల్లో బీజేపీ ఇక్కడ పోటీ చేయలేదు. ఈ విడత కేంద్ర మత్స్య శాఖ మంత్రి ఎల్.మురుగన్‌ను బరిలో దింపింది. ఈ నియోజకవర్గంలో బడగాస్ సామాజికవర్గ ప్రాబల్యం ఎక్కువ. సనాతన ధర్మాన్ని హేళన చేస్తూ రాజా చేసిన వ్యాఖ్యలు వారిలో తీవ్ర ఆగ్రహం కలిగించాయి. దాంతో ఈసారి రాజా గెలుపు సులభం కాదన్నది విశ్లేషకుల అంచనా.

రామనాథపురం



• ఒ.పన్నీర్‌సెల్వం

ఏకంగా మూడుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా (రెండుసార్లు జయలలిత న్యాయ సమస్యల్లో చిక్కినప్పుడు, మూడోసారి ఆమె మరణానంతరం) పనిచేసిన ఒ.పన్నీర్‌సెల్వం రాజకీయ భవిష్యత్ ఇప్పుడు రామనాథపురం ఓటర్ల చేతిలో ఉంది. జయలలితకు అత్యంత విశ్వాసపాత్రుడైన ఆయనను అంతా ఓపీఎస్ అని పిలుచుకుంటారు. జయ మరణానంతరం అన్నాడీఎంకే ఆయన్ను బయటకు పంపేసింది. దాంతో ఓపీఎస్ ఈసారి బీజేపీ మద్దతుతో రామనాథపురం నుంచి పోటీలో ఉన్నారు. దీనికి తోడు ఇక్కడి కుల సమీకరణాలు కూడా ఓపీఎస్‌కు బాగా అనుకూలంగా ఉన్నాయి. సిట్టింగ్ ఎంపీ కె.నవాస్ ఖని (ఐయూఎంఎల్) ఓపీఎస్‌కు గట్టి పోటీ ఇస్తున్నారు. మత్స్యకారుల సమస్య ఇక్కడ ప్రధానాంశం. ఈ నేపథ్యంలో కచ్చతీవు దీవి అంశాన్ని బీజేపీ ఇటీవల ప్రముఖంగా ప్రస్తావిస్తుండడం ఓపీఎస్‌కు మరింత కలిసొస్తుందని భావిస్తున్నారు.

కృష్ణగిరి



• విద్యారాణి వీరప్పన్

ఒకప్పుడు మూడు రాష్ట్రాల పోలీసులను గజగజలాడించిన గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ పెద్ద కుమార్తె విద్యారాణి వీరప్పన్ బరిలో దిగడంతో ఇక్కడ పోటీ ఆసక్తికరంగా మారింది. వృత్తిరీత్యా ఆమె న్యాయవాది అయిన ఆమె నామ్ తమిళర్ కచ్చి (ఎన్‌టీకే) పార్టీ తరఫున తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. విద్యారాణి 2020లో బీజేపీలో చేరి పార్టీ యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్‌గా చేశారు. ఇక్కడ కాంగ్రెస్ నుంచి కె.గోపీనాథ్, అన్నాడీఎంకే నుంచి వి.జయప్రకాశ్, బీజేపీ నుంచి సి.నరసింహన్ పోటీలో ఉన్నారు. 2019లో కాంగ్రెస్ తరఫున ఎ.చెల్లకుమార్ ఘన విజయం సాధించారు. 1991 దాకా ఇక్కడ కాంగ్రెస్ హవాయే నడిచింది. తర్వాత ప్రధానంగా డీఎంకే, అన్నాడీఎంకే పోటీ ఉండేది. ఈ విడత కాంగ్రెస్ సిటింగ్ ఎంపీని మార్చడం, వీరప్పన్ కుమార్తె బరిలో ఉండటం పోటీపై ఆసక్తిని పెంచింది.

తేని



• టీటీవీ దినకరన్

జయలలిత తర్వాత అన్నాడీఎంకే సారథి కావాలన్న శశికళ కల కూడా నెరవేరకపోయినా ఆమె వారసుడైన టీటీవీ దినకరన్ తేని లోక్‌సభ స్థానం నుంచి బరిలో ఉన్నారు. ఆయన అమ్మ మక్కల్ మున్నేట్ర కజగం (ఏఎంఎంకే) పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆయనకు ఓపీఎస్ దన్నుంది. వీరిద్దరూ ఒకే కులానికి చెందినవారు. ఒకరి విజయానికి ఒకరు సంపూర్ణంగా సహకరించుకుంటున్నారు. వీరిద్దరికీ బీజేపీ మద్దతిస్తోంది. పైగా తేని సిట్టింగ్ ఎంపీ పి.రవీంద్రనాథ్ పన్నీర్‌సెల్వం కుమారుడే. తండ్రి ఆదేశాల మేరకు ఆయన కూడా దినకరన్ విజయానికి పూర్తిగా సహకరిస్తున్నారు. దీనికి తోడు ఓపీఎస్ స్వస్థలం తేని జిల్లాయే. దాంతో ఇక్కడ ఆయనకున్న పట్టు దినకరన్‌కు మరింత కలిసొస్తుందని భావిస్తున్నారు.

తెలుగుతేజం రమాదేవి...

- ఏకైక మహిళా సీఈసీ
- 16 రోజులే పదవీ బాధ్యతలు



సాక్షి, న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటిదాకా 25 మంది చీఫ్ ఎలక్షన్ కమిషనర్లుగా పనిచేశారు. వీరిలో ఒకే ఒక్క మహిళ ఉన్నారు! ఆమె తెలుగువారు కావడం విశేషం. ఆమే వి.ఎస్.రమాదేవి. అయితే ఆమె కేవలం 16 రోజులే ఆ పదవిలో కొనసాగారు. ఏలూరు జిల్లా చేబ్రోలుకు చెందిన రమాదేవి సివిల్ సర్వెంట్‌గా కేంద్రంలో పలు శాఖల్లో పని చేసి సత్తా చాటారు. కేంద్ర న్యాయ శాఖ స్పెషల్ సెక్రటరీగా, లా కమిషన్ మెంబర్ సెక్రటరీగా, రాజ్యసభ సెక్రటరీ జనరల్‌గా పలు హోదాల్లో పని చేశారు. అనంతరం 1990 నవంబర్ 26న 9వ సీఈసీగా బాధ్యతలు చేపట్టారు. 16 రోజుల అనంతరం డిసెంబర్ 11న రిటైరయ్యారు. ఆమెకు ముందు గానీ, తర్వాత గానీ మరో మహిళ సీఈసీ కాలేదు. అలా ఏకైక మహిళా సీఈసీగా రమాదేవి రికార్డు నెలకొల్పారు. పదవీ విరమణ తర్వాత ఆమె హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక గవర్నర్‌గా చేశారు. కర్ణాటకకు తొలి మహిళా గవర్నర్ కూడా రికార్డు నెలకొల్పారు.

- కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా అత్యధిక కాలం పదవిలో ఉన్న రికార్డు రెండో సీఈసీ కె.వి.కె.సుందరానిది. ఆయన 8 ఏళ్ల 284 రోజులు పదవిలో కొనసాగారు.
- ఆ తర్వాతి స్థానంలో తొలి సీఈసీ సుకుమార్ సేన్ ఉన్నారు. ఆయన 8 ఏళ్ల 273 రోజులు పదవిలో ఉన్నారు.

ఎన్నికలు ఎందుకింత హాటు?



గురువారం మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో మండే ఎండలకు తాళలేక పోలింగ్ సామగ్రిని తలపై పెట్టుకుని వెళ్తున్న పోలింగ్ సిబ్బంది.

2004 నుంచి మండుటెండల్లోనే ఎన్నికలు

- వాజ్‌పేయి సర్కారు ముందస్తుకు వెళ్లడం వల్లే!
- తొలి సార్వత్రిక ఎన్నికలు అక్టోబర్–ఫిబ్రవరిల్లో
- 1989 దాకా జనవరి–మార్చిలోపే పోలింగ్

లోక్‌సభ ఎన్నికలు జరిగిన తీరు...

ఏడాది	పోలింగ్ తేదీలు
1951-52	అక్టోబర్ 25 - ఫిబ్రవరి 21
1957	ఫిబ్రవరి 24 - మార్చి 14
1962	ఫిబ్రవరి 19-25
1967	ఫిబ్రవరి 17-21
1971	మార్చి 1-10
1977	మార్చి 16-20
1980	జనవరి 3-6
1984	డిసెంబర్ 24-28
1989	నవంబర్ 22-26
1991	మే 20 - జూన్ 15
1996	ఏప్రిల్ 27 - మే 7
1998	ఫిబ్రవరి 16-28
1999	సెప్టెంబర్ 5 - అక్టోబర్ 3
2004	ఏప్రిల్ 20 - మే 10
2009	ఏప్రిల్ 16 - మే 13
2014	ఏప్రిల్ 7 - మే 12
2019	ఏప్రిల్ 11 - మే 19
2024	ఏప్రిల్ 19 - జూన్ 1

ఎండలు బాబోయ్ ఎండలు... ఏప్రిల్లోనే భానుడు బెంబేలెత్తిస్తున్నాడు. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటేశాయి. ఇక మే నెల మొదలైతే నిప్పుల కొలిమే! ఎన్నికల సిబ్బందితో పాటు దాదాపు 100 కోట్ల మంది ఓటర్లకు ఈసారి వేసవి సెగ మామూలుగా తగలడం లేదు. ఎన్నికలు ఇలా దంచికొడుతున్న ఎండల్లో జరగడానికి కారణం నూటికి నూరుపాళ్లు రాజకీయాలే. అవును! తొలి లోక్‌సభ ఎన్నికలు అక్టోబర్ నుంచి ఫిబ్రవరి దాకా చలికాలంలోనే జరిగాయి. 2004లో జరిగిన ముందస్తు ఎన్నికల పుణ్యమా అని 20 ఏళ్లగా ఇదుగో, ఇలా మండే ఎండల్లో జరుగుతున్నాయి.

అక్టోబర్ టు అక్టోబర్...

స్వతంత్ర భారతదేశంలో తొలిసారిగా 1951–52లో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. అక్టోబర్ నుంచి ఫిబ్రవరి దాకా ఈ ప్రక్రియ సుదీర్ఘంగా నడిచింది. నెహ్రూ ప్రధానిగా తొలి లోక్‌సభ 1952 ఏప్రిల్ 17 నుంచి 1957 ఏప్రిల్ దాకా కొనసాగింది. అక్కణ్నుంచి 1980 దాకా లోక్‌సభ ఎన్నికలు జనవరి, ఫిబ్రవరి, లేదంటే మార్చిలోనే జరిగాయి. 1984లో ఇందిర హత్యానంతరం ప్రధాని అయిన రాజీవ్ గాంధీ లోక్‌సభను రద్దు చేయడంతో డిసెంబర్‌లో ముందస్తు ఎన్నికలు జరిగాయి. 1989లో సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో జరిగాయి. సంకీర్ణ ప్రభుత్వాలు సరిగా నడవక చివరికి రెండేళ్లకే లోక్‌సభ రద్దయింది. దాంతో 1991 మే, జూన్ నెలల్లో ఎన్నికలు జరిగాయి. ఎండాకాలంలో జరిగిన తొలి ఎలక్షన్లు అవే. 1996లోనూ ఏప్రిల్, మే నెలల్లో ఎండల్లోనే ఎన్నికలు జరిగాయి. రెండేళ్లకే లోక్‌సభ రద్దవడంతో 1998 ఫిబ్రవరిలో ఎన్నికలు జరిగాయి. వాజ్‌పేయి సర్కారు 13 నెలలకే కుప్పకూలి 1999లో ఎన్నికలు సెప్టెంబర్, అక్టోబర్ మధ్య జరిగాయి.

ఇప్పుడు మనందరినీ ఠారెత్తిస్తున్న ఎండాకాలపు ఎన్నికలకు 2004లో వాజ్‌పేయి ప్రభుత్వం ముందస్తు ఎన్నికలకు వెళ్లడమే కారణం. బీజేపీ ఆర్నెల్ల ముందే లోక్‌సభను రద్దు చేసి ఏప్రిల్, మే నెలల్లో మండే ఎండల్లో ఎన్నికలకు వెళ్లింది. అలా ఎనిమిదేళ్ల విరామం తర్వాత మళ్లీ మండుటెండల్లో మొదలైన సార్వత్రిక ఎన్నికల సీజన్ ఇప్పటికీ కొనసాగుతోంది. తర్వాత 2009, 2014, 2019లోనూ ఎండా కాలంలోనే ఎన్నికలు జరిగాయి. ఇలా రెండు దశాబ్దాలుగా ఏప్రిల్–జూన్ ఎన్నికల 'వేడి' కొనసాగుతూ వస్తోంది.

– సాక్షి, నేషనల్ డెస్క్

వాజ్‌పేయికి ఇష్టమే లేదు...!

వాస్తవానికి 2004లో మండుటెండల్లో ముందస్తు ఎన్నికలకు వెళ్లడం వాజ్‌పేయికి ససేమిరా ఇష్టం లేదట. అయితే మూడు హిందీ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం, వాజ్‌పేయి నాయకత్వంపై ప్రజాదరణ, 'ఫీల్ గుడ్ ఫ్యాక్టర్'ను సొమ్ము చేసుకోవాలని బీజేపీ అధ్యక్షుడు వెంకయ్య నాయుడు, ఉప ప్రధాని అద్వానీ భావించారట. ''ఇండియా షైనింగ్ ప్రచారానికి తగ్గట్టుగా క్షేత్రస్థాయిలో ప్రజల్లో పెద్దగా స్పందన లేదని, ఎన్నికల్లో ఓడిపోబోతున్నామని వాజ్‌పేయి ముందే పసిగట్టారు. నాతో ఈ విషయం స్వయంగా చెప్పారు'' అని ఆయనకు సుదీర్ఘ కాలం వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన శివకుమార్ అనంతరం వెల్లడించారు!

మార్చడం కుదరదా?

చట్టప్రకారం లోక్‌సభ గడువు తీరేలోగా ఎన్నికలు జరిగి కొత్త సభ కొలువుదీరాల్సిందే. తదనుగుణంగా కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్షన్ ప్రక్రియను పూర్తి చేస్తుంది. ఉదాహరణకు ప్రస్తుత 17వ లోక్‌సభ గడువు జూన్ 16తో ముగుస్తుంది. ఆలోపు ఎన్నికల తతంగమంతా పూర్తయి కొత్త సభ్యులతో 18వ లోక్‌సభ కొలువుదీరాలన్నమాట. కనుక ఎన్నికల తేదీలను మరీ ముందుకు, వెనక్కు జరపడం కుదరదు. అంటే మళ్లీ మధ్యంతరమో, ముందస్తు ఎన్నికలో వస్తే తప్ప ఈ షెడ్యూల్ మారబోదు. అప్పటిదాకా మనమంతా ఇలా ఎండల్లో ఓటెత్తకా తప్పదు!!

మళ్లీ ఇందిర

అంతర్గత కుమ్ములాటలతో కేంద్రంలో తొలి కాంగ్రెసేతర సర్కారుకు మూడేళ్లకే నూరేళ్లు నిండాయి. ఫలితంగా వచ్చిన ఏడో లోక్‌సభ ఎన్నికల్లో ఉల్లి ధరల ఘాటు తదితరాలు జనతా సర్కారు పుట్టి ముంచాయి. మళ్లీ ఇందిరకే ప్రజలు హారతి పట్టారు. కాంగ్రెస్‌లో రెండో చీలికనూ ఇందిర సమర్థంగా ఎదుర్కొని తిరుగులేని ప్రజా నేతగా నిలిచారు. 1984లో అమృత్‌సర్ స్వర్ణదేవాలయం సంక్షోభం, అనంతర పరిణామాలు ఇందిర దారుణ హత్యకు దారితీయడం, ఆమె వారసునిగా రాజీవ్‌గాంధీ పగ్గాలు చేపట్టడం వంటివి 1980-84 మధ్య చోటుచేసుకున్న పరిణామాలు...

– సాక్షి, నేషనల్ డెస్క్

'జనతా' బలహీనత

ఇందిర విధానాలకు విసిగి కూటమి అయితే కట్టారు గానీ సిద్ధాంతాలపరంగా విపక్ష నేతలు భావ సారూప్యతకు రాలేకపోయారు. ప్రధాని కావాలన్న ఆకాంక్షలు ఇందుకు తోడయ్యాయి. జనతా కూటమి తరఫున ప్రధాని అయిన మొరార్జీ దేశాయ్‌ని చరణ్ సింగ్ (లోక్‌దళ్), బాబూ జగ్జీవన్‌రాం (కాంగ్రెస్ ఫర్ డెమొక్రసీ) తదితర నేతలు తొలినుంచీ వ్యతిరేకిస్తూనే ఉన్నారు. చివరికి ఇందిర మద్దతుతో చరణ్‌సింగ్ ప్రధాని అయినా తనపై ఎమర్జెన్సీ నాటి కేసులను ఎత్తేయాలన్న ఇందిర ఒత్తిళ్లకు తలొగ్గలేక 24 రోజుల్లోనే తప్పుకున్నారు. అలా మూడేళ్లకే 1980లో లోక్‌సభకు ముందస్తు ఎన్నికలొచ్చాయి. ఇందిర సారథ్యంలోని కాంగ్రెస్ (ఐ) అఖండ మెజారిటీతో విజయం సాధించింది. ఏకంగా 353 సీట్లు సాధించింది. 1977 ఎన్నికల్లో ఘోర ఓటమి నేపథ్యంలో ఇందిరకు ఇది గొప్ప ఘనతే.

ఏడో లోక్‌సభలో పార్టీల బలాబలాలు

(మొత్తం స్థానాలు 542)

పార్టీ	స్థానాలు
కాంగ్రెస్	353
జనతా (ఎస్)	43
సీపీఎం	39
జనతా పార్టీ	31
డీఎంకే	16
కాంగ్రెస్(యూ)	13
సీపీఐ	10
ఇతరులు	28
స్వతంత్రులు	9



ఏడో లోక్‌సభ ఎన్నికల్లో ఘనవిజయం • అంతర్గత పోరుతో కుదేలైన జనతా

ఆనియన్ ఎలక్షన్

గతం

హామీలను నెరవేర్చడంలో, ధరల పెరుగుదలను అరికట్టడంలో జనతా సర్కారు తీవ్రంగా విఫలమైంది. ముఖ్యంగా ఉల్లి ధరలు కిలో ఏకంగా 6 రూపాయలు దాటేశాయి. దాంతో ఇందిర కూడా ఉల్లినే ప్రధాన ప్రచారాస్త్రం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా పత్రికా ప్రకటనల రూపంలోనూ సర్కారు వైఫల్యాన్ని ఎండగట్టారు. తనను గెలిపిస్తే ధరలను నేలకు దించుతామంటూ అధికారంలోకి వచ్చారు. కానీ ఇందిర హయాంలో 1981లో ఉల్లి ధరలు మరోసారి మోతెక్కడం విశేషం!

కాంగ్రెస్‌లో మరో చీలిక

1969లో తొలిసారి రెండుగా చీలిన కాంగ్రెస్ సరిగ్గా పదేళ్లకు 1979లో మళ్లీ రెండు ముక్కలైంది. 1979 జూలైలో నాటి కర్ణాటక సీఎం దేవరాజ్ అర్స్ కాంగ్రెస్‌ను వీడి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (యూ) ఏర్పాటు చేసుకున్నారు. ఇందిర కుమారుడు సంజయ్‌గాంధీ మళ్లీ పార్టీలో కీలకంగా వ్యవహరించడం నచ్చకే దేవరాజ్ వేరుబాట పట్టారు. ఆ పార్టీకి 1980 ఎన్నికల్లో కేవలం 13 స్థానాలు దక్కాయి. ఇందిర సారథ్యంలోని కాంగ్రెస్ (ఆర్–రెక్విజిషన్) కాస్తా కాంగ్రెస్ (ఐ)గా మారింది. ఐ అంటే ఇందిర!

విశేషాలు...

ఇందిర దారుణహత్య

- 1980 ఎన్నికలైన మూడు నెలలకే చరిత్రాత్మక పరిణామం చోటుచేసుకుంది. ఎల్‌కే అద్వానీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ఆధ్వర్యంలో ఏప్రిల్ 6న బీజేపీ ఏర్పాటైంది.
- రాజకీయాల్లో ఇందిరకు చేదోడువాదోడుగా ఉంటున్న చిన్న కుమారుడు సంజయ్‌గాంధీ 1980 జూన్ 23న విమాన ప్రమాదంలో మరణించారు.
- 1981 ఫిబ్రవరి 16న రాజీవ్ రాజకీయ రంగప్రవేశం చేశారు. సంజయ్ ప్రాతినిధ్యం వహించిన అమేథీ నుంచి ఉప ఎన్నికలో లోక్‌దళ్ అభ్యర్థి శరద్ యాదవ్‌పై 2,37,000 ఓట్ల మెజారిటీతో గెలిచారు.
- భింద్రన్‌వాలే సారథ్యంలోని సిక్కు వేర్పాటువాదాన్ని అణచేందుకు అమృత్‌సర్ స్వర్ణ దేవాలయంపై చేపట్టిన సాయుధ చర్య చివరికి ఇందిరను బలి తీసుకుంది. 1984లో ఆమె తన సిక్కు అంగరక్షకుల చేతుల్లోనే దారుణ హత్యకు గురయ్యారు.
- ఇందిర వారసునిగా ప్రధాని పదవి చేపట్టిన రాజీవ్ ఆ వెంటనే ప్రజాతీర్పు కోరి కాంగ్రెస్ చరిత్రలోనే అత్యంత ఘనవిజయం సాధించారు.

ఇదిగో నవరత్నాల వెలుగులు

నిస్సహాయ స్థితిలో పెద్దదిక్కులా

సిఫార్సు లేకుండానే పింఛన్ మంజూరు



ఆరు నెలల క్రితమే నా భర్త మృతి చెందారు. వలంటీర్ వచ్చి వివరాలు నమోదు చేసుకున్నారు. ఎలాంటి సిఫార్సులు లేకుండానే పింఛన్ మంజూరైంది. ఎవరికీ రూపాయి లంచం ఇవ్వలేదు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్, పింఛన్ సొమ్ములతో బతుకుతున్నాను. మా లాంటి పేదోళ్లను ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటోంది.

– తిగిరిపల్లి దమయంతి, వీర్రాజు తల్లి, పెద్దేవం

తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన తిగిరిపల్లి వీర్రాజు కుటుంబానిది అత్యంత దయనీయ గాథ.. వీర్రాజు, అతని భార్య ఇద్దరూ దివ్యాంగులే. ఇంతలో అతనికి పక్షవాతం రావడంతో కుటుంబం ఒక్కసారిగా ఉపాధి మార్గం కోల్పోయింది. ఆ తరుణంలో వారికి ఈ ప్రభుత్వం అందించిన నవరత్నాలు ఆదుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మోపెడ్‌పై ఆకుకూరలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడిని. దివ్యాంగుడినైన నాకు నాలుగేళ్ల క్రితం పక్షవాతం వచ్చింది. కుటుంబ పోషణ భారమైంది. నా భార్య బధిరురాలు. ఇప్పుడు జగనన్న దయతో ఇద్దరికీ దివ్యాంగ పింఛన్ అందుతోంది. ఇంటి స్థలం కూడా మంజూరైంది' అని ఆనందం వ్యక్తం చేశారు. ఆయన తల్లికి రూ.3 వేలు వితంతు పింఛన్ ఇస్తున్నారు. ఇంటి స్థలం ఇవ్వడంతోపాటు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించారు. కుమార్తె చదువుకు జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన వచ్చాయి. అంతేగాకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చొరవతో వారి పెద్దమ్మాయి దివ్యకు ఉద్యోగం లభించింది. దివ్య డిగ్రీ వరకు చదువుకుంది. ఆమెకు జీఎస్‌టీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా ఉద్యోగం ఇచ్చారు. నెలకు రూ.18 వేలు జీతం ఇస్తున్నారు. త్వరలో ఇంటి నిర్మాణం కూడా ప్రారంభిస్తాం అని వీర్రాజు ఆనందం చేస్తున్నారు.

–కొవ్వూరు



తిగిరిపల్లి వీర్రాజు కుటుంబం

తిరిగిపల్లి వీర్రాజు కుటుంబానికి చేకూరిన లబ్ధి

- స్థలం, ఇల్లు విలువ రూ.6 లక్షలు
- జగనన్న విద్యా దీవెన రూ.90 వేలు
- జగనన్న వసతి దీవెన రూ.30 వేలు
- తిగిరిపల్లి దమయంతికి వితంతుపింఛన్ రూ.9 వేలు
- తిగిరిపల్లి వీర్రాజుకి పింఛన్ 1,68,000
- తిగిరిపల్లి సంధ్యకు పింఛన్ రూ.1,68,000
- మొత్తం రూ.10.6 లక్షల లబ్ధి

ఇదిగో.. మార్పు

ప్రగతి గోదావరి

సాక్షి ప్రతినిధి, ఏలూరు/సాక్షి, భీమవరం: పైరు పచ్చని సీమ ఉమ్మడి పశ్చిమగోదావరి ప్రగతి బాటన పరవళ్లు తొక్కుతోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అద్భుత అభివృద్ధి సాధించింది. ఆక్వా వర్సిటీ, మెడికల్ కళాశాలలు, ఫిషింగ్ హార్బర్, వాటర్‌గ్రిడ్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులెన్నో పశ్చిమ ముంగిట వాలాయి. పోలవరం ప్రాజెక్టు పనులు గాడిన పడ్డాయి. జిల్లా పునర్విభజనతో ఏలూరు జిల్లా కొత్తగా ఆవిర్భవించింది. ఫలితంగా పాలన పల్లె ముంగిటకు చేరింది.

- వృద్ధిబాటన 'ఉమ్మడి పశ్చిమ' పరవళ్లు
- నరసాపురంలో ఆక్వా వర్సిటీ నిర్మాణం
- ఏలూరు, పాలకొల్లుల్లో మెడికల్ కళాశాలలు
- గాడిన పడిన పోలవరం ప్రాజెక్టు పనులు

తమ్మిలేరుకు 'వాల్'జడ

ఏలూరు నగరాన్ని తమ్మిలేరు ముంపు నుంచి రక్షించింది వైఎస్ జగన్ ప్రభుత్వం. 2006లో తమ్మిలేరు ముంపుతో ఏలూరు జలదిగ్బంధంలో చిక్కుకున్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికి అప్పటి ఎమ్మెల్యే ఆళ్ల నాని రిటైనింగ్‌వాల్ నిర్మించాలని విన్నవించారు. వెంటనే ప్రతిపాదనలు తయారు చేయించి వైఎస్సార్ అనుమతులు మంజూరు చేశారు. ఆయన మరణానంతరం పనులు నిలిచిపోయాయి. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక 2019లో అంచనాలు సవరించి రూ.80 కోట్లతో ఆరు కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేశారు. రెండో దశలో 2.5 కిలోమీటర్ల మేర రూ.55.50 కోట్లతో నిర్మాణం ప్రారంభించి 90 శాతానికి పైగా పూర్తి చేశారు.



ఏలూరులో తమ్మిలేరు రిటైనింగ్ వాల్



నరసాపురంలో ఆక్వా యూనివర్సిటీ తరగతుల్లో విద్యార్థులు

ఆణి'మత్స్యం'.. ఆక్వా వర్సిటీ

తీరంలో మత్స్య ఎగుమతులు, మత్స్యసాగులో శాస్త్రీయ పద్ధతులు పెంచేందుకు నరసాపురం మండలం సరిపల్లి వద్ద మత్స్య యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రూ.332 కోట్లతో 40 ఎకరాల స్థలంలో యూనివర్సిటీ పరిపాలన భవనం, హాస్టళ్లు, వీసీ చాంబర్ పనులు చేస్తున్నారు. రానున్న ఐదేళ్లలో మరో రూ.400 కోట్లు యూనివర్సిటీకి ఖర్చు చేయనున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి లక్ష్మణేశ్వరం గ్రామంలో తుఫాన్ రక్షిత భవనంలో ఆక్వా కోర్సులు ప్రారంభించారు. బియ్యపుతిప్ప వద్ద రూ. 430 కోట్లతో ఫిషింగ్ హార్బర్, రూ.490 కోట్లతో వశిష్టగోదావరి వంతెన, అంబేడ్కర్ కోనసీమ జిల్లా విజ్జేశ్వరం నుంచి నరసాపురం వరకు రూ. 1400 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పనులు పట్టాలు ఎక్కేందుకు సిద్ధంగా ఉన్నాయి.

సహజసిద్ధ ప్రవాహం మళ్లింపు

పోలవరం ప్రాజెక్టును ప్రణాళికాబద్ధంగా గాడిలో పెట్టి కరోనా కష్టకాలంలోనూ పనులు వేగంగా సాగేలా చేశారు. ప్రధానంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో 48 స్పిల్ వే గేట్ల నిర్మాణం, స్పిల్ చానల్ ఎగువ, దిగువ డ్యాంలు, 2021 జనవరి 11 నాటికి పూర్తి చేసి 6.1 కిలోమీటర్ల గోదావరి ప్రవాహాన్ని మళ్లించారు. సహజసిద్ధ గోదావరి నది ప్రవాహాన్ని ఇంత భారీ ఎత్తున మళ్లించడం చరిత్రలో ఇదే ప్రథమం. తాడువాయిలో 3095 పునరావాస ఇళ్లను ఒకేచోట మెగా టౌన్‌షిప్ మాదిరి రూ.488 కోట్లతో నిర్మించి లబ్ధిదారులకు అందజేశారు.



పోలవరం ప్రాజెక్టు

ఇతర అభివృద్ధి పనులు

- రూ.220 కోట్లతో నరసాపురంలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ, నరసాపురం, పాలకొల్లు, మొగల్తూరు, భీమవరం, యలమంచిలి, మండలాలకు ఉపయోగకరంగా రూ.113 కోట్లతో నిర్మించనున్న భారీ విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు టెండర్ దశకు చేరుకున్నాయి.
- భీమవరాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడంతో రూ.100 కోట్లతో పట్టణంలో రోడ్లు, డ్రెయిన్లు, మంచినీటి పైపులైన్ల పునరుద్ధరణ పనులు చేస్తున్నారు.
- యనమదుర్రు డ్రెయిన్‌పై నిర్మించిన మూడు వంతెనలకు రూ.36 కోట్లతో అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు కాగా త్వరలో పనులు మొదలుకానున్నాయి.
- ఏలూరు జిల్లా చింతలపూడి– జంగారెడ్డిగూడెం మీదుగా రాజమండ్రికి అనుసంధానం చేస్తూ 72 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు శరవేగంగా సాగుతున్నాయి. జీలుగుమిల్లి– కొవ్వూరు మధ్య ఎన్‌హెచ్ 365 (బీబీ) రూ.605 కోట్లతో పనులు ప్రారంభమయ్యాయి. రూ.124 కోట్ల వ్యయంతో 516 (డీ) జాతీయ రహదారిని కొయ్యలగూడెం– జీలుగుమిల్లి మధ్య అభివృద్ధి చేశారు.

ఏలూరు వైద్య కళాశాలలో తరగతులు ప్రారంభం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏలూరుతోపాటు, పాలకొల్లు మండలంలో వైద్యకళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఏలూరులోని వైద్య కళాశాల నిర్మాణం శరవేగంగా సాగుతోంది. ఇప్పటికే రూ.60 కోట్లతో అధునాతన భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఆమోదంతో 2022–23 విద్యా సంవత్సరం నుంచి 150 ఎంబీబీఎస్ సీట్లతో తరగతులు ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు మొత్తం విలువ రూ.525 కోట్లు.

- పాలకొల్లు మండలం దగ్గులూరులో రూ.475 కోట్లతో 61 ఎకరాల విస్తీర్ణంలో మెడికల్ కళాశాల పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 2025–26 విద్యా సంవత్సరంలో 150 ఎంబీబీఎస్ సీట్లతో తరగతులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



ఏలూరులో ప్రభుత్వ మెడికల్ కళాశాల



చింతలపూడి- జంగారెడ్డిగూడెం మీదుగా గ్రీన్ ఫీల్డ్ హైవే

మీకు తెలుసా?



దేశంలో తొలి ఓటేసిన నేగి

స్వతంత్ర భారతావనిలో మొదటి ఓటు ఎవరు వేశారో మీకు తెలుసా? ఆ రికార్డు శ్యామ శరణ్ నేగి పేరిట చరిత్రలో నిలిచిపోయింది. నేగి 1917 జులై 1న హిమాచల్ ప్రదేశ్ గిరిజన జిల్లా కిన్నౌర్‌లోని కల్ప(గతంలో చిని)లో జన్మించిన నేగి తొలుత ఫారెస్ట్ గార్డుగా, తర్వాత కల్ప లోయర్ మిడిల్ స్కూల్లో ఉపాధ్యాయునిగా పనిచేశారు. స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం 1952 ఫిబ్రవరిలో సాధారణ ఎన్నికలు జరపాలనుకుంది. కల్ప ప్రాంతంలో ఫిబ్రవరి–మార్చిలో హిమపాతం చాలా ఎక్కువ. దీంతో ఇక్కడ ఐదారు మాసాలు ముందుగా 1951 అక్టోబర్ 25న పోలింగ్ నిర్వహించారు. శ్యామ్ శరణ్ నేగికి ఎన్నికల విధులు పడడంతో ఉదయం 6.15 నిమిషాలకు కల్ప పోలింగ్ స్టేషన్లో తన ఓటు హక్కును వినియోగించుకుని, విధులకు వెళ్లారు.

బూత్ క్యాప్చరింగ్ అంటే..

ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాన్ని దౌర్జన్యంగా స్వాధీనం చేసుకోవడం, పోలింగ్‌ను అడ్డుకునేలా ప్రయత్నించడాన్ని బూత్ క్యాప్చరింగ్ అంటారు. ఎవరైనా కావాలని బ్యాలెట్ పేపరుగానీ, ఈవీఎంలను పాడు చేయడం, విరగొట్టడం, ఎన్నికల గుర్తులపై సిరా పోయడం వంటివి ఇందులో భాగంగా ఉంటాయి. పోలింగ్ కేంద్రంలో ఓటర్లను భయపెట్టడం, పోలింగ్‌ను అడ్డుకోవడం తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. ఇలా చేస్తే ప్రభుత్వ సిబ్బంది అయితే ఐపీసీ 1951 సెక్షన్ 135ఎ, 136 ప్రకారం మూడు నుంచి ఐదు సంవత్సరాల జైలుతో పాటు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. ఇతరులైతే ఒకటి నుంచి మూడు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారు.

ఒక కుటుంబం.. 350 ఓట్లు

అస్సాంలో తొలి విడత పోలింగ్ ఈ నెల 19న జరగనుంది. తాజాగా వెల్లడించిన ఓటర్ల జాబితాలో ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. సోనిట్‌పూర్ జిల్లాలోని ఫులోగురి నేపాలీపామ్ గ్రామంలో ఒకే కుటుంబంలో 350 ఓట్లు ఉన్నాయి. దివంగత రోన్ బహదూర్ తాపాకు ఐదుగురు భార్యలు. వారి ద్వారా 12 మంది కొడుకులు, 9 మంది కూతుళ్లను కన్నారు. కొడుకులకు 56 మంది, కూతుళ్లకు 50 మంది పిల్లలున్నారు. వాళ్ల పిల్లలు, పిల్లల పిల్లలు కలిపి తాపా కుటుంబ సభ్యుల సంఖ్య 1200 దాటింది. వీరంతా అదే ఊరిలోని 300 ఇళ్లల్లో నివసిస్తున్నారు. వీరిలో ప్రస్తుతం 350 మందికి ఓటు హక్కు ఉంది. అత్యధిక మంది ఓటర్లున్న అతి కొద్ది కుటుంబాల్లో ఒకటిగా తాపా కుటుంబం రికార్డులకెక్కింది.

ఓటరును గుర్తించే బూత్ యాప్

సెల్‌ఫోన్ ఆధారంగా కేంద్ర ఎన్నికల సంఘం బూత్ యాప్‌కు రూపకల్పన చేసింది. ఇదొక మొబైల్ యాప్... బూత్ స్థాయి అధికారులు, పోలింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, సెక్టార్ మేజిస్ట్రేట్స్ కోసం ఈ యాప్‌ను కేంద్ర ఎన్నికల సంఘం అభివృద్ధి చేసింది. ఈ యాప్ ఎడ్జ్ టెక్నాలజీని ఉపయోగించి ఓటరును తేలిగ్గా గుర్తించేందుకు ఉపకరిస్తుంది. సర్వర్‌కు కనెక్ట్ కాకుండానే పనిచేయడం దీని ప్రత్యేకత. ఈ యాప్ ఇంటర్నెట్ కనెక్షన్ లేకున్నా పని చేస్తుంది. ఇంటరాక్టివ్ డిజైన్ నుంచి, ప్రోటో టైప్ టెస్ట్, ప్రోటో టైప్ నుంచి దీన్ని అభివృద్ధి చేశారు.పోలింగ్ వేగంగా నిర్వహించడానికి ఈ యాప్ ఉపకరిస్తుంది. ఓటరు పేరును గుర్తించేందుకు చాలా పేజీలు తిరగేయాల్సిన శ్రమ లేకుండా ఓటరు స్లిప్‌పై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలను క్షణాల్లో చూపిస్తుంది. దొంగ ఓట్ల నిరోధానికీ ఇది ఉపకరిస్తుంది.

అమరావతి కలిపింది ఇద్దరినీ..

▶ మొదటి పేజీ తరువాయి

బిందువుగా ఉన్నారని రెండు అభియోగాలు, న్యాయ విచారణకు అడ్డంకులు కల్పించారని ఒకటి ఉంది.

చంద్రబాబు 'స్కిల్'తో కటకటాలకు

ఈశ్వరన్ తోడు దొంగ చంద్రబాబు స్కిల్ స్కామ్‌లో రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో 52 రోజులు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆయన రూ.5 వేల కోట్ల మేర అసైన్డ్ భూముల కుంభకోణం, రూ.2 వేల కోట్ల మేర ఇన్నర్‌రింగ్ రోడ్ అలైన్‌మెంట్ మార్పు కేసు, రూ.10 వేల కోట్ల ఇసుక కుంభకోణం, రూ.6,500 కోట్ల మద్యం కుంభకోణం, ఫైబర్ నెట్ కుంభకోణం కేసుల్లో కూడా ప్రధాన నిందితుడిగా ఉన్నారు. సెక్షన్ 17 ఏ ప్రకారం తన అరెస్ట్ అక్రమమన్న చంద్రబాబు వాదనను సుప్రీంకోర్టు పట్టించుకోలేదు. ఆయనపై కేసు కొట్టివేయడం సాధ్యం కాదని తేల్చి చెప్పింది.

రూ.66 వేల కోట్ల దోపిడీకి స్కెచ్

స్టార్టప్ ఏరియా 20 ఏళ్ల పాటు సింగపూర్ కన్సార్షియం ఆధీనంలో ఉంటుందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ పర్యవేక్షణకు నియమించిన మేనేజ్‌మెంట్ కమిటీలో చంద్రబాబు కుటుంబసభ్యులు, బినామీలే ఉండేలా జాగ్రత్తపడ్డారు. ఏమైనా న్యాయ వివాదాలుంటే లండన్ కోర్టును ఆశ్రయించాలన్నారు. స్టార్టప్ ఏరియాలో ఎకరా కనీస ధర రూ.4 కోట్లుగా తేల్చారు. స్టార్టప్ ఏరియా అభివృద్ధి తరువాత అంతర్జాతీయ సంస్థలకు ఎకరా రూ.25 కోట్ల చొప్పున విక్రయించవచ్చని అంచనా వేశారు. 20 ఏళ్లలో ఎకరా విలువ రూ.50 కోట్లకు చేరుతుందని చంద్రబాబే వ్యాఖ్యానించారు. ఆ ప్రకారం ...సింగపూర్ కన్సార్షియం గుప్పిట్లో 1,320 ఎకరాలు (1,070 + 250) ఉంటాయి. ఆ 1,320 ఎకరాలను రూ.50 కోట్ల చొప్పున విక్రయిస్తే రూ.66 వేల కోట్లు ఆర్జించే అవకాశముంది.

ఇప్పుడు ఆ ముగ్గురూ వైఎస్సార్‌సీపీనే

రాజోలులో నాడు వేర్వేరు పార్టీల అభ్యర్థులుగా పోటీ

మలికిపురం: 2019 ఎన్నికలలో ఆ ముగ్గురూ వేర్వేరు పార్టీలలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేశారు. ప్రస్తుత ఎన్నికల్లో వారు ముగ్గురూ ఒకే పార్టీలో ఉన్నారు. ఈ అరుదైన ఘటన ప్రస్తుతం రాజోలు నియోజకవర్గంలో చోటు చేసుకుంది. 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నుంచి బొంతు రాజేశ్వరరావు, జనసేన నుంచి రాపాక వర ప్రసాదరావు, టీడీపీ నుంచి గొల్లపల్లి సూర్యారావు పోటీ చేశారు. అప్పట్లో వీరి మధ్య హోరాహోరీగా పోటీ సాగింది. అయితే స్వల్ప ఓట్ల తేడాతో గొల్లపల్లి, బొంతు ఓటమి చవిచూశారు. జనసేన నుంచి స్వల్ప మెజారిటీతో రాపాక వర ప్రసాదరావు గెలుపొందారు. అనంతరం జరిగిన పరిణామాలలో జనసేన ఎమ్మెల్యే రాపాక వైఎస్సార్‌సీపీలో చేరారు. ప్రస్తుతం అమలాపురం ఎంపీ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ నుంచి బరిలో ఉన్నారు. మూడు నెలల క్రితం టీడీపీ నేత గొల్లపల్లి కూడా వైఎస్సార్‌సీపీలో చేరి ప్రస్తుతం రాజోలు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఏడాది క్రితం జనసేనలో చేరి నిన్నటి వరకూ జనసేన టికెట్ ఆశించిన బొంతు రాజేశ్వరరావు కూడా తిరిగి వైఎస్సార్ సీపీలో చేరారు. దీంతో ఈ ముగ్గురూ ప్రస్తుతం ఒకే పార్టీ జెండా కింద కొనసాగుతుండటం విశేషం.

ఆయన లక్షణాలే నా అక్షరాలకు స్ఫూర్తి

ఓ నాయకుడి గురించి రాసేటప్పుడు కలం కదలాలంటే ఆ నాయకుడి వ్యక్తిత్వంలో బలం ఉండాలి. అక్షరాలు పరుగులు తీయాలంటే లక్షణాలు ప్రేరణ కావాలి అంటున్నారు జానపద గేయ రచయిత లక్ష్మణ్. 'నీ బుల్లెట్టు బండెక్కి..' పాట ద్వారా తెలుగు రాష్ట్రాల్ని ఊపేసిన ఈ యువ రచయిత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గుణగణాల్ని వర్ణిస్తూ రాసిన 'జెండాలు జత గట్టడమే మీ అజెండా.. జనం గుండెలో గుడికట్టడమే జగన్ అజెండా' అనే పాట తెలుగు నాట ఉర్రూతలూగిస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన సాక్షితో తన అనుభూతిని పంచుకున్నారిలా...

– సత్యార్థ్



'జెండాలు జత కట్టడమే మీ అజెండా' పాట రచయిత లక్ష్మణ్



ఇంటర్వ్యూ

పరిచయమైన కొద్దీ... పదునెక్కిన పదం

జగన్ మీద అప్పటికే ఎన్నో గొప్ప పాటలు వచ్చాయి. ఆయన కోసం పాట రాయాలంటే మామూలు విషయం కాదు. అందుకే ఈ పాట రాసే అవకాశం నాకు వచ్చినప్పుడు... కొంచెం సందేహించిన మాట నిజం.పైగా నాది తెలంగాణ కావడంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి అంతగా తెలియదు. దాంతో పాటకు ముందు ఆయన ఇంటర్వ్యూ లు వరుసపెట్టి చూశా.. రకరకాల మార్గాల ద్వారా తెలుసుకుంటుంటే....అర్థమవుతూ వచ్చింది జగన్ ఏంటో...

పేదల ముంగిట్లో పథకాలు

పాట రాయడానికి ముందు వలంటీర్లతో స్వయంగా మాట్లాడి ఆయన అమలు చేసిన పథకాల గురించి తెలుసుకున్నా. కడుపు నిండినోడ్ని కాదు ఆకలితో కడుపు మండేవాడ్ని మాత్రమే పట్టించుకోవాలనీ, చాచిన ప్రతీ చేయికీ సాయం అందాలి అనే ఆలోచనలతోనే ఆయన ఆ పథకాలన్నీ తీర్చిదిద్దారని అర్థమైంది. ఆ అవగాహనే "మా ఇంటికే తెచ్చిండు ప్రభు త్వం మా చేతికే ఇచ్చిండు రా పథకం" అంటూ కీర్తించేలా చేసింది. ప్రభుత్వ పథకాలు ఇంటికి రావడం దేశంలోనే జగన్ సార్ వల్ల వచ్చిన గొప్ప మార్పు. నిరుపేదలు ఆస్పత్రి ఖర్చులతో అన్యాయం అయిపోవద్దు. రోగంతో కోలుకున్నాక కూడా వాళ్ల ఇంటికి వెళ్లి వాళ్లకు పూర్తిగా నయమైంది అని కచ్చితంగా తెలుసుకోవాలి... అని ఆయన మాట విన్నప్పుడు నిజంగా నాకు కళ్లలో నీళ్లొచ్చాయి.

కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా..

జగన్ పుట్టుకలో వెనుకడుగేయని తత్వం ఉంది. ఆయన్ను నమ్ముకున్న కార్యకర్త ఆత్మగౌరవంతో ఉండాలి. ధైర్యంగా కొట్లాడాలి. ఏదోవిధంగా గెలవాలని, తాను పొత్తులకు దిగజారిపోకూడదు అని ఆయన అనుకుంటారు. తన కోసం వారు మనస్సాక్షిని చంపుకుని బతకొద్దు అనేది ఆయన ఆలోచన అని నాకు అర్థమైంది. పైన ఉన్న దేవుడ్ని కింద ఉన్న జనాన్నే నేను నమ్ముకున్నా అంటూ తరచుగా ఆయన చెప్పడం నాకెంత స్ఫూర్తినిచ్చిందో...

నిఖార్సైన గ్రేట్ లీడర్...

ఆయన పాట రాసి అది అందరి మెప్పు పొందడం వల్ల ఎంత ఆనందం పొందుతున్నానో...ఆయన పాలన విశేషాలు, ప్రజాసేవ గురించి తెలుసుకోవడం వల్ల అంతకు మించిన ఆనందం పొందుతున్నాను. ఇలాంటి పేదల పక్షపాతి లాంటి నాయకుడ్ని నేనింత వరకూ చూడలేదు. ఇంత చేసినా.. రకరకాలుగా ఆయనకు చెడు చేయాలనే ఆలోచనలు కొంతమంది చేస్తున్నారని బాధ అనిపిస్తుంది. సారిచ్చిన పథకాలు పేదింటికి ఏ స్థాయిలో అందుతున్నాయి? పేదలు ఎంత తృప్తిగా ఉన్నారు? అనేది కనపడుతున్నా.. వ్యతిరేక మీడియా దుష్ప్రచారం చేస్తోంది. అందుకే నా వంతుగా ఆయన వ్యక్తిత్వాన్ని పాట ద్వారా బలంగా చెప్పాలని అనుకున్నా. నేను రైటర్‌గా గతంలోనూ కొందరు నేతల గుణగణాల్ని వర్ణిస్తూ రాశాను. అయితే వ్యక్తిగతంగా ఇంతగా ప్రభావితం అయింది ఇదే తొలిసారి. జగన్ గారి గురించి రాసేటప్పుడు తెలియని శక్తి ఏదో ఆవహిస్తుందేమో అనిపించింది.

ఓటమి భయం ప్రస్ఫుటం

ఫ్యాక్ట్ చెక్

టీడీపీ ఓటమి ఖాయమనే పోలీసులపై కారుకూతలు

- పోలీసు వ్యవస్థను బ్లాక్‌మెయిల్ చేసే కుట్ర
- ఈసీకే పరోక్షంగా ఆదేశాలు జారీ
- రామోజీ పాత్రికేయ పైశాచికం
- కుట్రలను ఛేదిస్తూ విజయ తీరాలవైపు వైఎస్సార్‌సీపీ...



సాక్షి, అమరావతి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం, టీడీపీ ఓటమి ఖాయమని జాతీయ చానళ్ల సర్వే ఫలితాలు విడుదలవుతున్న కొద్దీ ...ఈనాడు రామోజీరావులో పాత్రికేయ పైశాచికత్వం పెట్రేగిపోతోంది. 'మేమంతా సిద్ధం' యాత్రలో సీఎం వైఎస్ జగన్ పట్ల వెల్లువెత్తుతున్న ప్రజాదరణతో రామోజీరావుకు తత్వం మెల్లగా బోధపడుతోంది. జగన్‌కు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టడం తన తరం కాదన్న అక్కసుతో ఏకంగా పోలీసు వ్యవస్థనే బ్లాక్‌మెయిల్ చేసేందుకు బరితెగించారు. ఆ కసిలో ఈనాడు పత్రికలో 'అదే అరాచకత్వం...అదే దౌర్జన్యం' శీర్షికన గురువారం తాజాగా విష పూరిత కథనాన్ని ప్రచురించారు. రామోజీ రాతలకు అతీతంగా అటు ఈసీ, ఇటు పోలీసు వ్యవస్థ నిబద్ధతతో తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించడం సానుకూల పరిణామం.

కుట్ర బెడిసికొట్టినా ఖాకీలపై ఈనాడు కారుకూతలు...

చంద్రబాబు, పురందేశ్వరిల భాగస్వామ్యంతో పోలీసు వ్యవస్థను తమకు గులాంగా చేసుకునే కుట్రలో భాగంగా ...రాష్ట్రంలో 20 మందికి పైగా ఐపీఎస్ అధికారులను మార్చేయాలని ఈనాడు లో కథనాలు రాశారు. రామోజీ పాచిక పారలేదు. డీజీపీ, ఐదుగురు ఎస్పీలను మాత్రమే ఎన్నికల కమిషన్ మార్చింది. వారి స్థానాల్లో తాము చెప్పిన వారినే నియమించాలన్నట్టుగా పచ్చ ముఠా పరోక్షంగా ఆదేశాలు జారీ చేసింది. తద్భిన్నంగా నియమావళి ప్రకారం ఎన్నికల కమిషన్ ఒక డీజీపీ, ఐదుగురు ఎస్పీలను నియమించడంతో రామోజీలో అహం దెబ్బతింది. దీంతో 'వీళ్లా ఎస్పీలు' అంటూ డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు లక్ష్యంగా దుష్ప్రచార కథనాన్ని ఈనాడు ప్రచురించింది. ఈ కథనంతో చిర్రెత్తిన పోలీసు యంత్రాంగం తీవ్రంగా స్పందించింది. ఏకంగా 19 మంది ఐపీఎస్ అధికారులు టీడీపీ, జనసేన, బీజేపీ, ఈనాడులకు వ్యతిరేకంగా ఈసీకి ఫిర్యాదు చేశారు. రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం ఈనాడు తీరుపై మండిపడింది. అంతటితో బుద్ధి రాని రామోజీ కుక్కతోక వంకరన్నట్లు మరోసారి పోలీసు వ్యవస్థపై విద్వేషం వెళ్లగక్కారు. ఈనాడులో వచ్చిన ఆదేశాలనే ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో పోలీసులు పాటించాలన్నట్టుగా బ్లాక్‌మెయిలింగ్‌కు దిగజారారు. టీడీపీ దౌర్జన్యాలు, దాడులను మసిపూసి మారేడు కాయ చేస్తూ వైఎస్సార్‌సీపీపై బురద జల్లేందుకు యత్నించారు. వైఎస్సార్‌సీపీలో ఫలానా నేతలపై ఫలానా సెక్షన్ల కింద కేసులు పెట్టండంటూ పోలీసులకు రామోజీ తన రాతల హుకుం జారీ చేశారు.

పోలీసు అధికారుల బెదిరింపునకూ పన్నాగం

తాజాగా ఎన్నికల విధుల్లో క్రియాశీలంగా ఉండే డీఎస్పీ, సీఐ, ఎస్సైలను బ్లాక్‌మెయిల్ చేయడం ద్వారా టీడీపీ అక్రమాలకు అడ్డులేకుండా చేయాలన్న పచ్చ కుట్రలో రామోజీ భాగస్వామిగా మారారు. ఇటీవల పలు నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు, కార్యకర్తలు దౌర్జన్యాలకు పాల్పడ్డ ఉదంతాలను ఈనాడు వక్రీకరిస్తూ తప్పుడు కథనం ప్రచురించింది. మాచర్ల, గన్నవరం, అద్దంకి, ఉరవకొండ, గుడివాడ తదితర నియోజకవర్గాల్లో గత వారం పదిరోజుల్లో టీడీపీ కార్యకర్తలు దౌర్జన్యాలకు పాల్పడ్డారు. తాజాగా బుధవారం రాత్రి ఒంగోలులో ఎన్నికల ప్రచారంలో ఉన్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులనే అడ్డుకున్నారు. అసలు ఎన్నికల ప్రచారం చేయడానికి వీల్లేదని గలాభా సృష్టించారు. ఈ ఘటనలపై స్థానిక పోలీసులకు ఫిర్యాదులు అందడంతో వారు కఠిన చర్యలు తీసుకున్నారు. టీడీపీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడినా.. వైఎస్సార్ సీపీ అభ్యర్థుల ప్రచారాన్ని అడ్డుకున్నా పోలీసు యంత్రాంగం చేష్టలుడిగి చూస్తుండాలన్నట్టుగా ఈనాడు వితండవాదం చేస్తోంది.

ఈసీనే శాసిస్తున్న రామోజీ రాతలు...

ఏకంగా రాజ్యాంగబద్ధ సంస్థ ఈసీకే పరోక్షంగా తన రాతలతో ఆదేశాలు జారీ చేస్తుండటం రామోజీరావు బరితెగింపునకు నిదర్శనం. ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో ఏకంగా ఎస్పీలను మారిస్తే సరిపోతుందా... మొత్తం డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలను మార్చేయాలని ఈసీకే రాతల హుకుం జారీ చేశారు. అందర్నీ మారుస్తామన్నారు..ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఈసీనే ఈనాడు నిలదీయడాన్ని ప్రజాస్వామ్యవాదులే ఛీత్కరించుకుంటున్నారు. ఈసీ కొత్తగా నియమించిన పల్నాడు ఎస్పీపైనా ఈనాడు విషం కక్కింది. అయినా రామోజీ రాతలకు అతీతంగా ఈసీ తన పని తాను పక్షపాత రహితంగా చేసుకుపోతోంది.

విశ్వసనీయతకే మా ఓటు

నాయకులు ఓట్ల కోసం అలవికాని హామీలు ఇస్తూ, అధికారంలోకి వచ్చాక ఆ హామీలన్నింటినీ తుంగలో తొక్కుతున్నారు. హామీల అమలుకు చిత్తశుద్ధి చూపని పార్టీలను తర్వాతి ఎన్నికల్లో పాల్గొనకుండా చట్టం తీసుకురావాలి. రాజకీయాలు విశ్వసనీయతకు దగ్గరగా ఉండాలి. ఈ విషయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందు వరుసలో ఉంటారు. విశ్వసనీయతకు మారుపేరుగా సీఎం జగన్ తన ఎన్నికల మేనిఫెస్టోను 99 శాతం అమలు చేసి చూపారు. ఇలాంటి ప్రభుత్వాన్నే మళ్లీ మళ్లీ ఎన్నుకోవాలి.

- పసుపులేటి ఉమాదేవి, గృహిణి, భట్టిప్రోలు, బాపట్ల జిల్లా

మీరూ స్పందించండి


పబ్లిక్ వాయిస్

ఎన్నికల గురించి మీరేం అనుకుంటున్నారు.. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య తేడా ఏమిటి? పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెరగాలంటే మీ సూచనలేంటి? అభివృద్ధికి మీరిచ్చే నిర్వచనం ఏమిటి? ప్రజలకు, రాజకీయ పార్టీలకు మీరేమైనా చెప్పాలనుకుంటున్నారా? ఇలా ఎన్నికలకు సంబంధించి ఏ అంశంపై అయినా సరే మీ అభిప్రాయాలను 73867 92224 నంబర్‌కు మీ ఫొటో సహా వాట్సాప్ ద్వారా పంపిస్తే ప్రచురిస్తాం.

జగనన్న ప్రభుత్వానికి జేజేలు

గత టీడీపీ ప్రభుత్వం అంతా మోసాలమయం. రాష్ట్రంలో అన్ని వర్గాలనూ నిర్లక్ష్యం చేసింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాకే పేద, బడుగు, బలహీన వర్గాల బతుకుల్లో వెలుగులు వచ్చాయి.వారి సంక్షేమానికి పలు పథకాలు ప్రవేశపెట్టారు. రైతులు ఆనందంగా ఉన్నారు. నాడు–నేడులో స్కూళ్లు, ఆస్పత్రులు అభివృద్ధి చేశారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో ప్రజలకు చాలా మేలు జరుగుతోంది. మే 13న జరిగే ఎన్నికల్లో మళ్లీ జగనన్న ప్రభుత్వమే రావాలి. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఈ ప్రభుత్వమే మళ్లీ మళ్లీ గెలవాలి.

- పోతంశెట్టి శ్రీరాములు, రైతు, ఉప్పలపాడు, దగదర్తి మండలం, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు



శివ.. శివా.. ఆ ఎమ్మెల్యే నల్లతాచు

- ఎన్‌ఆర్‌ఐల నల్లధనంతో ఎన్నికల బరిలోకి
- దొంగ ఓట్లు చేర్చడంలో నేర్పరి
- ఓట్ల కొనుగోలులోనూ దిట్ట
- అగ్రిటెక్ ద్వారా నాసిరకం బయో మందుల విక్రయం
- గత ప్రభుత్వంలో నీరు-చెట్టు ద్వారా ప్రజాధనం దోపిడీ
- దళితుల భూముల ఆక్రమణకు యత్నం.. ఇప్పటికే ఎన్నో కేసుల్లో నిందితుడు

మైనింగ్, విజిలెన్స్ అధికారులపైనా దాడులు

సాక్షి టాస్క్‌ఫోర్స్

బాపట్ల జిల్లాలో ఒక ఎమ్మెల్యే అక్రమంగా వసూలు చేసిన నల్లధనంతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. ఆయన నియోజకవర్గంలో దొంగ ఓట్ల వ్యవహారం బయటపడటంతో అక్రమాల తుట్టె కదులుతోంది. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆయన నియోజకవర్గంలో నీరు – చెట్టు పనుల్లో రూ. కోట్లు కొల్లగొట్టి పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేసినట్లు విమర్శలు వెల్లువెత్తాయి. పర్చూరు మండలం దేవరపల్లిలో దళితులకు ఇచ్చిన భూముల్లో నీరు – చెట్టు ద్వారా చెరువులు తవ్వాలని అప్పట్లో ఆయన పట్టుబట్టడంతో దళితులు వ్యతిరేకించారు. దళితులకు వైఎస్సార్‌సీపీ అండగా నిలబడడంతో చివరకు వెనక్కి తగ్గారు. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో నాసిరకం బయో మందులపై సర్కారు చర్యలు తీసుకుంది. అయినా నకిలీ మందులు విక్రయించడం మాత్రం ఆపలేదు.

అగ్రిటెక్ మాటున నకిలీ మందులు

గుంటూరులోని ఎమ్మెల్యేకి చెందిన తన అగ్రిటెక్ కంపెనీ కార్యాలయంలో ఇటీవల రాష్ట్ర డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (ఏపీఎస్‌డీఆర్‌ఐ) జరిపిన తనిఖీల్లో ఆయన ఎన్నికల అక్రమాలు వెలుగుచూశాయి. ఎన్ఆర్ఐల నుంచి నిధులు పోగేసి తొలుత ఆ నిధులను తన కంపెనీకి తరలించి అక్కడి నుంచి ఎన్నికలకు వెచ్చించినట్లు వెలుగులోకి వచ్చింది. తనిఖీల్లో దొరికిన డైరీలో 'నల్లధనం' లెక్కలు వెలుగుచూశాయి. ఆ నిధులతోనే గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల కొనుగోలు, దొంగ ఓట్లు చేర్చడం, ఎన్నికల్లో ఇతరత్రా అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తోంది. తొలుత ఆయన టీడీపీ మాజీ ఎంపీ దగ్గర పనిచేశారు. ప్రస్తుతం ఆ మాజీ ఎంపీ తెలంగాణలో బీఆర్ఎస్‌లో ఉన్నారు. ఆయనకు ఏపీలోనూ వ్యాపారాలు ఉన్నాయి. ఆయన వద్ద ఉన్నప్పుడే అగ్రిటెక్ కంపెనీ పురుడు పోసుకుంది. ఆ తర్వాత టీడీపీ అధికారంలోకి రాగానే ఆ కంపెనీ తయారు చేసిన నకిలీ బయో ఎరువులు, పురుగు మందులను రాష్ట్ర వ్యాప్తంగా విక్రయించారు. మాజీ ఎంపీకి బినామీగా ఉన్న సమయంలో ఆయన అండతోనే ఎదిగారన్న ప్రచారమూ ఉంది.

ఆ నియోజకవర్గంలో తన సామాజికవర్గం బలంగా ఉంది. ఆ వర్గంలో ఎన్ఆర్ఐలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారంతా గత రెండు ఎన్నికల్లో కోట్లాది రూపాయలు సమకూర్చారు. అదంతా నల్లధనమేనన్న ఆరోపణలు ఉన్నాయి. మార్టూరు మండలంలో 250కిపైగా గ్రానైట్ పరిశ్రమలు సామాజికవర్గం చేతుల్లోనే ఉన్నాయి. ఇక్కడి నుంచి 80 శాతం గ్రానైట్ రాయల్టీ లేకుండానే తరలిపోతోంది. దీనికి సహకరిస్తున్న నేతలకు పరిశ్రమల యజమానులు నిధులు కుమ్మరిస్తారు. వీరి నుంచి అధికమొత్తంలో నిధులు వెళ్తున్నట్టు సమాచారం. నియోజకవర్గంలో 15 వేలకు పైగా దొంగ ఓట్లు చేర్పించడంతో ఇటీవల అధికారులు విచారణ జరిపి సుమారు 12 వేల ఓట్లను తొలగించారు. దీనిలో ఎమ్మెల్యే పాత్ర ఉన్నట్టు స్పష్టమవుతోంది. తన అగ్రిటెక్ కార్యాలయంలో లభించిన డైరీలో ఎమ్మెల్యే అక్రమాలు బయటపడటంతో ఎమ్మెల్యేతోపాటు కంపెనీ ఉద్యోగులపైనా కేసులు నమోదు చేశారు. ఇందులో ఎమ్మెల్యేను ఏ–1గా చూపారు. మార్టూరు గ్రానైట్ పరిశ్రమల నుంచి అక్రమంగా సరుకు తరలిపోతుందన్న ఫిర్యాదుతో జనవరి 30న తనిఖీలకు వచ్చిన మైనింగ్, విజిలెన్స్ అధికారులను తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే అడ్డుకొని దాడులకు తెగబడ్డారు. దీంతో పోలీసులు ఎమ్మెల్యేతోపాటు మరో ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి ఆరుగురిని అరెస్టు చేశారు. ఈ కేసులో పరారైన ఎమ్మెల్యేకు తర్వాత 41 నోటీసు ఇచ్చి విచారణ చేపట్టారు.



కేసులు 'అనంత'ం

మార్టూరులోని గ్రానైట్ ఫ్యాక్టరీలో తనిఖీల నిమిత్తం వచ్చిన విజిలెన్స్ అండ్ మైనింగ్ అధికారులను అడ్డగించిన సందర్భాన్ని పురస్కరించుకొని విజిలెన్స్ ఏడీ బాలాజీ నాయక్ ఇచ్చిన ఫిర్యాదుపై 31/2024, 31/01/2024న ఎమ్మెల్యేపై పోలీసులు కేసు నమోదు చేశారు.

2019 ఎన్నికలలో పర్చూరు నియోజకవర్గంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, దొంగ ఓట్లు వేయించడం వంటివి ఆధారాలతో బట్టబయలు కావడంతో ఎమ్మెల్యేపై ఏ1గా కేసు నమోదు చేశారు.

బాపట్ల జిల్లా ఇంకొల్లు పోలీసులు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని 123(1), ఐపీసీ సెక్షన్ 171(ఇ), రెడ్ విత్ 120(బి), సీఆర్పీసీ 155(2)ల ప్రకారం కేసు నమోదు చేసారు.

220/2023, 19/09/2023వ తేదీన ఎమ్మెల్యేపై మార్టూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

విద్యార్థుల ప్రతిభకు పట్టం

విద్యా రంగంలో సంస్కరణల కొనసాగింపుగా, విద్యలో నాణ్యత, నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు.. విద్యార్థుల కృషిని అభినందించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ ఏడాది మరో గొప్ప ముందడుగు వేసింది. ప్రభుత్వ స్కూళ్లు, జూనియర్ కాలేజీల్లో చదువుకుని ప్రతిభ చాటిన వారిని 'జగనన్న ఆణిముత్యాలు' పేరుతో సత్కరించింది. 2023 మార్చిలో ఇంటర్, పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో వివిధ ప్రభుత్వ మేనేజ్‌మెంట్లలో అత్యధిక మార్కులు సాధించి, మొదటి స్థానాల్లో నిలిచిన 22,768 మంది స్టేట్ బ్రిలియన్స్ అవార్డులు అందుకున్నారు.

అమ్మ ఒడికి చేసిన ఖర్చు

సంవత్సరం	లబ్ధిదారులు	నిధులు (రూ.కోట్లలో)
2019-20	42,33,098	6349.6
2020-21	44,48,865	6673.4
2021-22	42,62,419	6393.6
2022-23	42,61,965	6392.9

ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులకే గాక, ప్రైవేటు విద్యా సంస్థల్లో చదువుతున్న వారికీ అమ్మ ఒడి అమలు చేసి, 2022–23 విద్యా సంవత్సరం వరకు మొత్తం రూ.25,809.5 కోట్లు తల్లుల ఖాతాల్లో జమచేశారు.

నాడు- నేడులో చేసిన ఖర్చు

విడత	పాఠశాలలు	ఖర్చు(రూ.కోట్లలో
మొదటి	15,715	3,669
రెండో	22,344	8,000

ఆనందాల ఏలుబడి



సాక్షి, అమరావతి: ప్రభుత్వ విద్యకు జగనన్న ప్రభుత్వం పట్టం కట్టింది. అలా ఇలా కాదు.. అక్షరానికి అగ్రాసనం వేసి, సౌకర్యాలకు సమున్నత స్థానం కల్పించారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ లేనట్లుగా.. నిధులు కేటాయించి సర్కారు బడి రూపురేఖల్ని సమూలంగా మార్చింది. కార్పొరేట్ విద్యా రంగం ఈర్ష్యపడేలా కొత్త పాఠశాల భవనాలు.. టాయిలెట్ల నుంచి కాంపౌండ్ వాల్ వరకు 11 రకాల సదుపాయాలు కల్పించారు. నాడు–నేడు రెండు దశల్లో 44,617 ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పులు చేశారు. తెలుగు, ఇంగ్లిషులో టెక్ట్స్ బుక్స్ అందించి ప్రతి విద్యార్థి ఇంగ్లిష్‌ను సులభంగా నేర్చుకునేలా చర్యలు తీసుకున్నారు. కేవలం విద్యా సంస్కరణల కోసం జగనన్న ప్రభుత్వం జూన్ 2019 నుంచి ఫిబ్రవరి 2024 వరకు రూ.72,919 కోట్లు ఖర్చు చేసి విద్యా రంగంలో సంస్కరణల పట్ల తన నిబద్ధత చాటుకుంది.

సర్కారు బడిలో డిజిటల్ శకం

ఒకప్పుడు బ్లాక్ బోర్డులపై రాసే సుద్దముక్కలు లేక ఇబ్బందులు పడిన దశ నుంచి ప్రభుత్వ బడి డిజిటల్ బోధనతో సరికొత్త హంగులు సంతరించుకుంది. స్కూల్‌లో చదువుకునేందుకు అనువైన వాతావరణం ఉన్నప్పుడే చిన్నారులు ఆసక్తి చూపుతారన్న ఆలోచనతో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం మనబడి నాడు–నేడు పథకానికి శ్రీకారం చుట్టింది. ఇందులో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 11 రకాల సదుపాయాలు కల్పించారు.

సరికొత్తగా..

నాడు–నేడులో పాఠశాలల రూపురేఖలు మారాయి. ఈ పనులన్నీ పూర్తి పారదర్శకతతో కొనసాగేందుకు తల్లిదండ్రుల కమిటీని ఏర్పాటు చేశారు. నాడు–నేడు పనులు చేపట్టిన అన్ని ఉన్నత పాఠశాలల్లోను ఇంటర్నెట్‌తో పాటు 62 వేల ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానళ్లతో 3డీ డిజిటల్ పాఠాలను బోధిస్తున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో 45 వేల స్మార్ట్ టీవీలతో పాఠాలతో పాటు టోఫెల్ శిక్షణ అందిస్తున్నారు. నాలుగో తరగతి నుంచి ఇంటర్ వరకు బైజూస్ పాఠాలను ఉచితంగా బోధిస్తున్నారు. దేశంలో 25 వేలఐఎఫ్‌పీలు ఉంటే.. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే 62 వేల డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేయడం దేశ చరిత్రలో ఒక విప్లవం. .

అమ్మ ఒడితో అండగా..

ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అందించేందుకు, అంతర్జాతీయంగా రాణించాలన్న దీర్ఘకాలిక లక్ష్యంతో ప్రభుత్వం పాఠశాల విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది. 'మనబడి నాడు–నేడు' కింద డిజిటల్ మౌలిక సదుపాయాలు, అదనపు తరగతి గదులతో పాటు జగనన్న అమ్మ ఒడి, విద్యాకానుక, గోరుముద్ద, పాఠ్యాంశాల సంస్కరణలు, ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు–వాటి నిర్వహణకు ప్రత్యేక నిధి వంటివి ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో మొత్తం 58,950 పాఠశాలలు ఉండగా, 72,20,633 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో 44,617 ప్రభుత్వ పాఠశాలల్లో 43.10 లక్షల మంది చదువుతున్నారు. వీరికి అత్యున్నత ప్రమాణాలతో విద్య కోసం 2019–20 విద్యా సంవత్సరంలోనే ప్రభుత్వం సంస్కరణలు మొదలుపెట్టింది. ఒకటి నుంచి ఇంటర్ వరకు చదివే పిల్లల తల్లుల ఖాతాల్లో ఏటా రూ.15 వేలు చొప్పున జమ చేశారు.

టెక్ ప్రపంచంలో రాణించేలా..

ప్రస్తుత టెక్ ప్రపంచంలో మన విద్యార్థులు రాణించేందుకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉన్న టెక్నాలజీ కోర్సులపై స్కూల్ స్థాయిలోనే అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను భవిష్యత్ టెక్ నిపుణులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం 2024–25 విద్యా సంవత్సరం నుంచి ఫ్యూచర్ స్కిల్స్ కోర్సుల్ని ప్రవేశపెడుతోంది. ఆరు నుంచి ఇంటర్ వరకు మూడు దశల్లో విద్యార్థులకు ఫ్యూచర్ స్కిల్ శిక్షణ ఇవ్వనున్నారు. టెక్ అంశాల్లో విద్యార్థుల ఆలోచన శక్తిని విస్తరించడం, విజ్ఞానంలో ముందుండేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), 3డీ ప్రింటింగ్, గేమింగ్ వంటి 10 విభాగాల్లో శిక్షణ ఇస్తారు. కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ లెర్నింగ్ కోసమే దాదాపు రూ.2400 కోట్లు ఖర్చు చేస్తోంది. నాస్కామ్, జేఎన్‌టీయూ నిపుణులు, ఏపీ ఎస్సీఈఆర్టీ, స్వతంత్ర నిపుణులతో ఫ్యూచర్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను రూపొందించారు. ఈ కోర్సులను 6,790 ఉన్నత పాఠశాలల్లో బోధించేందుకు ఇంజినీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థులను ఫ్యూచర్ స్కిల్స్ ఫెసిలిటేటర్స్‌గా నియమిస్తోంది.

అవిడిలో అభివృద్ధి



రూ.21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం 1



రూ.25 లక్షలతో గ్రామ సచివాలయం -1



రూ.20 లక్షలతో ఎంపీపీ యూపీ పాఠశాల అదనపు భవనం

చిత్రం సాక్షిగా

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం అవిడి గ్రామం అభివృద్ధి ఫలాలను ఆస్వాదిస్తోంది. 1486 గడపలతో ఈ పల్లెలో 6,432 మంది ప్రజలు నివశిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ సర్కారు హయాంలో కొత్త భవనాలు రాకతో నేడు కళకళలాడుతున్నాయి. దీని ఫలితంగా అందులో పని చేసే ఉద్యోగులతోపాటు అక్కడకు వచ్చే ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలల భవనాల విషయానికి వస్తే గతంలో పాడుపడిన తరగతి గదులు ... ఆ గదుల్లోకి వెళ్లాలంటే విద్యార్థులు భయపడేవారు. నేడు విద్యాలయాలు ఉద్యానవనాల్లా చూడముచ్చటగా అలరిస్తున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ గ్రామంలో సీఎం జగన్ మార్క్ ప్రగతి ప్రతిఫలిస్తోంది. - కొత్తపేట





రూ.20 లక్షలతో చినచెరువుగట్టు, జీసీ ఏరియా, పెదచెరువుగట్టు ప్రాంతాల్లో రోడ్లు

నన్ను చూడొద్దు.. ఎన్‌డీఏను చూడండి

▶ మొదటి పేజీ తరువాయి

మహాలక్ష్మి పథకం కింద రూ.25 వేలు బ్యాంక్ అకౌంట్లో జమ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా వంచించారు. బీసీ సబ్ ప్లాన్ కింద ఏడాదికి రూ.పది వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.50 వేల కోట్లు వ్యయం చేస్తామని చెప్పి, ఆనక మాట తప్పి బలహీన వర్గాలకు వెన్నుపోటు పొడిచారు. అర్హులందరికీ మూడు సెంట్ల స్థలం, పక్కా ఇళ్లు కట్టిస్తామని చెప్పి ఏ ఒక్కరికీ ఇంటి స్థలం ఇవ్వకుండా వంచించారు. పవర్ లూమ్స్, చేనేత రుణాలు మాఫీ చేయకుండా మోసం చేశారు. అరకొరగా ఇచ్చే సంక్షేమ పథకాల ఫలాలు దక్కాలంటే తమకు లంచాలు ఇవ్వాల్సిందేనంటూ నాడు జన్మభూమి కమిటీలు అరాచకం సృష్టించాయి. వీటన్నింటిని గుర్తించిన జనం.. 2019 ఎన్నికల్లో కేవలం 23 శాసనసభ స్థానాలకే టీడీపీని పరిమితం చేసి చంద్రబాబుకు విశ్వసనీయత లేదని చాటి చెప్పారు. పది నెలల క్రితం రాజమహేంద్రవరంలో నిర్వహించిన మహానాడులో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రకటించిన మినీ మేనిఫెస్టోను జనం పట్టించుకోకపోవడం ద్వారా చంద్రబాబుకు విశ్వసనీయత లేదని మరోమారు నిరూపించారు. వీటన్నింటి వల్ల ఇప్పుడు తనను చూసి కాకుండా, ఎన్‌డీఏకు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించడం ద్వారా తనకు విశ్వసనీయత లేదని చంద్రబాబు ఒప్పేసుకున్నట్లయిందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

విషయం లేకే బాబు విన్యాసాలు

బీజేపీపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని భావించి, గత ఎన్నికలకు ముందు ఎన్‌డీఏ నుంచి వేరుపడిన చంద్రబాబు.. ప్రధాని నరేంద్ర మోదీని వ్యక్తిత్వహననం చేస్తూ తిట్ల పురాణం అందుకున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చడం ద్వారా అధికారంలోకి రావాలనే నెపంతో పవన్ కల్యాణ్‌ను వేరుగా పోటీ చేయించారు. కానీ.. ఇప్పుడు ప్రజా క్షేత్రంలో వైఎస్ జగన్‌ను ఒంటరిగా ఎదుర్కోవడం అసాధ్యమని గ్రహించి.. ఉనికి చాటుకోవడానికి బీజేపీ, జనసేనతో చంద్రబాబు మళ్లీ జట్టుకట్టారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్‌డీఏకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూనే.. కూటమిలో భాగస్వామికాని వైఎస్సార్‌సీపీని రెండోసారి గెలిపించి చాన్స్ ఇవ్వడంలో అర్థం లేదంటూ విచిత్ర విన్యాసాలకు తెరతీశారు. తాను అధికారంలో ఉన్నప్పుడు కమీషన్ల కక్కుర్తితో పోలవరం నిర్మాణ బాధ్యతల కోసం ప్రత్యేక హోదాను 2016 సెప్టెంబర్ 7న కేంద్రానికి తాకట్టు పెట్టారు. ప్రత్యేక ప్యాకేజీకి అంగీకరిస్తూ సంతకం చేశారు. ప్రత్యేక హోదా కంటే ప్యాకేజీతోనే రాష్ట్రానికి ప్రయోజనమంటూ బుకాయించారు. కమీషన్ల కోసం పోలవరంలో చంద్రబాబు విధ్వంసం సృష్టించారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు పోలవరాన్ని కమీషన్ల కోసం ఏటీఎంగా మార్చుకున్నారని ప్రధాని మోదీ అప్పట్లో మండిపడటం ఎవరూ మరచిపోలేదు. నాడు కేంద్రానికి ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టిన చంద్రబాబే.. ఇప్పుడు 22 మంది లోక్‌సభ సభ్యులు ఉన్న వైఎస్సార్‌సీపీ ప్రత్యేక హోదాను సాధించలేక పోయిందని ఆరోపించడం రాజకీయ పరిశీలకులను విస్మయానికి గురిచేస్తోంది. విషయం లేకే చంద్రబాబు ఇలాంటి విచిత్ర విన్యాసాలకు తెరతీశారని వ్యంగ్యోక్తులు వినురుతున్నారు.

అబద్ధాలు రచించెన్

- భయంతో వణికిపోతూ రామోజీ నిస్సిగ్గు రాతలు
- జగన్ ప్రభుత్వంలో 29.51 లక్షల కొత్త పింఛన్లు
- బాబు హయాంలో ప్రతి నెలా నరకమే
- నేడు వలంటీర్లతో నేరుగా ఇంటి వద్దే అందజేత

సాక్షి, అమరావతి: అబద్ధం .. కుళ్లు.. భయం.. వీటికి ప్యాంటూ చొక్కా తొడిగి ఓ రూపం కల్పిస్తే అచ్చం రామోజీ మాదిరే ఉంటాయేమో! జగన్ పరిపాలనలో అవ్వాతాతలు, వితంతువులు, ఒంటరి మహిళలు ప్రతి నెలా పింఛన్లు అందుకుంటూ ఆనందంగా ఉంటే రామోజీకి కంపరంగా ఉంది. ఈ వర్గాల్లో జగన్‌కు పెరుగుతున్న పరపతిని చూసి తన భవిష్యత్తు భయంకరంగా కనిపిస్తోంది. అందుకే వాస్తవాలకు మసిపూసి 'నవరత్నాలు – నయవంచన' అంటూ మరో అబద్ధపు కథనాన్ని అచ్చేసేశారు. ఈ నిస్సిగ్గు పాత్రికేయాన్ని చూసి అక్షరాలు సిగ్గుతో తలదించుకోవాల్సిందేనేమో...!!



పింఛనుదారుల సంఖ్య పెరిగింది జగన్ హయాంలోనే

ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 66 లక్షల మంది పింఛన్లు పొందుతున్నారు. ఇందులో 29.51 లక్షల మంది జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కొత్తగా పింఛన్లు అందుకున్నవారే. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు హయాంలో పింఛన్ల సంఖ్య ఏ మాత్రం పెరగలేదు. అప్పట్లో 43.11 లక్షల మంది పింఛనుదారులున్నారని లెక్కలు చెబుతున్నా 39 లక్షల మందికే చెల్లింపులు జరిపేది. నాలుగు నుంచి 5 లక్షల మందికి ఎగ్గొట్టేది. రామోజీ దగ్గర ఈ లెక్కలు లేవో.. లేక కావాలనే విస్మరించారో.

ఇంటికో పింఛను విధానం బాబుదే

కుటుంబానికి ఒక్కటే పింఛను విధానం జగన్ ప్రభుత్వం అమలు చేసినట్టు ఈనాడు ఓ అబద్ధాన్ని రాసింది. ఈ విధానం ప్రవేశపెట్టిందే చంద్రబాబు ప్రభుత్వం. 2014 సెప్టెంబర్ 18న ఆర్‌సీ నంబరు 1053 పేరిట జిల్లాల కలెక్టర్లకు సర్క్యులర్ కూడా జారీ చేసింది. ఐదేళ్ల పాటు దీన్ని అమలు చేసింది. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఒకే ఇంటిలో ఇద్దరు దివ్యాంగులున్నా రెండో పింఛను ఇచ్చే విధానాన్ని అమలు చేశారు. మరో వైపు.. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.10 వేల చొప్పున నెలనెలా పింఛన్ అందిస్తున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమే కొత్తగా తీసుకొచ్చిన ఈ మేలును బహుశా రామోజీ మరిచిపోయి ఉంటారు.

కోతల్లేవు

పింఛనుదారులలో మరణాల సంఖ్యను ఎక్కువగా చూపి పింఛన్లను జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తగ్గించినట్టు ఈనాడు ఇంకో అబద్ధం ప్రచురించింది. సాధారణంగా పింఛనుదారుల్లో 0.5 శాతం మరణాలు నమోదవుతుంటాయి. కొన్ని సందర్భాల్లో ఇది 0.8 శాతం ఉండొచ్చు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న 2015 మేలో 0.8 శాతం మేర అంటే 36,406 మరణాలు నమోదు కావడంతో ఆ నెలలో పింఛన్లకు కోత పెట్టింది. అదే ఏడాది ఏప్రిల్‌లో 0.6 శాతం మేర అంటే 22,334 మంది పింఛనుదారులు మరణించినట్లు లెక్కలు వేసి వాటిని తొలగించింది. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో వాస్తవ మరణాలు మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఆ మేరకే తొలగింపులు ఉంటున్నాయి. గత ఆరు నెలల గణాంకాలు తీసుకుంటే ఏ నెలలోనూ ఈ సంఖ్య 20 వేలకు మించలేదు.

పింఛను విధానంలో మరెన్నో మార్పులు

- గత పాలనలో పింఛన్ కోసం వృద్ధులు, దివ్యాంగులు చాంతాడంత క్యూలో గంటల తరబడి వేచి ఉండే పరిస్థితి. ఈ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 2.6 లక్షల గ్రామ, వార్డు వలంటీర్ల ద్వారా ప్రతి నెలా ఒకటో తేదీ పొద్దున్నే లబ్ధిదారుల గడప వద్దనే అందిస్తోంది.
- పింఛన్ల మంజూరులో లంచాలు, వివక్ష, జన్మభూమి కమిటీల పెత్తనాన్ని జగన్ కూకటి వేళ్లతో పెకలించారు. కుల, మత వర్గ, పార్టీలకు అతీతంగా లంచాలు, వివక్ష, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా అర్హులందరికీ సంతృప్త స్థాయిలో పింఛన్లు మంజూరు చేస్తున్నారు. అర్హులై ఉండి ఒకవేళ ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని వారికి మరో అవకాశం ఇస్తూ ప్రతి ఏటా జూన్, డిసెంబర్ లలో అందజేస్తున్నారు.
- గ్రామ, వార్డు సచివాలయాల్లో లబ్ధిదారుల జాబితాలు ప్రదర్శించి, సోషల్ ఆడిట్ ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు.
- గత ప్రభుత్వంలో దివ్యాంగులకు 5 ఏళ్లలో అందిన లబ్ధి కేవలం రూ.58,500. ఈ ప్రభుత్వంలో లబ్ధి రూ.1,91,000. అంటే రూ.1,32,500 అదనం.
- పెన్షన్లపై నెలవారీ సగటు వ్యయం రూ.400 కోట్ల నుంచి రూ.1968 కోట్లకు పెంపు.
- 2014–19 మధ్య గత ప్రభుత్వంలో నెలకు పెన్షన్లపై సగటున వ్యయం రూ.400కోట్లు.